ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
6-2-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 6, పేజీలు : 10+46వెల : 6.50

## 232 చైనా యాప్‌లపై కేంద్రం వేటు

## కేంద్ర ఉద్యోగులకు కరవు భత్యం పెంపు

5లో

# ఆస్పత్రులు నిర్మిస్తే భూమి

### హెల్త్‌హబ్‌లలో 100పడకల ఆస్పత్రులు నిర్మించే వారికి ఐదేకరాల భూమి ఉచితం: సిఎం జగన్

### అన్ని ప్రధాన నగరాల్లో హెల్త్‌హబ్‌లు

### ఆధునిక వైద్యసేవలతో ఆస్పత్రులు

### అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలజీ ఆస్పత్రుల ఏర్పాటుకు సహకారం



**విజయవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని హెల్త్ హబ్‌లో 100పడకల ఆస్పత్రులు నిర్మించే వారికి ఉచితంగా 5 ఎకరాల భూమి ఉచితంగా అందిస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అత్యాధునీక వైద్య సేవలు అందుబాటులోకి రావాలన్న ఉద్దేశంతో రాష్ట్రంలో 16 హెల్త్‌హబ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. కనీసం రూ.100కోట్లు పెట్టుబడితో 100 పడకల మల్టీ/సూపర్ స్పెషాలిటి ఆస్పత్రిని 3 యేళ్ళలో పూర్తి చేసే విధంగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చే వారికి ప్రభుత్వ సహకారం ఉంటుం దన్నారు. ప్రభుత్వం తరపున మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 5 ఎకరాలు వరకు భూమిని ఉచితంగా మార్గదర్శక పద్దతిలో కేటాయిస్తామన్నారు. వైద్యఆరోగ్యరంగంపై సీఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో గ్రామీణ స్థాయిలో తీసుకుని వచ్చిన వైద్యసేవలతో పాటు అన్ని నగరాల్లో అందుబాటులోకి హెల్త్ క్లబ్బుల ఏర్పాటుకు సంబంధించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసారు. ఈ సందర్భంలో సీఎం జగన్ ఇకపై ఆధునీక వైద్యం, సూపర్ స్పెషాలిటీ సేవల కోసం ఇక జిల్లా, రాష్ట్రం దాటి పోనవసరంలేదన్నారు. క్యాన్సర్, గుండె సంబంధిత చికిత్సలు, నెప్రాలాజీ, యురాలజీ, ఆర్థోపెడిక్ చికిత్సలతో సహా అన్ని ఇతర వ్యాధులకు సూపార్ స్పెషాలిటీ వైద్య చికిత్సలు మన రాష్ట్రంలోనే అందుబాటులోకి వస్తాయన్నారు. ఆరోగ్యశ్రీకార్డుదారులకు 50శాతం బెడ్లు కేటాయించడంద్వారా అంకాలజీ, కార్డియాలజీ, న్యూరాలాజీ వంటి ప్రత్యేక వైద్య సేవలు ఇంటి దగ్గరల్లో లభ్యమగుతాయన్నారు.. అవినీతి నిరో ధానికి తీసుకున్న చర్యలపై 14400 కాల్‌సెంటర్, కేబినెట్ సబ్‌కమిటీ నివేదిక, ఐఐఎమ్ అహ్మదాబాద్ నివేదిక, రివర్స్ టెండరింగ్, జ్యుడీషియల్ ప్రివ్యూతదతర అంశాలపై అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలన్నారు. అవినీతికి సంబంధించిన అంశాలపై గత ఏడాది నవంబర్‌లో 14400 కాల్‌సెంటర్‌ను ప్రారంభించగా ఇప్పటివరకు 44,999 కాల్స్ వచ్చాయని ముఖ్యమంత్రి జగన్‌కు ఏసీబీ అధికారులు వివరించారు. ఇందులో అవినీతికి సంబంధించిన అంశాలు 2000వరకు ఉండగా వీటిలో 1900లకుపైగా అంశాలను పరిష్కరించామన్నారు. 200 కాల్స్ విషయంలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. 35కాల్స్ పెండింగ్‌లో ఉన్నాయని ఏసీబీ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 1902 నెంబర్‌ను ఏసీబీతో అనుసంధానం చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. గ్రామ, వార్డు సచివాలయాల స్థాయి నుండి అవినీతిపై వచ్చే ఫిర్యాదులను కూడా స్వీకరించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదులను మానిటరింగ్ చేసే వ్యవస్థ బలంగా ఉండాలని ముఖ్యమంత్రి జగన్ అన్నారు, 1902కువచ్చే కాల్స్‌పై బలోపేతమైన అమలు విభాగం ఉండాలన్నారు. దీనికి కలెక్టర్ కార్యాలయాలను కూడా అనుసంధానం చేయాలని సూచించారు. టౌన్‌ప్లానింగ్, సబ్‌రిజిస్ట్రార్, ఎమ్మార్వో, ఎమ్‌డివో, టౌన్‌ప్లానింగ్ కార్యాలయాల్లో అవినీతి మూలాలు ఉండకూడదని, దీనిపై ఫోకస్‌గా ముందుకువెళ్ళాలని ముఖ్యమంత్రి సూచించారు. అవినీతి అంటే భయపడే స్థాయికు రావాలన్నారు. 14400 నెంబర్‌పై మరింత ప్రచారం నిర్వహించాలని, పర్మినెంట్ హోర్డింగ్స్ పెట్టాల న్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా దొరికిన కేసుల్లో చర్యలు ≫2



ఆదివారం వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలిస్తున్న టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి, మంత్రి సురేష్ తదితరులు

# ముందుకు వెళ్తున్న వెలుగొండ ప్రాజెక్టు

### టిడిపి హయాంలో ఎక్కడిగొంగళి అక్కడే

### గత నాలుగేళ్లలో చాలా పురోగతి: వైవి

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం వెనుకబడిపోయిందని, వైకాపా ప్రభుత్వ పాలనలోనే వెలుగొండప్రాజెక్టు నిర్మాణంచాలా పురోగతి సాధించినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ వైవి సుబ్బారెడ్డి అన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించుటలో భాగంగా ఆదివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డిలతో కలసి పెద్దదోర్నాల మండలంలో పర్యటించి వెలుగొండ ప్రాజెక్టు పనులను పరిశీలించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం ఏ విధంగా జరిగింది. మా వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లలో ప్రాజెక్టు పనులు ఏ విధంగా పురోగతి సాధించింది? ఎప్పుడు పూర్తవుతాయి? అనే అంశాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా టీడీపీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వెలుగొండ ప్రాజెక్టుమొదటి, రెండు సొరంగాలలో ఒక్క సొరంగాన్ని కూడా పూర్తి చేయలేకపోయిందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ నాలుగేళ్ల పాలనలో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులలో చాలా పురోగతి సాధించామని ఘనంగా చెప్పుకుంటున్నామని ఆయన తెలిపారు. మొదటి సొరంగం పూర్తి చేసుకుని సిద్ధం చేశామన్నారు. అయితే దురదృష్టవశాత్తు ప్రపంచ వ్యాప్తంగా కరోనా మహమ్మారి దాపురించడం వలన వెలుగొండ ప్రాజెక్టు పనులు ఒకటిన్నర సంవత్సరం పూర్తిగా ఆగిపోయిన విషయం మనందరికి తెలిసిందే. తరువాత పనులు ప్రారంభించినప్పుడు ప్రస్తుతం వెలుగొండ ప్రాజెక్టు పూర్తి స్థాయిలో మొదటి సొరంగం పనులు నిర్మాణం పూర్తి చేసుకుని ఏ నిమిషానైనా నీరు విడుదల చేయుటకు సిద్దంగా ఉందని తెలిపారు. ఇక రెండో టన్నెల్ పూర్తి చేసుకున్నాక మొదటి, రెండు టన్నెల్ రెండింటిని కలిపి నీటిని రిజార్వాయర్‌కు పంపించడం జరుగుతుందని రెండో టన్నెల్ ≫2

# గన్‌మెన్‌ను సర్కార్‌కే గిఫ్ట్‌గా ఇచ్చేశా..

### నా గొంతు ఇంకా పెరుగుతుంది: కోటంరెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** తనకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయని, ఈ పరిస్థితుల్లో అదనపు భద్రత కల్పించాల్సింది పోయి ఉన్న గన్‌మెన్‌లను తొలగిస్తారా అని వైకాపా తిరుగుబాటు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీవ్రంగా ప్రశ్నించారు. ఎవరి ఆదేశాలతో ఈ పని చేశారోకానీ ప్రభుత్వ పెద్దలు చెప్పనిదే ఇలా జరగదని, మిగిలిన ఇద్దరు గన్‌మెన్‌లనూ మీకే గిఫ్ట్‌గా ఇచ్చేస్తున్నాను మీరే తీసుకోవాలని ≫2

# కేంద్రం చేతుల్లోకి జెన్‌కోలు?



### ఆదేశాల మేరకే ఉత్పత్తి, సరఫరా

### రికార్డు స్థాయికి విద్యుత్ డిమాండ్

### పూర్తి సామర్థ్యంతో బొగ్గు ఆధారిత పవర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** దేశం లో వచ్చే కొద్ది రోజుల్లో విద్యుత్ డిమాండ్ రికార్డు స్థాయిలో పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ఈ వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ దాదాపు 225 గిగావాట్లకు చేరుతుందని లెక్క కట్టింది. వేసవి రాకముందే ఈ ఏడాది జనవరి నెలలోనే విద్యుత్ వినియోగం 13శాతం వృద్ధితో 126.16 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇక ఎండలు తీవ్రతరం అయితే విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగి బొగ్గు అత్యవసరం కాబోతోంది. ఈ నేపథ్యంలో ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తిని పెంచడం, విదేశాల నుండి 6 శాతం దిగుమతి చేసుకోవడం వంటి వాటి ప్రత్యమ్నాయ చర్యలు చేపట్టింది. దేశంలో కేవలం దిగుమతి చేసుకున్న బొగ్గుద్వారానే 17600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు కరెంటు ఉత్పత్తి చేయాలని ఇటీవల ఆదేశించింది. అనివార్య కారణాల వల్ల ఏదేని పరిస్థితుల్లో విద్యుత్ సంక్షోభం తలెత్తితే అవసరమైతే విద్యుత్ చట్టంలోని సెక్షన్ 11 ప్రకారం చర్యలు చేపట్టాలని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఆ శాఖ అధికారవర్గాల ద్వారానతెలిసింది. ఈ సెక్షను అమల్లోకి తీసుకు వచ్చినట్లయితే దేశంలోని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు) నియంత్రణ మొత్తం కేంద్ర విద్యుత్ మంత్రత్వ శాఖ చేతుల్లోకి వెళుతుంది. విద్యుత్ ఉత్పత్త నుండి సరఫరా వరకూ అన్నీ కేంద్రం ఆదేశాల మేరకే జరుగుతాయి. కాగా వేసవిలో విద్యుత్ డిమాండ్ 225గిగావాట్లకు చేరుకునే వీలుండటంతో, దీన్ని దృష్టిలో ఉంచుకుని పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు బొగ్గు దిగుమతికి, బ్లెండింగ్‌కు కేంద్రం సిద్ధమైంది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో బొగ్గు నిల్వల్లో 24 మిలియన్ టన్నుల వరకూ లోటు ఉంటుందని అంచనా. వీటన్నింటి దృష్ట్యా దేశీయ బొగ్గుతో పాటు, దిగుమతి చేసుకున్న వాటితో సహా బొగ్గు ఆధారిత (ఐసిబి) పవర్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇప్పటికే ఈ ఏడాది విద్యుత్ సంక్షోభాన్ని నివారించే ప్రయత్నంలో భాగంగా సెప్టెంబరు నెల వరకూ దిగుమతి చేసుకున్న బొగ్గును 6 శాతం వరకూ కలపాలని దేశంలోని అన్ని విద్యుత్ ఉత్పత్తి సంస్థలు (జెన్‌కోలు)నుమంత్రిత్వ శాఖ ఇప్పటికే ఆదేశించింది. అన్ని దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్లు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు వాటి పూర్తిసామర్థ్యంతో పనిచేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్దేశించింది. ఇందుకు అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో బొగ్గు మంత్రిత్వశాఖ వాణిజ్య 141 బొగ్గు బ్లాక్‌లను వేలం వేసేందుకు చర్యలు చేపట్టింది. మరోపక్క బొగ్గు ఉత్పత్తిలో 12.94 శాతం పెరుగుదల నమోదైంది. జనవరి నెలాఖరు వరకూ దేశంలోని వివిధ సంస్థల ద్వారా 89.96 మిలియన్ టన్నులకు బొగ్గు ఉత్పత్తి చేరుకుందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. ఈ ఏడాది జనవరిలో కోల్ ఇండియా 11.44 శాతం వృద్ధిని నమోదు చేయగా, సింగరేణి, క్యాప్టివ్ మైన్స్ 13.93 శాతం, ఇతర సంస్థలు 22.89 శాతం వృద్ధిని నమోదు చేశాయి. దేశంలోని 37 బొగ్గు ఉత్పత్తి చేసే గనులల్లో 28 గనులు 100 శాతం కంటే ఎక్కువ ఉత్పత్తి చేశాయి. జనవరిలో ప్రారంభించిన మరో మూడు గనుల ఉత్పత్తి 80 నుండి 100 శాతం మధ్యలో బొగ్గు ఉత్పత్తి ఉంది. కాగా అదే సమయంలో బొగ్గు పంపిణీ 8.54 శాతం పెరిగి 75.47 మిలియన్ టన్నుల నుండి 81.91 మిలియన్ టన్నులకు పెరిగింది. గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే బొగ్గు పంపిణీ ≫2

# రాజధాని కేసులు త్వరగా విచారించండి

### 'సుప్రీం'కు ఎపి అభ్యర్థన

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ రాజధాని కేసులు త్వరగా విచారణకు రావడానికి వీలుగా మెన్షనింగ్ జాబితాలో చేర్చాలని అభ్యర్థిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సుప్రీం కోర్టు రిజిస్ట్రార్‌కు లేఖ రాసింది. ప్రభుత్వం తరపున అడ్వేకేట్ ఆన్ రికార్డు మహాఫూజ్ నజ్కీ ఈ లేఖ రాసారు. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఏపీ హైకోర్టు గత ఏడాది మార్చి 3న ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలరీతిలో పలువురు రైతులు సుప్రీం కోర్టులో పిటిషన్లు వేసారు. వీటిపై గత ఏడాది నవంబరు 28న సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. కేసును జనవరి31 వాయిదా వేసారు. అయితే కేసు విచారణరకు రాలేదు. ఈ కేసులను ఈ నెల 7న విచారిస్తారని సమాచారం వెలువడింది. ఈ నేపథ్యంలో కేసును అత్యవసరంగా విచారించాలని మహాఫూజ్ నజ్కీ సుప్రీం కోర్టు రిజిస్ట్రార్ సుప్రీం కోర్టుకు లేఖ రాసారు. సోమవారం నాటి మెన్షనిర్గ్ జాబితాలో ఈ కేసును చేర్చాలని కోరారు. లభించిన సమాచారాన్ని అనుసరించి ఈ కేసు ముందుగా వెల్లడైన 7వ తేదిన విచారణ జరిగే అవకాశం ఉంది.



### పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు

# ముషార్రఫ్ కన్నుమూత

### దుబాయిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

**దుబాయి, ఫిబ్రవరి 5:** పాకిస్థాన్ మాజీ అధ్యక్షుడు పర్వేజ్‌ముషారఫ్(79) కన్నుమూసారు. దుబాయ్‌లోని అమెరికన్ ఆసుపత్రిలోచికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో ఆయన బాధపడుతున్నారు. ముషారఫ్ మృతితో పాకిస్థాన్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆయన మృతికి పలువురు సంతాపాలు ప్రకటించారు. ఆయన కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతినివ్యక్తంచేసారు. 1943 ఆగస్టు 11వతేదీ ముషారఫ్ దేశ విభజనకు ముందు ఢిల్లీలోనే పుట్టారు. దేశ విభజన తర్వాత ముషారఫ్ కుటుంబం పాకిస్తాన్‌కు వెళ్లిపోయి అక్కడ స్థిరపడింది. 2001 నుంచి 2008 వరకూ పాకిస్తాన్ అధ్యక్షుడిగా ముషారఫ్ పనిచేసారు. సైన్యంలో చేరిన ముషారఫ్ అక్కడ అంచలంచెలుగా ఎదిగి పాక్ సైనికదళాల ప్రధాన అధిపతిగా పనిచేసారు. 1999లో ఆర్మీచీఫ్‌గా ఉన్న సమయంలో అప్పటి ≫2

# అప్పర్ భద్రతో సీమకు నష్టం

### కేంద్రం తీరు ఆక్షేపణీయం

### ఐక్యంగా ఉద్యమించాల్సిన సమయం

### రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



ఆదివారం సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు

**అనంతపురం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త బ్యూరో:** ఎటువంటి అనుమతులు లేకుండా కర్ణాటక చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా, గుర్తింపు నిచ్చి కేంద్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించడం అక్షేపణీయమని, ఇది రాయలసీమ ప్రాంతానికి తీరని నష్టం చేకూర్చడమేనని వక్తలు పేర్కొన్నారు. తక్ష ణం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఐక్య పోరాటానికి సన్న ద్ధమవ్వాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. 'అప్పర్ భద్ర నిర్మాణం, జిల్లా నీటి వనరులకు ప్రమాదం' అన్న అంశంపై ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక ప్రెస్ క్లబ్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వైసిపి, బిజెపిమినహా టిడిపి, సిపిఎం, సిపిఐ, సిపిఎంఎల్, న్యూడెమోక్రసి, కాంగ్రెస్‌పార్టీల నాయకులతోపాటు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ, అప్పర్‌భద్ర ప్రాజెక్టు వలన రాయలసీమ జిల్లాలకు తీరని నష్టం చేకూరుతుందన్నారు. ఈ ప్రాజెక్టుకు అనుమతిలివ్వడానికి బచావత్ ట్రిబ్యూనల్ ఆనాడే వ్యతిరేకించిందని గుర్తు చేశారు. నదీ జలాల మల్లింపు ద్వారా వచ్చే మిగులు పేరుతో ఇప్పుడు బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యూనల్ ముందు పెట్టినా ఇంకా అది న్యాయస్థానంలోనే ఉందన్నారు. అక్కడ అడిగింది కూడా 9 టిఎంసిలేనని, అయితే కర్ణాటకలో చేపడుతున్న ప్రాజెక్టు వలన సుమారు 40 టిఎంసిల వరకు ఎగువ భాగంలోనే నీటిని తోడేసుకునే అవకాశముందన్నారు. దీని వలన తుంగభద్ర డ్యామ్‌కు నీరు చేరడంలో ఆలస్యమయ్యే వకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. దీని వలన హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సికి వచ్చే నీటి వాటాల్లో కోతలు పడనున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దీని వలన రాయలసీమ ప్రాంతానికి తీరని నష్టం చేకూరే అవకాశాలున్నాయన్నారు. కావున ఈ ప్రాంతానికి చెందిన అందరు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగాపోరాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. సిపిఎంజిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేని విధంగా కర్ణాటకలో జరగబోయే ≫2

# నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు

2లో



ఆదివారం యువతతో ఇష్టాగోష్టిలో మాట్లాడుతున్న నారా లోకేష్

# పేదరికంలేని రాష్ట్రం టిడిపి లక్ష్యం

### జగన్ హయాంలోనే యువత ఆత్మహత్యలు: పాదయాత్రలో లోకేష్

**తవణంపల్లె, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** సీఎం జగన్ హయాంలో నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక రాష్ట్రవ్యాప్తంగా వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. యువగళం పాదయాత్ర 10వ రోజు చిత్తూరు జిల్లా తవణంపల్లె మండలం నుండి ప్రారంభమై ఉత్తర బ్రాహ్మణపల్లె, దిగువ మారేడుపల్లె, ఎగువ మారేడుపల్లె, ద్వాంకాపురం, పుణ్యసముద్రం, కాణిపాకం, అగరంపల్లె, ఐరాల క్రాస్, పైపల్లె, కె.పట్నం మీదుగా తెల్లగుండ్లపల్లె వరకు సాగింది. ఈసందర్భంగా ఐరాల క్రాస్‌లోని సీడీఎం కళ్యాణమండపంలో యువతతో ముఖాముఃః కార్యక్రమం నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలో జిల్లాకు ఎన్నో పరిశ్రమలు వచ్చాయని, అయితే జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఈకంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్ళితోతున్నాయని తెలిపారు. దీనితో నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక వందలాది మంది ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పరిపాలన ఒక్కచోట వుండాలని, అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలన్నదే తమ పార్టీ లక్ష్యమని నారా లోకేష్ తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్దే టీడీపా ధ్యేయమన్నారు. అలాగే పేదరికం లేని అంధ్ర రాష్ట్రం టీడీపీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అలాగే పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ప్రస్తుతం వున్న ≫2

06-02Pg2exHMNWJQE:Layout 1 2/6/23 12:42 AM Page 1





ఆదివారం హైదరాబాద్‌లో విశ్వనాథ్ కుటుంబసభ్యులను పరామర్శించిన చంద్రబాబు

# పేదరికంలేని రాష్ట్రం టిడిపి లక్ష్యం

≫ నీరింగ్ సిలబస్ మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈమేరకు ఇంజనీరింగ్ సిలబస్‌లో మారు ్పలు తీసుకు వచ్చేందుకు తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కెజీ నుండి పీజీ వరకు సిలబస్‌లో మార్పులు తీసుకువస్తామని హామీ తెలిపారు. తద్వారా రాష్ట్రంలోకి అంతర్జాతీయస్థాయి కంపెనీలు వచ్చే అవకాశాలు వుంటాయని,అలాగే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. దీనితో పాటు రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో మార్పులు తీసుకురావాల్సిన అవసరం వుందని తెలిపారు. రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను అవలంబించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. ఈమేరకు వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలనను ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నారా లోకేష్ చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉదో ్యగ అవకాశాలు కల్పించడానికి భారీ పరిశ్రమలతో పాటు చిన్న మధ్య తరహా పరిశ్రమలను తీసుకువచ్చేం దుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో హంద్రీ-నీవా, పోలవరం ప్రారంభించింది తామే, పూర్తి చేసేది కూడా తామేనని అన్నారు. చంద్రబాబు సీఎంగా వున్న హయాంలో ఆంధ్రప్రదేశ్ జీబ్ క్యాపిటల్‌గా వుండేదని, జగన్ ప్రభుత్వ హయాంలో డ్రగ్ క్యాపిటల్‌గా మారిందని ఎద్దేవా చేశారు. ఇదీ చంద్రబాబుకు, జగన్‌కు వున్న తేడా అని తెలిపారు. అలాగే జగన్ యువతను అడుగడుగునా మోసం చేశారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 2.30 ఉద్యోగాల భర్తీ చేస్తామని ఒక్కపోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తామని, జాబ్లఉ లేని క్యాలెండర్‌లను విడుదల చేశారని ఎద్దేవా చేశారు. అలాగే రాష్ట్రంలో 6,500 కానిస్టేబుల్ పోస్టులు భరీ త చేస్తామని చెప్ ్ప ఇంత వరకు ఒక్క పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. అలాగే స్వయం ఉపాధి కోసం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. చంద్రబాబు సీఎంగా రాష్ట్రానికి పరిశ్రమలు తీసుకువస్తే జగన్ సీఎంగా నకిలీ మద్యం బ్రాండ్లను తీసుకువచ్చారని విమర్శించారు. సైకో పాలన పోవాలంటే సైకిల్ పాలన రావాలని, రాష్ట్రంలో యువతకు జాబ్‌లు రావాలంటే బాబు రావాలని నారా లోకేష్ అన్నారు. ఈసందర్భంగా యువత మాట్లాడుతూ జగన్ హయాంలో రాష్ట్రం నుండి వెళ్ళిపోయిన కంపెనీలను టీడీపీ అధికారం లోకి వచ్చిన వెంటనే వెనక్కు తీసుకురావాలని కోరారు. అలాగే ప్రభుత్వం పిల్లలకు ప్రాథమిక విద్య అందుబాటులో లేకుండా పోయిందని దీనిపై తగు చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే ప్రస్తుతం విద్యార్థినిలు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పలువురు లోకేష్ దృష్టికి తీసుకువ చ్చారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమర్‌నా ధరెడ్డి, జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, నియోజకవర్గ పరిధిలోని నాయకులు, యువత పాల్గొన్నారు.

# ఆస్పత్రులు నిర్మిస్తే భూమి

≫ తీసుకోవడానికి సంవత్సరాల కాలం పట్ట కూడదన్నారు. అవినీతికి పాల్పడుతూ, లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డ కేసుల్లో కూడా దిశ చట్టం మాదిరిగానే నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకునేలా ఉండాన్నారు. కొన్ని అవినీతి కేసుల విచారణ 25 ఏళ్ళుగా కొనసాగుతుందంటే అవినీతి నిరోధకత విషయంలో సీరియస్‌గా లేమనే సంకేతాలు ప్రజల్లోకి వెడుతున్నాయన్నారు. రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడిన తర్వాత వెంటనే చర్యలు తీసుకునేలా విధానాలు ఉండాలన్నారు. దీనికోసం అసెంబ్లీలో చట్టం తీసుకువచ్చేలా బిల్లును రూపొందించాలని ముఖ్య మంత్రి జగన్ ఆదేశించారు. పైస్థాయిలో ఉన్న 50% అవినీతిని నిర్మూలించామన్నారు. మిగిలిన 50% అవినీతిని కూడా నిర్మూలిం చాలన్నారు. విద్యవ్యవస్థలో విద్యార్థుల గోరుముద్ద, కంటి వెలుగు, చిరునవ్వు కార్యక్రమాలను వారి క్షేమం కోసం ఏర్పాటు చేసామన్నారు. .ఆరోగ్య శ్రీ కార్యక్ర మంలోకి క్యాన్సర్ వ్యాధిని తీసుకుని వచ్చి పరిమితి లేకుండా వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. మూత్రపిండాల వ్యాధిగ్రస్తుల కోసం ప్రత్యేకాస్పత్రిని ఉత్తరాంధ్రలో తీసుకుని వచ్చామన్నారు.ప్రతి జిల్లా. పార్లమెంటు కేంద్రంలో వైద్యకళాశాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు.గీత,నేత,మత ్స్యకార్మికుల కోసం అండగా ప్రభుత్వం నిలిచిందన్నారు.వాహన మిత్ర తదితర పథకాలను అందుబాటులోకి తెచ్చామన్నారు.బలహీన వర్గాల కోసం చెదోడు కార్యక్రమాన్ని తీసుకుని వచ్చామన్నారు.ప్రజల మధ్యకు వెళ్ళి,వారి సమస్యలను నేరుగా గమనిం చినందు వలనే అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశలో ప్రభుత్వం ద్వారా సంక్షేమ కార్య కలపాలు అమలులోకి వచ్చాయన్నారు.64లక్షల మందికి ఇంటిదగ్గరే పెన్షన్‌లు అందించగలుగు తున్నా మన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రజల్లోనే ఉండి గమనిస్తే వారి సమస్యలు అనేకంగా గుర్తించగలుగు తామన్నారు.వాటిని పరిష్కరించడానికి వీలు కుదురుతుందన్నారు.గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రభుత్వం ఇంటిముంగిటే పాలనను తీసుకుని వచ్చిందన్నారు.రైతు భరోసా కేంద్రాలు ద్వారా రైతులకు అపార సేవలు,విలేజ్ క్లినిక్కుల ద్వారా గ్రామాల్లో వైద్యసేవలు అందుబాటులోకి వస్తున్నాయన్నారు.ప్రభుత్వం గ్రామీణ వాతావ ణంలో ప్రశాంతత,సంఘటితను ఆశిస్తుందన్నారు. ప్రభుత్వం గుండెల నిండా జనం అజెండాగా పనిచేస్తుందన్నారు. గోరుముద్దలో గుడ్లుతో పాటు వారానికి నాలుగుసార్లు రాగి మాల్ట్ ఇవ్వాలన్నారు., జగనన్న విద్యాకానుకను హాస్టల్ విద్యార్థులకు కూడా అందజేయాలి. కాబట్టి హాస్టళ్ళలో కూడా స్థితిగతులు పూర్తిగా మారాలి. పిల్లలకు ఏమి కావాలిఏమి ఇస్తే బాగుంటుంది వారికి ఏవిధంగా మంచి పౌష్టికాహారం ఇవ్వాలి? అనేదానిపై ఆలోచన చేయాలన్నారు. దీనిపై మనం ఏది చెప్పినా తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. వీటన్నింటిపై పక్కాగా ప్రణాళిక రూపొందించి వీలైనంత త్వరగా ఆ ప్రక్రియ పూర్తి చేయాలి..ప్రభుత్వ కార్యాలయా ల్లో అవినీతి కారణంగా అలసత్వం,రెడ్‌టెపిజం పెరిగితే తీవ్రస్థాయిలో చర్యలుంటాయన్నారు.ఒక నిర్దిష్ట కాల వ్యవధిలో అవినీతి కేసులను పరి ష్కరించాలన్నారు. ఇందుకు దిశ వంటి చట్టాన్ని అమలులోకి తీసుకుని రావాల్సి వుందన్నారు.

# ముందుకు వెళ్తున్న వెలుగొండ ప్రాజెక్టు

≫ పనులకు సంబంధించి కూడా చర్చించడం జరిగిందని వివరించారు. రెండో టన్నెల్ కేవలం 2.6 కిలోమీటర్ల తవ్వకం మాత్రమే మిగిలి ఉందని, ఈ పనులు కూడా రాబోయే నాలుగైదు నెలలో పూర్తి చేస్తామని ఇంజనీరింగ అధికారులు తెలిపారని దీంతో మేము కూడా దృడ సంకల్పంతో ఉన్నామని తెలిపారు. నీళ్ల విడుల చేస్తే ఏ పనులు చేయడం కుదరదని, హెడ్ రెగ్యులేటర్ నిర్మాణం మిగులు మిగతా పనులు జూన్, జూలైలో పూర్తి చేసుకుంటాయని తెలిపారు. దీంతో రెండో టన్నెల్ పూర్తయినా కాకపోయినా మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేస్తామని, రెండో సొరంగం నిర్మాణం కూడా ఈ ఏడాది సెప్టెంబరు అక్టోబరు నాటికి పూర్తి చేసుకుంటాయని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న ప్పుడు ఇచ్చిన హామీల మేరకు అధికారంలోకి వచ్చాక వెలుగొండ ప్రాజెక్టుకు సమృద్ధిగా నిధులు ఇవ్వడం జరి గిందని, దురదృష్టవశాత్తు కరోనా ప్రభావం వలన రెండు సంవత్సరాలు ప్రాజెక్టు నిర్మాణ పనులకు ఆటంకం కలిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఏడాది ప్రాజెక్టు పనులు పూర్తి రైతులకు సాగునీరు తాగు నీరు అందించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే ఆర్అండ్ఆర్ ప్యాకేజీ విషయంలోను, నిర్వా సితులకు కూడా న్యాయం చేసే దానికి కట్టుబడి ఉన్నామని టీటీడీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి వివరించారు.



ఆదివారం రాష్ట్రపతిభవన్‌లోని అమృత్ ఉద్యాన్‌ను సందర్శించిన సిజెఐ చంద్రచూడ్, న్యాయమూర్తులు

# అప్పర్ భద్రతో సీమకు నష్టం

≫ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని అప్పర్ భద్రకు జాతీయ హోదాను కల్పించడమేకాకుండా రూ.5300 కోట్లు నిధులు కేటాయించిం దన్నారు. రాష్ట్ర విభజన హామీల్లో ఒకటిగా ఉన్న పోలవరం ప్రాజెక్టుకు మాత్రం 2011 నాటి ధరలతోనే నిధులు కేటాయిస్తామని చెబుతూ, కర్ణాటకలో అప్పర్ భద్రకు మాత్రం కొత్త ధరలకు అనుగుణంగా నిధులు కేటాయించడం ఆ పార్టీ ద్వంద వైఖరికి అద్దం పడుతోందని విమర్శిం చారు. పక్క రాష్ట్రాల అభ్యంతరాలను సైతం పట్టించుకోకుండా ఈ ప్రాజెక్టు నిధులు కేటా యించడం అన్యాయమన్నారు. దీనికి వ్యతిరే కంగా ప్రజా ఉద్యమాన్ని రూపొందించాల్సిన అవసరముందని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ, రాయలసీమ ప్రాంతానికి నష్టం చేకూర్చు విధంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరు ఉందన్నారు. దీనికి వ్యతిరేకంగా ఐక్య ఉద్యమా లను చేపట్టాల్సి ఉందన్నారు. రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేంద్రంలోని బిజెపి సర్కార్ కర్ణాటకలో అనుమతుల్లేని ప్రాజెక్టుకు నిధులు కేటాయించిందని, సిపిఐ, ఎంఎల్, న్యూ డెమోక్రసి నాయకులు ఇండ్ల ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. మనావహక్కుల వేదిక నాయకులు ఎస్.ఎం.బాషా మాట్లాడుతూ, ఎటువంటి అనుమతుల్లేకుండా అక్రమ ప్రాజక్టుకు నిధులుకేటాయించి జాతీయ హోదాను కేటాయిం చడం ఇది అప్రజాస్వామికమైన చర్య అన్నారు. ఇది కేవలం రాయలసీమ ప్రాంతానికి జరిగిన అన్యాయంగానే చూడలేమని, ఇది ప్రజా స్వామిక విలువలకు విరుద్ధమైన దుర్మార్గమైన చర్య అని ఖండించారు. జలసాధనసమితి నాయకులు గం గిరెడ్డి మాట్లాడుతూ, ఈ సమస్యపై ప్రజా ప్రతిని ధులపై తీవ్రఒత్తిడి తీసుకురవాల్సిన అవసరముం దన్నారు. క్షేత్రస్థాయి నుండి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చి పెద్ద పోరాటాన్ని రూపొందించడం ద్వారానే ఈ ప్రాతానికి జరిగే అన్యాయాన్ని ఆప గలమని సూచించారు. ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు దాదా గాంధీ, ఎపి రైతు సం ఘం (సిపిఐ) జిల్లా కార్యదర్శి చెన్నప్ప, ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాలరంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, అనంత హక్కుల వేదిక నాయకులు రసూల్, ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి, డివైఎఫ్ఐ నాయకులు నరసింహారెడ్డి, సిఐటియు నాయకులు రామాంజినేయులు, రామిరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

# గన్‌మెన్‌ను సర్కార్‌కే గిఫ్ట్‌గా ఇచ్చేశా..

≫ ఆదివారం ఉదయం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తనను మానసికంగా హింసించేదుకే గన్‌మెన్‌లను తొలగించారని కోటంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాకు ప్రభుత్వం 2 + 2 గన్‌మెన్‌లను ఇచ్చింది. శనివారం ఇద్దరిని వాపసు తీసుకోవాలని ఆదేశించారు. నాకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నాకు అదనపు భద్రత కల్పించాలి. రక్షణ ఇవ్వాల్సింది పోయి ఉన్న వాళ్లను తొలగిస్తారా?.. ఇకపై ఎక్కడైనా ఒంటరిగా తిరుగుతా... ఏం భయపడను.. గన్‌మెన్‌లు చాలా బాధతో వెనక్కు వెళ్లారు. వారికి అండగా ఉ ంటూ మానసికంగా బలహీనపడను. రెట్టించిన ఉత్సాహంతో ముందుకెళ్తా, నా గొంతు ఇంకా పెరుగు తుందన్నారు. తగ్గేదేలే నా భద్రత పర్యవేక్షించే పోలీసులు అబద్దాలు మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎంపీ రఘురామకృష్ణరాజు కంటే పదింతల వేధింపులు నాకుంటాయి. నా ఖర్మ ఎలా ఉంటే అలాగే జరుగుతుందని ఆయన వ్యాఖ్యానించారు.

# కేంద్రం చేతుల్లోకి జెన్‌కోలు?

≫ 8.01 శాతం పెరిగి 67.72 మిలియన్ టన్నులకు పెరిగింది. కాగా బొగ్గుఆధారిత విద్యుత్ ఉత్పత్తి గత నెలలో 17.79 శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది జనవరిలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ కంటే ఈ ఏడాది జనవరిలో మొత్తంవిద్యుత్ ఉత్పత్తి 18.33 శాతం ఎక్కువగా ఉంది. అదే విధంగా మొత్తం విద్యుత్ ఉత్పత్తి గత ఏడాది డిసెంబరు నెలలో 128 మిలియన్ యూనిట్ల నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 8.56 శాతం వృద్ధిని నమోదు చేసింది.

# తెలంగాణలో నేటి నుంచి ‘హాత్ సే హాత్’
## జోడో యాత్రకు రేవంత్ సిద్ధం

**హైదరాబాద్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాథ్ జోడో అభియాన్ పాదయాత్రలు సోమవారం నుంచి ప్రారంభం అవు తున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్‌రావు ఠాక్రే తెలిపారు. ఆదివారం గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మేడారంలో టిపిసిసి అధ్యక్షులు అక్కడ ముఖ్య నాయకులు పాదయాత్రలో పాల్గొంటారన్నారు. రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రలో చేసిన ప్రధాన ప్రసంగాలను బిజెపి ఎనిమిదేళ్లలో దేశంలో చేసిన ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చార్జ్‌షీట్ రూపంలో జనంలోకి తీసుకుని వెళ్తామన్నారు. ఇక్కడ కెసిఆర్ ప్రభుత్వం చేపట్టిన, అవినీతి, అక్రమాలు, ప్రజావ్యతిరేక పనులపై చార్జ్ షీట్ విడుదల చేశామని, వీటిని ప్రజల్లోకి తీసుకుని వెళ్తామన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ సమావేశాలు కొనసాగున్న దృష్ట్యా ఆయా సభ్యులు ఇప్పుడు పాదయాత్రంలో వెసులుబాటు తీసుకుని పాల్గొంటారన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రలో పాల్గొంటున్నందున పార్లమెంటులో పాల్గొనే అవకాశం లేదన్నారు. అందరూ నాయకులు వారివారి నియోజకవర్గ వర్గాల్లో పాదయాత్ర చేస్తారన్నారు. వారివారి అవకాశాలను బట్టి ఇతర ప్రాంతాలలో కూడాపాల్గొంటారన్నారు. పాదయాత్రంలో జనంతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటారన్నారు. ప్రతిఇంటికి హాత్ సే హాత్ జోడో పోస్టర్‌ను అంటించి ఈ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎదిరిం చడానికి కాంగ్రెస్‌తో హాత్ చేయి కలపాలని కోరుతున్నామని, పాదయాత్ర పెద్ద ఎత్తున విజయవంతం అవుతుందన్నారు.

# నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** నిజామాబాద్‌లో భూ ప్రకంపనలు ప్రజలను బెంబేలెత్తించాయి. నిజామాబాద్ పరిసర ప్రాంతాల. భూమి కదలడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. భూకంప తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 3.1గా నమోదైంది. నిజామాబాద్‌కు 120 కిలోమీటర్ల దూరంలో, 5 కిలోమీటర్ల లోతులో మహారాష్ట్రలోని నాందేడ్‌కు సమీపంలో భూకంపం కేంద్రీకృతమైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారులు గుర్తించారు. ఆదివారం ఉదయం 8.12 గంటల ప్రాంతంలో భూకంపం వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ట్విట్టర్‌లో పోస్ట్ చేసింది. అయితే ఆదివా రం సంభవించిన భూ ప్రకంపనలతో స్థానికులు భయభ్రాంతులకు గురయ్యారు. ఇళ్ల నుండి బయ టకు వచ్చి పరుగులు తీశారు. ఈ భూకంపనం వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగ లేదని అధికారులు ప్రకటించారు. స్వల్పంగానే భూమి కంపించడంతో ప్రమాదం తప్పిందని అంటున్నారు. ఎటువంటి నష్టాలు జరుగకపోవడంతో అటు స్థానికులు, ఇటు అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా నిజామా బాద్ పరిసర ప్రాంతాల్లో భూకంపం సంభవించడం ఇది తొలిసారికాదు.గతంలోనూ అనేకమార్లు భూమి కనిపించింది. అలాగే గత ఏడాది డిసెంబరు 6వ తేదీన జహీరాబాద్ మండలం బిలాపూర్‌లో భూమి కంపించింది. ఇక 2021 అక్టోబరు 21వ తేదీన మంచిర్యాల,కరీంనగర్,రామగుండంలో భూప్రకం పనలు సంభవించగా, రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 4.0 డిగ్రీలుగా నమోదైంది. అంతేకాకుండా గతఏడాది అక్టోబరు15వతేదీన ఆదిలాబాద్ జిల్లా లో, 2021నవంబరు నెల 1వ తేదీన ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భూమి కంపించింది.

## వారం - వర్జ్యం

**6-2-2023 సోమవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
పాడ్యమి రా.01-05; ఆశ్లేష మ.02-21
వర్జ్యం తె.03-33 ల 05-18
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** భూ తగాదాలు తీవ్రమవుతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**వృషభం:** సన్నిహితుల సహకారం లభి స్తుంది. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**మిథునం:** సేవా కార్యక్రమాల్లో ఉత్సా హంగా పాల్గొంటారు. వాహన యోగం.

**కర్కాటకం:** చిరకాల కోరిక తీరుతుంది. కుటుంబంలో కలతలకు ఆస్కారం.

**సింహం:** అనుకోని అవాంతరాలు ఎదురైనా ముఖ్యమైన పనులు పూర్తి.

**కన్య:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహి స్తారు. వ్యాపారులకు పోటీ అధికం.

**తుల:** విదేశాల్లో వున్న ఆత్మీయుల నుండి శుభ సమాచారం అందుకుంటారు.

**వృశ్చికం:** విద్యార్థులకు అధిక శ్రమ ఉంటుంది. అనాథలకు ఆశ్రయమిస్తారు.

**ధనుస్సు:** కుటుంబ సమేతంగా శుభ కార్యా లకు హాజరవుతారు. రుణాలు మంజూరు.

**మకరం:** కుటుంబ సౌఖ్యం. ఆదాయానికి మించిన ఖర్చులు అసహనం కలిగిస్తాయి.

**కుంభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్య మైన పనుల్లో అవాంతరాలుంటాయి.

**మీనం:** శ్రమకు తగిన ప్రతిఫలం లభించక పోవచ్చు. సహనంతో ప్రవర్తించండి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ముషార్రఫ్ కన్నుమూత

≫ ప్రధాని నవాజ్‌షరీఫ్ ఆధ్వర్యంలోని ముస్లింలీగ్‌ప్రభుత్వంపై తిరుగుబాటుచేసారు. రెండేళ్లపాటు సైని కపాలకునిగాపనిచేసిన ముషారఫ్ ఆ తర్వాత పాకిస్థాన్ పగ్గాలుచేపట్టారు. అభిశంసనను తప్పించుకునేందుకు ఆయన తన పదవికి రాజీనామాచేసారు. షరీఫ్ తిరిగి అధికారంలోకి వచ్చాక ముషారఫ్ పాకిస్థాన్‌నుంచి పారిపోయి దుబాయ్‌లో తలదాచుకున్నారు. 2016 నుంచి ముషారఫ్ దుబాయిలోనే ఆశ్రయం పొందు తున్నారు. గడచిన కొద్దికాలంగా అమైలాయిడోసిస్ అనే అత్యంత అరుదైన అస్వస్థతతో ముషారఫ్ బాధపడు తున్నారు. చికిత్సపొందుతూనే ఆయన మరణించినట్లు కుటుంబసభ్యులు ప్రకటించారు. కార్గిల్‌యుద్ధానికి ప్రధాన కారకుడు ముషారఫ్ అని చెతూ ఉంటారు. అయితే ముషారఫ్ భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు పాకిస్థాన్‌కు తిరిగి తీసుకువెళతారా? లేదా? భారత్‌లో అనేదానిపై అధికారిక ప్రకటన వెలువడలేదు. గత ఏడా దిగా ఆయనను పాకిస్థాన్ తీసుకెళ్లేందుకు కుటుంబసభ్యులు ప్రయత్నిస్తున్నారు. తనకు జీవితాంతం స్వదేశంలో గడపాలని ఉందని వీలైనంత త్వరగా పాకిస్థాన్‌కు తిరిగి వెళ్లాలని ఉందని గతంలో ముషారఫ్ తన కోరికను బయటపెట్టారు. పాకిస్థాన్ కొత్తగా ఏర్పాటయిన తర్వాత భారత్‌నుంచి ముస్లింలు పెద్దసంఖ్యలో అక్కడికివెళ్లారు. ముషారఫ్‌కు నాలుగేళ్లవయసున్నపుడు ఆయన కుటుంబం కూడా పాకిస్థాన్‌కు వెళ్లింది. ముషారఫ్ తండ్రి విదేశాంగ మంత్రిత్వశాఖలో పనిచేయగా తల్లి టీచర్‌గా పనిచేసారు. 18 ఏళ్లవయసులో ముషారఫ్ సైన్యంలో చేరారు. ఆర్మీచీఫ్ కాకముందు ఎలైట్ కమాండో విభాగానికి అధిపతిగా పనిచేసారు. 2007మార్చి 9న అప్పటి పాకిస్థాన్‌ప్రధాన న్యాయమూర్తి ఇఫ్తికార్ మహ్మద్‌చౌదరిని ముషారఫ్ సస్పెండ్ చేయడం రాజకీయ ప్రకంపనలురేపింది. 2008లో అధ్యక్షపదవినుంచివైదొలగాలని రాజకీయ పార్టీలు ఆయ నపై ఒత్తిడితెచ్చాయి. అదే సంవత్సరం 26/11 దాడులుజరగడంలో అప్పటినుంచి భారత్‌పాకిస్థాన్‌లమధ్య సంబందాలు పూర్తిగా క్షీణించాయి. 1971సంవత్సరంలో భారత్ పాక్‌మధ్య యుద్ధంజరిగిన సమయంలో పర్వేజ్‌ముషారఫ్ ఆదేశ స్పెషల్ సర్వీస్‌గ్రూప్ కమాండోగా పనిచేస్తున్నాడు. యుద్ధం అనంతరం బంగ్లాదేశ్ ఆవిర్భవించడంతోముషారఫ్ పగతోరగిలిపోయాడు. భారత్‌పై ద్వేషాన్ని మరింతపెంచుకున్నాడు. సమయంకోసం కాచుకున్నమ ఉషారఫ్ 1998లో కార్గిల్‌పర్వత సానువుల్లో కయ్యానికి కాలుదువ్వాడు. కానీ ఫలితం రాలేదు. పాక్‌సైన్యం మరోసారి అవమానం పాలయి వెనక్కిమళ్లాలిసిచ్చింది. 1996 నాటిక ఇపర్వేజ్ పాక్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్‌హోదాలో ఉండగా బేనజీర్‌భుట్టోప్రధానిగా ఉన్నారు. కాశ్మీర్‌పైమెరుపుసైనిక చర్య చేపట్టాలని భుట్టోకు ఆయన సూచించాడు. ఆమె అందుకు నిరాకరించారు. 2006లో ఒక ఇంటర్వ్యూలో బేనజీర్ స్వయంగా ఈ విషయం వెల్లడించారు. అయితే ఎవరైతే ఆతడి పదోన్నతికి ప్రోత్సహం ఇచ్చారో ఆయన్నే పదవీచ్యుడిని చేసి గద్దెనెక్కిన ముషారఫ్ నక్కజిత్తులు అనేకం వేస్తుంటారని ప్రతీతి. దీనికితోడు సరిహద్దుల్లోని సియాచిన్‌లో భారత్‌పట్టును ఆయన ఎంతమాత్రం సహిం చలేకపోయాడు. అందుకే కార్గిల్ చొరబాటుకు ప్రతిపాదించారు. యుద్ధపరిణామాలపై భుట్టో దీనిపై వెనక్కి తగ్గారు. కానీ ముషారఫ్ మాత్రం ఈ అంశం వదిలిపెట్టకుండా 1999నుంచి మార్చి మే మధ్య కార్గిల్ ప్రాం తంలోకి రహస్యంగా పాక్ సైన్యాన్ని చొరబాట్లకు ప్రోత్సహించారు. వెనువెంటనే గుర్తించిన భారత్ యుద్ధం ప్రారంభించడంతో పాక్ సైన్యం తోకముడిచింది.

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:05/02/23

DAY - SINGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 534253
2nd Prize Rs.7000/- 33576
3rd Prize Rs.3500/-
16348 18766 32057 33529 40458
55491 58660 70422 78926 98696
4th Prize Rs.200/-
3310 4490 4610 5945 6680 6962 7225
8044 8553 9705
5th Prize Rs.100/-
0725 1301 4042 6683 7007 7272 7469
7485 8128 8867
6th Prize Rs.50/-
0309 1921 3557 5250 6554 8018 9075
0324 2012 3881 5327 6593 8040 9085
0348 2098 3890 5406 6607 8367 9099
0388 2109 3892 5505 6648 8508 9104
0667 2198 3953 5567 6742 8521 9265
0810 2236 3983 5613 6818 8604 9487
1037 2462 4169 5805 6864 8628 9594
1054 2641 4233 5826 6889 8630 9620
1218 2723 4592 5848 6950 8702 9651
1326 2757 4606 6032 6975 8843 9730
1370 2858 4650 6084 7089 8879
1400 2912 4760 6144 7314 9016
1422 3102 4839 6194 7429 9027
1448 3388 5107 6233 7740 9045
1627 3496 5147 6451 7784 9058

DAY - KUIL SERIES Dr No:172
1st Prize Rs.100000/- 692587
2nd Prize Rs.7000/- 84807
3rd Prize Rs.3500/-
38714 46472 48330 48729 54506
69247 69872 80686 90485 97640
4th Prize Rs.200/-
0131 3182 3497 5744 7622 7662 7734
7945 8339 9126
5th Prize Rs.100/-
0390 1023 2586 3107 4797 5835 6165
7247 7586 8883
6th Prize Rs.50/-
0000 1605 3541 4597 5874 7506 9114
0138 1609 3655 4703 5952 7597 9248
0277 1744 3727 4825 6002 7825 9267
0315 1889 3904 4890 6078 7864 9286
0440 1966 3919 4926 6130 7871 9452
0676 2047 4137 4956 6436 7927 9669
1016 2175 4139 5016 6512 8022 9799
1148 2184 4148 5134 6708 8055 9864
1182 2248 4342 5205 6761 8063 9904
1209 2809 4373 5276 6823 8207 9998
1341 2847 4444 5427 6884 8281
1398 3265 4445 5507 6944 8443
1499 3316 4522 5609 7116 8447
1529 3327 4539 5666 7128 8756
1576 3416 4556 5798 7464 8893

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:05/02/23

DAY - ROSA SERIES Dr No:172
1st Prize Rs.100000/- 952746
2nd Prize Rs.7000/- 50467
3rd Prize Rs.3500/-
02308 42055 45584 49132 57153
71588 73283 77341 86435 98403
4th Prize Rs.200/-
0483 1213 1416 2089 3920 5122 5559
6019 8267 8774
5th Prize Rs.100/-
0244 1827 3629 3969 5086 7841 7872
7951 8363 9474
6th Prize Rs.50/-
0010 2202 3576 4822 6024 7348 8868
0262 2322 3630 4953 6238 7393 8926
0283 2402 3682 4970 6282 7423 9300
0340 2488 3793 5012 6345 7564 9487
0498 2543 3829 5080 6503 7774 9627
0499 2749 3860 5123 6567 7936 9735
0527 2751 3922 5234 6633 8072 9834
0601 2882 3939 5369 6670 8085 9856
0931 3121 4115 5419 6671 8160 9866
0942 3153 4276 5472 6887 8206 9905
1038 3182 4356 5505 7059 8373
1709 3242 4371 5578 7119 8375
1851 3394 4565 5696 7195 8377
1904 3404 4669 5832 7212 8454
2008 3535 4809 5953 7305 8754

DAY - DEAR SERIES Dr No:172
1st Prize Rs.100000/- 384269
2nd Prize Rs.7000/- 90670
3rd Prize Rs.3500/-
01512 10050 16738 18656 27864
32104 34505 49202 66298 79723
4th Prize Rs.200/-
1430 2229 3505 4210 5202 7771 7995
8094 8603 8916
5th Prize Rs.100/-
1827 2457 2902 6099 7160 7431 7492
8971 9686 9750
6th Prize Rs.50/-
0016 1632 3155 4849 6297 7823 9114
0017 1657 3230 4905 6321 7862 9243
0167 1731 3502 4970 6450 7867 9299
0239 1743 3643 4981 6583 7896 9304
0256 1989 3680 4989 6727 7920 9512
0306 2139 3838 5013 6895 7942 9735
0318 2217 4114 5195 7012 7983 9856
0320 2316 4387 5306 7232 8137 9905
0377 2340 4397 5467 7299 8517 9966
0533 2366 4489 5705 7507 8664 9995
0804 2418 4587 5813 7682 8691
0815 2588 4651 6026 7706 8711
1243 2692 4783 6173 7777 8851
1250 2745 4809 6194 7797 9025
1619 3147 4829 6251 7815 9079

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:05/02/23

DAY - THANGAM SERIES Dr No:172
1st Prize Rs.100000/- 479125
2nd Prize Rs.7000/- 61126
3rd Prize Rs.3500/-
00031 00429 02867 30211 49849
54692 80387 92093 95620 99365
4th Prize Rs.200/-
1626 2510 3162 3715 3903 4037 4458
5307 6022 9267
5th Prize Rs.100/-
0616 1072 1768 1825 3212 3378 3536
4103 6329 9033
6th Prize Rs.50/-
0290 1940 3553 5790 6671 7467 9131
0304 1958 3609 5913 6707 7598 9224
0331 1962 4021 5958 6782 7843 9334
0343 2112 4146 5966 6810 7979 9504
0405 2130 4718 6006 6825 7988 9584
0610 2216 4724 6088 6848 7995 9664
0909 2751 5028 6158 6866 8033 9683
0916 2789 5034 6184 6891 8234 9716
0996 3002 5145 6187 7007 8398 9798
1066 3105 5177 6250 7010 8504 9982
1122 3279 5323 6343 7030 8524
1250 3399 5500 6506 7058 8787
1507 3424 5673 6511 7320 8886
1612 3449 5680 6525 7439 9054
1837 3480 5693 6669 7449 9075

DAY - VAIRAM SERIES Dr No:31
1st Prize Rs.50000/- 217354
2nd Prize Rs.7000/- 33701
3rd Prize Rs.3500/-
18280 25598 41538 42339 42505
43131 49754 68826 71953 93471
4th Prize Rs.200/-
0006 0239 2079 2289 3018 3192 4157
4630 7428 9380
5th Prize Rs.100/-
1016 1404 1667 2877 3688 4112 4616
4837 8988 8992
6th Prize Rs.50/-
0181 1336 3674 4891 5975 7526 8547
0327 1429 3760 5104 5979 7712 8651
0415 1481 3776 5110 5989 7794 8666
0657 1635 3829 5128 6013 7824 8848
0746 1780 3925 5148 6257 7835 8996
0845 1974 4222 5184 6505 7911 9531
0915 1998 4284 5370 7053 7988 9596
0953 2676 4302 5475 7058 8001 9650
1054 2950 4375 5542 7236 8091 9658
1104 2998 4448 5564 7239 8190 9957
1190 3005 4472 5657 7300 8251
1205 3206 4676 5668 7321 8358
1235 3491 4681 5696 7344 8367
1267 3548 4754 5735 7427 8414
1315 3584 4794 5920 7493 8483

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:05/02/23

DAY - NALLANERAM SERIES Dr No:172
1st Prize Rs.50000/- 715368
2nd Prize Rs.7000/- 77027
3rd Prize Rs.3500/-
15468 18848 38364 39806 51888
62627 70531 72922 75622 79502
4th Prize Rs.200/-
1168 1381 2300 3644 4808 4980 7955
8871 9591 9751
5th Prize Rs.100/-
1960 2010 3069 3673 4412 5821 6819
7002 7820 7845
6th Prize Rs.50/-
0343 1822 3567 4876 6946 8134 9249
0344 1929 3690 4996 7241 8219 9313
0474 1992 3738 5053 7264 8336 9322
0584 2086 3849 5141 7267 8556 9456
0706 2146 3923 5201 7392 8854 9461
0907 2179 4059 5207 7396 8918 9511
1018 2184 4076 5232 7465 8942 9541
1280 2234 4122 5309 7499 9013 9603
1295 2268 4221 5805 7660 9045 9716
1332 2624 4296 5900 7871 9065 9743
1449 2741 4478 6081 7904 9079
1470 3133 4490 6465 7987 9096
1554 3146 4527 6555 7989 9167
1589 3298 4558 6618 8029 9218
1821 3478 4614 6919 8031 9225

DAY - MANI SERIES Dr No:31
1st Prize Rs.50000/- 751283
2nd Prize Rs.7000/- 36245
3rd Prize Rs.3500/-
06391 14027 15325 17374 23072
29350 30842 85368 92414 99617
4th Prize Rs.200/-
0687 0723 2719 4573 5542 6528 7149
8823 9143 9954
5th Prize Rs.100/-
1105 3094 3137 3566 6188 6417 6809
7967 9512 9997
6th Prize Rs.50/-
0003 2203 3577 5389 6372 8131 9221
0013 2307 3612 5393 6415 8251 9240
0211 2416 3991 5543 6639 8277 9390
0271 2462 4026 5646 6682 8287 9411
0565 2551 4045 5647 6753 8347 9578
0667 2633 4051 5677 6873 8435 9686
0693 2659 4179 5681 6965 8467 9912
0744 2692 4191 5694 7142 8511 9918
0837 2704 4231 5793 7459 8602 9963
1233 2798 4241 5800 7475 8653 9976
1423 3010 4367 5835 7611 8668
1455 3124 4383 5889 7637 8685
1718 3467 5090 5951 7872 8747
1781 3474 5183 6026 7945 8755
2137 3561 5327 6199 7969 8890

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:05/02/23

DAY - KUMARAN SERIES Dr No:172
1st Prize Rs.50000/- 132323
2nd Prize Rs.7000/- 66731
3rd Prize Rs.3500/-
14120 18525 18904 26831 28937
32925 36567 37154 75164 79942
4th Prize Rs.200/-
0710 2815 3418 4757 4854 6524 6754
7101 9036 9714
5th Prize Rs.100/-
2274 2986 4053 4879 5127 5273 9131
9373 9724 9896
6th Prize Rs.50/-
0158 2288 3689 4974 6621 7876 9261
0447 2434 4024 4979 6657 7941 9357
0837 2548 4199 5160 6675 7960 9445
0915 2679 4293 5194 6745 8527 9542
0972 2849 4394 5328 6851 8767 9601
1241 2880 4572 5496 6914 8772 9650
1650 3096 4610 5610 6918 8866 9824
1919 3288 4655 5942 7007 8894 9830
1990 3340 4668 5973 7014 8942 9887
1994 3377 4693 6032 7015 9005 9895
2028 3522 4696 6084 7160 9037
2046 3552 4715 6133 7298 9056
2058 3569 4801 6140 7553 9117
2261 3665 4947 6227 7682 9184
2275 3674 4970 6397 7830 9218

DAY - VISHNU SERIES Dr No:172
1st Prize Rs.50000/- 546347
2nd Prize Rs.7000/- 63738
3rd Prize Rs.3500/-
18148 23024 27314 27822 30572
32157 33339 35945 38162 70262
4th Prize Rs.200/-
0585 2318 2461 2950 4669 4888 5055
7221 7248 9819
5th Prize Rs.100/-
0693 3460 3603 3980 4826 4981 5841
8536 8612 8978
6th Prize Rs.50/-
0302 2203 4037 5404 6916 7969 9155
0414 2228 4202 5405 6990 8187 9193
0764 2283 4204 5658 7049 8230 9329
0807 2439 4220 5862 7261 8262 9330
0812 2678 4375 5970 7288 8263 9340
0818 2695 4384 6067 7411 8386 9359
0896 2810 4595 6236 7535 8734 9790
0908 2814 4689 6348 7569 8773 9807
0999 2856 4737 6357 7608 8779 9852
1083 2897 4741 6378 7641 8816 9920
1282 3018 4856 6379 7780 8936
1417 3064 4863 6636 7790 8998
1792 3834 4875 6715 7894 9078
1938 3925 5172 6845 7901 9084
1967 3943 5336 6846 7936 9104

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:05/02/23

SWARNALAXMI SERIES Dr No:172
1st Prize Rs.50000/- 831436
2nd Prize Rs.7000/- 42642
3rd Prize Rs.3500/-
18908 29436 31239 31768 42238
53624 64426 75523 86415 97629
4th Prize Rs.200/-
0161 2229 3097 3834 4358 5434 7277
7617 8107 9052
5th Prize Rs.100/-
0651 2422 2731 4431 5543 6217 6299
6389 6819 6832
6th Prize Rs.50/-
0018 1669 3238 4422 5327 7391 9234
0103 1739 3339 4470 5346 7685 9304
0284 2003 3392 4572 5471 7806 9328
0289 2153 3428 4736 5474 7904 9382
0364 2249 3453 4764 5537 7949 9502
0387 2265 3602 4814 5540 7977 9573
0494 2324 3865 4854 5731 8036 9691
0868 2344 3942 4898 6000 8110 9749
1067 2397 3953 4918 6288 8345 9812
1093 2404 3987 5033 6292 8610 9956
1165 2411 4192 5034 6388 8623
1216 2438 4284 5083 6727 8691
1315 2530 4314 5094 6730 8696
1431 2923 4379 5111 7238 8828
1487 2987 4411 5211 7330 9041

DAY - LION SERIES Dr No:31
1st Prize Rs.50000/- 241232
2nd Prize Rs.7000/- 74282
3rd Prize Rs.3500/-
17508 28477 39129 39836 41739
52119 63440 74666 85331 96351
4th Prize Rs.200/-
0021 1192 2557 4516 5326 5752 6178
6557 6733 7911
5th Prize Rs.100/-
0038 0648 1813 4458 5154 5155 6003
6881 8384 8629
6th Prize Rs.50/-
0010 1166 2685 4002 5510 7233 8922
0092 1514 2696 4078 5525 7295 9165
0115 1617 2721 4206 5572 7408 9167
0268 1699 2924 4388 5720 7444 9250
0395 1777 3006 4398 5919 7547 9299
0476 1790 3007 4547 6009 7669 9344
0539 1876 3070 4999 6076 7689 9472
0750 2058 3109 5034 6130 7832 9808
0783 2106 3394 5038 6383 7840 9948
0787 2277 3398 5204 6768 8005 9974
0794 2390 3529 5255 6921 8011
0906 2473 3618 5259 6944 8163
0939 2529 3686 5299 6960 8251
0969 2560 3746 5362 7052 8704
1078 2621 3892 5441 7217 8887

06-02Pg3exHMNWJQE:Layout 1 2/6/23 12:06 AM Page 1




జాతీయ క్రీడాకారిణి ఆశా మాలవ్యను అభినందనందిస్తున్న గవర్నర్ బిశ్వభూషణ్

## జాతీయ క్రీడాకారిణి ఆశా మాలవ్యకు గవర్నర్ బిశ్వభూషణ్ అభినందన,సత్కారం

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ క్రీడాకారిణి, పర్వతారోహకురాలుగా గుర్తింపు పొందిన ఆశా మాలవ్యను ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందించారు. ఆమెకు చిరు సత్కారం చేసారు. మహిళా భద్రత, సాధికారత జాతీయ సమగ్రత, పర్యావరణ పరిరక్షణ, సాంస్కృతి, చారిత్రక అవగాహన కోసం ఆశా మాలవ్య తన స్వరాష్ట్రం మధ్యప్రదేశ్‌లోని రాజ్‌ఘర్‌జిల్లాలోని నతారామ్ గ్రామం నుంచి సైకిల్‌పై దేశ పర్యటన ప్రారంభించారు, ఈ పర్యటనలో ఆమె లక్ష్యం 26 రాష్ట్రాల్లోని 25వేల కిలో మీటరు. అందులో ఆమె ఇప్పటికే ఏపీతో సహా 8 రాష్ట్రాల్లో 8,555 కిలో మీటర్ల సైకిల్ పర్యటన పూర్తి చేసారు. ఆదివారం నాటికి విజయవాడకు ఆమె చేరారు. ఆమె ఈ సందర్భంగా గవర్నర్ హరిచందన్‌ను రాజ్ భవన్‌లో కలుసుకున్నారు. ఆమె ధైర్యాన్ని, మనో నిబ్బరతను గవర్నర్ అభినందించారు. మంచి ఆశయంతో ముందుకు సాగుతున్న ఆశా తన లక్ష్యాన్ని సాధించాలని ఆకాంక్షించారు. ఆమెకు చిరు సత్కారంచేసారు. గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా, సంయుక్త కార్యదర్శి సూర్య ప్రకాశ్, ఉప కార్యదర్శి నారాయణ స్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జిఓ-1 రద్దుపై మొండి వైఖరి కొనసాగిస్తే ఆందోళన

### బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర

**విజయవాడ(గవర్నర్‌పేట),ఫిబ్రవరి 5,ప్రభాతవార్త:** జిఓ-1 రద్దు విషయంలో ప్రభుత్వం తన మొండి వైఖరిని కొనసాగిస్తే మార్చిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆందోళనా కార్యక్రమాలను చేపడతామని బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది సుంకర రాజేంద్రప్రసాద్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. జిఓ.1ను రద్దు చేయాలని కోరుతూ రద్దు పోరాట ఐక్య వేదిక అధ్వర్యంలో పోరాట వేదిక కన్వీనర్ ముప్పాళ్ళ సుబ్బారావు అధ్యక్షతన మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు గత కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో రద్దు పోరాట వేదిక కన్వీనర్,బార్


సమావేశంలో మాట్లాడుతున్న బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్

కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేకతను ఏమాత్రం గౌరవించకుండా రాజ్యాంగ వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని,దీనిని తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. జిఓ-1 రద్దు పోరాటాన్ని తీవ్రతరం చేయాలని ఈ సందర్భంగా సమావేశం నిర్ణయించింది. ఈ నెల 19న మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర వ్యాపిత సదస్సును జరపాలని, ఈ సదస్సుకు రాజకీయ పార్టీల రాష్ట్ర నాయకులు,పౌరహక్కుల, మేధావుల,ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానించి భవిష్యత్ కార్యక్రమాలను రూపకల్పన చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అదే సందర్భంలో ఉద్యమాన్ని జిల్లా స్థాయి వరకు తీసుకెళ్ళాలని నిర్ణయించారు. సమావేశంలో సిపిఐ నాయకులు కె.రామకృష్ణ, సిపిఎం నాయకులు వై.వెంకటేశ్వరరావు,టిడిపి నాయకులు నెట్టెం రఘురాం,కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకర పద్మశ్రీ,ఆర్‌పిఐ నాయకులు పెట్ల వరప్రసాద్,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు డి.హరినాథ్,అమరావతి జెఎసి నాయకులు పోతుల బాలకోటయ్య,మహిళానాయకులు అక్కినేని వనజ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు,కెవిపిఎస్‌నాయకులుఎ.మాల్యాద్రి,శ్రామిక మహిళా నాయకులు డి.రమాదేవి,నవక్రాంతి పార్టీనాయకులు ప్రజానాట్యమండలి నాయకులు పిచ్చయ్య, ఎఐవైఎఫ్,ఏఐఎస్‌ఎఫ్ నాయకులు పాల్గొని ఐక్య వేదిక కార్యక్రమాలకు మద్దతు పలికారు.



## తలశిల రఘురామ్ భార్య భౌతిక కాయానికి నివాళి అర్పించిన సిఎం జగన్ దంపతులు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి కార్యనిర్వాహక కార్యక్రమాల సమన్వయకర్త,ఎంఎల్‌సీ తలశిల రఘురామ్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది.ఆయన సతీమణి స్వర్ణకుమారి ఆకస్మికంగా అనారోగ్యంతో మరణించారు.ఈ సమాచారం తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసారు.ఆదివారం మధ్యాహ్నం ఆయన సతీసమేతంగా రఘురామ్ ఇంటికి వెళ్ళి ఆయనను ఓదార్చారు. రఘురామ్ భార్య భౌతిక కాయంపై భార్య భారతీతో కలిసి పుష్పవలయాన్ని ఉంచి నివాళులర్పించారు.రఘురామ్‌ను ఆయన పిల్లలను సీఎం జగన్ దంపతులు ఓదార్చారు.తలశిలకు ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామని వారు తెలిపారు.తలశిల భార్యమృతి పట్ల ఏపీ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తీవ్రవిచారాన్ని వ్యక్తం చేసారు.రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన సంతాప ప్రకటనలో తలశిలకు ఈ విషాద ఘటన తీరని లోటుని మిగిల్చిందన్నారు. ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను,పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,మంత్రులు జోగి రమేష్,బొత్సా సత్యనారాయణ,ఆదిమూలపు సురేష్,తానేటి వనిత,ఎంఎల్ఏలు రక్షణనిధి,వసంత కృష్ణప్రసాద్,మొండితోక జగన్మోహనరావు,ఎంఎల్‌సీ మొండితోక అరుణ్‌కుమార్‌లు స్వర్ణకుమారి మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసారు.

# పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు

**విజయవాడ,ఫిబ్రవరి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్షా ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. మొత్తం 4,59,182 మంది అభ్యర్థులు రాతపరీక్షకు హాజరయ్యారు. వారిలో 95,208 మంది ఉత్తీర్ణత అంటే అర్హత సాధించారు. ఈ పరీక్షల్లో 200లకు 80 మార్కులు అంటే 40శాతం, బీసీలకు 200లకు 70 మార్కులు అంటే 35శాతం, ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికులకు 200లకు 60 మార్కులు అంటే 30శాతం అర్హతగా నిర్ణయించి ప్రాథమిక రాత పరీక్ష జరిపారు. వీరికి భౌతికంగా శారీర దారుఢ్య పరీక్ష జరగాల్సి వుంది. మొత్తం 6,100 పోస్టులకు ఏపీ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందు కోసం 5,03,487 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు గరిష్ఠ వయో పరిమితిని ప్రభుత్వం పెంచింది. గత నెల 22న తేదీన ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం 997 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరిగాయి. పరీక్షలు ముగిసిన వెంటనే కీని ప్రభుత్వ (రిక్రూట్‌మెంట్‌బోర్డు) విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలకు గత నెల 25 వరకు అవకాశం ఇచ్చారు. దాని మీదట 2261 అభ్యంతరాలు వెల్లడయ్యాయి. వీటిని అనుసరించి మూడు ప్రశ్నలు మార్చారు. తుది కీని వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ రోజు పరీక్ష ఫలితాలను విడుదల చేసారు. ఈఫలితాలకు సంబంధించిన ఓఎంఆర్ షీట్లను ఈ రోజు నుంచి మంగళవారం వరకు డౌన్‌లోడ్ చేసుకోవడానికి సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. వీటికి సంబంధించిన ఈ పరీక్షలకు సంబంధించి రెండవ దశ దరఖాస్తులు ఆన్‌లైన్‌లో లభ్యమవుతాయి. 13 వతేది నుంచి 20వ తేదీ వరకు లభ్యమవుతాయి. పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ ఫలితాలు, అనంతర పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు 9441450639/ 9100203323లను సంప్రదించవచ్చును.

# రాష్ట్రాభివృద్ధికి మూడురాజధానులు అవసరం

### విభజన సమయంలో తీవ్ర అన్యాయం జరిగింది

### తిరుమలలో ప్రభుత్వసలహాదారు సజ్జల



**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం విభజన సమయంలో తీవ్రఅన్యాయం జరిగిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మూడు రాజధానులే మార్గమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఉద్ఘాటించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో మూడు రాజధానులుంటేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా నిలిచిందని, ఆదర్శవంతమైన రాష్ట్రంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. వైఎస్ జగన్ నాయకత్వంలో రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమాభివృద్ధి, భవిష్యత్‌లో కూడా ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నానని అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌కు ప్రజాదరణ వెయ్యిరెట్లుపెరిగిందని సజ్జల అన్నారు. రాష్ట్రం విభజన సమయంలో జరిగిన తీవ్ర అన్యాయంతో ఇబ్బందులు పడుతున్నామని, ప్రత్యేక హోదాతోబాటు రాష్ట్రానికి ఇతర ప్రయోజనాలు రావాలని అన్నారు. ఆదివారం ఉదయం తిరుమలకు విచ్చేసిన సజ్జలరామకృష్ణారెడ్డితో బాటు ఉపముఖ్యమంత్రి నారాయణ స్వామి, చంద్రగిరి ఎమ్మెల్యే, తుడ ఛైర్మన్ ప్రభుత్వ విఫ్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తిరుమలేశుని దర్శించుకున్నారు. అనంతరం వేదాశీర్వచనం అందుకున్న సజ్జల ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడారు.

# అందుబాటులోకొచ్చిన నూతన పరకామణి భవనం

### లెక్కింపు ఆరంభించిన టిటిడి ఉద్యోగులు

### భక్తులు వీక్షించేలా క్యూలైన్లు ఏర్పాటు





**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అధునాతన సౌకర్యాలతో తిరుమలలో నిర్మించిన నూతన పరకామణి భవనం ఆదివారం ఉదయం నుంచి అందుబాటులోకొచ్చింది. మాఘమాసం పౌర్ణమి ఘడియల వేళ ఆదివారం ఉదయం 5.30గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలోపల నుండి 12 హుండీలు చిన్నలిఫ్ట్ సహాయంతో లారీల్లో పరకామణి భవనానికి తరలించారు. ఈ భవనంలో నోట్లు, చిల్లరనాణేలు వేరుచేసి లెక్కింపు ఆరంభమవడంతో భక్తులు కూడా వీక్షించేందుకు వీలుగా క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. ఉదయం నూతన పరకామణి భవనంలో శాస్త్రోక్తంగా పెద్దజీయర్,చిన్నజీయర్‌స్వాముల ఆశీస్సులతో ఆలయ వేదపండితులు, అర్చకులు వాస్తు హోమం, గోపూజ, శ్రీవారి చిత్రపటానికి ప్రత్యేక పూజ లు నిర్వహించారు. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి స్వీయపర్యవేక్షణలో నూతన పరకామణి భవనంలో హుండీ లెక్కింపులు మొదలయ్యాయి. టిటిడి సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, పరకామణి డిప్యూటీ ఇఒ ఇన్‌ఛార్జి రాజేంద్రకుమార్, ఇఇలు శ్రీహరి, జగన్మోహన్‌రెడ్డి, డిఇ రవిశంకర్‌రెడ్డి, విజిఓ బాలిరెడ్డి ,పరకామణి ఉద్యోగులు పాల్గొన్నారు. ఆలయంలోని అన్ని హుండీలు ఇకపై పరకామణి భవనానికి చేరుకుంటాయి. నెలరోజుల తరువాత ఆలయంలోపల పరకామణి మండపాన్ని భక్తులు కూర్చునేందుకు వీలుగా తీర్చిదిద్దనున్నామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. అనంతరం పరకామణి లెక్కింపును ఇఒ పరిశీలించిన తగిన సూచనలు చేశారు. 23కోట్ల రూపాయలతో బెంగుళూరుకు చెందిన దాత మురళీకృష్ణ నూతన పరకామణి భవనాన్ని నిర్మించిన విషయం విదితమే. 2022 సెప్టెంబర్ 28న ఈ భవనాన్ని లాంఛనంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు.

# ప్రయోగ వేదిక వద్ద స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్

### 10న ప్రయోగానికి సర్వంసిద్ధం

**శ్రీహరికోట (తడ),ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి ఈ నెల 10న ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్ ప్రయోగానికి తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఆదివారం ఘన ఇంధన అనుసంధాన భవనం నుంచి మొదటి లాంచ్‌ప్యాడ్‌కు రాకెట్‌ను తరలించారు. శ్రీహరికోటలో ఇస్రో శాస్త్రవేత్తలు ఈ రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేయడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఇస్రోకు విభిన్న తరహా రాకెట్లు తయారు చేయడం కొత్తకాదు. ముఖ్యంగా స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌ను ప్రారంభించినప్పుడు అది చాలా చిన్నసైజు రాకెట్ కాబట్టి ప్రయోగం సక్సెస్ అవుతుందని అంతా భావించారు. అయితే గత ఏడాది ఆగస్టు 7న ఎస్ఎస్ఎల్‌వి డి1 పేరుతో ప్రయోగించిన సిరీస్‌లోని తొలి ప్రయోగం విఫలమైంది. ఇస్రోకు సిరీస్ తొలి గండం తప్పలేదు. ఈసారి మొక్కవోని దీక్షతో శాస్త్రవేత్తలు ఈ సిరీస్‌లో రెండో రాకెట్‌ను రూపొందించి ప్రస్తుతం ప్రయోగానికి సిద్ధం చేశారు.రాబోయే నెలల్లో అతిపెద్ద రాకెట్ల ప్రయోగాలు ఉన్న కారణంగా ఈచిన్నరాకెట్‌ను ఖచ్చితంగా విజయవంతం చేసి ఇనుమడించిన ఉత్సాహంతో ముందుకు సాగాలని శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.


రాకెట్ పయనానికి జెండా ఊపుతున్న షార్ అధికారులు

# మహాశివరాత్రిలో పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత

### మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్‌గా ఆర్‌డిఒ రామారావు బాధ్యతల స్వీకరణ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళ హస్తి మున్సిపాలిటికి 2019లో జరగాల్సిన మున్సిపల్ ఎన్నికలు జరగలేదు. 2021లో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటిలకు ఎన్నికలు జరిగినా కోర్టులో చుట్టుపక్కల గ్రామాల విలీనంపై కోర్టుల్లో వ్యాజ్యాలతో జరగలేదు.ఇక గత ఏడాది జిల్లాల పునర్విభజనతో తిరుపతి జిల్లాలో శ్రీకాళ హస్తి వచ్చింది. అయితే ఇక్కడి మున్సిపాలిటికి గతంలో తిరుపతి ఆర్‌డిఓ ప్రత్యేకాధికారిగా ఉండే వారు. నాలుగు నెలలుగా ఇక్కడి మున్సిపాలిటికి ప్రత్యేకాధికారి లేకుండా పరిపాలన సాగింది.గత నెల 21న ప్రభుత్వం శ్రీకా ళహస్తి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ఆర్‌డిఓ రామారావును నియమించింది. కానీ ఆయన సెలు వులో ఉండటంతో ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.


సమీక్షిస్తున్న ప్రత్యేకాధికారి రామారావు

**అధికారులతో సమీక్ష:** శ్రీకాళహస్తి మున్సిపల్ ప్రత్యేకాధికారిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన శ్రీకాళహస్తి ఆర్‌డిఓ రామారావు మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ బి.బాలాజి నాయక్,డిఇఇ వెంకటరమణయ్య, రెవెన్యూ అధికారి పిఎంవి నారాయణరెడ్డి,శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు రవి,బాలచంద్రయ్య, వారి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మున్సిపల్ ఆర్థిక పరిస్థితిని సమీ క్షించారు. ఇక త్వరలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నా యని ఈ ఉత్సవాలలో మున్సిపాలిటి పారిశుద్ధ్యం గురించి ప్రత్యేక డ్రైవ్ ప్రణాళిక రూపొందించుకోవాలని రామారావు సూచించారు.శివరాత్రిలో చేపట్టే పారిశుద్ధ్యం గురించి శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వివరిస్తూ ప్రతో రోజూ ఉత్సవం వెనుకనే సిబ్బందిని నియమించి పరిశుభ్రతను చేపడుతున్నట్లు వివరించారు. అలాగే ప్రదాన ఉత్సవాలు ఐదు రోజుల పాటు ప్రతి రోజూ అన్నదా నాలుంటాయని వాటిని కూడా ఎప్పటి కప్పుడు పరిశుభ్రం చేస్తు న్నట్లు వివరించారు.



## వెంకన్న దర్శనంతో మనసు సంతోషం

### తిరుమలేశుని సేవలో కేంద్రమంత్రి మురుగన్

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మనసు ఎంతో సంతోషంగా ఉంటుందని కేంద్ర సమాచార ప్రసారశాఖ సహాయ మంత్రి మురుగన్ తెలిపారు. ఆదివారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయంవద్దకు చేరుకున్న కేంద్రమంత్రి మురుగన్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న మంత్రి తొలుత ధ్వజస్తంభంమొక్కారు. ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయఅధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం క్యాలండర్,డైరీలనుఅందజేశారు. తిరుమలలో టిటిడి చక్కటి ఏర్పాట్లు చేసిందని, భక్తులకు ప్రశాంతంగా దర్శనం కల్పిస్తున్నారని చెప్పారు. కేంద్రమంత్రి వెంట తిరుపతి జిల్లా సమాచారపౌరసంబంధాలశాఖ అధికారి బాలకొండయ్య ఉన్నారు.



## మాఘపౌర్ణమిన గరుడవాహనంపై మలయప్ప

**తిరుమల,ఫిబ్రవరి 5 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమలకొండపై ఆదివారం రాత్రి మాఘపౌర్ణమివేళ ఏడుకొండల వేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మల యప్పస్వామి తనకిష్టమైన గరుడుని అధిరోహించి భక్తులను కటాక్షించారు. శ్రీవేంకటేశ్వరుడు మహామహిమా న్వితమైన దేవుడు. అత్యంత విశిష్టమైన గరుడవాహనసేవ ఆదివారం రాత్రి భక్తుల గోవిందనామస్మరణల మధ్య సాగింది. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న మలయప్పను వాహనమండపం వద్దకు వేంచేపుచేసిన అర్చకులు గరుడవాహనంపై అధిరోహింపచేసి కర్పూరహారతులతో ఊరేగించారు. చల్లటివాతావరణంలో భక్తుల గోవిందనామస్మరణల మధ్య మలయప్ప స్వామి భక్తకోటిని కరుణించడానికి ఆలయమాడవీధుల్లో ఊరేగారు. పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవదివ్యదేశాల్లో గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఈ వాహనసేవలో పెద్దజీయర్ స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆల య డిప్యూటీ ఇఒ రమేష్‌బాబు, విజివో బాలిరెడ్డి, అర్చకులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన రామకృష్ణతీర్థ ముక్కోటి

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాస పౌర్ణమి సందర్భంగా ఆదివారం తిరుమలలో రామకృష్ణ తీర్థముక్కోటి విశేష పూజలు ప్రశాంతంగా ముగిశాయి. వందలసంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థంలో పుణ్యస్నానాలాచరించారు. శేషాచలం కొండల్లోని తిరుమలకు 8.5కిలోమీటర్లుదూరంలో అటవీప్రాంతంలో ఉన్న పాపవినాశనం సమీపంలోని రామకృష్ణ తీర్థంకు ఆదివారం ఉదయం 5.30గంటల నుంచే భక్తులుతరలివచ్చారు. భక్తులను క్రమబద్ధీకరిస్తూ, ఆర్టీసి బస్సుల్లోనే అనుమతించడంతో తీర్థంకు చేరుకున్నారు. ఇక్కడ టిటిడి ఆలయ అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా రాముడు,కృష్ణుడి విగ్రహాలకు విశేష అభిషేకాదులు నిర్వహించారు. కర్పూర హారతులిచ్చి ప్రసాద వితరణ చేశారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లుచేపట్టారు. భక్తుల భద్రతకు చలువబండ పాయింట్ వద్ద నుంచి రామకృష్ణ తీర్థం వరకు ప్రతి 15 మీటర్లకు విజిలెన్స్, పోలీసు, అటవీశాఖల సిబ్బంది ఒక్కొక్కరు పర్యవేక్షణ నడుమ భక్తులు సాగారు.



## ఆధ్యాత్మిక చింతనతో ఉన్నత శిఖరాలు

### యువధార్మిక సమ్మేళనంలో వక్తలు

**తిరుమల,ఫిబ్రవరి 5ప్రభాతవార్తప్రతినిధి:** మన పూర్వీకులు మనకు అందించిన వేదాల్లోని సారాన్ని, ఆధ్యాత్మిక చింతననుచిన్నతనం నుండి అలవరచుకుంటే జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చని టిటిడి పిఆర్ఓ డాక్టర్ తలారి రవి అన్నారు. తల్లిదండ్రుల, గురువుల మాట వినాలని, తమ పనితాము చేసుకుంటూ ఆదర్శంగా నిలవాలన్నారు. సమాజంలో నడుచుకోవాల్సిన తీరు, మానవత్వంతో వ్యవహరించాల్సిన విధానం, దైవత్వం సాధించేందుకు చేయాల్సిన కృషి తదితర విషయాలను వివరించారు. తిరుమలలోని ఆస్థానమండపంలో రెండు రోజుల యువధార్మిక సమ్మేళనం సదస్సు ఆదివారం ఉదయం ప్రారంభమైంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన పిఆర్ఓ డాక్టర్ రవి మాట్లాడుతూ భావిభారత నిర్మాణానికి నాంది యువధార్మికోత్సవం అన్నారు. సిఎఓ శేషశైలేంద్ర మాట్లాడుతూ యుక్తవయసులో ప్రతి మానవునిలో గొప్ప పరిణామం కలుగుతుందని, ఈ వయసులో నేర్చుకునే విషయాలు జీవితాంతం గుర్తుండిపోతాయన్నారు. ఈ కారణంగా భారత యువత ఆధ్యాత్మిక శక్తిమంతులుగా ఉన్నారని చెప్పారు. డిపిపి ప్రత్యేక అధికారి ఆనందతీర్థాచార్యులు మాట్లాడుతూ యువ ధార్మిక సమ్మేళనం ద్వారా యువత ఆధ్యాత్మికంగా ఉన్నతంగా జీవించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరికీ విద్య రావచ్చుగానీ, సంస్కారం రాదని, సంస్కారం కలిగిన వ్యక్తి దేవుడు గురించి ఆలోచనచేస్తాడన్నారు. వేదాలు,పురాణాలు, ఉపనిషత్తులు సంస్కారవంతమైన జీవితాన్ని అలవర్చు కోవడానికిఉపయోగపడుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి విచ్చేసిన దాదాపు 1600మంది యువత పాల్గొన్నారు.

# సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

### త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందడి చోటు చేసుకుంది. ఆదివారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం,చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఈ ఏడాది ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు, స్థానిక బ్రహ్మణ పెద్దలు నిర్వహించారు. ఆలయంలో ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు హడావిడి మరో వైపు ఉత్సవాల సంబరాలు చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలో నాలుగు సంవత్సరాలుగా అధికారుల పర్యవేక్షణలో ఉత్సవాలు నిర్వహించగా ఈ ఏడాది ధర్మకర్తల మండలి ఉండటంతో వారి భాగస్వామ్యంతో నిర్వహించారు. ఆదివారం కావటంతో స్వర్ణముఃః నది నిండిపోయింది.అయితే గతంతో పొల్చుకుంటే ఈ ఏడాది ఏర్పాట్లు అద్భుతంగా చేపట్టారు. ప్రతి ఏడాది స్నానానికి భక్తులు, మహిళా భక్తులు తోసులాట తొక్కిసలాట చోటు చేసుకునేది అయితే ఈ సారి అలాంటి సమస్య లేకుండా ధర్మకర్తల మండలి అధ్యక్షుడు అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో ప్రత్యేకంగా చలము ఏర్పాటు చేసారు. ధర్మకర్తల మండలి, అధికారులు ఎలాంటి విమర్శలు ఆరోపణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో రెండు కాలాలకు సంబంధించి దేవస్థానమే అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబదేవి, వళ్ళి సుబ్రమణ్యం స్వామి, వినాయకుడు, భక్తకన్నప్ప, చండికేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలంకార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ధర్మకర్తల మండలి సభ్యులు, శాసనసభ్యుని సతీమణి బియ్యపు వాణి, ఇఓ వికె సాగర్‌బాబు, ఆలయాధికారులు,సిబ్బంది మేళతాళాలు మంగళవాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు. ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు, హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.

**సువర్ణముఖి నదిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు:** గతానుభవాలతో ఈ ఏడాది ఆలయ ఇంజనీరింగ్ అధికారులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు సువర్ణముఖి నదిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన చలము ప్రత్యామ్నాయం ఏర్పాటు చేశారు. ప్రత్యేంగా ఓ తొట్టిని నిర్మించి అందులో నీరు నింపారు. పరిమితంగా అతిథుల్ని అర్చకులు వేదపండితుల్ని అనుమతించారు. వచ్చిన మహిళా భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పర్యవేక్షించారు. చలువ పందిళ్లను వేశారు. వచ్చిన మహిళలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నారు. వంతెన పక్కన కూడా చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు. సువర్ణముఃః నదిలో చక్కటి సంప్రదాయ వాతావరణం కల్పించారు.అయితే ప్రతి ఏడాది చోటు చేసుకున్నట్లే త్రిశూలంతో పాటు స్నానమాచరించటానికి మహిళా భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఆలయాధికారులు చర్యలు తీసుకున్నారు. సిబ్బంది చక్కటి ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాలు చుట్టుపక్కల గ్రామలకు పండగ వాతావరణాన్ని కల్పిస్తుంది. మహాశివరాత్రికి ముందు వచ్చే త్రిశూల స్నానంకు చుట్టుపక్కల గ్రామాల నుంచి మహిళా భక్తులు కడలి తరంగాల్లా కదలి వచ్చారు. ముందుగానే అంచనా వేసిన అలయాధికారులు, ఇంజనీరింగ్ సిబ్బంది ఏర్పాట్లను కట్టుదిట్టంగా నిర్వహించారు. అలాగే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా చలువ పందిళ్ళు వేయించారు. ఏర్పాట్లను ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి వారి సిబ్బంది పర్యవేక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓ వికె సాగర్‌బాబుతో అర్బన్ సిఐ అంజూయాదవ్, టెంపుల్ ఎసి మల్లికార్జున్ ప్రసాద్,డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి,ఎఇఓ సతీష్ మాలిక్, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డి ఇన్స్‌పెక్టర్స్ సుదర్శనం,హరియాదవ్,నాగభూషణం, వెంకటముని, వేదపండితులు అర్థగిరి, శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు స్వామినాధన్, ఉపప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు. పోలీసులు చక్కటి బందోబస్తు ఏర్పాటు చేశారు.


త్రిశూలాన్ని స్వర్ణముఖి నదిలో సద్యోముక్తి వ్రతాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

వార్త

నీ తప్పులను, నీ తెలివితక్కువ పనులను నీ ముందు నిదానంగా నివేదించేవాడే నిజమైన స్నేహితుడు.

-జాన్ రస్కిన్

# పార్లమెంటును కుదిపేస్తున్న 'అదానీ'!

దేశంలోప్రస్తుతం ఎక్కడ చూసినాఅదాని మాటే. అటు పార్లమెంటులోనూ ఇటు స్టాక్ మార్కెట్లపరంగాను, కార్పొరేట్ రంగంలోనూ అదానీ గ్రూప్ సంస్థల్లో ఏదో కుంభకోణం జరిగిపోయిందన్న మాటే వినవస్తోంది. అమెరికాకు చెందిన షార్ట్‌సెల్లింగ్ సంస్థ హిండెన్‌బర్గ్ పరిశోధనాత్మక నివేదికను రూపొందించి అదానీపై సంచలన వివరాలను ప్రకటించడంతో ఒక్కసారిగా అదానీ షేర్లు కూడా కుప్పకూలడంతోపాటు అదానీ గ్రూప్‌ప్రతిష్ట మసకబారడం ప్రారంభించింది. ప్రపంచదేశాల్లో అనేకచోట్ల ప్రాజెక్టులను చేపట్టిన గౌతమ్ అదానీ అంటే భారతీయ కుబేరుల్లో రెండో స్థానంలో ఉన్నవ్యక్తి. ఆసియాలోనే నంబర్‌వన్ బిలియనీర్, ప్రపంచంలో టాప్‌పదిస్థానాల్లో కొనసాగిన బిలియనీర్ స్థానం ఇపుడు 21వ స్థానానికి పడిపోయింది. గడచిన వారం రోజుల్లోనే సుమారు పదిలక్షలకోట్లరూపాయలమేర కంపెనీ విలువలు పడిపోయాయి. వీటన్నింటినుంచి అధిగమించేందుకు గ్రూప్‌నుంచి వచ్చిన ఎఫ్‌పిఒ రద్దయింది. 20 వేల కోట్ల నిధుల సమీకరణ లక్ష్యంగాచేపట్టిన ఫాలో ఆన్ ఆఫర్‌ను కూడా రద్దుచేసుకున్నారు. ఇన్వెస్టర్లకు సొమ్ములు వెంటనే రీఫండ్‌ఇస్తామని కూడా ప్రకటించారు. అదానీ గ్రూప్ పెట్టుబడులపరంగా ఎక్కడా ధోకా లేదని ఇన్వెస్టర్లకు పూర్తి భరోసా ఉందని, బ్యాంకులనుంచి 40 వేల కోట్లరూపాయలు రుణాలుపొందినా అవన్నీ పూర్తి సెక్యూరిటీలతో రక్షణపూర్వకంగానే ఉన్నట్లు చెపుతున్నా కార్పొరేట్ రంగంలో అత్యున్నతస్థాయిలో చెలామణి అయిన అదానీ ప్రతిష్టను మసకబారేలా చేసింది. అదానీ గ్రూపు భారత స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడిందని, అకౌంటింగ్ మోసాలు చేసిందని హిండెన్‌బర్గ్ ఆరోపించింది. గతనెల 24వ తేదీ విడుదలచేసిన ఈనివేదికలో అదానిగ్రూప్ షేర్లను భూతద్దంలో చూపిస్తోందని, అకౌంట్లు తప్పుగా చూపించి లబ్ధిపొందుతున్నట్లు ఆరోపించింది. బ్లూంబర్గ్ నివేదికప్రకారం ఒక్క పదిరోజుల్లోనే వందబిలియన్ డాలర్లవరకూ అదానిగ్రూప్‌నష్టపోయిందని సమాచారం. అంతేకాకుండా జాతీయ వాదాన్ని అడ్డుపెట్టుకుని అదానిగ్రూప్ ఇన్వెస్టర్లను మోసగిస్తోందని హిండెన్‌బర్గ్ చేసినారోపణలపై ఇపుడు ప్రతిపక్షాలు ఒక్కసారిగా విజృంభించాయి. రెండేళ్లపాటుపరిశోధనచేసి నివేదికను విడుదలచేసినట్లు వెల్లడించింది. అదానీ గ్రూప్ స్పందించాలంటూ 88 ప్రశ్నలు కూడా సంధించింది. అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు క్రెడిట్‌స్యూయిస్ వంటివి తన ప్రైవేటు బ్యాంకింగ్ కస్టమర్లకు అదానీ కంపెనీ బాండ్లను ఆమోదించడం నిలిపివేసింది. సిటీగ్రూప్‌సంస్థ కూడా ఇదే దారిలో నడిచింది. అదానీ గ్రూప్ జారీచేసిన బాండ్లు అమెరికా ట్రేడింగ్‌లో భారీగా నష్టపోయాయి. అదానీగ్రూప్‌సంస్థలకు ఇచ్చినరుణవివరాలను కోరిన రిజర్వుబ్యాంకు రుణాలకు పూర్తి సెక్యూరిటీ ఉందని బ్యాంకులకు ఎలాంటి నష్టం లేదని చెప్పింది. మరోపక్క ఆర్థికమంత్రి స్వయంగా బ్యాంకులిచ్చినరుణాలకు ఎలాంటి ధోకాలేదని పూర్తిరక్షణతోనే ఇచ్చినట్లు ప్రకటించారు. అసలు హిండెన్‌బర్గ్ సంస్థ పాత్ర ఏమిటి? సంస్థ నివేదికలు పారదర్శకమేనా? గతంలో ఇచ్చిన నివేదికలు ఎక్కడయినా దర్యాప్తునకు ప్రామాణికంగా నిలిచాయా? అన్నది ఇపుడు తేలాల్సి ఉంది. మొత్తం అదానీ స్వయంగా ప్రకటించినాకూడా ఇన్వెస్టర్లలో ఇపుడు అదానీపై ఆందోళన ఏదో తెలియని అస్పష్టతతో సతమతమవుతున్నారు. అదానీ హిండెన్‌బర్గ్ వ్యవహారంఇపుడు రాజకీయంగా విపక్షాలకు ప్రధానఅస్త్రంగా మారింది. గడచిన పార్లమెంటు ఎన్నికలనుంచి కూడా కార్పొరేట్ల మిత్రుడంటూ ప్రధానిమోడీపై విమర్శలతో విరుచుకుపడిన ప్రధాన ప్రతిపక్షం ఇపుడు అదానీ హిండెన్‌బర్గ్ వ్యవహారంతో పార్లమెంటు సభాకార్యకలాపాలను కూడా స్తంభింపచేసింది. అవకతవకలు జరిగాయా? స్టాక్ మార్కెట్లలో ఏవిధమైన లోపభూయిష్ట విధానాలు అనుసరించింది? ఎంతమేర ఇన్వెస్టర్లకు నష్టంజరిగింది? వీరిలో చిన్న అంటే రిటైల్ ఇన్వెస్టర్ల పెట్టుబడులకు నష్టాలు ఎదురయ్యాయా? అన్న సందేహాలకు ఇపుడు అదానీ స్పందించాల్సిన సమయం వచ్చింది. మరోపక్క జాయింట్ పార్లమెంటరీ కమిటీకి అయినా అదానీ వ్యవహారాన్ని నివేదించాలని, లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయమూర్తి చేత విచారణజరిపించడంతోపాటు ప్రతిరోజు విచారణ ప్రగతి నివేదికలు పారదర్శకంగా బహిరంగపరచాలని విపక్షాలు డిమాండ్‌చేస్తున్నాయి. ఓపక్క నిరుద్యోగం, ధరలపెరుగుదల, విద్వేషపూరిత పోకడలపై పార్లమెంటు ఉభయసభల సమావేశాలను స్తంభింపచేయాలన్న రాజకీయ ఎత్తుగడలతో ఉన్న సుమారు 13 ప్రతిపక్షాలకు ఇపుడు అదానీ ప్రధానఅస్త్రంగా లభించడంతో దేశంలో ఇపుడు అదానీపేరు మారుమోగుతోంది. హిండెన్‌బర్గ్ నివేదికపైదాదాపు 413పేజీల నివేదికతో అదానీ స్వయంగా స్పందించారు. ఇన్వెస్టర్లకు ఎప్పటికీ రుణపడి ఉంటామని, ఎవరికి ఇవ్వాల్సిన మొత్తం వారికి క్షణాల్లోనే రీఫండ్‌చేయడం సంస్థ ప్రతిష్టకు నిదర్శనమంటూ చెప్పుకొచ్చారు. గతంలో సత్యంరామలింగరాజు వ్యవహారం అప్పట్లో ఈక్విటీ మార్కెట్లను, కార్పొరేట్ రంగాన్ని కుదిపివేసింది. షేర్లవిలువల్లో పలు లోపభూయిష్ట విధానాలు అనుసరించింది. ఈ వ్యవహారాలను ఆనాడు సత్యం అధినేత స్వయంగాప్రకటించడంతో ఆయనపై కార్పొరేట్ రంగపరంగా ప్రభుత్వం చర్యలుతీసుకుంది. ఇపుడు మరో కుంభకోణం అటూ అదానీపై వచ్చిన ప్రచారంతో భారత్ లోనే కాకుండా దేశవిదేశాల్లో ఉన్న ఇన్వెస్టర్లు, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకులుసైతం ఆందోళన చెందుతున్నాయి. అదానీ గ్రూప్ అంటేనే దేశంలోను విదేశాల్లోకూడా ఎంతోపేరు ప్రతిష్టలున్న సంస్థ. సంస్థ అధినేత గౌతమ్ అదానీ ఈ వ్యవహారంపై సంపూర్ణ వివరణ ఇచ్చినా ఇన్వెస్టర్లలో ఎక్కడో ఏదోఒక ఆందోళన తరుముకుంటూ వస్తోంది. వీటన్నింటినీ అధిగమించి సంస్థ ప్రతిష్టను కాపాడుకోవాల్సిన ప్రధాన బాధ్యత ఇపుడు అదానీ గ్రూప్ సంస్థల పైనే ఉందనడంలో ఎలాంటి సందేహంలేదు.

మానవ జీవితంలో ఏదీ స్థిరమైనది కాదు. కనుక సంపద వచ్చినప్పుడు పొంగిపోవడం, బాధలలో క్రుంగిపోవడం తగదు.



సోక్రటీస్

మారడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెలుసుకుంటే, ఇతరుల్ని మార్చడంలో నీవెంత సఫలత సాధించగలవో నీకు సులువుగా అర్థమవుతుంది.



ఆర్నాల్డ్ హెచ్. గ్లాసో

## ప్రజావాక్కు



### బాల్యాన్ని చిదిమేస్తున్న కేన్సర్

మనదేశంలో చాపకింద నీరులా కేన్సర్ భూతం విస్తరిస్తుండడం ఆందోళనకర పరిణామం. ఈ విషయంలో భారత ప్రభుత్వం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభుత్వానికి గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఒకప్పుడు గొప్పింట్లో కనిపించే కేన్సర్ భూతం ఇప్పుడు పేద, ధనిక, పట్టణ, గ్రామీణ ప్రాంతాలనే బేధం లేకుండా బాల్యాన్ని కూడా మింగేస్తోంది. లుకేమియా, మెదడు కేన్సర్, లింఫోమా, న్యూరోబ్లాస్టోమా, విల్మ్స్ ట్యూమర్ వంటికేన్సర్లు చిన్నారులను నులిపెడుతున్నాయి. బలహీన ఆరోగ్య వ్యవస్థ కలిగిన తక్కువ, మధ్యఆదాయ దేశాల్లోనే బాల్యకేన్సర్ల భారం అధికంగా ఉంది. మనదేశంలో మొత్తం కేన్సర్ కేసుల్లో 1.6 నుంచి 4.8 శాతం వరకుపదిహేనేళ్ల కంటే తక్కువవయస్సు పిల్లల్లో కనిపిస్తోంది. ప్రతి యేటా సుమారు 75వేల మంది పిల్లలు కేన్సర్‌కు గురవుతున్నట్లు ప్రపంచఆరోగ్య సంస్థ తెలిపింది. సరైన అవగాహన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ ద్వారా కేన్సర్ సమస్యని అధిగమించవచ్చని అయితే ఈ దిశగా ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆరోగ్య నిపుణులు తెలియచేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఇదెక్కడి న్యాయం?

రాష్ట్రంలో గడపగడపకు ప్రభుత్వం నిర్వహిస్తున్న కార్యక్రమంలో ప్రజలు సమస్యల గళంవిప్పుతుంటే, పాలకులు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోకుండా అలా ప్రశ్నించిన వారిపై కేసులు బనాయించడం దుర్మార్గం. ప్రజలకు చేసిందేమీ లేకపోవడంతో పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలు ప్రజలకు మొహంచూపించలేమని బహిరంగంగానే ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. మరి వారిపై కేసులుపెట్టగలరా? ఇదెక్కడి ద్వంద్వ నీతి? ఇదెక్కడి ప్రజాస్వామ్యం?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### పనులు పూర్తి చేయాలి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చినమన ఊరు-మనబడి కార్యక్రమంలో చాలా పాఠశాలలను ఎంపిక చేసి నిధులు మంజూరు చేసింది. స్కూళ్లలో చేపట్టాల్సిన పనులు మాత్రం అక్కడక్కడ పూర్తిగా ఇప్పటివరకూ ప్రారంభించలేదు. కొన్నిచోట్ల మొదలు పెట్టినా త్వరితగతిన పూర్తిచేయడం లేదు. ఈ పనుల్లో జాప్యంజరగకుండా వచ్చే వేసవి కల్లా రాష్ట్ర వ్యాప్తంగా పూర్తయ్యేలా విద్యాశాఖ చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### మారుతున్న పరిస్థితులు

ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో జనాభా రీత్యా యువతీయువకుల సంఖ్య ఎక్కువగా ఉంది. అందులో ప్రతిభ కనబరిచినవిద్యావంతులైన యువతఉద్యోగ, ఉపాధి అవకాశాలు వెతుక్కుంటూ విదేశాల బాట పడుతున్నారు. విదేశాలకు వెళ్లి లక్షలాది రూపాయలు సంపాదిస్తున్నందుకు తల్లిదండ్రులకు సంతోషంగానే ఉంటుంది. అయితే వారు తమ ఉద్యోగాల్లో, వ్యాపారాలతోకొద్దికాలంలోనే బిజికావడంతో రాకపోకలు క్రమంగా తగ్గిపోతాయి. తల్లిదండ్రులు మన దేశంలో ఒంటరి వారు అవుతున్నారు. భౌతికంగా, మానసికంగా తమ సంతానం క్రమంగా దూరం కావడం తట్టుకోలేని స్థితి. ఆ బాధను ఎవరితో పంచుకోలేం. దీనికితోడు అనారోగ్యంతో ఆస్పత్రిపాలైతే సమస్య రెట్టింపు అవుతుంది. అందుకే ఎవరికెవరూ కారు ఈ లోకంలో అని మాటలు చెప్పినంత తేలిక కాకపోయినా అన్ని పరిణామాలకు మానసికంగా సిద్ధం కావాలి.

-కె. రామ్ కిశోర్, వరంగల్

### ప్రభుత్వం నిలబడుతుందా?

చాన్నాళ్ల తరువాత ఒక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభుత్వం పూర్తికాలం అంధకారంలో ఉండగలదా అనేది అనుమానం. ఎందుకంటె కేంద్రంలో పని చేస్తున్న బిజెపి ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొడుతూ వస్తోంది. ఇప్పటికే 8రాష్ట్రాలలోఆ పనిచేసి తమ ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకుంది. హిమాచల్‌ప్రదేశ్‌లోనూ అలాంటి ప్రయత్నం తప్పక చేసి తీరుతుంది బిజెపి. అందుకని ఆ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలి.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రభుత్వ అపసవ్య విధానాలు

దేశంలో కోట్లాది గ్రామీణ శ్రామికులకు కనీస ఉపాధిని గ్యారంటీ చేసే మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ప్రభుత్వఅపసవ్య విధానాలు శాపంగా మారాయి. ఉపాధిహామీ నిధులను సకాలంలో విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం కాలయాపన చేస్తోంది. దాదాపు రూ.10 వేల కోట్ల బకాయిలను కేంద్రం చెల్లించాలని పార్లమెంట్‌కు ప్రభుత్వం వెల్లడించిన గణాంకాలే తెలుపుతున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన బకాయిలు ఇప్పటివరకు రూ.700 కోట్లకు చేరుకుంది. కరోనా లాక్‌డౌన్లతో పట్టణాల్లో ఉపాధి పోయాక ఉపాధి హామీ ప్రాధాన్యత పెరిగింది. వ్యవసాయ సంక్షోభం, భారీ యంత్రాల ప్రవేశంతో వ్యవసాయ కార్మికుల పనిదినాలు తగ్గిపోయి ఉపాధి హామీ అవసరం పెరిగింది.

-సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పారిశ్రామిక విప్లవంతో పర్యావరణానికి ముప్పు!

**ఇటీవల కాలంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా కొంతమేరకు ఉపశమనం చర్యలు చేపట్టారు. తడిచెత్త, పొడిచెత్త ద్వారా కొన్ని చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఓపెన్ డిఫికేషన్ (బహిరంగ మలమూత్ర విసర్జన) పూర్తిగా నివారించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం, సంబంధిత శాఖలకు నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆధునిక యంత్రాలు సమకూర్చాలి. ముఖ్యంగా మాన్యువల్ స్కేవేజింగ్ సమూలంగా నిర్మూలించాలి. ప్రపంచ దేశాలు అన్నీ తూ.చ తప్పకుండా ఐక్యరాజ్యసమితి, కాప్, ప్యారిస్ ఒప్పందాలు అనుసరించాలి. ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలకు అంధకారంలో ఉండేటట్లు చేయరాదు. పర్యావరణ రక్షణ ద్వారానే సకల ప్రాణికోటి సుఖజీవనం సాగిస్తుంది అని అందరూ గ్రహించాలి.**



ఐ.ప్రసాదరావు

పారిశ్రామిక విప్లవం అనంతరం ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ముప్పు వాటిల్లింది. తదనంతరం ప్రపంచ దేశాలమధ్య ఆధిపత్యపోరు, ప్రపంచ యుద్ధాలు, మైనింగ్, అడవులు నరికివేత, ప్లాస్టిక్ వినియోగం, రసాయనిక ఎరువులు, పురుగుమందులు వాడకం, ఎలక్ట్రానిక్ వస్తువులు వాడకం, అధిక జనాభా, పరిశ్రమలు స్థాపిచడం, పెట్రోల్, డీజిల్ గ్యాస్ ద్వారా నడిచే వాహనాలు, ఆహార వృధా, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తదితర వస్తువులు వాడకం ద్వారా భూగోళం అంతా కాలుష్యం పెరుగుతూ, పర్యావరణం విషవలయంగా మారింది. నేటి తరంతోపాటు భవిష్యత్తు తరాలకు ఈ భూమి మీద మనుగడ లేకుండా పరిస్థితి నెలకొంది. దీనికి అంతటికీ ప్రధాన కారణం మానవ తప్పిదాలు అని గ్రహించాలి. మనదేశంలో 'జోషి మఠ్' తాజా ఉదాహరణ. దీనికి అంతటికీ మించి ఆఫర్లు, డిస్కౌంట్లు పేరుతో రకరకాల వస్తువులు మార్కెట్లో విపరీతంగా అందుబాటులోకి రావడంతో అవసరానికి మించి వస్తువులు కొనడం, ప్రస్తుతం వాడుతున్న అనేక వస్తువులు, దుస్తులు కూడా స్క్రాప్ రూపంలో భూ ఉపరితలం అంతా ఆక్రమిస్తూ, వ్యర్థ అనకొండలుగా మారి విషవాయువులు వెదజల్లుతూ పర్యావరణం, ప్రజలు రకరకాల సమస్యలు, ప్రమాదాలతో సతమతం అవుతున్నారు. ఇకనైనా పౌరులు ఆలోచన చేయాలి. పర్యావరణ రక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా పిల్లలకు డబ్బులు, ఆస్తులు, అంతస్తులు ఇవ్వడమే ప్రధాన ధ్యేయంగా పయనిస్తున్న తల్లిదండ్రులారా ఇకనైనా పరిశుభ్రమైన ప్రశాంతత కలిగిన పర్యావరణం ఇవ్వడానికి ప్రయత్నాలు చేయండి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 93 కోట్ల టన్నుల ఆహార వ్యర్థాలు వస్తుండగా మనదేశంలో ఏడు కోట్ల టన్నుల ఆహారవ్యర్థాలు వస్తున్నట్లు సమాచారం. ఇక మనదేశంలో సగటున ప్రతీ కుటుంబం నుంచి సంవత్సరానికి 50కేజీల ఆహార వ్యర్థాలు వస్తున్నాయి. ఒక కేజీ ఆహార వ్యర్థాల ద్వారా 4.5 కేజీల కార్బన్ డై ఆక్సైడ్ విడుదల అవుతూ పర్యావరణ కాలుష్యం జరుగుతుంది అని ఇకనైనా గ్రహించాలి. ఒకపక్క ఆకలి కేకలతో కోట్ల మంది ప్రజలు ఆర్తనాదాలు చేస్తుండగా, మరోవైపుటన్నుల కొద్దీ వేస్ట్ చేయడం అత్యంత బాధాకరమైన విషయం. ఇకనైనా అవసరం మేరకు వినియోగం చేయాలి. ఇక పండిన పంటచేను నుండి చేతికి చేరే క్రమంలో సుమారు 30శాతం రద్దు అవుతుంది అని గ్రహించాలి. ఇకనైనా పౌరులు, రైతులు ఆహార పదార్థాలు వేస్ట్ కాకుండా, అవసరం మేరకు వినియోగం చేస్తూ ఆహార భద్రతతోపాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆహారధాన్యాలు అధిక ఉత్పత్తి చేసేక్రమంలో ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్ వాడకంతో పర్యావరణం, భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. ఈ సందర్భంగా ఆహార పదార్థాలు భుజించడంలో ప్రత్యామ్నాయం ఆహారం తీసుకోవడం మంచిది. బియ్యం, గోధుమ ఆహారమేకాకుండా చిరుధాన్యాలు తృణధాన్యాలు అలవాటు చేసుకోవాలి. ఈ ఆధునిక కాలంలో ఎలక్ట్రానిక్, ఎలక్ట్రిక్ (ఈ-వేస్ట్) ప్రపంచవ్యాప్తంగా అపరిమితంగా పెరుగుతూ పర్యావరణాన్ని ప్రమాదపు అంచున నిలబెడుతుంది. కంప్యూటర్స్, సెల్‌ఫోన్లు, లాప్‌టాప్ టాబ్లెట్ రకరకాల గాడ్జెట్లు వాడి పడేయడం ద్వారా భూ ఉపరితలం మీద వ్యర్థ అనకొండలు



పెరుగుతున్నాయి. కొత్త మోడళ్లు తరచూ మార్కెట్లో రావడం వల్ల ఆ మోజులో పడి పనిచేస్తున్న వాటిని కూడా స్క్రాప్ రూపంలో బయటకు వచ్చేస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో జనాభా కంటే ఎక్కువగా సెల్‌ఫోన్లు, కారులు, ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం. ఇక వివిధ రకాల రవాణా సౌకర్యాలు ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు, కార్లు వాడడం ఎక్కువగా ఉంటుంది. ప్రతి కుటుంబ సభ్యులకు సెల్, వాహన వాడకాలు పెరుగుతున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ గ్యాస్ వాడకం పెరిగి, వాతావరణంలో కార్బన్ డై ఆక్సైడ్, మోనాక్సైడ్ వంటివి పెరిగి అనారోగ్యాలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. సాధ్యమైనంత వరకూ పబ్లిక్ రవాణా వాడటంద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రయత్నాలు చేయాలి. ఇక ఆధిపత్యం కోసం చేస్తున్న యుద్ధాలు అత్యంత కాలుష్యం వెదజల్లుతుంది. అలాగే కొన్ని దేశాలు తరచూ అణు పరీక్షలు, రాకెట్లు, క్షిపణులు ప్రయోగం ద్వారా కాలుష్యానికి కారణమవుతున్నారు. ఇక ప్రపంచవ్యాప్తంగా సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ద్వారా యేటా కొన్ని కోట్ల టన్నులవ్యర్థాలు విడుస్తున్నారు. దీంతో భూతాపం పెరుగుతుంది. మంచు పర్వతాలు కరిగి సముద్ర నీటి మట్టాలు పెరిగి అనేక పల్లపు ప్రాంతాలు మునుగుట ప్రారంభం అవుతుంది. తస్మాత్ జాగ్రత్త. రీసైక్లింగ్, రీయూజ్, రెడ్యూస్' అనే నినాదంతో ముందుకు సాగాలి. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో బ్యానర్లు, ఫ్లెక్సీలపై నిషేధం విధించారు. మంచి పరిణామం. అయితే దాని స్థానంలో గుడ్డ బ్యానర్లు, ప్రమాణాలకు తగినట్టుగా ఉండే ప్లాస్టిక్ వినియోగానికి వీలుగా నూతన విధానాన్ని ప్రోత్సహించాలి. ఆయా రంగాల వారికి ఉపాధి కల్పించాలి. అడవుల నరికివేత ప్రపంచ వ్యాప్తంగా జరుగుతున్న నేటి పరిస్థితుల్లో అన్నిదేశాలు అటవీ రక్షణకు పాటుపడాలి. ప్రపంచంలోనే అతిపెద్ద అటవీ ప్రాంతం ఆమేజాన్ అడవులు నరికివేత జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలోని రుషికొండ తవ్వకాలు ఆందోళన కలిగిస్తుంది. అనేక చోట్లఅక్రమ గనులు తవ్వకాలు జరుగుతున్నాయి. అభివృద్ధి పేరుతో అడవులు కొండలు, గుట్టలు నాశనం చేస్తున్నారు. పర్యావరణ చట్టాలకు వ్యతిరేకంగా, అంతర్జాతీయ చట్టాలకు, కాప్, ప్యారిస్ ఒప్పందాలకు వ్యతిరేకంగా నేడు అనేక దేశాలు పయనిస్తూ ప్రపంచాన్ని ప్రమాదంలో పడేస్తున్నారు. అడవులు తరచూ తగలబడటం కూడా పర్యావరణాన్ని కలుషితం చేస్తుంది. మనదేశంలో యన్.జి.టి నిబంధనలు పాటించకుండా అనేక అక్రమ తవ్వకాలు జరుగుతున్నాయి. దీనివెనుక ప్రభుత్వాల సహకారం, రాజకీయ నాయ కులు అండదండలు పుష్కలంగా ఉంటున్నాయి. ఇక మనదేశంలో ఉత్పత్తి అయ్యే 60 శాతం విద్యుత్, బొగ్గు ద్వారా అనగా థర్మల్ విద్యుత్ ఈ క్రమంలో అనేక రకాల వాయు, నీటి కాలుష్యం పెరుగుతూ వస్తోంది. ఇకనైనా సోలార్ విద్యుత్, పవన విద్యుత్‌పై దృష్టి సారించాలి. యూజ్ అండ్‌త్రో, రెడిమేడ్ వస్తువులు, దుస్తులు వంటివి పెద్ద పెద్ద పట్టణాలు నగరాలు నుంచి గ్రామీణ ప్రాంతాల వరకూ అందుబాటులోకి, వినియోగంలోకి రావడం ద్వారా వేస్టేజ్ భారీ స్థాయిలో పెరిగిపోయింది. పర్యావరణానికి సంబంధించి అనేక అసౌమ్యతలకు కారణం అవుతుంది. ఇటీవల కాలంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ ద్వారా కొంతమేరకు ఉపశమనం చర్యలు చేపట్టారు. తడిచెత్త, పొడిచెత్త ద్వారా కొన్ని చర్యలు చేపట్టారు. స్వచ్ఛభారత్, స్వచ్ఛ పేరుతో అనేక కార్యక్రమాలు చేపట్టారు. ఓపెన్ డిఫికేషన్ (బహిరంగ మలమూత్ర విసర్జన) పూర్తిగా నివారించాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పర్యావరణ పరిరక్షణ కోసం, సంబంధిత శాఖలకు నిధులు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలి. ఆధునిక యంత్రాలు సమకూర్చాలి. ముఖ్యంగా మాన్యువల్ స్కేవేజింగ్ సమూలంగా నిర్మూలించాలి. ప్రపంచ దేశాలు అన్నీ తూ.చ తప్పకుండా ఐక్యరాజ్యసమితి, కాప్, ప్యారిస్ ఒప్పందాలు అనుసరించాలి. ఆధునీకరణ, అభివృద్ధి పేరుతో భవిష్యత్తు తరాలకు అంధకారంలో ఉండేటట్లు చేయ రాదు. పర్యావరణ రక్షణ ద్వారానే సకల ప్రాణికోటి సుఖజీవనం సాగిస్తుంది అని అందరూ గ్రహించాలి. ఆ విధంగా అందరూ పయనించాలని ఆశిద్దాం. ●

# కేంద్ర బడ్జెట్‌లో అన్నదాతలకు కలగని ఊరట

బొల్లిముంత సాంబశివరావు

మోడీ నాయకత్వాన ఉన్న ఎన్డీయే ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్ 45,03,097 కోట్లు. అప్పులు 17,86,816 కోట్లు కాగా, ద్రవ్యలోటు 17,86,816 కోట్లు. రెవెన్యూ లోటు 8,69,855 కోట్లు. బడ్జెట్ ప్రారంభిస్తూ అమృతకాలంలో ప్రవేశపెడుతున్న బడ్జెట్‌గా మంత్రి అభివర్ణించారు. కాని అమృతం అనే పథం కన్నా పేదల, రైతుల జీవితాల్లో కటిక చేదును నింపే కాలమంటే బాగుంటుంది. మనది ఇప్పటికీ వ్యవసాయ దేశం. 68 శాతం ప్రజలు ప్రత్యక్షంగా, పరోక్షంగా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థకు ఇప్పటికీ వ్యవసాయ రంగమే పునాది. అలాంటి రంగానికి బడ్జెట్ కేటాయింపులు చూస్తే మోడీ ప్రభుత్వానికి వ్యవసాయం అన్నా, రైతాంగం అన్నా ఎంత చిన్నచూపో తెలుస్తుంది. 2022-23 ఆర్థిక బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి 1,51,521 కేటాయించగా, 2023-24 ఆర్థిక బడ్జెట్‌లో 1,44,214 కోట్లకు తగ్గించారు. రైతాంగానికి ఇచ్చే అనేక సబ్సిడీల్లో కోత విధించారు. సేద్యం ద్వారా రైతాంగం అధిక దిగుబడులు సాధించాలంటే రసాయనిక ఎరువుల వినియోగంతప్పనిసరి. సేద్యంలో 80 శాతంపైగా చిన్న, సన్నకారు రైతులే. రసాయనిక ఎవరుల వినియోగం వీరికి తలకు మించిన భారంగా మారింది. సస్యవిప్లవ కాలంలో రైతాంగం రసాయనిక ఎరువుల వాడకానికి అలవాటు చేయడానికి ప్రపంచ బ్యాంకు ఎరువులపై సబ్సిడీలు ఇచ్చేందుకు భారత ప్రభుత్వానికి ఆర్థిక సహాయాన్ని అందించింది. ఎరువుల వాడకానికి రైతులు అలవాటు పడిన తర్వాత సబ్సిడీలు తగ్గించమని ప్రపంచబ్యాంక్ భారత పాలకులపై ఒత్తిడి ప్రారంభించడంతో సబ్సిడీ తగ్గింపులు ప్రారంభమైనవి. క్రమంగా ఎరువుల ధరల నిర్ణయాన్ని ఫ్యాక్టరీ యజమానులకే అప్పగించడం, పోషకాలను బట్టి ఎరువుల సబ్సిడీలు ప్రకటించడం, ఇప్పుడు సబ్సిడీల్లో కోత విధించడం ప్రపంచ బ్యాంకు సూచనల మేర జరుగుతున్నదే. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,25,200 కోట్లు కేటాయించగా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 1,75,099.92కోట్లకు సబ్సిడీతగ్గించారు. కోట్ల ఎకరాల్లో సాగయ్యే వ్యవసాయాన్ని సమూలంగా మార్చేందుకు అసలు నిధులేమి లేని పథకాన్ని కేంద్రం తెస్తున్నది. ఈ పథకానికి బడ్జెట్లో నిధులు కేటాయింపులు ఉండవు. ఎరువులపై ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీలో కొంత తగ్గించి ఈ స్కీమ్‌కు కేటాయిస్తారు. ఫలితంగా ఎరువుల సబ్సిడీలో కోత ప్రారంభమవుతుంది. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ అంతకు ముందు విడుదలచేసిన సబ్సిడీలో మిగులు చూపిన రాష్ట్రాలకు పిఎం ప్రణావ్ నిధుల్లో 50శాతం గ్రాంటుగాఇస్తారు. ఈ విధంగా ప్రతి సంవత్సరం ఎరువుల సబ్సిడీని తగ్గిస్తూ పథకానికి మళ్లిస్తారు. చివరికి పూర్తిగా ఎరువుల సబ్సిడీకి మంగళం పాడుతారు. పిఎం కిసాన్ యోజన పథకానికి 68వేల కోట్ల నుండి 60వేల కోట్లకు బడ్జెట్ తగ్గింపులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఈ పథకానికి 68 కోట్లు కేటాయించగా, ప్రస్తుత బడ్జెట్‌లో 60వేల కోట్లు మాత్రమే కేటాయించారు. అర్హులైన రైతులందరికీ ఈ పథకం ద్వారా పెట్టుబడిసాయం అందిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఇప్పటికే చాలా మందిరైతులను వివిధ వంకలతో పథకం నుంచి తప్పించింది. పథకానికి నిధులు తగ్గించటం ద్వారా మరికొంత మంది రైతులను ఇందుకు దూరం చేస్తుంది. పిఎం ఫసల్ బీమా పథకం ద్వారా పంటల బీమా కోసం రైతులుచెల్లించాల్సిన ప్రీమియంలో రైతులు నామమాత్రంగా చెల్లిస్తే చాలని మిగతా ప్రీమియం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెల్లిస్తాయని మోడీ ప్రభుత్వం ప్రకటించింది. రైతులందరూ ఈ పథకంలో చేరటం ద్వారా పంట నష్టపరిహారం పొందుతారని చెప్పింది. ఈ పథకంవలన రైతుల కన్నా దేశ, విదేశీ బీమా కంపెనీలు వేల కోట్లు లాభాలు గడించాయి. గత ఆర్థిక బడ్జెట్‌లో ఈ పథకానికి 15,500 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో 13,625 కోట్లు మాత్రమే కేటాయింపు జరిగింది. దీన్ని గమ నిస్తే తాను చెల్లించే ప్రీమియం తగ్గించుకుని రైతులపై భారం మోపనుంది. ఈబడ్జెట్‌లో పంటల కొనుగోళ్లకు సంబంధించిన కేటాయింపులు, మార్కెట్ యార్డులకు నిధుల కేటాయింపులకు సంబంధించిన ప్రతిపాదన లేదు. అంటే పంటల కొనుగోళ్లకు బాధ్యత వహించమని చెప్పటమే. ●

# కన్నడనాట కమల వికాసమా? విలాపమా?



అడపా నాగదుర్గా రావు

దక్షిణ భారతంలో కమల వికాసానికి రానున్న కర్ణాటక ఎన్నికలు 'శీలపరీక్ష' పెట్టనున్నాయి. దేశవ్యాప్తంగా పలుచోట్ల కమలం జైత్రయాత్ర కొనసాగుతున్నా దక్షిణభారతంలో విజయ దాహం తీరకపోవడం ఆపార్టీ అధినాయకత్వానికి సవాల్‌గా మారింది. ఒక్క కర్ణాటక రాష్ట్రం మినహాయిస్తే మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో బాలారిష్టాలు దాటలేకపోతున్న భారతీయ జనతాపార్టీ ఈసారి కర్ణాటకలోనే సంపూర్ణ మెజారిటీ సాధించి తిరిగి అధికారాన్ని నిలబెట్టుకుంటుందా? లేదా అన్నదే సర్వత్రా ఆసక్తిరేపుతుంది. ఈ యేడాది మే లోపు జరగనున్న ఎన్నికలు కమల వికాసానికి దారితీస్తాయా? లేక కమల విలాపాన్ని మిగులుస్తాయా? అనేది జాతీయ స్థాయిలో చర్చను రేపుతుంది. ఇప్పుడు కర్ణాటక బిజెపిలో అన్ని డ్యూయల్ రోలే. డబుల్ ఇంజన్ సర్కార్ అంటూ ఎన్నికల ప్రచారం అటు 'మోడీ, షా ద్వయం, ఇటు 'యడ్డీ-బొమ్మై జోడి వెరసి కన్నడనాట ఎన్నికల నాటికి బిజెపి రక్తికట్టించే దృశ్యం. దక్షిణాదిన రాష్ట్రాల్లో బిజెపి అత్యంత బలంగా ఉన్నఏకైక రాష్ట్రం కర్ణాటక. మొట్టమొదట అధికారంలోకి వచ్చింది ఈ రాష్ట్రామే. ప్రస్తుతం తమ పాలనలో పార్టీ వెలుగులీనుతున్నది ఇక్కడే. కానీ గత కొంత కాలంగా కర్ణాటకలో అధికార బిజెపి పరిస్థితి ఏమంత ఆశాజనకంగా లేదనేది వాస్తవం. కర్ణాటకలో పార్టీ ప్రాభవంతో తెలంగాణ, ఆంధ్రాలో సత్తా చాటాలని ఉగుతున్న కమలానికి రానున్న ఎన్నికలు అగ్నిపరీక్షగా మారనున్నాయి. రాష్ట్రప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి పార్టీ నాయకత్వంలో పెరిగిన విభేదాలు, ప్రధానంగా పాలనలో అవినీతి, కొత్త పార్టీల ఏర్పాటు, సామాజిక సమీకరణాల్లో తేడా కొడుతున్న లెక్కలు వెరసి బిజెపికు గడ్డుకాలాన్ని తీసుకొచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా యడ్యూరప్పను ముఖ్యమంత్రిగా మార్చిన తర్వాత మార్పు కనిపిస్తుందనుకుంటే పార్టీ జాతీయ నాయకత్వం ఆశించిన మార్పు రాకపోవడం కమలానికి ఆందోళన కలిగిస్తుంది. వాస్తవానికి బిజెపిలో నరేంద్రమోడీ అమిత్‌షా హవా పెరగకముందే కర్ణాటకలో బిజెపి ఓ స్థాయి విజయాలను అందుకోగలిగింది. 2009 లోక్‌సభ ఎన్నికల నాటికి 41.63 శాతం ఓట్లతో 19 పార్లమెంట్ స్థానాలు కైవసం చేసుకుంటే 2013అసెంబ్లీ ఎన్నికల నాటికి 19.90 శాతానికి దిగజారి కేవలం 40స్థానాలకు పరిమితమైంది. దీనికి ప్రధాన కారణం జాతీయ నాయకత్వ ప్రభ కంటే స్థానిక నాయకత్వ ఐకమత్యం హవానే ఇక్కడ ఏ ఎన్నిక ఫలితానైనా డిసైడ్ చేయగలుగుతుందనేది ఫలితాలు చెబుతున్న సారాంశం. మొత్తం 224 అసెంబ్లీ స్థానాలకు గానూ 2018 ఎన్నికల్లో బిజెపి 36.20 శాతం ఓటింగ్ సాధించి 104 స్థానాల్లో విజయం సాధిస్తే 38 శాతం ఓటింగ్ సాధించినా కాంగ్రెస్ కేవలం 78 స్థానాలకు పరిమితమైపోయింది. జేడిఎస్ 18.40 శాతం ఓట్లు సాధించి 38 స్థానాలు గెలుచుకొని ఆ పార్టీ కింగ్ మేకర్ కావడం, చివరికి కొంతకాలం కింగ్‌కావడం కన్నడ రాజకీయాల్లో చరిత్ర సృష్టించాయి. సంపూర్ణ మెజార్టీ లేకపోయినా బిజెపి ఆడిన పొలిటికల్ గేమ్ ప్లాన్‌లో ప్రస్తుతం అధికార పీఠంలో వెలుగువెలుగుతుంది. దీనిని పూర్తిస్థాయిలో నిలబెట్టుకునేందుకు మే నెలలో అటు, ఇటు జరిగే ఎన్నికల్లో గెలిచేందుకు అన్ని మార్గాలను అధినాయకత్వం అన్వేషించి మెదడుకు పదునుపెడుతుంది. యడ్యూరప్పను దూరం పెడితే ఫలితం లేదని భావిస్తున్న ఆ పార్టీ జాతీయ నాయకత్వం ఆయనతో ఆచితూచి వ్యవహరిస్తోంది. పాలనాపరంగా ఆశించిన ఫలితాలు బిజెపి అందుకోలేకపోయిందనే విమర్శలు సామాన్య కన్నడీగులలో పెరిగిపోయాయి. ముఖ్యంగా అవినీతి, కాంట్రాక్టర్ల బిల్లుచెల్లింపులో 40 శాతానికిపైగా కమిషన్లు దండుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. కమిషన్ల ఒత్తిడితో కాంట్రాక్టర్ ఆత్మహత్యకు పాల్పడటం, 13వేల పాఠశాలలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు సిఎం బొమ్మై నేతృత్వంలో నేతలు భారీ అవినీతికి పాల్పడ్డారంటూ జాతీయస్థాయిలో చేసిన ఫిర్యాదులు, నేతల అనైతిక కార్యక్రమాలు ప్రభుత్వ పరువును ముంటగలిపాయి. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి బలమున్న ప్రాంతాల్లో కూడా కనీస సౌకర్యాలు మెరుగుపర్చకపోవడం ఆపార్టీకి దెబ్బతగిలే అవకాశం కనిపిస్తుంది. పార్టీలో యడ్డీ- బొమ్మై వర్గాల మధ్య అంతర్గత విభేదాలు చాపకిందనీరులా విజయావకాశాలను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. 41అసెంబ్లీ స్థానాలున్న కలబురగి రీజియన్ చుట్టుపక్కల బళ్లారి, రాయచూర్, యాదగిరి, కొప్పళ్ లాంటి ప్రాంతాల్లో పట్టున్న ఆ పార్టీనేత గాలి జనార్ధన్ రెడ్డి కొత్తపార్టీ ఏర్పాటు కూడా బిజెపి విజయానికి కొంతమేరకు బ్రేకులు వేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్నవేళయడ్యూరప్ప తన రాజకీయ సన్యాసంపై చేసిన వ్యాఖ్యలు కూడా కేడర్‌లో టెన్షన్ పెంచుతున్నాయి. ఇటీవల సౌత్ ఫస్ట్-పీపుల్స్‌పల్స్ నిర్వహించిన సర్వేలో అధికార బిజెపి 91 స్థానాలకు పరిమితం కావచ్చని వెల్లడించింది. ఈ మొత్తం పరిణామాలను నిశితంగా గమనిస్తున్న బిజెపి అధినాయకత్వం తమ అమ్ములపొదిలో హిందూత్వ అస్త్రాన్ని పదునుపెడుతుంది. ఒకవైపుయడ్డీని బుజ్జగించుకుంటూనే ప్రత్యర్థి పార్టీలపై విమర్శల దూకుడు పెంచుతుంది. దేశభక్తులకు ఓటేస్తారా -దేశాన్ని విభజించే తుక్డే తుక్డే గ్యాంక్‌కు ఓటేస్తారా అంటూ స్లోగన్‌లు అందుకుంటుంది. గతంలో కాంగ్రెస్-జెడిఎస్ ప్రభుత్వం పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియన్ సభ్యులపై కేసుల ఉపసంహారణ లాంటి అంశాలను అనూహ్యంగా తెరమీదకు తీసుకొస్తోంది. కాంగ్రెస్ బలమైన నేత, మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను టిప్పుసుల్తాన్‌తో పోలుస్తుంది. కన్నడనాట ఎన్నికల నగరాకు ముందు నెలకొన్న మొత్తంపరిణామాలు మరోసారి జెడిఎస్‌కు ఆయాచితవరంలా లాభించేలా కనిపిస్తున్నాయి. కనీసం ఓ ముప్పై అసెంబ్లీస్థానాల్లో జెడిఎస్ పాగా వేయగలిగితే రెండు జాతీయ పార్టీలకు చిక్కులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ●

6-02Pg5HMNWJQEBPGOL-F:Layout 1 2/6/23 12:08 AM Page 1





# దేశంలో 94 కోట్లకుపైబడిన రిజిస్టర్డ్ ఓటర్లు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్‌లో 1951నుంచి పరిశీలనచేస్తే ఆరురెట్లు ఓటర్లు పెరిగారు. తాజాగా ఓటర్లజాబితాలను రిశీలిస్తే 94 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది. ఈ ఏడాదిజనవరి ఒకటవ తేదీనాటికి మొత్తం దేశంలోని ఓటర్లు 94,50,25,694 మంది ఉన్నట్లు కేంద్ర ఎన్నికలసంఘం ప్రకటించింది. ఏటికేడాది కొత్తగా రిజిస్టరు అవుతున్న ఓటర్లసంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ ఏడాది ఇప్పటివరకూ భారత్‌లో మొత్తం రిజిస్టరు అయిన ఓటర్లు 94.50 కోట్లమందివరకూ ఉన్నట్లు తేలింది. అయితే వీరిలో మూడోవంతు మంది వారి ఓటు హక్కును వినియోగించుకోవడం లేదని తేలింది. గత లోక్‌సభ ఎన్నికల్లో కూడా వీరంతా ఓటు హక్కు వినియోగించుకోలేదు. దీనితో ఎన్నికల సంఘం అవగాహన సదస్సులు నిర్వహించి ఓటర్లను పోలింగ్‌కేంద్రాలవైపు రప్పించే కార్యాచరణను అమలుచేసింది. 1951లో మొట్టమొదటి సార్వత్రిక ఎన్నికలకు రూపొందించిన ఓటర్ల జాబితా కేవలం 17.32కోట్లు మాత్రమే ఉన్నారు. వీరిలో 45.67 శాతంమంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. భారత్‌కు అప్పుడే స్వాతంత్ర్యం వచ్చినతర్వాత నిర్వహించినమొట్టమొదటి ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగం 45.67శాతం మాత్రమేనని తేలింది. 1957 ఎన్నికల్లో రిజిస్టరు ఓటర్లు 19.37 కోట్లకుపెరిగారు. 47.74 శాతంమంది వీరిలో వారి ఓటుహక్కు వినియోగించుకున్నారు. రానురాను ఓటర్లలో చైతన్యం పెరిగింది. ఇటీవలికాలంలో 75శాతం కూడా పోలింగ్ జరిగనట్లు వస్తున్న వార్తలు లేకపోలేదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 30 కోట్లమంది ఓటర్లు పోలింగ్‌బూత్‌లవైపునకు రాలేదని తేలింది. పట్టణప్రాంతాల్లోని ప్రజలు, యువత, వలస జీవులు ఈ 30 కోట్ల మిస్సింగ్ ఓటర్లలో ఉన్నారు. ఇటీవలజరిగిన గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీఎన్నికల్లో పట్టణప్రాంతాల్లోనే ఎక్కువ ఓట్లు పోల్‌కాలేదని తెలుస్తోంది. ఇక వలసజీవులకోసం వారి పేర్లు ఓటర్ల జాబితాల్లో వారి సొంతరాష్ట్రాల్లో ఉన్నాయి. వివిధ కారణాలతో వారంతా స్వరాష్ట్రాలకు వెళ్లి ఓటుహక్కు విని యోగించు కోలేక పోతున్నారు. ఇటువంటి వారికోసమే ఎన్నికల సంఘం రిమోట్ వోటింగ్ టెక్నాలజీ ప్రవేశ పెట్టాలని ప్రతి పాదిం చింది. అయితే రాజకీ యంగా ఏకాభి ప్రాయ సాధన 1962 ఎన్నికల్లో 50శాతం దాటింది. 55.42శాతం ఓటు హక్కు వినియోగించు కున్నారు. 21.64 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకున్నట్లు తేలింది. 2009లో 71.70మంది ఓటర్లలో 58.21శాతం మంది ఓటుహక్కు విని యోగించుకున్నారు. 2014 ఎన్నికల్లో ఓటర్లు 66.44శాతం మంది ఓటుహక్కువినియోగించుకోగా మొత్తం రిజిస్టరు ఓటర్లు 83.40 కోట్ల వరకూ ఉన్నారు. ఇక 2019 సార్వత్రిక ఎన్కిల్లో 91.20 కోట్లమంది రిజిస్టరు ఓటర్లలో కేవలం 67.40శాతం మాత్రమే ఓటుహక్కును వినియోగించుకున్నారు.

**ఓటుహక్కు వినియోగంచుకోని ఓటర్లు 30 కోట్లు అవగాహన పెంచేందుకు ఎన్నికల సంఘం కసరత్తులు**

# మోడీపై బిబిసి డాక్యుమెంటరీ నిషేధం

## 500మందికిపైగా మేధావులు విద్యావేత్తల నిరసన

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5:** దేశంలో సుమారు 500 మందికిపైగా శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు ప్రధానిమోడీపై బిబిసి రూపొందించిన లఘుచిత్రాన్ని నిషేధించడంపై తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. ఈ చర్యలు భారత సార్వభౌమత్వాన్ని, సమైక్యతను తక్కువగా అంచనావేయడమేనని డాక్యుమెంటరీని పరిశీలనపేరిట నిషేధించడం తగదని వారు పేర్కొన్నారు. రెండు భాగాలుగా వచ్చిన డాక్యుమెంటరీని తొలగించడం భారత పౌరుల స్వేచ్ఛ హక్కులను హరించడమే అవుతుందని వారన్నారు. ఇండియా ది మోడీ క్వశ్చన్‌పేరిట రూపొందించిన ఈ డాక్యుమెంటరీలో గోద్రా అల్లర్ల సంఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. అందుకే బిజెపి ప్రభుత్వానికి కోపం రప్పించిందని నిపుణులు పేర్కొంటున్నారు. వర్సిటీ పాలకవర్గాలు కూడా ఈ డాక్యుమెంటరీప్రదర్శనపై ఆంక్షలు విధించడం అర్థరహితమని పేర్కొన్నారు. విద్యారంగంలోని స్వేచ్ఛను మౌలిక సూత్రాలను ఈ చర్యలు ఉల్లంఘించాయని, వర్సిటీలు బహిరంగ చర్చలకు తెరతీయాలని, సోషల్, రాజకీయరంగాలపై ప్రశ్నలు సంధించాలనిసూచించారు. ప్రజాస్వామ్య సమాజం సవ్యరీతిలో వెళుతున్నదీ లేనిదీ వారే ప్రశ్నించాలన్నారు. యూనివర్సిటీలు కొందరి అభిప్రాయాలను వైఖరులను స్తంభింపచేసే హక్కులు అధికారాలు లేవని, కేవలం ప్రభుత్వ ఆదేశాలమేరకే జరిగినట్లు భావించాల్సి వస్తుందన్నారు. బిబిసి డాక్యుమెంటరీ ఎలాంటిప్రాథమిక కొత్త అంశాలను లేవనెత్త లేదని, 2002లో జరిగిన సంఘటనలనే ప్రస్తావించిందని, ఇప్పటికే జాతీయ మానవ హక్కుల కమిషన్ ఒక ముగింపు ఇచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అల్లర్లను అణిచివేయడంలోఘోరంగా విఫలం అయిందని చెప్పిందని గుర్తుచేసారు. ప్రజలకు రాజ్యాంగంప్రసాదించిన హక్కులను పరిరక్షించడంలో రాష్ట్రం స్థూలంగా విఫలం అయిందని ప్రకటించిందని, గోద్రా విషాదంనుంచి ఈ హింస కొనసాగుతూనే ఉందని, కొన్నివారాలపాటు కొనసాగిందని పరిశోధకులు, చలనచిత్ర నిర్మాతలు, మానవహక్కుల కార్యకర్తలు కూడా ఇదేవిధమైన అభిప్రాయాలు ప్రకటించారన్నారు. ఈ అల్లర్లను ప్రేరేపించినవారు ఎప్పటికీ ఇప్పటికీ కూడా చట్టపరిధిలోనికి రాలేదని, ఇది ఎంతో బాధ్యతారాహిత్యమని వారన్నారు.



బిబిసి డాక్యుమెంటరీలో లేవనెత్తిన ప్రశ్నలు ఎంతో ముఖ్యమైనవని ఈ చిత్రాన్ని నిషేధించడం అనేది కేవలం వాణిని మూగబోయేలా చేయడమేనని మేధావులు వెల్లడించారు.

ఈ డాక్యు మెంటరీలో తెరపైకి వచ్చిన వ్యక్తి టోనీ బ్లెయిర్ ప్రధానిగా ఉన్న కాలంలో విదేశాంగ మంత్రిగాపనిచేసిన జాక్‌స్ట్రా అని గుర్తుచేసిన మేధావి వర్గం ఈసీరియల్ పాత్రలో ఇరాకి ఆయుధాలు సామూహిక విధ్వంసానికి సరఫరా చేసారన్న అవాస్తవాలు ప్రసారం చేసినట్లు చూపించారని గుర్తుచేసారు. బిబిసి డాక్యుమెంటరీని ఇప్పటివరకూ వీక్షించిన వివిధ రంగాలు కూడా వారి అభిప్రాయాలను వివిధ సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై పంచుకోవాలని, అలాగే భారతీయ పండితులు, కార్యకర్తలతో పంచుకోవాలని విజ్ఞప్తిచేసారు.

# బి1,బి2 వీసాలకు సత్వరమే అపాయింట్‌మెంట్లు

## కాన్సులేట్ కార్యాలయాలను నేరుగా సంప్రదించే వెసులుబాటు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** భారత్‌లోని అనేక అమెరికా దౌత్యకార్యాలయాల్లో వీసాకోసం అపాయింట్‌మెంట్ తీసుకునేందుకు వ్యవధి 500 రోజులు దాటి ఉంటుండగా ఇపుడు వాటిని సరళీకృతంచేసేందుకు అమెరికా విదేశాంగశాఖ కొత్త సంస్కరనలు తెచ్చింది. బ్యాక్‌లాగ్‌ను తగ్గించేందుకు భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం కొత్తప్రకటన విడుదలచేసింది. విదేశీ ప్రయాణాలకోసం దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులు వీసా అపాయింట్‌మెంట్‌ను తమకు సమీపంలోని యుఎస్ కాన్సులేట్‌కార్యాలయంలో పొందవచ్చని తెలిపింది. పర్యటన, బిజినెస్ ట్రిప్పులకోసం బివన్, బిటూ వీసాలకు నేరుగాకాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించవచ్చని తెలిపింది. థాయిలాండ్‌లో ఉన్న భారతీయులకోసం రానున్న నెలల్లో ఈ వ్యవస్థలను అమలుకు తెస్తున్నట్లు భారత్‌లోని అమెరికా దౌత్యకార్యాలయం ప్రకటించింది. వీసా ప్రాసెసింగ్‌కు జరుగుతున్న జాప్యం తగ్గించేందుకు అమెరికా ఇటీవలే కొత్త కార్యాచరణలు కూడా అమలుకుతెచ్చింది. మొదటిసారి దరఖాస్తుచేసుకుంటున్నవారికి ప్రత్యేక ఇంటర్వ్యూలను ఏర్పాటుచేసింది. కాన్సులర్ కార్యాలయాల్లోని సిబ్బందినికూడా పెంచింది. వీసా బ్యాక్‌లాగ్‌ను సాధ్యమైనంతగా తగ్గించేందుకు ఢిల్లీ, ముంబయి, చెన్నై, కోల్‌కత్తా, హైదరాబాద్‌లలోని కాన్సులేట్ కార్యాలయాలు ప్రత్యేక వనివారం ఇంటర్వ్యూరోజులను కూడాప్రకటించారు. గతనెల 21వ తేదీ ఈ ఇంటర్వ్యూలు కూడా నిర్వహించింది. అమెరికా విదేశాంగశాఖ ఇప్పటికే గతంలో వీసా ఉన్నవారికి ఇంటర్వ్యూలను కూడా రద్దుచేసే ప్రక్రియను అమలుకు తెచ్చింది. రెండువారాలక్రితమే భారత్‌లోని అమెరికా కాన్సులేట్‌కార్యాలయాలు 2.50 లక్షలమంది బి1, బి2 అపాయింట్‌మెంట్లను పూర్తిచేసినట్లు తెలిపాయి. యుఎస్ వీసా సీనియర్ అధికారి ఒకరు మాట్లాడుతూ దీర్ఘకాలం వేచి ఉండే వ్యవధిని తగ్గించేందుకు అమెరికా తన పూర్తిశక్తిని వినియోగిస్తోందని, కాన్సులర్ అధికారులను మరింతగా దేశానికి పంపించిందని, ఇతర విదేశీ ఎంబసీలను కూడా ఏర్పాటు చేస్తోందని తెలి పారు. జర్మనీ, థాయిలాండ్‌లలో కూడా భారతీయ వీసా దరఖాస్తులను ప్రాసెస్ చేస్తున్నట్లు తెలిపారు. కరోనా ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత భారత్‌నుంచే అత్యధికంగా వీసాలకోసం దరఖాస్తులు అందాయి. మొదటిసారి వీసా దరఖాస్తుచేసినఅ భ్యర్థులకు కూడా సుదీర్ఘకాలం వేచి ఉండాల్సివస్తున్న ఆందోళనలు పరిగణనలోనికి తీసుకున్న యుఎస్ దౌత్యకార్యాలయం ఈ చర్యలుచేపట్టింది. బివన్ అంటే బిజినెస్, బి2 అంటే పర్యాటకరంగ కేటగిరీల వారికి సత్వరమే అపాయింట్ మెంట్లు ఇస్తున్నట్లు తెలిపారు. గత ఏడాది అక్టోబరునాటికి బి1,బి2 వీసా దరఖాస్తుదారులకు కనీసం మూడేళ్లవెయిటింగ్ ఉందని తేలింది. దీనిపైనే దృష్టిసారించి అమెరికా దౌత్యకార్యాలయఅధికారులు ఈరెండు కేటగిరీలకు సత్వరమే అపాయింట్‌మెంట్లు కల్పించాలని నిర్ణయించారు.





# కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు 42శాతానికి కరవు భత్యం పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** కేంద్ర ప్రభుత్వరంగ ఉద్యోగులకు ప్రభుత్వం నాలుగు పర్సంటేజి పాయింట్లుపెంచి ప్రస్తుతం ఉన్న 38 శాతం ఉంచి 42శాతానికి డిఎ(కరవుభత్యం) పెంచుతోంది. దీనివల్లకేంద్ర ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేస్తున్న కోటిమందికిపైగా ఉద్యోగులు, పింఛన్‌దార్లకు నాలుగు పర్సంటేజి పాయింట్లుపెరుగుతాయి. తాజాగా వెలువడిన వినియోగరంగ ధరలసూచీ ఆధారంగా కరువుభత్యాన్ని పెంచారు. ప్రతినెలా కార్మికబ్యూరో వినియోగరంగధరలసూచీని ప్రకటిస్తుంది. కార్మికశాఖ పరిధిలో ఈ బ్యూరోపనిచేస్తోంది. అఖిలభారత రైల్వే సమాఖ్య ప్రధాన కార్యదర్శి శివగోపాల్‌మిశ్రా మాట్లాడుతూ డిసెంబరునెలకుగాను సిపిఐ ఐడబుల్య జనవరి 31వ తేదీ విడుదలచేసిందని కరవుభత్యంపెంపు ఆప్రకారం 4.23 శాతంపాయింట్లుపెరిగాయి. దీనితో ప్రభుత్వం నాలుగుపర్సంటేజిపాయింట్లుపెంచి 42శాతానికి చేర్చిందని ప్రకటించారు. ఆర్థికశాఖలోని వ్యయవిభాగం ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తుంది. కేంద్ర కేబినెట్ ఆమోదం పొందిన తర్వాతనే ఈ భత్యం అమలుకువస్తుంది. ఈఏడాది జనవరి ఒకటవ తేదీనుంచి ఈ డిఎపెంపు వర్తిసునందని సెక్రటరీచెప్పారు. ప్రస్తుతం కోటిమంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పింఛన్‌దారులకు 38శాతం మాత్రమే డిఎ అందుతోంది. గతంలో 2022 సెప్టెంబరు 28వ తేదీ కరువుభత్యం సవరణజరిగింది. జులై 1వ తేదీనుంచి అమలుకువచ్చేటట్లు అమలుచేసారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగులు, పింఛనుదారులకు కరువుభత్యాన్ని సవరిస్తూ పెంచుతుంటారు. ప్రజల జీవన వ్యయం పెరుగుతున్నకొద్దీ కార్మికశాఖ వెలువరించిన పారిశ్రామిక కార్మికులకు రూపొందించే వినియోగరంగధరలసూచీ ఆధారంగానే ఏడాది సగటును తీసుకుని కరువుభత్యం నిర్ణయిస్తారు.

# 67.62కోట్లకు పెరిగిన ప్రపంచ వైరస్ బాధితులు

## 67.71 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఫిబ్రవరి 5:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాలు, ద్వీపకల్పదేశాల్లో వైరస్ జాడ మరింతపెరుగుతోంది. ఆదివారం నాటికి ప్రపంచ వ్యాప్తంగా 67.62కోట్ల మందికి కరోనాసోకి 67.71 లక్షలమంది చనిపోయారు. మరో 41,693 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 64.86కోట్లకు పైగా నమోదు కాగా మరో 2.08 కోట్లమందివరకూ ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.50కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.08 లక్షలమంది చనిపోయారు. మరో 6497 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.07 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.36 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 16 లక్షలమందిచనిపోయారు. మరో 8549 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.85 కోట్లకుపైగ ఆనమోదుకాగా మరో 34.49 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.31కోట్ల మందికి కరోనాసోకి వారిలో 15.31 లక్షలమంది చనిపోయారు. మరో 15,796 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.77 కోట్లకుపైగా బాధితులు వెలుగులోకి రాగా వారిలో 13.48 లక్షలమంది చనిపోయారు. మరో 10,226 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.59 కోట్లకుపైగా నమోదుకాగా మరో 5.08 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,523 మందిచనిపోయారు.

రికవరీలు 1.20 కోట్లకుపైబడ్డాయి. మరో 4,56,589 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రు ల్లోనే కొనసాగుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 25,446 మందిచనిపోయారు. రికవరీలు 1.37 కోటకలకుపైగా నమోదయ్యాయి. వీరు కాకుండా మరో 1,36,797మందిపరిస్థితి రానురాను విషమిస్తోందని ఆదేశాలనుంచి ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదికలువెళ్లాయి.

# పరస్పరం బందీలను ఇచ్చిపుచ్చుకున్న ఉక్రెయిన్, రష్యా

**కీవ్, ఫిబ్రవరి 5 :** యుద్ధంలో బందీలుగా పట్టుబడ్డ సైనికులను పరస్పరం మార్చుకుంటున్నట్లు ఉక్రెయిన్, రష్యా తెలిపాయి. తమ సైన్యానికి చెందిన 116మందిని రష్యా అప్పగించిందని ఉక్రెయిన్ పేర్కొంది. ఉక్రెయిన్‌లో బందీలుగా ఉన్న తమ దేశానికి చెందిన 63మంది విడుదలయ్యారని రష్యా రక్షణశాఖ తెలిపింది. వారిలో ప్రత్యేక సిబ్బందితోపాటు సైనికులున్నారని రష్యా పేర్కొంది. అయితే, ప్రత్యేక సిబ్బంది ఎవరన్నది రష్యా స్పష్టం చేయలేదు. ఈ రెండు దేశాలు పరస్పరం బందీలను మార్చుకోవడానికి యుఎఇ మధ్యవర్తిత్వం వహించింది. యుఎఇకి రష్యా కృతజ్ఞతలు తెలిపింది.





# ఈ అసెంబ్లీ ఎన్నికలే నాకు చివరి ఎన్నికలు

## కర్ణాటక మాజీ సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, ఫిబ్రవరి 5:** కర్నాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలే తనకు చివరి ఎన్నికలని అనంతరం తాను రిటైర్ కావాలనుకుంటున్నట్లు మాజీ సిఎం కర్ణాటక శాసనసభ విపక్షనేత సిద్ధరామయ్య ప్రకటించారు. మాజీ సిఎం కూడా అయిన సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రిటైర్ అయినా క్రియాశీల రాజకీయాల్లో కొనసాగుతానని స్పష్టంచేసారు. సిద్ధరామయ్య ఐదేళ్లపాటు పూర్తిస్థాయి ముఖ్యమంత్రిగా పనిచేసిన సంగతి తెలిసిందే. ఈ ఏడాదిమేనెలలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 224 స్థానాలకు ఈ ఎన్నికలుంటాయి. ప్రస్తుత శాసనసభ కాలపరిమితి ఈ ఏడాది మే 24వ తేదీతోముగుస్తుంది. గతంలో 2018లో ఎన్నికలు జరిగాయి. గత ఎన్నికల్లో జనతాదళ్ సెక్యూలర్, కాంగ్రెస్‌పార్టీలు సంకీర్ణ ప్రభుత్వం ఏర్పాటుచేసాయి. హెచ్‌డికుమారస్వామి ముఖ్యమంత్రిగా కొన్నాళ్లు కొనసాగారు. ఓవైపు సిద్ధరామయ్య రిటైర్‌మెంట్‌ను ప్రకటిస్తే మరోవైపు కర్ణాటక ముఖ్యమంత్రి బసవరాజ్‌బొమ్మై సిద్ధరామయ్య హయాంలో రాష్ట్రాన్ని రుణాల ఊబిలోకి నెట్టివేసారని ఆరోపించారు కర్ణాటక చరిత్రలోనే సిద్ధరామయ్య ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో అత్యంత గరిష్టస్థాయిలో రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. రాష్ట్ర రుణాలు మూడులక్షలకోట్లకుపెరిగాయని, గత ఏడాది బడ్జెట్‌లో పొందుపరిచిన ప్రాజెక్టుల్లోకనీసం పదిశాతంపనులు మాత్రమే ప్రారంభించారని చేసిన మాజీసిఎం ఆరోపణలపై బొమ్మై స్పందించి ప్రతివిమర్శలు చేసారు. కెపిసిసి మేనిఫెస్టోఛైర్మన్ జి.పరమేశ్వర తనను పక్కనపెట్టారన్న విమర్శలపై సిఎం స్పందిస్తూ అదిపార్టీ అంతర్గత వ్యవహారమన్నారు.

# 58యేళ్ల మహిళపై 16యేళ్ల మైనర్ లైంగిక దాడి

**రేవా(మధ్యప్రదేశ్),ఫిబ్రవరి 5:** మొబైల్‌ఫోన్ తస్కరించినసంఘటనపై పోలీసులకు ఫిర్యాదుచేసారన్న అక్కసుతో 16 ఏళ్ల యువకుడు 56 ఏళ్ల మహిళను నిర్బంధించి తీవ్రంగా కొట్టి గాయపరిచి అత్యాచారంచేయడంతోపాటు ఆమె శరీరంపై అక్కసుతో అందినచోటల్లా కొడవలితో గాయపరచడంతో తీవ్ర గాయాలతో ఆమహిళ మృతిచెందిన సంఘటన మధ్యప్రదేశ్‌లోని రేవా జిల్లాలో తీవ్ర సంచలనం కలిగించింది. గతనెల 30వ తేదీ కైలాష్‌పురి గ్రామంలోని హనుమాన పోలీస్‌స్టేషన్‌పరిధిలో ఈసంఘటన చోటుచేసుకుంది. రెండేళ్లక్రితం వరకూ ఈ బాలుడు తమ ఇంట్లోనే టివి చూసేందుకు వచ్చేవాడని, ఒక మొబైల్‌ఫోన్ తస్కరించాడన్న అనుమానంతో పోలీసులకు పిర్యాదుచేయడంతోపోలీసులు మందలించారని కుటుంబసభ్యులు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామంలో తనకు ఎదురవుతున్న అవమానాలను భరించలేక ప్రతీకారంతీర్చుకోవాలని రగిలిపోయిన యువకుడు గతనెల 30వ తేదీ వరకూ వేచి ఉన్నాడు. ఆరోజు బాధితురాలి కుమారుడు భర్త బయటికి వెళ్లిన సమయం చూసుకుని ఇంట్లోప్రవేశించి మంచంపై నిద్రిస్తున్న మహిళపై పడి ఆమెను బంధించాడు. అరవకుండా ఒక పాలిథిన్ సంచిని, ఒక గుడ్డను ఆమెనోటిలో కుక్కి వైరుతో ఆమె చేతులు వెనక్కి కట్టి ఆమెను అదే ఇంట్లో నిర్మాణంలో ఉన్న స్థలంలోనికి తీసుకువెళ్లి హింసించినట్లు తేలింది. ఆమెను తలుపుకు కట్టివేసి ఆమెనుపదేపదే కొడుతూ అత్యాచారంచేసాడని ఆమె స్పృహ తప్పిపడిపోగానే ఆమె ప్రైవేటు భాగాల్లోకి కర్రముక్కలను కూడా జొప్పించి హింసించాడని అదనపు సూపరిటెండెంట్ లాల్ వివరించారు. నేరం చేసిన తర్వాత ఈ యువకుడు వెయ్యిరూపాయల నగదు, ఆభరణాలను కూడా దొంగిలించుకునిపోయాడు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 113

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,363

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి5:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 113 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,363కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,50,801మంది కోలుకోగా 1817మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,199కి చేరగా,79,88,693 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,29,853కి చేరింది.అందులో 67,57,065మంది కోలుకున్నారు.71,578మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73.021 చేరింది. అందులో 40,32,568మంది కోలుకున్నారు. 40,309మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,675కి చేరింది.అందులో 35,56,598 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# జోషీమఠ్‌లాంటి పరిస్థితి కాశ్మీర్‌లో లేదు

## లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా



**జమ్ము, ఫిబ్రవరి 5:** ఉత్తరాఖండ్‌లోని జోషీమఠ్‌లో ఇటీవల నేల కుంగిన ఘటనకూ, జమ్మూకాశ్మీర్‌లోని దోడాజిల్లా థాథరీ ప్రాంతంలో ఇళ్లకు పగుళ్లు ఏర్పడిన ఘటనకూ పొంతన లేదని జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్‌జి) మనోజ్‌సిన్హా అన్నారు. దోడా పట్టణానికి 35 కిలోమీటర్ల దూరంలోని థాథరీ ప్రాంతంలోని నయీ బస్తీలో పగుళ్ల కారణంగా మూడిండ్లు కూలిపోగా, 18 ఇండ్లకు బీటలు బారాయి. బాధితులందరికీ సహాయం అందిస్తున్నామని ఎల్‌జి తెలిపారు. ఆ ప్రాంతంలోని 100 కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని వెల్లడించారు. ఇళ్లకు పగుళ్లు ఏర్పడిన ప్రాంతానికి జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా బృందం చేరుకొని కారణాలను పరిశీలిస్తోంది. పండిట్లను భిక్షగాళ్లు అనలేదు ఎల్‌జి జమ్మూకాశ్మీర్ పాలనా యంత్రాంగం కాశ్మీరీ పండిట్ ఉద్యోగుల విషయంలో అమర్యాదగా వ్యవహరిస్తోందని, వారిని బిచ్చగాళ్లుగా పేర్కొందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానికి రాసిన లేఖపై ఎల్‌జి స్పందించారు. అలాంటి పదం తాను వాడలేదని ఎల్‌జి తెలిపారు. పండిట్ల విషయంలో సున్నితంగా పని చేస్తున్నామని, వారి సమస్యలన్నీ పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఎల్‌జి తెలిపారు. కాశ్మీర్ లోయ నుంచి వలస వెళ్లి జమ్మూలోని జగ్తీ కాలనీలో ఆశ్రయం పొందిన పండిట్లతో ఎల్‌జి మాట్లాడారు. జమ్మూలో వారి కోసం 6000 నివాసాలు నిర్మించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన తెలిపారు.

# క్వెట్టాపోలీస్ లైన్స్‌లో భారీ పేలుడు

## ఐదుగురికి తీవ్రగాయాలు



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 5:** దేశంలోని క్వెట్టాపోలీస్ లైన్స్ ప్రాంతంలో ఆదివారం జరిగిన పేలుడులో కనీసం ఐదుగురు పౌరులు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈధి కర్యాకర్త జీషమ్ అహ్మద్ వెంటనే పునరావాస కార్యకలాపాలను చేపట్టి గాయాలపాలయినవారిని క్వెట్టాలోని సివిల్ ఆసుపత్రికి తరలించారు. వెంటనే సమీపంలోని పోలీసులు, ప్రభుత్వ అధికారులకు సమాచారంచేరవేయడంతో మొత్తం అధికార బృందాలు ఆప్రాంతానికిచేరుకుని ఆ పేలుడు ప్రాంతాన్ని మొత్తం తమ అధీనంలోకి తీసుకున్నారు. టటిపి ఈ దాడికి కారణమని తామే దాడిచేసినట్లుప్రకటించుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడికేవలం రక్షణసిబ్బందిని లక్ష్యంగాచేసుకుని చేసామని ప్రకటించినట్లు తేలింది. ఖైబర్ ఫక్తూన్‌క్వా పోలీసులు ముందురోజే ఉగ్రవాదం సంఘటనలు తమ ప్రాదేశికప్రాంతంలోపెరిగిపోవడంపై తీవ్రనిరసన వ్యక్తంచేసారు. అంతేకాకుండా పెషావర్ ప్రెస్‌క్లబ్‌వద్ద నిరసనప్రదర్శన నిర్వహించారు. ఈప్రాంతచరిత్రలో మొదటిసారి పోలీసులు నిరసనప్రదర్శనకు దిగి తమ వైఖరిని స్పష్టంచేసారు.

# 232 చైనా యాప్‌లపై కేంద్రం వేటు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** చైనా యాప్‌లపై కేంద్రంమరోసారి కొరడా ఝుళిపించింది. ఒకేసారి 232 చైనాయాప్‌లపై నిషేధం విధిస్తున్నట్లు ఆదివారం కేంద్ర ఎలక్ట్రానిక్స్ ఐటిశాఖ ప్రకటించింది. వీటిలో 138 బెట్టింగ్ యాప్‌లు 98 లోన్‌యాప్‌లున్నాయి. కేంద్ర హోం వ్యవహారాలశాఖ ఆదేశాలప్రకారం వీటిపై బ్యాన్ విధించినట్లు ప్రకటించింది. చైనా లింకులు కలిగి ఉన్నట్లు గుర్తించడంతో ఈయాప్‌లపై అత్యవసర ప్రాతిపదికన నిషేధం విదిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టంచేసింది. ఈ యాప్‌లతో దేశభద్రతకు ప్రమాదంపొంచి ఉందని గూఢచర్య సాధనాలుగా మారే అవకాశం ఉందని తెలిపింది. అంతేకాకుండా ప్రజలను మరింతగా అప్పుల ఊబిలోకి నెట్టేసి దేశ ప్రజలకు ఎంతోనష్టం కలుగచేస్తుందని, మరింతగా ఆత్మహత్యలు పెరుగుతాయని స్పష్టంచేసింది. దేశప్రజల సమాచారం విద్రోహశక్తులకు చేరే అవకాశం ఉందని ఈయాప్స్‌వల్ల దేశంపై నిఘా పెట్టేప్రమాదం కూడా పెరుగుతుందని కేంద్రం వెల్లడించింది. ముప్పు ఉన్నట్లు గుర్తించడంతోనే విడతల వారీగా ప్రమాకర యాప్‌లను తొలగిస్తూ వస్తోంది. ఇప్పటికే నాలుగేళ్లలో 250కిపైగా చైనాయాప్స్‌ను తొలగించింది. టిక్‌టాక్, పబ్‌జీ, జెండర్, గారెనీ ఫ్రీఫైర్‌తోపాటు కస్టమర్ల డేటాను సేకరించే అనేక యాప్‌లపై కేంద్రం చర్యలు చేపట్టింది. మతవిద్వేషాలు, అల్లర్లకు ఈయాప్‌లు కారణం అవుతున్నట్లు వివిధ రాష్ట్రాలనుంచి కూడా కేంద్ర ఐటి శాఖకు ఫిర్యాదులు అందా యి. ఈ యాప్‌లు భారత్‌లో తమ ఉద్యోగులను నియమించుకుని సామాన్య మధ్య తరగతిప్రజలను టార్గెట్‌చేసి యాప్‌లద్వారా రుణాలుమంజూరు చేసింది.



సొమ్ములకు అత్యధిక వడ్డీ వసూలు చేయడంతో పాటు తిరిగి చెల్లించకపోతే వేధింపులకు గురిచేస్తోంది.

అసభ్యకరమైన సందేశాలు పంపించడం, మార్ఫింగ్‌చేసిన ఫోటోలు విడుదల చేసి బెదిరించడం వారి ఫోటోలను ఇతరులకు పంపించి అవమానాలకు గురిచేయడం లాంటివి చేస్తున్నాయి. బెట్టింగ్ యాప్‌లకు అలవాటుపడి ఎంతో మంది తమ సొమ్ములు పోగొట్టుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

# సిఎఎ అల్లర్ల కేసు నుంచి శార్జీల్‌సహా 11 మందికి ఉపశమనం

## భిన్నాభిప్రాయానికీ, తిరుగుబాటుకూ తేడా చూడాలని ఢిల్లీ కోర్టు హితవు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** జామియానగర్ హింస కేసులో 11మంది నిందితులకు ఢిల్లీ న్యాయస్థానం ఊరట కలిగించింది. అసలైన దోషుల్ని వదిలేసి బలిపశువులపై కేసులు పెట్టారని ఢిల్లీ పోలీసులనుద్దేశిస్తూ వ్యాఖ్యానించింది. ఢిల్లీలోని సాకేత్ కోర్టు అడిషనల్ సెషన్స్ జడ్జి అరుల్‌వర్మ ఈ తీర్పు ఇచ్చారు. ఈ కేసు నుంచి ఉపశమనం పొందినవారిలో విద్యార్థి నాయకులు శార్జీల్ ఇమామ్, ఆసిఫ్ ఇక్బాల్‌తన్హా ఉన్నారు. మహ్మద్ ఇలియాస్ అనే నిందితుడిపై మాత్రం అభియోగాలు నమోదు చేయాలని న్యాయమూర్తి ఆదేశించారు. విచారణను ఏప్రిల్ 10కి వాయిదా వేశారు. పౌరసత్వ సవరణ చట్టం(సిఎఎ)కు వ్యతిరేకంగా జామియానగర్‌లో రెచ్చగొట్టే ప్రసంగం చేశారంటూ శార్జీల్ ఇమామ్‌ను ఢిల్లీ పోలీసులు 2019 డిసెంబర్‌లో అరెస్ట్ చేశారు. 2020లో ఈశాన్య ఢిల్లీలో జరిగిన అల్లర్ల కేసులోనూ శార్జీల్ నిందితుడు. ఆ కేసు ఇంకా తేలనందున ఆయన ఇంకా జైలులోనే ఉండాల్సి ఉంటుంది. సిఎఎకు వ్యతిరేకంగా 2019లో ఢిల్లీలోని విద్యార్థులు చేపట్టిన నిరసన ప్రదర్శన హింసాత్మకంగా మారి భారీ ఆస్తి నష్టానికి కారణమైంది. దేశం నుంచి ఈశాన్య రాష్ట్రాలను విడదీయాలంటూ ప్రసంగించిన ఇమామ్ తన వ్యాఖ్యలను కోర్టు తప్పు పట్టలేదు. భిన్నాభిప్రాయాలు కలిగి ఉండటానికీ, తిరుగుబాటుకూ మధ్య తేడా ఉంటుందని స్పష్టం చేసింది.

## నాగులగొందిలో శిథిలావస్థకు చేరిన విద్యుత్ స్తంభాల తొలగింపు : విద్యుత్ శాఖ ఏఇ

చింతపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలోని కొమ్మంగి పంచాయతీ నాగులగొంది గ్రామంలో విద్యుత్ స్తంభాలు శిథిలా వ్యవస్థకు చేరుకున్నాయని గ్రామస్తులు, విద్యుత్ శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆ శాఖ ఏఇ వెంకట రమణ స్పందించి ఆ శాఖ సిబ్బందితో కలిసి నాగుల గొంది గ్రామానికి చేరు కొని గ్రామస్తులతో చర్చించి శిథిలా వ్యవస్థకు చేరిన విద్యుత్ స్తంభాల్ని తొలగించి నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయతీ ఏబులం కోడిసింగి గ్రామంలో ఇదేవిధ శిథిల వ్యవస్థకు చేరుకున్న విద్యుత్ స్తంభం పడి ఒక వ్యక్తి మరణించిన విషయం పాఠకులకు విధితమే. నాగులగొంది గ్రామంలో కూడా విద్యుత్ స్తంభాలు శిథిలా వ్యవస్థకు చేరుతంతో గ్రామస్తులు అధికారులను కోరటంతో గ్రామం లో కొత్త స్తంభాలు ఏర్పాటు చేశారు. అధికారులకు సమస్యను చేరవేసి పరిష్కారాని కృషిచేసిన గ్రామస్తులకు ఏఇ అభినందనలు తెలిపారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్టును అడ్డుకొని తీరుతాం

### ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో తెదేపా పాడేరు నియోజకవర్గం ఇన్‌చార్జ్ ఈశ్వరి

చింతపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



గిరిజనులకు నష్టం కలిగించే హైడ్రో పవర్ ప్రాజెక్టు అనుమతులను వైకాపా ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో ఉద్యమం ఉధృతం చేసి పవర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకొని తీరుతామని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మాజీ శాసనసభ్యురాలు గిడ్డి ఈశ్వరి అన్నారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు కే పూర్ణచంద్రరావు అధ్య క్షతన మండల ఉపాధ్యక్షుడు అంద్రాబు లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి అరకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జ్ఞానేశ్వర, ఈశ్వరమ్మలతో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సమయంలో అమలు సాధ్యం కాని హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవ రత్నాల పేరుతో ప్రజలను నయవంచన చేశారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో నాలుగు వందల సంక్షేమ పథకాలను అమలు చేయడం జరిగిందని, వందల కోట్ల రూపాయలతో రహదారుల నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. 2015 డిసెంబర్‌లో ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి చింతపల్లిలో జరిగిన బాక్సైట్ వ్యతిరేక ఉద్యమ బహిరంగ సభలో ఆనాడు గిరిజనులకు నష్టం కలిగించే ప్రాజెక్టులు, గనులు తవ్వబోనని హామీలు గుప్పించి నేడు అదే జగన్మోహన్ రెడ్డి అధికారమదంతో గిరిజనులకు నష్టం వాటిల్లే హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులు ఇచ్చి కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్నారని ఆమె ఆరోపించారు. గిరిజనులకు నష్టం కలిగించే విధంగా ఎవరు ప్రయత్నించిన తప్పు తప్పేనని అన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కే విధంగా నిరంకుశ వైఖరి ప్రదర్శిస్తున్న వైకాపా ప్రభుత్వానికి కౌంట్ డౌన్ ప్రారంభం అయిందని, బటన్ నొక్కి డబ్బులు జమ చేస్తున్నామని గొప్పలు చెప్పుకునే వైకాపాకు రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఆమె జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో గొందిపాకల మాజీ సర్పంచ్ జనకాని రామారావు, తెదేపా సీనియర్ నాయకుడు కిముడు నారాయణరావు, అబ్బాయి నాయుడు, పాంగి రామ, షేక్ ఖాసింవలి, రామకృష్ణ, శ్రీధర్, టిఎన్ఎస్ఎఫ్ నాయకుడు వి.వెంకట్, దేశగిరి సుభోష్, శెట్టి నాగేశ్వరరావు, రాజబాబు, సత్తిబాబు, సోమేష్, నాగభూషణం, పార్టీ శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కోరుతూ యూటీఎఫ్ దీక్ష

మోతుగూడెం/చింతూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన ఆదివారం యూటీఎఫ్ ఆధ్వర్యం లో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాస్థాయి సిపిఎస్ రద్దు సంకల్ప దీక్ష శిబిరం నిర్వహించారు. ఈ దీక్ష శిబిరా నికి ఈ దీక్షకు యుటిఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు ఎం.కవిత అధ్యక్షత వహించారు. ఈ దీక్షకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శ సభ్యులు ఎస్.నాగేశ్వరరావు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల ముందు చేసిన పాదయాత్రలో తాను అధికారంలోకి వస్తే సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఇప్పుడేమో సిపిఎస్ రద్దు విధానం సరి కాదని చెప్పడం సబబు కాదన్నారు. సిపిఎస్ రద్దు చేయడమే యుటిఎఫ్ ప్రధాన ధ్యేయమని అన్నారు. యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి తంగా కృష్ణయ్య వెంకటనారాయణ సంకల్ప దీక్షను ఉద్దేశించి మాట్లాడుతూ కార్పొరేట్ల కు లాభాన్ని చేకూర్చే సిపిఎస్ జిపిఎస్‌లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని తక్షణమే అమలు చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేయకపోతే భవిష్యత్తులో కొరకు పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ దీక్ష శిబిరానికి వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సంఘం సిఐటియు ప్రజా సంఘాల బాధ్యులు కే సీతారామయ్య సురేష్ లక్ష్మణ్ మద్దతు తెలిపారు. నాలుగు విలీన మండలాల యుటిఎఫ్ నాయకులు ఎస్.జగదీష్ ఎస్.రామకృష్ణ వి.నాగేశ్వరరావు. పి.కన్నారావు, సీత, అబ్బులు దొర, ఎం.సుజాత బి.ముత్యయ్య కే శ్రీనివాస్ దొర కే మోహన్‌రావు గంగా నందిని కే భాస్కర్, అప్పారావు ఎస్ బాబూరావు, తులసి, రత్నకుమారి, ఎస్.ప్రసాద్ టి.రామ, ప్రసాద్ శ్రీనివాస్ సుబ్బమ్మ పాల్గొన్నారు.

## సుస్థిరమైనది ప్రాచీన భారతీయ వేదం : బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ

మాధవధార, ఫిబ్రవరి5 ప్రభాతవార్త



ప్రాచీనభారతీయ వేదం అత్యంత సుస్థిరమైనదని ఆధునిక సైంటిస్టులు నేడు శాస్త్రీయంగా నిరూపించడం ఆనందనీయమని వాగ్దేవి వరపుత్ర బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ పేర్కొన్నారు. ఎంవిపి కాలనీ, సెక్టార్-6లోని వివిని పార్క్ ప్రాంగణంలో సౌందర్యలహరి ప్రవచన మహోత్సవాలలో ఆయన ఆదివారం ప్రసంగించారు. భారతీయ ఋషులు ద్రష్టలని, వారు అందించిన వేదం, శాస్త్ర విజ్ఞానం నేటి ఆధునిక సమాజానికి మార్గదర్శకమని షణ్ముఖశర్మ ప్రభోదించారు. కె.వి.ఎస్.శ్యామ్, అరుణాగాయత్రి దంపతుల నేతృత్వంలో వి.వి.ఆదినారాయణ మూర్తి, దొంతుకుర్తి ప్రసాద్ తదితరుల పుత్ర కామేష్టి యాగాది క్రతువులు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. మహతి ఆర్ట్స్ వ్యవస్థాపకురాలు విజయమూర్తి లక్ష్మీ, బృందం, (హైదరాబాద్) తమ కర్ణాటక శాస్త్రీయ భక్తి సంగీతంతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డా.వి.కృష్ణమోహన్, శివరామరాజు, మస్తర్ ఇ.కె జనకలం- శ్రీవారి సేవా బృందం కో-ఆర్డినేటర్ సి.హెచ్ శ్రీనివాసరావు ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో పూడికతీత పనులు చేయించిన జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య

నర్సీపట్నం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీ 9వ వార్డు జనసేన కౌన్సిలర్ అద్దేపల్లి సౌజన్య తన వార్డు పరిధిలోని కాలువల్లో పేరుకు పోయిన చెత్తను, పూడికను తన సొంత నిధులు వెచ్చించి జెసిబి ఏర్పాటు చేసి ఆదివారం పూడికతీత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 9వ వార్డులో గత మూడు నెలలుగా చెత్త, కాలువల్లో పూడికలు పేరుకుపోయినా మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదన్నారు. మూడు నెలలుగా జేసిబి మరమ్మత్తులకు గురైనప్పటికీ మరమ్మత్తు చేయించలేని పరిస్థితిలో నర్సీపట్నం మున్సిపాలిటీ ఉందన్నారు. కాలువల్లో పూడికలు పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిల్ సమావేశంలో చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అలాగే ఈ విషయాన్ని ప్రతిరోజు మున్సిపల్ అధికారులకు తెలియజేస్తున్నామని, దీంతో డీజిల్ లేదని సమాధానం చెబుతున్నారని చెప్పారు. వారి నుంచి ఏ విధమైన స్పందన లేకపోవడంతో తమ సొంత నిధులు వెచ్చించి జేసిబిని తీసుకువచ్చి కాలువలను శుభ్రం చేయించడం జరిగిందన్నారు. ప్రజల నుంచి పన్నులను వసూలు చేయడంలో పెట్టిన శ్రద్ధ వార్డుల అభివృద్ధిలో పెట్టడం లేదన్నారు. ట్యాక్స్ రూపంలో చెల్లిస్తున్న సొమ్మును మున్సిపాలిటీలోని పనులకు వెచ్చించాల్సిన అధికారులు మింగేస్తున్నారని కనీసం జేసిబికి డీజిల్ కొట్టించ లేని అధికారులు ఇటీవల సీఎం జగన్ పర్యటనలో మంచినీళ్ల కోసం రూ.12లక్షల బిల్లును మున్సి పాలిటీ నుంచి వెచ్చించడం శోచనీయమన్నారు. మున్సిపల్ అధికారులు చెత్తను కూడా శుభ్రం చేయించ లేని దుస్థితిలో ఉన్నారని ఆరోపించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు పద్ధతి మార్చుకొని వార్డుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. నర్సీపట్నం జనసేన టౌన్ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్ ఉన్నారు.

## అనధికారిక లేఅవుట్లను తక్షణమే గుర్తించాలి

యలమంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలో పలు పంట భూములను లేఅవుట్లుగా వేసి, ప్లాట్లుగా విభజించి ఇప్పటికే విక్ర యించేశారని వాటి మీద ఎటువంటి చర్యలు లేవని అయితే వాటిల్లో ఇంకా కొన్ని విక్రయించకుండా ఉన్నాయని మున్సిపాలిటీ అధికారులు తక్షణం స్పందించి, అనధికారికంగా ఉన్న లేఅవుట్లను పరిశీలించి వాటికి అన్ని అనుమతులు ఉన్నాయో లేదో చూసి నిర్ధారించాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు. అనుమతులు తీసుకోకపోవడం వలన కొనుగోలు చేసే అమాయకులు నష్టపోతుండడంతో పాటుగా మున్సిపల్ ఆదాయానికి కూడా గండికొడుతున్నారని ప్రధానంగా యలమంచిలి మున్సిపాలిటీ విలీన గ్రామాల్లో రియల్ ఎస్టేట్ దందా ఎక్కువగా జరుగుతోందని పలుకుబడిన వ్యక్తులే అక్రమంగా లేఅవుట్లు వేసి విక్రయిస్తున్నారని వారికి నాయకులు అండదండలు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధి కారులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొందని తూతూ మంత్రంగానే కఠినచర్యలు తీసుకుంటున్నామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఎక్కడా తీసుకున్న దాఖలాలు కనబడడం లేదని విలీన గ్రామాల్లో ప్రధాన రహదారి నుండి లేఅవుట్లకు వెళ్ళేదారిని ప్లాట్లుగా విభజించి విక్రయాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని సామాన్యుడు గృహ నిర్మాణాన్ని ప్రారంభిస్తే వారికి అప్రూవల్ ప్లాన్ ఉందా లేదంటే ప్లాన్‌లు లేకుండానే నిర్మాణాలు చేపడుతున్నారా అంటూ ప్రశ్నిస్తున్నారని మున్సిపల్ అధికారులు వ్యవహరిస్తున్న తీరు పలువురుకి అనుమానాలు వ్యక్తం అయ్యేలా చేస్తుంది.

## 7,8 తేదీల్లో పథకాలపై అవగాహన ప్రదర్శన

### కేంద్ర సమాచార, ప్రసారశాఖ సహాయ సంచాలకుడు షఫి మహమ్మద్

నర్సీపట్నం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వ సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, నర్సీపట్నంలో ఈ నెల 7,8 తేదీల్లో ప్రభుత్వ పథకాలపై సమగ్ర సమాచార, ప్రచార కార్యక్రమాలు(ఐసిఒ) నిర్వహిస్తున్నట్టు కేంద్రం సమాచార, ప్రసార మంత్రిశాఖకు చెందిన సహాయ సంచాలకులు షఫీ మహామ్మద్ తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వం చేపడుతున్న వివిధ పథకాలపై సమగ్ర సమాచారాన్ని ప్రజలకు అందజేసి వారికి అవగాహన కల్పించనున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఎగ్జిబిషన్లు, వర్క్‌షాపులు, సమావేశాలు, అవగాహన ర్యాలీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 75వ స్వతంత్ర సందర్భంగా నిర్వహిస్తున్న అజాధికా అమృత్ మహోత్సవంపై స్వంతంత్ర సమరయోధుల ఫొటో ప్రదర్శనను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో వివిధ ప్రభుత్వ విభాగాలు తమ తమ అభివృద్ధి కార్యక్రమాలపై ప్రదర్శనలు నిర్వహిస్తాయన్నారు. అలాగే స్వతంత్ర సమరం, కరోనా వ్యాక్సినేషన్, కోవిడ్ అవగాహన, స్వచ్ఛభారత్, బేటీ బచావో బేటి పఢావో, ఆత్మనిర్భర్ భారత్, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లాంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, వివిధ పోటీలు నిర్వహించనున్నామని విజేతలకు స్థానిక ప్రముఖల చేతులమీదుగా బహుమతులు అందిస్తామని తెలిపారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డా.బి.వెంకట సత్యవతి, నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర గణేష్, ఎమ్మెల్సీ పి.ఎస్.మాధవ్, జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి, ఆర్డీవో జయరాం, మున్సిపల్ చైర్‌పర్సన్ జి.ఆదిలక్ష్మి, కమిషనర్ కనకారావు వివిధ విభాగాల అధిపతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరవుతారని తెలిపారు.

## చిరువ్యాపారులకు న్యాయం చేయండి...

యలమంచిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మున్సిపల్ అధికారులు తీరుపై పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా గత కొంతకాలంగా రోడ్డు పక్కన వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారులపై మున్సిపల్ అధికారులు ఖచ్చితంగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ ప్రధాన సమస్య అంటూ పోలీసులు కూడా అదే తరహాలో వ్యవహరిస్తున్నారు. కానీ కొంతమంది బడా వ్యాపారస్తులు తమ వ్యాపారాన్ని కాలువ పైన సిమెంట్ పలకలు వేసి దానిపైనే వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. దీనికి మాత్రం మున్సిపల్ అధికారులు అభ్యంతరం తెలియజేయడం లేదు. ఏరోజుకారోజు వ్యాపారం చేసుకుంటే గాని పూట గడవని చిరు వ్యాపారస్తులపై వీరు ప్రతాపం చూపిస్తున్నారు. మరి బడా వ్యాపారస్తులు తమ వ్యాపార స్వరూపం కోసం ప్రధాన కాలువపై సిమెంట్ దిమ్మలు వేసి దానిపైనే ఐరన్, సిమెంట్ షీట్లను పెట్టి అమ్మకాలు సాగిస్తున్నా వారి మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని బడా వ్యాపారులు అని వదిలేస్తున్నారా అని ఇది ఎంతవరకు సమంజసమని చిరు వ్యాపారులు ప్రశ్నిస్తున్నారు. యలమంచిలి పట్టణంలో ఆంధ్రబ్యాంకు దగ్గర నుండి అయ్యప్పస్వామి గుడి వరకు ప్రధాన రహదారి ఉండగా దీనికి ప్రధానంగా స్టేట్ బ్యాంక్ దగ్గర నుండి కాంప్లెక్స్ సమీపం వరకు చిరు వ్యాపారస్తులు రోడ్డుకు అటు ఇటు వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే ఉన్నట్టుండి మున్సిపల్ అధికారులు వీరిని తక్షణం తొలగించే దిశగా చర్యలు చేపట్టారు. ఇంతవరకు బానే ఉంది కానీ ఆక్రమించి వ్యాపారాలు సాగిస్తున్న బడా వ్యాపారస్తులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో మున్సిపల్ అధికారులకు మాత్రమే తెలియాలి. మరోపక్క మున్సిపల్ అధికారులు దుకాణాలు దగ్గర వ్యత్యాసం కూడా చూపిస్తుండడంతో కొంతమంది అడ్వర్టైజింగ్ బోర్డులను ఏర్పాటు చేసుకుంటే వాటిని ఆగమేఘాల మీద తొలగిస్తున్నారు కానీ కొంతమంది అడ్వర్టైజింగ్ బోర్డులు కరెంటు స్తంభానికి కట్టినా పట్టించుకోవడం లేదు. ఇదిలా ఉంటే పత్రికల్లో వచ్చిన వార్తలకు స్పందించి ఒకరోజు మాత్రమే వాటిపై దృష్టి పెట్టి కొంత కాలానికే వాటిని పరీక్షించే అధికారి అటుగా కనీసం చూడడం లేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అయితే ఇది పట్టణంలో సర్వసాధారణమైపోయిందని కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వ్యాపారస్తుల పట్ల ఒకేలాగా వ్యవహరించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు. పట్టణంలో ప్రధాన కాలువైన యాదాద్రి కాలువ కొంత భాగం సంవత్సరం కాలం నుండి మట్టితో కూడుకుపోయింది. కనీసం ఆ మట్టిని తొలగించాలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## శివరాత్రికి శివమాలలు ధరించిన భక్తులు



చోడవరం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

రానున్న శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని చోడవరంలో పలువురు భక్తులు ఆదివారం సోమవారం ధరించారు. సుమారు 30 మంది భక్తులు ఈ మాలధారణ చేపట్టారు. వీరిలో కొందరు మండల దీక్ష చేపట్టగా మరికొందరు శివరాత్రి పర్వదినం వరకు దీక్షలు చేపడతామని తెలిపారు.

## చిరంజీవ విజయానికి సాయశక్తుల కృషి



మాడుగుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికైన ఆర్థిక శాస్త్ర నిపుణులు డా.వేపాడ చిరంజీవిరావు విజయానికి సాయశక్తుల కృషి చేస్తామని ఆయన ఎంపిక ఒక విజయమని మాడుగుల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైల ప్రసాద్‌రావు అన్నారు. పార్టీ జాతీయ అధినేత చంద్రబాబు నేతృత్వంలో అధిష్టానం చిరంజీవి రాముని ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. చిరంజీవిరావు విజయానికి తనవంతు కృషి, సహకారం అందిస్తానని, మాడుగుల నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ధర్మశ్రీ

మాడుగుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కొత్తకోటలో మహిళల ఆర్థిక అభివృద్ధికి వారి కుటీర పరిశ్రమ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ చెప్పారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో భాగంగా ఆదివారం చోడవరం నియోజవర్గ పరిధిలో గల రావికమతం మండలం కొత్తకోట సచివాల యంలో నిర్వహించిన గడపగడపకు కార్యక్రమంలో పాల్గొని మహిళలతో ముచ్చటించారు. తొలుత గ్రామస్తులు ధర్మశ్రీకి అఖండ స్వాగతం పలికారు. ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో తొలుత ఈ గ్రామంలో విస్తరాకుల మీద ఆధారపడుతున్న మహిళా కార్మికులను ఉద్దేశించి వారితో మమేకమయ్యారు. అంతేకాక మహిళా కార్మికులకు డ్వాక్రా ద్వారా మరింత లబ్ధి చేకూరే విధంగా తగుచర్యలు చేపట్టగలనని హామీ ఇచ్చారు. అర్హత ఉండి ఇంకా ఏమైనా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకపోతే తన దృష్టికి తీసుకురావాలని, అర్హులకు సకాలంలో సంక్షేమ పథకాలు అందించే బాధ్యత తనదేనని భరో సా కల్పించారు. ఎమ్మెల్యే సందర్శిస్తున్న ప్రతీ గడపలో ప్రజలను పేరు పెట్టీ మరీ పలకరిస్తూ ముందుకు సాగారు. జగనన్న పాలనలో ఇంటింటా సంక్షేమ లబ్ధిచేకూరడం సంతృప్త స్థాయిలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందడంపై నిండు మనసుతో మట్టవానిపాలెం గ్రామస్తులు శాసనసభ్యులు ధర్మశ్రీని ఆశీర్వదించి ఇన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి మద్దతుగా ఉంటామని వారి ఆకాంక్షను తెలియజేశారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ఈ మూడేళ్ల కాలంలో ప్రభుత్వం ద్వారా ఈ కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా వివరించారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ కార్యక్రమాలు చేరువ కావాలంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని దీవించాలని కోరారు. స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్యనేతలు, గ్రామ సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు, గృహసారథులు, వివిధ శాఖల అధికారులు, వైఎస్సార్ సిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తులపై కొరడా

### మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు

### -ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1158 మందిపై కేసులు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలో అసాంఘిక, సంఘ విద్రోహ శక్తులపై పోలీసులు కొరడా ఝుళిపించారు. గంజాయి విక్రయాలు, రవాణాపై నిఘా పెట్టి నిందితులను అరెస్ట్ చేశారు. నగర పోలీస్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు, సిబ్బంది ఫిబ్రవరి 4వ తేదీన ఇసుక, మద్యం, ఎన్.డి.పి.ఎస్ కేసులు, పేకాట వంటి గేమింగ్లు, టౌన్ న్యూసెన్స్ కేసులు బహిరంగ మద్యపానం వంటి అసాంఘిక కార్యకలాపాలపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేశారు. నగరమంతా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో లా అండ్ ఆర్డర్, క్రైమ్ బీట్స్, మొబైల్స్‌తో గస్తీ నిర్వహించి 166 వెహికల్స్ ను తనిఖీ నిర్వహించారు. పలు ప్రాంతాలలో 293 మందిపై టౌన్ న్యూసెన్స్ కేసులు నమోదు చేశారు. పోలీసులు, సెబ్ అధికారులు గంజాయి, డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఒక కేసు నమోదు చేసి, అక్రమ మద్యం కలిగిన ఒక వ్యక్తిని అరెస్టు చేశారు. నగరంలోని అనుమానిత ప్రదేశాలు, షాపులను తనిఖీ చేశారు. నగరంలో పలు ప్రాంతాలలో ఫిర్యాదుల కొరకు సెబ్ టోల్ ఫ్రీ 14500 నంబరును తెలియజేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి, ప్రజాశాంతికి భంగం కలిగించిన 103 మందిపై కేసులు నమోదు చేశారు. నగరంలో డ్రింక్ అండ్ డ్రైవ్ నందు 40 కేసులు నమోదు చేయబడ్డాయి. ఆటో వైలేషన్ కేసులు 100, ఆర్.టి.సి బస్ వైలేషన్ కేసులు 02 నమోదు చేశారు. ఎం.వి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 1158 కేసులు నమోదు చేశారు. నగరంలోని ప్రజలకు దిశా యాప్ పట్ల అవగాహన కల్పించి, 384 మందితో యాప్ డౌన్లోడ్ చేయించారు.

## అపూర్వం వారి కలయిక.. పాతికేళ్ల తర్వాత కలుసుకున్న పాత మిత్రులు

మాడుగుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



అపూర్వం వారి కలయిక. ఎవరు ఎక్కడున్నారు ఏం చేస్తున్నారు.. ఎలా ఉన్నారు.. తెలియని పరిస్థితుల్లో పాతికేళ్ళ తర్వాత ఒకచోట కలుసుకొని అబ్బురుపడుతూ ఆనందోత్సాహాలతో ఒకరినొకరు పరిచయాలు చేసుకుంటూ సంబరపడ్డారు ఆ మిత్రులు. మాడుగుల శ్రీ ఉబ్బలింగేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణం వారికి వేదికగా మారింది. కొందరు మిత్రులు తీసుకున్న చొరవ.. వందమంది మిత్రులను ఏకం చేసి ఒక చోటకు చేర్చింది. 1996-97సం.లో మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న పూర్వపు విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. ఒకసారిగా ఒకరినొకరు చూసుకుంటూ పలకరింపులు చేసుకుంటూ క్షేమ సమాచారంతో ఆనందంగా గడిపారు. ఎవరు ఎక్కడున్నారు.. ఏం చేస్తున్నారు.. వారి స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు వంటి వివిధ విషయాలను ఒకరినొకరు చర్చించుకున్నారు. ఇదే సమయంలో ఆపదలో ఉన్న మిత్రులను ఆదుకోవాలని నిర్ణయించారు. ఏపీ తెలంగాణతోపాటు రాష్ట్రాల్లో ఉద్యోగ ఉపాధి రీత్యా స్థిరపడ్డ వారు కూడా ఈ సమావేశానికి హాజరై తోడు మిత్రులకు సంఘీభావం తెలుపుతూ ఆనందంగా గడిపారు. ఆటలు పాటలతో సంతోషంగా గడిపారు. అయితే తాము చదువుకున్న పాఠశాలకు ఏదైనా చేయాలన్న ఆశయంతో మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వామి వివేకానంద విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆదివారం వారి పూర్వపు గురైన రామ్మోహన్‌రావు మాస్టర్‌చే ఆవిష్కరించారు. ఈ సందర్భంలో ఆ మాస్టర్‌ని, ప్రస్తుత హైస్కూల్ హెడ్‌మాస్టర్ బీవీ జగన్నాథరావును పూర్వపు విద్యార్థులు ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో తమతో చదువుకొని పేదరికంలో ఉన్న కొండమ్మ అనే మిత్రురాలికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని మిత్రులు నిర్ణయించారు. మొత్తం మీద పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక వారిలో ఆనందాన్ని మనో ధైర్యాన్ని నింపిందని చెప్పక తప్పదు. ఈ కార్యక్రమానికి మాడుగుల మిత్రులు చొరవ చూపడంతో వారిని మిగిలిన మిత్రులు అభినందించారు.

## పి.గొందూరులో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

దేవీపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



దేవీపట్నం మండలం పూడిపల్లి పంచాయితీ పి.గొందూరు ఆర్ అండ్ ఆర్ కాలనీలో దేవీపట్నం మండల అధ్యక్షులు మరిశెట్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా రంపచోడవరం నియోజకవర్గం టీడీపీ ఇన్‌చారి వంతల రాజేశ్వరి, నియోజకవర్గం పరిశీలకులు యర్ర వేణుగోపాల్ రాయుడు, అరకు పార్లమెంట్ ఆర్గనైసింగ్ కార్యదర్శి సంఘం శ్రీకాంత్ రంపచోడవరం మండలం అధ్యక్షులు కారం సురేష్‌బాబు దేవీపట్నం మండలం ప్రధాన కార్యదర్శి మట్ట మెహర్‌బాబా ముఖ్యఅతిధులుగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు భారీగా చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అనంతరం పార్టీ పరిశీలకులు ఎర్ర వేణుగోపాల్ రాయుడు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి జగన్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కౌంట్ డౌన్ మొదలైందని ఈ ప్రభుత్వానికి త్వరలోనే చరమగీతం పాడాలని అలాగే యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందని రాబోయేది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని ఈ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని పారిశ్రామిక రంగం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అలాగే మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి మాట్లాడుతూ పునరావాస కాలనీల నిర్మాణం చాలా నాసి రకంగా నిర్మించారని తక్కువ రకం మెటీరియల్ ఉపయోగించారని వర్షాకాలంలో స్లాబులు పూర్తిగా లీకేజీలు అవుతున్నాయని అలాగే 18సం.లు దాటిన వారందరికీ ఆర్ అండ్ ప్యాకేజీ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇక్కడ పునరావాస కాలనీలో ఉన్న సమస్యలపై త్వరలో కలెక్టర్‌కి, పిఒకి ఫిర్యాదు చేస్తామని తెలుగుదేశం పార్టీ తరఫున ఒక భారీ కార్యక్రమం చేపడతామని తెలియజేశారు. అలాగే 2024లో తెలుగుదేశం పార్టీ అధికారం రావడానికి కృషి చేస్తామని రంపచోడవరం నియోజకవర్గం పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఆర్గనైజింగ్ సెక్రటరీ మాగాపు బాబురావు రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గొల్ల చంటిబాబు రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చవలం శివరామకృష్ణ దొర అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ముచ్చు నాగేశ్వరరావు అరకు పార్లమెంట్ ఎస్సీ సెల్ కార్యదర్శి పి రత్నం అరకు పార్లమెంటు కొత్తపల్లి అన్నారం రైతు అధికారిక ప్రతినిధి దాకారపు సత్యనారాయణ మండల తెలుగు యువత అధ్యక్షులు లంక హరిబాబు అచ్చిబాబు చిన్న కొండరెడ్డి త్రిమూర్తులు సత్తిబాబు మహిళ నాయకురాలు కారం పోచమ్మ వెంకటలక్ష్మి దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజామణి అంజిబాబు లింగరాజు సత్తిబాబు అంజిరెడ్డి, పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం తెలుగుదేశం పార్టీలోకి గ్రామ ప్రజలు భారీగా చేరారని తెలిపారు.

## కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్ష ఫలితాలు విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఏపీలో కానిస్టేబుల్ పోస్టుల ప్రిలిమినరీ పరీక్ష ఫలితాలను స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్ విడుదల చేసింది. క్వాలిఫైయింగ్ టెస్ట్‌కు గత నెల 22న 35 పట్టణాల్లో 997 సెంటర్లలో అభ్యర్థులు పరీక్షలు రాసిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు లక్షల 59 వేల 182 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా వారిలో 95,208 మంది ఉత్తీర్ణులైనట్టు బోర్డు వెల్లడించింది. పరీక్షా ఫలితాలను వెబ్‌సైట్లో పొందవచ్చని పేర్కొంది. కాగా గత నెల 22న పరీక్ష ముగిసిన వెంటనే ప్రిలిమినరీ కీనీ విడుదల చేయగా 2261 అభ్యంతరాలు వచ్చాయని, వాటిని సబ్జెక్ట్ నిపుణులతో చర్చించి అవసరమైన వాటిని పరిగణలోకి తీసుకుంటామని బోర్డు పేర్కొంది. అభ్యర్థుల ఓఎంఆర్ షీట్స్ ఈనెల 5వ తేదీ ఉదయం 10 గంటల నుంచి ఏడవ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు అందుబాటులో ఉంటాయని వెల్లడించింది. స్టేజ్ టు ఆన్ లైన్ అప్లికేషన్ దరఖాస్తును ఈ నెల 13వ తేదీ సాయంత్రం మూడు గంటల నుంచి 20వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంటుందని బోర్డు పేర్కొంది. అభ్యర్థులు తమ అనుమానాల నివృత్తికి హెల్ప్‌లైన్ నెంబర్లు 9441450639, 9100203323లలో సంప్రదించాలని స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ తెలిపింది.

## మాఘ పౌర్ణమి తీర్థానికి పోటెత్తిన భక్తులు

### పుణ్య స్నానాలు ఆచరించిన ప్రజలు -అన్ని దారులు పోలవరం తీరానికే

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఎస్.రాయవరం మండలం రేవుపోలవరం సముద్రతీరం మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం తెల్లవారుజాము నుంచి భక్తుల పుణ్యస్నానాలతో కిటకిటలాడింది. జిల్లాలోనే సుందరతీరంగా గుర్తింపు పొందిన ఎస్.రాయవడం మండలం రేవుపోలవరం సముద్రతీరం భక్తజన సంద్రంగా మారిపోయింది. తీరం వద్ద అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. సముద్రం లోపలికి ఎవరినీ వెళ్లకుండా లైవ్ జాకెట్లతో పోలీస్ సిబ్బంది, ఎన్ఆర్డీఎఫ్ సిబ్బందిని ఉంచారు. గజ ఈతగాళ్లను కూడా సిద్ధంగా వుంచారు. మహిళలు, పిల్లలు లోపలికి వెళ్లకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తం చేశారు. పుణ్యస్నానాలాచరించిన అనంతరం భక్తులు ఇక్కడ కొండపై వున్న లక్ష్మీమాధవస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. పెద్దఎత్తున క్యూలైన్లలో నిలబడి స్వామిని దర్శించుకున్నారు. మహిళలు దుస్తులు మార్చుకోవడానికి తాత్కాలికమైన టెంట్లను ఏర్పాటు చేశారు. శనివారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకూ రెండున్నర లక్షల మంది యాత్రికులు రేవుపోలవరం తీరంలో స్నానమాచరించినట్టు అధికార వర్గాల భోగట్టా. బందోబస్తు ఏర్పాట్లను మధ్యాహ్నం నర్సీపట్నం డీఎస్పీ ప్రవీణ్‌కుమార్, సీఐ వి.నారాయణ రావు పర్యవేక్షించారు. రేవుపోలవరం ప్రధాన జంక్షన్ వరకూ కార్లు, బైక్ లను అనుమతించారు. అక్కడి నుంచి సుమారు కిలోమీటరు దూరం భక్తులు నడిచి వెళ్లి సముద్రంలో స్నానాలాచరించారు. ఆర్టీసీ పలు డిపోల నుంచి ప్రత్యేక బస్సులను నడిపింది. రేవుపోలవరం, పెదఉప్పలం, గుర్రాజుపేట జంక్షన్, కొత్త పోలవరం, కొరుప్రోలు జంక్షన్లలో పలువురు దాతలు, సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు మంచి నీరు, మజ్జిగ చలివేంద్రాలను నిర్వహించారు. రేవుపోలవరం సముద్రతీరం ఒడ్డున జాతర కొనసాగింది.

**దారులన్నీ రేవుపోలవరం వైపే...**

మాఘ పౌర్ణమి సందర్భంగా ఎస్.రాయవరం మండలం అడ్డరోడ్డు, రేవుపోలవరం ప్రధాన రహదారి, రేవుపోలవరం గ్రామంలోని రహదారులన్నీ శనివారం అర్ధరాత్రి నుంచి బుధవారం సాయంత్రం వరకూ యాత్రికులతో కిక్కిరి సిపోయాయి. జిల్లాలోని పలు డిపోల నుంచి ఏపీఎస్ఆర్టీ అధికారులు సుమారు 40 ప్రత్యేక బస్సులు నడిపారు. అడ్డరోడ్డు నాలుగు రోడ్ల జంక్షన్ నుంచి తిమ్మాపురం వరకూ వున్న ప్రధాన రహదారి జనసంద్రంగా మారిపోయింది. దేవుపోలవరం గ్రామంలో వున్న అన్ని రహదారులు ఉదయం నుంచి సాయంత్రం వరకూ జనసంద్రంగా మారిపోయాయి.

## పుణ్యస్నానం కోసం వెళితే... ప్రమాదం

### -కొరుప్రోలు వద్ద ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మాఘ పౌర్ణమి సందర్భంగా సముద్రంలో పుణ్యస్నానాలు చేయడం కోసం వెళ్లిన వారికి విషాదమే ఎదురైంది. రేవుపోలవరం సముద్రతీరానికి వెళ్తున్న వారిలో ఒకరిని, స్నానం చేసి ఇంటికి చేరుకుంటున్న వారిలో మరొకరిని మృత్యువు వెంటాడి కబళించింది. స్నానాలకు వెళ్లిన వారు తిరిగొస్తారని ఎదురు చూసిన రెండు కుటుంబాల వారికి నిర్ఘాంతపోయే చేదు నిజం తెలిసింది. ఎస్.రాయవరం మండలం కొరుప్రోలు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి సంబంధించి ఆదివారం రాత్రి ఎస్.రాయవరం పోలీసులు తెలిపిన వివరాలివి. కోటవురట్ల మండలం పాత తంగేడుకు చెందిన ఎర్రేశు(41) పి.కళ్యాణ్ అనే ఇద్దరు మోపెడ్‌పై రేవుపోలవరం సముద్రతీరంలో మాఘపౌర్ణమి స్నానాలు చేసేందుకు బయల్దేరారు. వీరు కొరుప్రోలు వద్దకురాగానే మోపెడ్‌ను రోడ్డుపక్కన ఆపారు. ఈ లోగా ఎస్.రాయవరం మండలం వమ్మవరం గ్రామానికి చెంది కె.చిననూకాలు (20), సునీల్ అనే ఇద్దరు యువకులు రేవుపోలవరం తీరంలో స్నానాలు చేసి వమ్మవరం తిరిగివస్తుండగా, కొరుప్రోలు వద్ద ఆగివున్న మోపెడ్‌తో పాటు, ఎర్రేశును ఢీకొట్టాడు. దీంతో పాత తంగేడుకు చెందిన ఎర్రేశు అక్కడికక్కడే మృతి చెందగా, వమ్మవరం గ్రామానికి చెందిన కె.చిన నూకాలు తీవ్రంగా గాయపడ్డాడు. అతనిని నక్కపల్లి ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం అనకాపల్లి ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మరణించినట్టు పోలీసులు చెప్పారు. స్నానాలకు వెళ్లిన వారు నిర్జీవంగా రావడాన్ని ఆ కుటుంబాల వారు జీర్ణించుకోలేకపోతున్నారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు చెప్పారు.



విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
వార్త
26

# ఏపీలో మూడేళ్లలో అదనంగా 2,550 మెడికల్ సీట్లు



**వైఎస్సార్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి**

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో వరసగా మూడేళ్లలో అదనంగా 2,550 మెడికల్ సీట్లు అందుబాటులోకి రావడంతో వైద్య రంగంలో విస్తృత అవకాశాలు కలగనున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి అన్నారు. ఈమేరకు సోషల్ మీడియాలో ఆదివారం పలు అంశాలపై ఆయన స్పందించారు. ఏపీలో 17 కొత్త వైద్య కళాశాల ఏర్పాటు మిగతా 11లో

## ఘనంగా మోదమ్మ తీర్థ మహోత్సవం

వార్త 11లో



# సామాజిక చైతన్యంలో గొప్పది గజపతినగరం

**: డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు**







11లో

# మాఘపౌర్ణమి తీర్థానికి పోటెత్తిన భక్తులు

**- పుణ్యస్నానాలు ఆచరించిన ప్రజలు - అన్ని దారులు పోలవరం తీరానికే...**



6లో

# శ్రీశంకర విజయేంద్ర సరస్వతి స్వామిని దర్శించుకున్న మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

శ్రీకంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారిని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ ఆదివారం దర్శించుకున్నారు. స్థానిక శంకర్ మఠంలో విడిది చేసి ఉన్న శంకరవిజయేంద్ర సరస్వతి స్వామిని మంత్రి అమర్నాధ్ భక్తి ప్రపత్తులతో సేవించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారు అమర్నాధ్‌తో పలు అంశాలపై చర్చించారు. అనంతరం విజయేంద్రసరస్వతి స్వామి పలు విలువైన పుస్తకాలను మంత్రి అమర్నాధ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, జీవీఎంసీ కార్పరేటర్ బాణాల శ్రీనివాసరావు డాక్టర్ రవిరాజు తదితరులు పాల్గొన్నారు.



# విశాఖలో రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాలయం

**-స్థలం కోసం ప్రభుత్వానికి ఆర్‌బిఐ దరఖాస్తు**



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

భారతీయ రిజర్వు బ్యాంకు తన ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖపట్నంలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేసుకుంటోంది. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా ఆశ్రయించింది. ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు కు విశాఖలో అనువైన స్థలాన్ని లీజు పద్ధతిన కేటాయించాలని ఇప్పటికే విజ్ఞప్తి చేసింది. పదేళ్ళ పాటు తమకు స్థలం ఇవ్వాలని పేర్కొంది. ప్రస్తుతం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలకు కలిపి హైదరాబాద్‌లోనే రిజర్వుబ్యాంకు ప్రాంతీయ కార్యాయం ఉన్న సంగతి విదితమే, ఆంధ్రప్రదేశ్ కు సంబందించిన లావాదేవీలన్నీ ప్రస్తుతం అక్కడ నుంచే జరుగుతున్నాయి. రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో కొత్త ప్రాంతీయ కార్యాలయాన్ని విశాఖలో ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. కనీసం 30వలే చదరపు అడుగుల విస్తీర్ణం గల స్థలం కావాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించిన ప్రతిపాదనల్లో ఆర్‌బిఐ కోరినట్లు తెలసింది. ప్రస్తుతం అన్ని ఆర్థిక లావాదేవీలకు సంబందించి మైదరాబాద్‌లోనే సమావేశాలు, సమీక్షలు జరుగుతున్నాయి. విజయవాడ నుంచి అధికారులు అక్కడికే వెళ్లాల్సి వసో_ంది. అంతే కాకుండా రాష్ట్ర ఆర్థిక శాఖ నిర్వహించే సమావేశాలకు రిజర్వు బ్యాంకు అధికారులు కూడా హైదరాబాద్ నుంచే విజయవాడకు రావాల్సి ఉంటోంది. ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి ప్రయాణించాల్సి రావడంతో నేరుగా ఆంధ్రప్రదేశ్ లోనే ఒక ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని అది కూడా విశాఖలో అయితే బావుంటుందని ఆర్‌బిఐ నిర్నయించింది. త్వరలోనే రాజధానిని విశాఖకు తరలిస్తామని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఢిల్లీ పర్యటనలో పునరుద్ఘాటించిన నేపథ్యంలో ఆర్‌బిఐ తన ప్రాంతీయ కార్యాలయాన్ని కూడా విశాఖలోనే ఏర్పాటు చేసేందుకు కసరత్తు ముమ్మరంగా చేయడం గమనార్హం

# అన్ని రాష్ట్రాల్లో బడ్జెట్ సదస్సులు పత్రికా సమావేశాలు నిర్వహణ

**- కోవిడ్‌ను విజయవంతంగా రూపు మాపారు-కేంద్ర బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు ఇతోధికంగా నిధులు కేటాయింపు**

**: రాజ్యసభ సభ్యులు, ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సభ్యులు జీ.వి.ఎల్ నరసింహారావు వెల్లడి**





విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులు ఫైనాన్స్ స్టాండింగ్ కమిటీ సభ్యులు జీ వీ ఎల్ నరసింహారావు ఆదివారం ఓ హోటల్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాల్లో బడ్జెట్ సదసు_లు, పత్రికా సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం కోవిడ్‌ను విజయవంతంగా రూపు మాపారు, కేంద్ర బడ్జెట్ ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఇతోధికంగా నిధులు కేటాయించారు అన్నారు. భారత్ ఇప్పుడే ఐదో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా వుందని, మూడో స్థానం దిశగా అడుగులు వేస్తుంది అని అన్నారు. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా బడ్జెట్ పునాదులు వేసేదిగా వుందని అన్నారు. ఏపీలో రైల్వే రంగానికి 8406 కోట్ల నిధులు కేటాయించారు అన్నారు. మధ్యతరగతి ఉద్యోగ వర్గ ప్రజలకు బడ్జెట్ ద్వారా 7 లక్షల వరకు పన్ను లేదు అని పేర్కొన్నారు. మహిళల పొదుపు ఖాతాలకు 7.5 శాతం వడ్డీ ప్రకటించారు అన్నారు. సీనియర్ సిటిజన్ పొదుపు ఖాతాల పరిమితి రూ. 15 లక్షలు నుంచి 30 లక్షలకు పెంచారని తెలిపారు. యువత ఉపాధి నిమిత్తం 30 స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటుకి ప్రతిపాదించారని తెలిపారు. ఏపీ ఐటీ రంగంలో వెనుకబడి పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో 50 నగరాలను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేశారని అన్నారు. ఈమేరకు ఏపీ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపాలని ఆయన కోరారు. రాష్ట్రంలో మత్స్యకారులకు బడ్జెట్ ద్వారా అధిక శాతం నిధులు కేటాయించారు అన్నారు. విశాఖలో కనీసం 50వేల మంది మత్స్యకారులకు గుర్తింపు కార్డులు వచ్చేలా బీజేపీ ద్వారా కృషి చేస్తా అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్‌రాజు మట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టర్ బిల్లులు పెండింగ్‌లో వుంటున్నాయని విచారణ వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తృతీయ ప్రత్యామ్నాయ శక్తిగా బీజేపీ ఎదుగుతుందన్నారు. వందే భారత్ రైలు విజయవంతంగా నడుస్తుందని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ ఓటమి ఖాయం అన్నారు. అనంతరం మేధావులు అడిగిన పలు ప్రశ్నలకు రాజ్యసభ సభ్యులు జీ వీ ఎల్ నరసింహారావు సమాధానాలు ఇచ్చారు. ఈ సదసు_లో బీజేపీ విశాఖ పార్లమెంట్ జిల్లా అద్యక్షులు ఎం రవీంద్ర, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్, అనకాపల్లి ఇంచార్జి ప్రకాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు దిలీప్‌వర్మ, దామోదర్, అధిక సంఖ్యలో మేధావులు, న్యాయవాదులు, వైద్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ప్రాథమిక పరీక్షా ఫలితాలు విడుదల



6లో

## జాతీయ స్థాయి మహిళా సదస్సులో ఆకర్షణగా నిలిచిన దిశ స్టాల్



10లో

# మాఘ పౌర్ణమి ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి అమర్నాథ్



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

స్థానిక ఈస్ట్ పాయింట్ కాలనీ షిరిడి సాయి మందిరంలో మాఘ పౌర్ణమి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శూలాల ఉత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, విఎంఆర్డిఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల, విశాఖ ఉత్తర నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని శ్రీస్వామివారి పూల కావిడి భుజాలపై మోసి శ్రీస్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అందరూ రాష్ట్రంలో ప్రజలందరూ ఆయురాగ్యాలతో వుండాలని శ్రీ స్వామివారిని పూజించారు.

# హరిరామ జోగయ్యకు మంత్రి అమర్నాథ్ లేఖ



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ చేసిన విమర్శలకు సంబంధించి మాజీ ఎంపీ సిహెచ్‌విహెచ్ హరిరామజోగయ్య మంత్రి అమర్నాధ్ లేఖ రాశారు. ఈ నేపథ్యంలో ఆ లేఖకు అమర్నాధ్ బదులిస్తూ హరిరామ జోగయ్యకు ఆదివారం లేఖ రాశారు. ఆ లేఖ సారాంశమే ఇది అని.....కాపుల భవిష్యత్తు విషయంలో టీడీపీ నాయకుడు మాజీ సీఎం చంద్రబాబునాయుడుతో జత కడుతున్న పవన్‌కళ్యాణ్‌కి రాయవలసిన, చెప్పవలసిన విషయాలు పొరపాటున నాకు రాశారు. మీకు ఆయురారోగ్యాలతో పాటు, మీరు మానసికంగా దృఢంగా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నాను అని మంత్రి గుడివాడ అమర్నాధ్ తెలిపారు.

# పుణ్యస్నానం కోసం వెళితే... ప్రమాదం

**కొరుప్రోలు వద్ద ప్రమాదంలో ఇద్దరు దుర్మరణం**





వార్త 6వ పేజీలో

# నదిలో పడి యువతి మృతి



11లో

# అసాంఘిక శక్తులపై కొరడా

**- మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు**

**- ఎంవి నిబంధనలు ఉల్లంఘించిన 1158 మందిపై కేసులు నమోదు**



6లో

## శివరాత్రికి ప్రత్యేకతలు

**ఈ ఏడాది శివరాత్రికి ఎంతో విశిష్టత ఉంది -శివరాత్రి పర్వదినం అంటేనే శివభక్తులు పులకించిపోతారు -మహాశివరాత్రి కోసం ఏడాది పొడవునా ఎదురుచూస్తుంటారు**

నక్కపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మహాశివరాత్రికి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఆ రోజు మాసశివరాత్రి మహాశివరాత్రి శనిత్రయోదశికావడం విశేషం. దాదాపు రెండు దశాబ్దాల తర్వాతే ఇలా మూడ కలిసి వచ్చాయని పండితులచెపుతున్నారు. శివకటాక్షానికి చాలా మంచిరోజని ఉపమాక గురుభవానీ దవరసింగి రాంబాబు చెప్పారు. మహాశివరాత్రి రోజున లింగోద్భవకాలంలో పరమేశ్వరుడికి అభిషేకానికి పంచామృతాలసమకూర్చడం మంచిదన్నారు. గ్రామాలలో ఉన్న శివాలయాలలో అభిషేకం పూజ అనంతరంత్రినేత్రుడికి మహానీరాజనం ఇచ్చేటప్పుడు భక్తులు ముద్దార్ధను కూడా అర్చకులకు ఇవ్వాలన్నారుసప్తహారతులను దర్శించుకోవడం మంచిదన్నారు. అనంతరం మరుసటిరోజు లేదా తరువాత అర్చకులు పురోహితులకు స్వయంపాకం దక్షిణలు సమర్పించి ఆశీస్సులు తీసుకోవాలన్నారు. వీలైతేవేసవి సమీపిస్తున్నందున నిరుపేదలకు గొడుగులు పాదరక్షలు ఇవ్వాలని అన్నప్రసాదాకార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని గురుభవానీ దవరసింగిరాంబాబు సూచించారు.

## రాజకీయ నాయకుల ఓదార్పుతో పక్కా ఇల్లు

**ప్రభుత్వ స్థలం వస్తుందన్న ఆశతో సాయిలక్ష్మి-ఈ ఓదార్పు రాజకీయ లబ్ధికోసమా నిజంగా నాయిలక్ష్మికి న్యాయం చేయడం కోసమా -రాజకీయ నాయకులు వివిధసంఘాలు హామీల -ఆనందోత్సాహంతో సాయిలక్ష్మి కుటుంబం**

పాయకరావుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



రాజకీయ నాయకుల ఓదార్పుతో తనకు పక్కాఇల్లు ప్రభుత్వస్థలం వస్తుందన్న నమ్మకంతోసాయిలక్ష్మి కుటుంభం కోటిఆశలతో ఉంది. పక్కలోనికి వస్తే పక్కాఇల్లు ప్రభుత్వ స్థలంఇప్పిస్తానంటూ అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం విఆర్వో భాస్కరనాయుడు అదేగ్రామానికి చెందిన సాయిలక్ష్మిని లైంగిక వేధింపులకు గురిచేయడంతో ఈ విషయంపెసాయిలక్ష్మి విఆర్వో నాయుడ్ని చెప్పుతో కొట్టి చిదకబాదిన విషయం తెలిసిందే. విఆర్వోనాయుడుచేసిన మోసంపై తహాశీల్ధార్‌కు ఫిర్యాదుచేసింది. ఈ విషయంపై స్పందించిన జిల్లాకలెక్టంతక్షణం విఆర్వో భాస్కరనాయుడ్ని సస్పెండ్ చేశారు. అదేవిధంగా పోలీస్‌యంత్రాంగంస్పందించి విఆర్వోను అరెస్టుచేశారు. విఆర్వోపై చర్యలతో సాయిలక్ష్మికి 50 శాతంకపైగా న్యాయం జరిగింది. ఈమెకు ప్రభుత్వ స్థలం పక్కాఇల్లు మంజూరుకావలసి ఉంది.ఇదిలా ఉండగా సాయిలక్ష్మికి జరిగిన అన్యాయంపై వైసీపీ ఎమ్మెల్యే గొల్లబాబూరావు మాఎమ్మెల్యేలు వంగలపూడి అనిత, చెంగల వెంకటరావు, వివిధ పార్టీల రాజకీయ నాయకులదళితసంఘాలు స్పందించి సాయిలక్ష్మి ఇంటికి వెళ్ళి ఆమెకు జరిగిన లైంగికవేదింపులఅవమానంపై ఒకపక్క ఓదారుస్తూ మరోపక్క ప్రభుత్వపరంగా పక్కాఇల్లు ఇంటిస్థలం అంతేకాకప్రభుత్వపరంగా ఆమెకు అందవలసిన సంక్షేమ పథకాలన్నీ అందించే విధంగా చర్యలుతీసుకుంటామని హామీల మీద హామీలు ఇస్తూ ఆ కుటుంబంను ప్రసన్నం చేసుకునేందుకుప్రయత్నాలు జరుగుతున్నాయి. రాజకీయ నాయకులు ఈ సమస్యను రాజకీయకోణంలఆలోచించకుండఈ సమస్య ద్వారా రాజకీయలబ్ధిపొంది ప్రభుత్వం పథకాలన్నీ అందేవిధంగచర్యలు తీసుకుంటే మంచిదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఎమ్మెల్యే గొల్లబాబూరావు సాయిలక్ష్మికి ఇచ్చిన హామీప్రకారం ఆహామీ నెరవేర్చాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారుఅదేవిధంగా తమకు మద్దతు తెలిపిన మాజీఎమ్మెల్యేలు వివిధ రాజకీయ పార్టీల నాయకులదళిత సంఘాల నాయకులు ప్రభుత్వ పథకాలు అన్నీ తనకు వర్తించేవిధంగా ప్రభుత్వంపెఒత్తిడి తీసుకురావాలని సాయిలక్ష్మి కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. అంతేగాసాయిలక్ష్మి సమస్యకు రాజకీయ రంగుపులిమి రాజకీయ లబ్ధిపొందే ప్రయత్నఅన్ని రాజకీయ పార్టీల నాయకులు మానుకోవాలని పలువురు అభిప్రాయం. సాయిలక్ష్మిసమస్య పరిష్కరించేందుకు ప్రతిఒక్కరూ ముందుకువస్తే సాయిలక్ష్మి ప్రభుత్వద్వారా లబ్ధిపొంది సమస్య పరిష్కారం అవుతుంది.



## సముద్రతీరంలో భక్తుల స్నానాలు

పాయకరావుపేట రూరల్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలంలో అనేకమంది భక్తులు ఆదివారం మాఘపౌర్ణమి పురస్కరించుకుసముద్రస్నానాలు ఆచరించారు. సూర్యోదయత్పూర్వమే వేకువజామున లేచి మండలంలసముద్రతీరప్రాంతాలవద్దకు వెళ్ళారు. అక్కడ సముద్రస్నానాలు చేసి సూర్యునికి ప్రణామాలఅర్పించారు. మాఘమాసంలో వచ్చే మాఘపౌర్ణమిని మహామాఘి అంటారని పండితులతెలియచేస్తున్నారు. మాఘమాసం అంతా స్నానానికి ఎంతో ప్రాధాన్యత ఉందంటున్నారుఈరోజున చేసే సముద్రస్నానం వల్ల పాపాలు తొలగిపోతాయని పూర్వీకుల నానుడి మాఘపౌర్ణమి స్నానం పూర్వజన్మసుకృతంగా తెలిపారు. అరుణోదయసమయానికి స్నానంచేసేందుకు భక్తులు శ్రద్ధచూపిస్తారంటున్నారు. మాఘపౌర్ణమి సందర్భంగా అనేకమందినియోజకవర్గం ఎస్‌రాయవరంమండల ంలో ఉన్న రేవుపోలవరం సముద్రస్నానం చేసేందుకు ఉత్సాహం చూపించారు.

## ఉచిత వైద్య మెగా శిబిరం

పాయకరావుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పాయకరావుపేట శ్రీపాండురంగస్వామి కళ్యాణమండపంలో ఉచితవైద్యమెగాశిబిరం నిర్వహించారు. అనేకమంది రోగులకు గుండెపరీక్షలు చేసారు. అలాగే కొంతమందికి కళ్ళకు సంబంధించిన వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈసందర్భంగా 100మంది నిరుపేదలకు దుప్పట్లను పంపిణీచేసారు. డాక్టర్లు పాలకొండ, స్వరాజ్యం, ప్రసాద్‌లు రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈవైద్యశిబిరానికిముఖ్య అతిధులుగావిచ్చేసిన యుజెవిఫ్యవస్థాపకఅధ్యక్షులు జర్నలిస్టు ఎంజెఆర్‌బర్య, జెడ్పీటీసీనంతరికెసురిబాబు, జిల్లా గ్రంధాలయసంస్థ మాజీచైర్మన్ బోటనేష్, మాజీఎమ్మెల్యే చెంగలవెంకట్రావు, మాజీచైర్మన్ పిల్లాపద్మావతి ఉపాధ్యక్షులు గూటూరుశ్రీను వైస్సెన్సీపీలో పాల్గొని నిర్వాహకులు కుమార్, వెంకటేశులనుఅభినందించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీకి చెందిన జగతాశీను, కేసరిపద్మినిబాబు తదితరులుపాల్గొన్నారు.



## 54 కేజీల గంజాయి పట్టివేత

పాయకరావుపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పాయకరావుపేట మండలం పీఎల్‌పురం జాతీయ రహదారిపై ఆకోక్లైరాండ్ వాహనంలో తరలిస్తున్న 54 కేజీల గంజాయిని పాయకరావుపేట పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం తునినుండి అనకాపల్లి వైపువెళుతున్న లారీని నామవరం జాతీయరహదారిపై ఎస్ఐ జోగారావు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో లారీలో తరలిపోతున్న 54కేజీల గంజాయిని పట్టుకుని ఈ గంజాయిని తరలిస్తున్న కర్నాటక, తమిళనాడులకు చెందిన మజారోపాష, అరవిందస్వామిలను సిఐ అప్పలరాజు అదుపులోనికి తీసుకున్నారు. కేసునమోదుచేసి దర్యాప్తు సాగిస్తున్నారు.

## ఘనంగా రాటోత్సవం

నక్కపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



నక్కపల్లి మండలం ఉపమాక దుర్గాభవానీ ఆలయవార్షికోత్సవ కార్యక్రమాలలో భాగంగా ఆదివారంఆలయ రాటోత్సవం ఘనంగా జరిగింది. ఆలయధర్మకర్త కొప్పిశెట్టివెంకటరమణ ఆధ్వర్యంలో అర్చకులు మహేష్ ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈనెల 10, 11 తేదీలలో అమ్మవారి ఉత్సవాలుజరుగుతాయని అన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసి మాజీసభ్యుడు కొప్పిశెట్టి కొండబాబు, శివాలయ చైర్మన్ దేవరకొండవెంకటేశ్వరరావు, సిద్ధాబత్తులకృష్ణ, ఉపసర్పంచ్ ప్రగడవీరబాబు గోర్లఅప్పలనాయుడు, జగదీశ్వరరావు, దొరబాబు, డీటీసీ రాము, లక్ష్మణరావు, గోర్ల శ్రీనివాసరావు, నరిశెట్టిప్రసాద్, గురుభవానీ దవరసింగిరాంబాబు, కొల్లాటిబుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పడమటమ్మ తీర్థ మహోత్సవం

కశింకోట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోట కస్బా వీధి శివారులో గల శ్రీపడమటమ్మ తీర్థ మహోత్సవం ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు మధ్యాహ్నం అన్న సమారాధన నిర్వహించారు అమ్మవారు ఆలయ ప్రాంగణంలో ఎడ్లబండ్ల పోటీలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

కశింకోట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండల కేంద్రమైన కశింకోట కస్బావీధికి చెందిన రాళ్లపల్లి నగేష్ జనవరి 4వ తేదీ నుండి కనిపించలేదని ఆతని భార్య రాళ్లపల్లి నాగ శైలజ ఆదివారం కశింకోట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసారు. జనవరి 4వ తేదీన ఇంటి నుండి ఉదయం 8 గంటలకు ఆటోలో బయలుదేరి ఎంతవరకు కనిపించలేదని ఫిర్యాదు చేశారు. నగేష్ తీసుకెళ్లిన ఆటో కశింకోట శ్రీ అయ్యప్ప దేవాలయం వద్ద ఉన్నట్లు గుర్తించారు. కశింకోట పోలీస్ స్టేషన్ అదనపు ఎస్ఐ జె.నాగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కశింకోట మాజీ జడ్పిటిసి పొన్నగంటి అకాల మరణం

కశింకోట ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కశింకోట మండలం మాజీ జెడ్పిటీసీ న్యాయవాది పొన్నగంటి నూకరాజు ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు మృతి చెందారు. నూకరాజు కొంతకాలంగా అనారోగ్య కారణంగా విశాఖపట్నం సెవెన్ హిల్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ మృతి చెందారు. నూకరాజు టీడీపీ నాయకుడిగా, న్యాయవాదిగా జడ్పిటిసీగా కశింకోట మండల ప్రజలకు సేవలు అందించారు. అనకాపల్లి మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగ జగదీశ్వరరావు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## ఎపి వికాస్ గ్రామీణ బ్యాంక్ డిపాజిట్ల వడ్డీపై విస్తృత ప్రచారం

మాకవరపాలెం ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కొండలఅగ్రహారం బ్రాంచ్ డిపాజిట్ దారులను ఖాతాదారులను ఆకట్టుకునేందుకు బ్రాంచ్ పరిధిలో వినూత్న ప్రచారం చేస్తూ డిపాజిట్ దారులను ఆకర్శించే ప్రయత్నం చేస్తున్నారు. ఈమేరకు వారం రోజులుగా మండల కేంద్రం మాకవరపాలెంలో బ్రాంచ్ మేనేజర్ వి.విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో బ్యాంక్ సిబ్బందితో కలిసి వాణిజ్యదుణాలు (వ్యాపారసంస్థల) యజమానులను కలిసి బ్యాంక్ అందిస్తున్న సేవలను వివరించారు. దీనిలో భాగంగా ఎపిజివిబి బ్యాంక్ ప్రతే ్యకంగా ముద్రించిన బ్రోచర్(కరపత్రాలను) అందజేశారు. ఇతర వాణిజ్య బ్యాంక్‌లకంటే డిపాడిట్లపై అతిక శాతంవడ్డీని ఇవ్వడం జరుగుతుందని డిపాడిట్‌దారులు ఇతర బ్యాంక్‌లు ఇచ్చే వడ్డీకి ఎపిజివిబి బ్యాంక్ ఇచ్చేవడ్డీ ఖాదారులు బేరేజు చేసుకోవాలని మేనేజర్ సూచించారు. ఈ సందర్భంగా కలిసిన ప్రభాతవార్తతో బ్రాంచ్ మేనేజర్ వి.విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ఎపిజివిబి బ్యాంక్‌లో వేసిన డిపాజిట్లపై వడ్డీ రేట్లు పెరిగిన విషయం ఖాతాదారులు అర్ధమయ్యే రీతిలో అవగాహన చేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగా తాను స్వయంగా సిబ్బందితో కలిసి బ్యాంక్ పనిచేసే సమయంలో కాకుండా మిగిలిని సమయాన్ని ఖాతాదారులను కలిసి డిపాజిట్లపై నూతనంగా అందించే వడ్డీ రేట్లును వివరించడం జరుగుతుందన్నారు. ఎపిజివిబి బ్యాంక్ సాధారణ ఫౌరులకు వడ్డీరేటు 777 రోజులకు 7.50శాతం, 444 రోజులకు 7.10 శాతం వడ్డీ అందజేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా భ్యాంక్ పరిదిలో సీనియర్ సిటిజన్‌లకు ప్రతే ్యక వడ్డీశాతాన్ని భ్యాంక్ ప్రకటించిందన్నారు. దీనిలోభాగంగా 777 రోజులకు 8.0 శాతం కాగా 444 రోజులకు 7.60శాతం వడ్డీ అందజేయడం జరుగుతుందన్నారు. ఇవికాకుండా భ్యాంక్ పరిధిలో గృహ,వాహన, వ్యాపార రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పెట్టుబడులు నిమిత్తంగా బంగారు ఆభరణాలపై ప్రాధాన్యత ఇస్తూ రుణాలు అందజేయడం జరుగుతుందని మేనేజర్ తెలిపారు.

## బూరుగుపాలెంలో ఘనంగా పరదేశమ్మ పండుగ

మాకవరపాలెం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



బూరుగుపాలెం శ్రీపరదేశమ్మతల్లి పండుగ అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా మాఘపౌర్ణమి రోజున బూరుగుపాలెం పరదేశమ్మతల్లి పండుగని ర్వహించడం అనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగా స్థానిక ఎంపిటిసి సభ్యులు పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు బూరుగుపాలెం సర్పంచ్ వబ్బలిరెడ్డి వెంకటరమణ అధ ్యర్యంలో జరిగిన అమ్మవారి పండు అత్యంత సాంప్రదాయ పద్ధతిలో జరిగింది. అమ్మవారి పండుగకు మాజీమంత్రి బండారు సత్యన్నారాయణమూర్తి నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే దంపతులు భోళెం ముత్యాలపాప బోలెం వెంకటరమణ నర్సీపట్నం జెడ్‌పిటిసి సుకల రమణమ్మ వైసిపి సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ డి.వి. సూర్యనారాయణరాజు ప్రముఖ వ్యాపారవేత్త రాయిల్‌ఫ్యాలెస్ అధినేత బంగార్రాజు తదితరులు అమ్మ వారిని దర్శించుకొన్నారు. అమ్మవారి జాతరలో భాగంగా ఆదివారం రాత్రి పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేట్టారు

## ఆర్.ఎస్.ఎస్ మహానగర సాంఘిక్‌కు గాజువాక నాయకులు

గాజువాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



గాజువాక లంకా మైదానం వద్ద నుండి బస్సులో బైకుల్లో ర్యాలీగా బయలుదేరి ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఆంధ్రా యూనివర్సిటీ గోల్డెన్ జూబ్లీ మైదానంలో జరిగే మహానగర్ సాంఘిక్ కార్యక్రమానికి తరలివెళ్లారు. దేశం కోసం నిస్వార్ధంగా పనిచేసే వారంతా కలిసి ప్రతిజ్ఞ చేస్తారని అన్నారు. ఆర్.ఎస్.ఎస్ ఆవిర్భవించి 90ఏళ్ల పూర్తయిన సందర్భంగా దేశ వ్యాప్తంగా ఇలాంటి సమావేశాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా యువకులు ఆర్.ఎస్.ఎస్‌లో చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకర్‌రావు, అప్పలరాజు, తాతారావు, నాగేశ్వరరావు, అనకాపల్లి శ్రీనివాస్, రాజశేఖర్, చిరు తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకు ఘనస్వాగతం

గాజువాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార



విశాఖ రైల్వేస్టేషన్‌లో రాజ్యసభ ఎంపీ జీవీఎల్ నరసింహారావుకి గాజువాక బిజెపి కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నర్సింగరావు, నాయకులు రాంజకుమార్, గూటూరు శంకర్‌రావు, చొక్కాకుల రాంబాబు, సుబ్రమణ్యం, మహేష్, మురళీరెడ్డి, రాజశేఖర్, రంజిత్, రాహూల్‌షా తదితరులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం చాయ్ పే చర్చా నిర్వహించారు. పలువురు ప్రముఖులు, ప్రయాణకులు వచ్చి ఎంపీ జీవీఎల్‌తో సెల్ఫీలు దిగారు. కేంద్ర బడ్జెట్ 2023-24పై మేధావేల సదస్సుకి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ సాయింత్రం ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీకి పయనమయ్యారు.

## వంశీకృష్ణ శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దొడ్డపురెడ్డి అప్పలరాజు

గాజువాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ జన్మదినం పురస్కరించుకొని ఆదివారం ఆయన నివాసంలో జిల్లా వాణిజ్య విభాగం ప్రధానకార్యదర్శి దొడ్డపురెడ్డి అప్పల రాజు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అప్పలరాజు మాట్లాడుతూ ఆయన మరిన్ని పుట్టినరోజు మరెన్నో జరుపుకోవాలన్నారు. మరిన్ని ఉన్నత పదవులు ఆధిరోహించాలని ఆకాంక్షించారు. అలాగే గాజువాక నియోజకవర్గం అభివృద్ధి చెందేందుకు నిధులు సమకూరేలా కృషి చేయాలని కోరారు.

## శ్రీ నూకాంభిక అమ్మవారి ఆలయ పున:నిర్మాణానికి శంకుస్థాపన





గాజువాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

జీవీఎంసీ 74వ వార్డు పరిధి దల్లివానిపాలెం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ నూకాంభిక అమ్మవారి ఆలయ పున:నిర్మాణానికి ముఖ్య అతిధులుగా విశాఖ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ, స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి, విశిష్ట అతిధులుగా మాజీ ఎమ్మెల్యేలు చింతలపూడి వెంకటరామయ్య, తిప్పల గురుమూర్తిరెడ్డి, మంత్రి రాజశేఖర్ తదితరులు పాల్గొని శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగిరెడ్డి మాట్లాడుతూ సుమారు 45 సంవత్సరాల క్రితం నిర్మాణమైన ఈ నూకాంభిక ఆలయం శిధిలవస్థకు చేరుకోవడంతో గ్రామ కమిటీ సభ్యులు మందుకు వచ్చి ఆలయ పున:నిర్మాణంకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఆలయ పున:నిర్మాణం కొరకు తన సహాయ సహకారాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. వంశీరెడ్డి మాట్లాడుతూ తన వార్డులో ప్రతీ ప్రాంతాన్ని స్థానిక నాయకులు, యువత కృష్టితో అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తన వార్డు పరిధి దల్లివానిపాలెం గ్రామంలో ఉన్న కమిటీతో పాటూ యువత ఇలా ముందకు రావడం ఆనందించదగ్గ విషయమన్నారు. ఆలయ నిర్మాణంలో తన సహాయ సహకారాలు కూడా తప్పక ఉంటాయన్నారు. కార్యక్రమంలో పల్లా రమణ, దల్లి గోవింద్‌రెడ్డి, ఎన్.రామారావు, తిప్పల నితీష్, గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి అప్పలరెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, నక్క రమణ, జీవీ రమణ, గొందేశి సత్యారావు, ప్రభాకర్‌రెడ్డి, మహేష్‌రావు, పూతి తాతారావు, గొందేశి రాము, వెంకటఅప్పారావు, కిషోర్, గ్రామ కమిటీ అధ్యక్షులు దల్లి పైడికొండ, కమిటీ సభ్యులు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో నువ్వే మా జగనన్న కార్యక్రమం





గాజువాక, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

టీఎన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి ఆధ్వర్యంలో నువ్వే మా జగనన్న కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఉత్తరాంధ్ర సచివాలయ కన్వీనర్ మర్రవర్ధన్, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొన్నారు. 75, 76, 67, 68వార్డులో సచివాలయ కన్వీనర్, సచివాలయ గృహ సారధులు, ప్రతీ వార్డులో ప్రతీ ఇంటికి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రచారం చేసి ఈ నాలుగు సంవత్సరాలలో చేసిన గాజువాక అభివీద్ధిని ప్రజలకు తెలియపరిచి 2024లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసే విధంగా ఈ యొక్క పథకాలను ఇంటింటికి వెళ్లి తెలిపాలన్నారు. కార్యక్రమంలో గాజువాక నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్, నాయకులు మార్టుపూడి పరదేశి, కులుకూరి మంగరాజు, పల్లా చినతల్లి, గుడివాడల అనూష, గొందేశి శ్రీనివాస్‌రెడ్డి, గొందేశి వెంకటరమణారెడ్డి, కొయ్య భారతి, గొందేశి మహేష్‌రెడ్డి, వెంపాడ అప్పారావు, ములకలపల్లి వెంకటేష్, పిట్టారెడ్డి, మంత్రి శంకర్‌నారాయణ, గుడివాడ అతీష్, వారాది వెంకటరమణ, బోనెల జోసఫ్, ఇసుకపట్ల మీరా, ఎండీ గౌస్, గొంతిన వెంకటలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



**ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న గాజువాక వైసీపీ మహిళ నాయకురాళ్లు గంగులూరి రోజారాణి, ఈగలపాటి యువశ్రీ తదితరులు.**
**(గాజువాక, ప్రభాతవార్త)**

## 8న రక్తదాన శిబిరం : ఎంపిడిఓ బాపన్నదొర

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండలపరిషత్ కార్యాలయం వద్ద ఈనెల 8తేదీ రెడ్ క్రాస్ సంస్థ ద్వారా మెగా రక్తదాన శిబిరంను జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలు ప్రకారం నిర్వహిస్తున్నట్లు యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. రక్తదాన దాతలకు రెడ్ క్రాస్ సంస్థ ద్వారా సర్టిఫికెట్‌ను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉదయం 9 గంటలు నుండి సాయంత్రం నాలుగు గంటల వరకూ శిబిరం కొనసాగుతుందన్నారు.

## సారా బట్టీపై పోలీసుల దాడులు : 1600 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం చెరుకుంపాలెం పంచాయతీ బోర్నగూడెం.. వైకుంఠపురం గ్రామాలు మద్య అటవీ ప్రాంతంలో సారా బట్టీలపై జెడ్డంగి ఎస్.ఐ కె.షరీప్ ఆద్వర్యంలో పోలీసులు దాడులను నిర్వహించారు. 1600 లీటర్ల బెల్లం ఊటను ద్వంసం చేసారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ కె.షరీప్, కానిస్టేబుల్‌లు ప్రసాద్‌రెడ్డి, దుర్గారావు, ఎపియస్‌పి పోలీసులు విధులను నిర్వహించారు..

## నేడు వంచంగిలో గడప గడపకూ మన ప్రభుత్వం : మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం వంచంగి పంచాయతీలో గల వంచంగి, బలిజిపాడు గ్రామాల్లో సోమవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ఈకార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు అంతా రావాలని రామకృష్ణ విజ్ఞప్తి చేస్తున్నారు.

## కేంద్ర బడ్జెట్‌పై సిపిఎం నిరసన

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు భారం, కార్పోరేట్ సంస్థలకు లాభంగా ఉందని ప్రజాసంఘాలు ఆద్వర్యంలో ఆదివారం రాజవొమ్మంగి మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. బడ్జెట్ ప్రతులను దహనం చేసారు. ఈసందర్భంగా సిపియం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు లోతా రామరావు మాట్లాడుతూ గిరిజన ప్రాంత వాసులకు బడ్జెట్‌లో ప్రాధాన్యత లేదని ఆరోపించారు. ధరలు నియంత్రణ, ఉపాధిహామీ కల్పన,మహిళల రక్షణ, విభజన హామీలు, ప్రత్యే హోదా, పోలవరంకు నిధులు కేటాయించకుండా ఆంధ్రప్రదేశ్ తీరని అన్యాయం జరుగుతుంటే వైసిపి యంపిలు స్పందించకపోవడం దారుణమన్నారు. బడ్జెట్ పునర్వస్థీకరించాలని డిమాండ్ చేసారు. ఈకార్యక్రమంలో సిపియం నాయకులు కోండ్ల సూరిబాబు, కె.జగన్నాధం, మేలిన రమేష్, జర్తా రాజు, పి.లోవరాజు, లోతా అర్జున్, జర్తా అబ్బాయి పాల్గొన్నారు.

## నేడు పరవాడలో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రత్యేక సమావేశం

**గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌లతో ప్రత్యేకం**

పరవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలో వైసిపి బలోపేతం కోసం సచివాలయ కన్వీనర్‌లు, గృహసారధులు, వాలెంటీర్లతో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ప్రత్యేక సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు ఆదివారం తెలిపారు. పెందుర్తి ఎమ్మెల్యేఅదీప్‌రాజ్ ఆద్వర్యంలో ఇప్పటికే గృహసారధులు, సచివాలయ కన్వీనర్‌ల నియామకం పూక్తి అవగా వారికి వాలెంటీర్లతో కలిసి ఏ విధంగా పనిచేయాలనే విషయాలపై వెన్నలపాలెం కళ్యాణమండపంలో నిర్వహించే ఈ ప్రత్యేక సమావేశంలో పెందుర్తి నియెజకవర్గం వైసిపి తరుపున ప్రత్యేక పరిశీలకులు ఎంఎల్‌సి వరుదు కళ్యాణి, ఎంపిపి పైల వెంకటపద్మలక్ష్మి,జెడ్‌పిటిసి పైల సన్యాసిరాజు, మండలంలో నియమించిన గృహసారధులు,సచివాలయ కన్వీనర్‌లు , ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొనాలని తాను కోరుతున్నానని అన్నారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ సమావేశం విషయమై సమావేశంలో పాల్గొనవాల్సిన వారికి ఇప్పటికే సమాచారం అందించామని అన్నారు.

## ఘనంగా మాఘపౌర్ణమి సంబరాలు

**పాల్గొన్న ఎమ్మెల్యే అదీప్‌రాజ్ తదితరులు**

పరవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



మాఘ పౌర్ణమి సందర్భంగా ముత్యాలమ్మపాలెం సముద్ర తీరంలో ఉన్న మాధవ స్వామి సంబరాలు ఆదివారం ఘ నంగా ముగిశాయి. అనేకమంది భక్తులు పుణ్య స్నానాలు అంచరించడానికి సముద్ర తీరంకు శనివారం రాత్రే చేరుకుని ఆదివారం తెల్లవారుజామునుండే స్నానాలు చేయడం ప్రారంభించారు. తీరంలో ఏర్పాటు చేసిన మాధవ స్వామి ఆలయంలో పెందుర్తి ఎమ్మెల్యే అదీప్‌రాజ్ ఆలయంలోజరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే అదీప్‌రాజ్‌కు ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాత ముత్యాలు ఆద్వర్యంలో ఘన స్వాగతం పలుకగా మాఘ పౌర్ణమి సందర్భంగా తీరంలో ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అదీప్‌రాజ్ పాల్గొన్నారు. ఎమ్మెల్యే అదీప్ వెంట వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసరావు,పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, తిక్కవానిపాలెం సర్పంచ్ చేపల మషేను, వైసిపి నాయకులు చుక్కరామునాయుడు, పెదిశెట్టి శేఖర్, బురద రాజు, మాజీ ఆర్ఇసియస్ ఛైర్‌మేన్ చల్లా కనకారావు, పలువురు మండల వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న గృహాలను పరిశీలించిన సిపిఎం నాయకులు

పరవాడ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



జగనన్న గృహాలకు ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంను 5 లక్షల రూపాయాలకు పెంచాలంటూ జిల్లా సిపిఎం కార్యదర్శి లోకనాధం అన్నారు. ఆదివారం స్థానిక సిపియం, సిఐటియు నాయకులతో కలిసి పరవాడ జగ నన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణంను పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న కాలనీల్లో సరైన మౌళిక సదుపాయాలు కల్పించకుండా లబ్దిదారులుకు కేటాయించిన స్థలాల్లో ఇళ్లు నిర్మించకపోతే రద్దు చేస్తామనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.ప్రభుత్వం పేదలుగా గుర్తించే ఇళ్ల స్థలాలు మంజూరు చేసిందని అలాంటి వారు ఇళ్లు నిర్మించాలంటే ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న ఆర్ధిక సహాయంను 5లక్షలకు పెంచి అప్పుడు వారు ఇళ్లు నిర్మించకపోతే వారి పట్టాలు రద్దు చేయాలని అన్నారు. ఇప్పటివరకు ఇళ్లు కట్టనివారిని వారి ఆర్థిక పరిస్థితి, వారి ఇబ్బందులు ఒక సారి పరిశీలించాలని తాము ప్రభుత్వంను కోరుతున్నామని అన్నారు. జగనన్న కాలనీల్లో వెంటనే మౌళిక సదుపాయాలు అయిన విద్యుత్ వీధిలైట్లు, తాగునీరు, రోడ్డు, వంటి ప్రధాన మైన సదుపాయాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంను తాము సిపియం తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారు.

## నేటి'సమాజం'లో పెద్ద ఘోరం.. సైబర్ నేరం

**గంజాయి, సారాకు దూరంకావాలి- వారపుసంతలో పోలీసు అవగాహన**

కొయ్యూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ప్రస్తుత సమాజంలో సైబర్‌నేరాలు పెద్దఘోరాలుగా తయారయ్యాయని, వీటివలన కుటుంబాలు వీధిపడే ప్రమాదముందని కొయ్యూరు సిఐ ఎ.స్వామి నాయుడు, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ఆదివారం మండలకేంద్రంలోని రాజేంద్రపాలెం వారపుసంతలో పోలీసులు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సంతకు వచ్చిపోయే మారుమూల బూదరాళ్ల పంచాయితీలోని పలుగ్రామాలకు చెందిన ప్రజలు, తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ప్రజలు ముఖ్యంగా యువత గంజాయి, నాటుసారా వంటి నిషేధితపదార్థాల క్రయ, విక్రయాలకు, వినియోగానికి దూరంగా ఉండాలన్నారు. వీటివలన బంగారుభవిష్యత్ బుగ్గిపాలు అవుతుందని గుర్తుచేశారు. యువత సన్మార్గంలోనడిచి జీవితంలో ఉన్నతశిఖరాలను అధిరోహించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. యువత కానిస్టేబుల్, ఎస్ఐ పోస్టులపై దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌సి మురళి, పలువురుసిబ్బంది, పలువురు గిరిజనులు పాల్గొన్నారు.

## అడవికి నిప్పు..'మానవ' మనుగడకే ముప్పు

**గంగవరంలో అటవీ శాఖాధికారుల అవగాహన కార్యక్రమం**

కొయ్యూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



అడవికి నిప్పుపెట్టడం మానవమనుగడకే పెనుముప్పు కలుగుతుందని, కావున ఇది తెలిసి ఎవరూ ఇటువంటి తప్పు చేయరాదని కొయ్యూరు ఫారెస్టుసెక్షన్ ఆఫీసన్ సింహాద్రి కోరారు. శనివారం మండలంలోని మంప పంచాయితీ, గంగవరంగ్రామంలో స్థానిక గిరిజనులతో కలిసి అవగాహనార్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ-రానున్న వేసవికాలం నేపథ్యంలో అడవిని సంరక్షించుకునే బాధ్యత స్థారిక గిరిజనులుపైనే ఉందన్నారు. అడవిలో ఎక్కడైనా నిప్పుపడినా దానికి వెంటనే నివారించడానికి చొరవతీసుకోవాలన్నారు. అడవిపచ్చగా ఉంటేనే మానవులకు మనుగడ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎఫ్‌బిఓ కనిగిరి దుర్గప్రసాద్, సిబ్బంది, స్థానిక గిరిజనులు పాల్గొన్నారు.

# ఘనంగా విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు






విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు శివాజీపాలెంలోని తన నివాసంలో ఘనంగా అభిమానుల మధ్య జరుపుకున్నారు. ఉదయాన్నే జన్మదిన సందర్భంగా రుషికొండలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని, ఈస్ట్ పాయింట్ కాలనీ సాయిబాబా దేవాలయంలో, వరకలెట్టు పోలమాంబ అమ్మవారి దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. వంశీకృష్ణ యాదవ్ జన్మదిన సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నత పదవుల్లో ఉన్న పార్టీ నేతలు, అభిమానులు రాకతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది. వివిధ సంఘాల పెద్దలు, పలు కులాల నాయకులు, పార్టీలకు అతీతంగా ప్రజలు వేరువేరుగా వచ్చి శుభాకాంక్షలు తెలియజేయడానికి వచ్చిన అభిమానులు గంటలు తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని రాష్ట్ర మంత్రి గుడివాడ అమర్నాథ్, జీవీఎంసీ మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం హిడెన్ స్ప్రౌట్స్ స్కూల్లో దివ్యాంగులతో కలిసి జన్మదిన వేడుకలలో పాల్గొన్నారు. కార్యక్రమంలో విశాఖ లోకసభ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల వెంకటరావు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, విశాఖ జిల్లా వైసీపీ నగర అధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు, గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, జీవీఎంసీ కార్పొరేటర్లు వివిధ హోదాల్లో గల ప్రముఖులు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్లు, జిల్లా వ్యాప్తంగా మహిళా సంఘాల పెద్దలు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## శ్రీరమా సహిత శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో విశేష పూజలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

అత్యంతపవిత్రమైన మాఘమాసంలో పౌర్ణమి సందర్భంగా విశాఖపట్నం, కేజీహెచ్ వద్ద బాబాజీ పూర్వకాలంలో వెలసి యున్న శ్రీ రమాసహిత శ్రీ సత్యనారాయణ స్వామి వారి దేవస్థానం లో పెద్దసంఖ్యలో భక్తులు ప్రదక్షిణలు ఆచరించడమే కాక వ్రతాలు చేయించుకున్నారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు చిట్టెం రామిరెడ్డి కుటుంబంతో హాజరై ప్రదక్షిణ, వ్రతాలు ఆచరించడం విశేషం. దేవస్థానం ప్రధాన అర్చకులు పి నరసింహాచార్యులు, కార్యనిర్వాహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్ భక్తులకు అవసరం అయిన ఏర్పాట్లు చేశారు.

## శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో మన్యుసూక్త హోమం



విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో ఆదివారం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామి వారికి మన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. మాఘమాసం సందర్భంగా మాఘపౌర్ణమి విశిష్టత గలిగిన పౌర్ణమి వలన అధిక సంఖ్యలో భక్తులు మను యసూక్త హోమం నిర్వహించారు. ఈ పూజా రుసుము 516/- గాను ప్రతినెల పౌర్ణమి తిది నాడు జరుగును అని ఈ హోమం ఫలితం నరఘోష, శత్రుగోషా, రుణభాధ, గ్రహగోషా నివారణ, కార్యసిద్ధి కలుగునని కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## నవ్వుల హరివిల్లులు విరిసిన హాస్యావధాన రూపకం



జగదాంబ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఫ్రెండ్స్ కామెడీక్లబ్ హైదరాబాద్, విశాఖపట్నం ప్రతినెల మొదటి ఆదివారంలో భాగంగా హాస్యావధాన రూపకం (178వ ప్రదర్శన) ద్వారకానగర్ పౌరగ్రంధాలయం కాన్ఫరెన్స్ హాల్లో నవ్వుల హరివిల్లులా సాగింది. దీనిలో భాగంగా మద్యం తాగేవాడి ప్రవర్తన, మహిళల చీరకట్టు, కుక్కకి ఉన్న విశ్వాసం,మనుషులలో పరివర్తనరాని తదితర అంశాలు అందరిని కడుపుబ్బ నవ్వించాయి.ఈ కార్యక్రమానికి పేరడి అవధానంగా, సమన్వయకర్తగా యం.వి.సుబ్రహ్మణ్యం వ్యవహరించారు.వృచ్ఛకులుగా నందూరి రామకృష్ణారావు, ఇమందిఈశ్వరరావు, సుప్రియ, తులసీ గణేష్, సంపతిరావు కామేశ్వరరావు, శివజ్యోతి, మురళీధరరావు,సీనియర్ పాత్రికేయుడు ఎన్.నాగేశ్వరరావు వ్యవహరించారు. అతిధులుగా రైటర్స్ అకాడమి చైర్మన్, ఎడిటర్ లీడర్ దినపత్రిక వి.వి.రమణమూర్తి, జివిఎంసి వైఎస్సార్‌సిపి స్టేట్ సెక్రటరీ మాజీ డిప్యూడీ మేయర్ దాడిసత్యనారాయణ, టాక్సు కన్సల్టెంట్, ప్రెసిడెంట్, ఎన్‌రిచ్ ఆర్గనైజేషన్ తిలక్‌పట్నాయక్ హాజరయ్యారు. ఫైనాన్సియర్ ఎడ్వయిజర్ జి.శివప్రసాద్, యూనియన్ బ్యాంక్ ఎజియం.వైజాగ్ ఐఎస్ఎస్ మూర్తి, డిటిఎస్ ఆనంద్‌లు పాల్గొన్నారు.

## మహానగర్ సాంఘిక కార్యక్రమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్

### ఆర్ఎస్ఎస్ వలంటీర్లు పలు రకాల విన్యాసాలు ప్రదర్శన

విశాఖపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



ఏయూ గోల్డన జూబ్లీ గ్రౌండ్స్ (ఏయూ దూర విద్యా కేంద్రం ఎదురుగా ఔట్ గేట్ సమీపంలో ఆదివారం మహా నగర్ సాంఘిక కార్యక్రమం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విశాఖ మహానగర్ ఆధ్వర్యంలో జరిగింది. ఇందులో భాగంగా ఆర్ఎస్ఎస్ వలంటీర్లు పలు రకాల విన్యాసాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆర్ ఎస్ ఎస్ అఖిల భారత కమిటీ సభ్యులు భాగయ్య మాట్లాడుతూ సంత్‌రవి దాస్ జయంతి రోజున సాంఘీక్ జరగడం ఆనందకరం అన్నారు.హిందూ ధర్మమే ప్రజలను కాపాడుతోందిఅన్నారు. నియమాలు జీవన విధానం కావాలి అని పేర్కొన్నారు. దేశం జాతి, సమాజం, సంఘటితం కావాలి అని పిలుపునిచ్చారు. దర్మరక్షణ వల్లనే ప్రపంచ శాంతి సాధ్యమవుతుంది అన్నారు. మూడవ ప్రపంచ ముద్ధం వస్తుంది. అన్న పరిస్థితుల నేపధ్యంలో శాంతికరుణ, ధర్మం వుండాలి అది హిందూత్వంతోనే సాధ్యం అన్నారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి, ముఖ్య అతిదిగా సీఐఐ విశాఖ చాప్టర్ చైర్మన్ కిశోర్, ఆర్ఎస్ఎస్ సంఘ్ ప్రముఖ్ రెడ్డినాయుడు, ఆర్ఎస్ఎస్ మహానగర్ సంఘ్ చాలఖ్ పి వి నారాయణరావు, ఆర్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు సబ్సిడీపై పామాయిల్ మొక్కలు పంపిణీ

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట గ్రామంలో సోమవారం సబ్సిడీపై పామాయిల్ మొక్కలను ప్లాంటేషన్ నిమిత్తం ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ఆశక్తి గల తీసుకోవచ్చునని అన్నారు. ఉద్యానవన శాఖ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం జరుగుతుందన్నారు.

## అత్యంత వైభవంగా భక్తిజ్ఞాన సంకీర్తన యజ్ఞం

### ఆధ్యాత్మిక ప్రసంగం చేసిన రాజశేఖర్



జగదాంబ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మహానగర విశాఖ దువ్వాడ రాజీవ్‌నగర్లో గల శ్రీకుసుమ హరనాథ ఆశ్రమంలో ఆశ్రమ కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన భక్తిజ్ఞాన సంకీర్తన యజ్ఞం సాంప్రదాయ రీతిలో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రేమావతారులైన శ్రీకుసుమ హరనాధులపై విజయలక్ష్మి, కామేశ్వరి, ఎం.కుసుమ సంకీర్తనలు మధురంగా ఆలపించారు. అనంతరం ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ ఆధ్యాత్మిక ప్రసంగం చేసి శ్రీకుసుమ హరనాధ ఆశ్రమం అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసిన పరమపధాన్యులైన పుట్టా వెంకటరావు ఆధ్యాత్మిక సేవలను కొనియాడారు. నాటి నుండినేటి వరకు ఆశ్రమ అభివృద్ధికి వివిధ రకాలుగా తోడ్పాటును అందించిన పలువురు భక్తులను ఘనంగా సత్కరించి ప్రశంసించడమైనది కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు బి.వి.బాబాజీ కార్యదర్శి ఆర్‌విఎస్.రమేష్, కోశాధికారి ఎస్.పెద్ద నూకరాజు (అన్నాజీరావు) సంయుక్త కార్యదర్శి కె.మంగరాజు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ భక్తులు పాల్గొన్నారు. విచ్చేసిన వారందరికి తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

## సీఎం కప్ -2023 విజేతలు కెల్లా ఎలివన్స్

ఆరిలోవ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



తూర్పు నియోజకవర్గం పరిధిలోగల స్థానిక 13వ వార్డు ఆరిలోవ కాలనీలో వార్డు కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న సీఎం కప్ - 2023 ఆదివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో మద్దిలపాలెం టీం పై ఆరిలోవ కెల్లా ఎలివన్స్ టీం గెలిపొందారు. ఈ సందర్భంగా ఫైనల్ మ్యాచ్ వీక్షించేందుకు నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి శ్రీనివాస్, వీఎంఆర్డీఏ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల వెంకటరావు హాజరయ్యారు. అనంతరం విజేతలుగా నిలిచిన కెల్లా ఎలివన్స్ ట్రోఫీతో పాటు 30వేల నగదును, రన్నర్స్‌గా నిలిచిన మద్దిలపాలెం ఎలివన్స్‌కు 20 వేల నగదును, మూడో బహుమతి విజేతలు శ్రీకృష్ణాపురం టైగర్స్‌కు 10వేల నగదును, నాలుగో బహుమతి విజేతలకు 5వేల నగదును క్రీడాకారులందరికి వాళ్ళు చేతులు మీదుగా అందజేసి ట్రోఫిని ప్రధానం చేశారు. ఈ సందర్భంగా యువ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఆలోచనతో ప్రతి వార్డులో ఇలాంటి క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్లు అక్కరమాని రోహిణి, మువ్వల లక్ష్మి, గుడ్ల విజయసాయి సత్యరెడ్డి, అప్పారి శ్రీవిద్యగిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేడు స్పందన కార్యక్రమం నిర్వహణ



విశాఖపట్నం, ఫిబ్రవరి, 5 ప్రభాతవార్త

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సోమవారం ఉదయం 11 గంటల నుంచి ఒంటి గంట వరకు స్పందన కార్యక్రమం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందని మేయర్, కమిషనర్ ప్రజలకు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. కావున నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని తెలిపారు.

## లోకేష్ పాదయాత్రకు ప్రజాదరణ చూసి ఓర్వలేక అక్రమ కేసులు

### బుద్ద నాగజగదీష్

జగదాంబ, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



లోకేష్ పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక తాడేపల్లి బోనులో ఉన్న సింహానికి భయం పట్టుకుందని జగన్‌రెడ్డిపై సిబిఐ ఈఇ క్రిమినల్ కేసులు అనేకమైన కేసులతో సతమతమవుతున్న బలహీన ముఖ్యమంత్రికి ఓటమి భయంతో వణుకుచున్నాడని వివేకానంద రెడ్డి తలకు చుట్టకుంటుందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగజగదీశ్వరరావు జగన్‌రెడ్డి పై విరుచుకుపడ్డారు. దేశంలో ఏ పాదయాత్రకు లేని నిబంధనలు ప్రతిపక్షాలకు మాత్రమే వరి ంచే విధంగా పోలీసులు తీరుందని పాదయాత్ర సజావుగా ప్రశాంతంగా అనుమతికి లోబడి జరుగుతున్న దానికి పోలీసులు ఆటంకాలు కల్పించి లేనిపోని సెక్షన్‌లు పెట్టి కేసుల పెడుతున్నారని యువగళం వాలంటీర్లపై దాడిచేసి తీవ్రంగా గాయపరుస్తారని పోలీసులు పేరుతో వైసిపి గుండాలు పాదయాత్రలో చొచ్చుకొచ్చి కావాలని గొడవలుతీసుకురావడం పోలీసులు మాదిరిగా బ్యాడ్జీ లేకుండా వాదనలు చేయడం అడ్డుకోవడం వైసిపి నాయకులు ఒత్తిడితో పోలీస్‌యంత్రాంగం నిబంధనలు ఉల్లంఘించారని అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఇది చాలాదుర్మార్గమైన చర్యని ప్రజాస్వామ్యానికి విఘాతమని నాగజగదీష్ మండిపడ్డారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన కొంతమంది పోలీసు అధికారులు అత్యుత్సాహంగా ఏకపక్షంగా బరితెగించి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడే చూస్తున్నామని పాదయాత్రలో మైక్ వాడొద్దనడం, ప్రచారరథం ఎక్కి మాట్లాడొద్దని చెప్పడం సిగ్గుచేటని జగన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడుచెట్లు ఎక్కి పాదయాత్ర చేశాడార్షు లేక ప్రచారరథం ఎక్కి ప్రచారం చేయలేదా; మైకు వాడవద్దంటున్నారు,నువ్వు ఏమైనా ప్రజలు చెవుల్లోచెప్పి ప్రచారం చేసేవా? నీకు ఒక రూలు మాకొకరూలా అని నాగజగదీష్ ప్రశ్నించారు. 100 కిలోమీటర్ల పాదయాత్రకే వైసిపి నేతల ప్యాంట్లు తడుస్తుంటే నాలుగు వేలు కిలోమీటర్ల పాదయాత్ర పూర్తి అయ్యేలోపు ఒక్కొక్కరు రాష్ట్రంవిడిచి పారిపోయే పరిస్థితి ఉందని నాగ జగదీష్ అన్నారు. ప్రజల మధ్యన రావడానికి అధికారం అడ్డొస్తుందని అహంకారం పూరితంగా తాడేపల్లి ప్యాలెస్ కై పరిమితమవుతున్న నువ్వు ప్రతిపక్ష నాయకులను ప్రజల మధ్యన తిరగడానికి , ప్రజల గోడు వినడానికి కూడా అవకాశం ఇవ్వవా జగన్‌రెడ్డి చట్టాన్ని ఉల్లంఘించి రాజ్యాంగాన్ని ధిక్కరించి జగన్‌రెడ్డికి వంతపాడుతున్న పోలీసులకు తెలుగుదేశం పక్షాన ఒకటే చెబుతున్నామని రోజులన్ని ఒకేలా ఉండవని తప్పులు చేస్తున్న పోలీసుల కాకి దుస్తులు వదిలి ఖైది దుస్తులుధరించే రోజులు తొందరలోనే ఉన్నాయని పోలీసుల దుశ్చర్యపై నాగజగదీష్ ఘాటుగా విమర్శించారు. రాష్ట్ర డిజిపిని ఒకటే కోరుచున్నాం నిన్న జరిగిన పాదయాత్రలో మా కార్యకర్తలపై దౌనర్జన్యకాండ చేసిన పోలీసులు పై చర్యలు తీసుకోవాలని, యాత్ర సజావుగా సాగడానికి సహకరించాలని జగన్‌రెడ్డి ఎన్ని అడ్డంకులు సృష్టించిన తంత్ర మంత్ర యంత్ర కుతంత్రాలు పన్నిన లోకేష్ పాదయాత్ర విజయవంతంగా సాగుతుంని నాగజగదీష్ అన్నారు. విలేకరుల సమావేశంలో బిసిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భీమరశెట్టి శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి మల్లలోవకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ శాఖాహారం అలవర్చుకుంటేనే జ్ఞాపకశక్తి పెంపొందుతుంది




అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఉమ్మడి విశాఖ జీవీఎంసి విలీన గ్రామమైన సిరిసిపల్లి దత్తక్షేత్రంలో మూడు రోజుల పాటు జరుగుతున్న ప్రముఖులచే ఆజ్ఞాతి ్మక జ్ఞాన సందేశాలు సాంస్కృతిక కార్యక్రమాలు సంగీత ధ్యానం, దేశంలో పలు రాష్ట్రలతో పాటు జిల్లా నలుమూలల నుంచి విచ్చిన భక్తులకు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆధ్యాత్మిక ప్రవచనాలు నృత్యకార ్యక్రమాలతో పాటు మూడు రోజులపాటు వేడుకగా నిర్వహణలో భాగంగా త్రిశక్తి మహిళా ధ్యాన మహాచక్ర పరిమిడ్ మాస్టర్స్ ఆధ్వర్యంలో నిర్వహణ ఘనంగా జరిగింది. స్వర్ణమాల పత్రీజీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపీ భీశెట్టి వెంకట సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తిలు మాట్లాడుతూ ధ్యానం వల్ల అనేక లాభాలు ఉన్నాయని దీంతో ఏకాగ్రత జ్ఞా పకశక్తి, ఆత్మవిశ్వాసం మానసిక ప్రశాంతతతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిసు ్తుందని అన్నారు. రామకృష్ణ పరమహంస స్వామి వివేకానంద వంటి బోధనలను ఆశయంగా తీసుకొని వివేకానంద చారిటబుల్ ట్రస్ట్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఆదివారం మరో ముఖ్యఅతిధిగా మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని ఆధ్యాత్మిక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ధ్యానం పిరమిడ్స్ వంటి వాటిపై ఈ రోజు ప్రపంచ దేశాల్లో అత్యధిక జ్ఞానాన్ని సంపాదిస్తున్నాయన్నారు. ఈ ప్రాంత శ్రేయస్సు కొరకు ఈ దత్తక్షేత్రం ఆధ్వర్యంలో త్రిశక్తి మహిళ జ్ఞాన మహాచక్ర ఆధ్వర్యంలో జ్ఞాన మందిరాన్ని ఏర్పాటు చేయాలని అందుకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. హైదరాబాద్ పిరమిడ్ సొసైటీ గున్నపూడి చంద్రశేఖర్ పూలే తిరుపతి సుధాకర్, విజయనగరం కృష్ణారాజు డాక్టర్ శివ, గురువులు మాట్లాడుతూ ధ్యానం సర్వరోగ నివారణని విద్యార్థి దశ నుంచి అలవర్చుకుంటే అద్భుతమైన ధ్యాన శక్తి పెంపొందిండంతో పాటు దేశంలోనే ఉన్నత స్థితికి ఎదిగి ప్రపంచాన్ని జయించేలా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌వర్మ, సుబ్రహ్మణ్యరాజు, బుద్ధ ప్రకాష్, జగన్నాధరావు, రేవతి, 84వ వార్డు కార్పొరేటర్ చిన్న తల్లి నీలబాబు, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి ఊపిరి

### - ఓటమి భయంతోనే లోకేష్ పాదయాత్రకు అడ్డంకులు

### : మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

అనకాపల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త



నారా లోకేష్ పాదయాత్ర చేస్తుంటే జగన్మోహన్‌రెడ్డి గుండెల్లో రైళ్ళు పరిగెత్తుతున్నాయని మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇన్‌చార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఎవరూ ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం పాదయాత్రను ఆపలేరని హెచ్చరించారు. కొంతమంది పోలీసులు వైకాపా కార్యకర్తలు లాగా పనిచేస్తున్నారని అన్నారు. ఆదివారం అనకాపల్లి మండలం, మారేడుపూడి గ్రామంలో జరిగిన కాఫీ విత్ క్యాడర్ కార ్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి పీలా గోవింద్‌సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రజల్లో పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేక పోలీసులతో ఆక్షంలు పెడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కష్టకాలంలో ఉన్న ప్రతిఒక్క కార్యకర్తలకు రానున్న రోజుల్లో తగిన గుర్తింపు లభిస్తుందని భరోసా ఇచ్చారు. తలారి కాశీ నాయుడు, పార్టీ అధ్యక్షుడు బాధపు రాంబాబు, ఈగల వెంకునాయుడు, వార్డు సభ్యులు ఈగల నాయుడు, గొల్లవిల్లి శ్రీను, యర్రా కళ్యాణ్‌రాజు, యర్రా అప్పారావు, కరణం రమణ, కరణం కోటి, నూకరాజు, అక్కిరెడ్డి రమణబాబు, మారేడు పూడి గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎస్ రద్దు కోరుతూ ఏపీయుటిఎఫ్ సంకల్ప దీక్ష



పాడేరు, ఫిబ్రవరి5,ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కేంద్రంలోని గిరిజన సంఘ భవనం వద్ద సీపీఎస్ రద్దు కోరుతూ సంకల్ప దీక్షను ప్రారంభించారు. ఈనెల 3న గన్నవరంలోని ధర్మస్థలిలో ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించ తలపెట్టిన సంకల్పదీక్షని ప్రభుత్వం, పోలీసులతో బలవంతంగా భగ్నం చేసినందుకు నిరసనగా ఏపీయుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలలో ఒకరోజు సంకల్ప దీక్షకు పిలుపు నిచ్చారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో సిహెచ్.నాగేశ్వరరావు అధ్యక్షతన యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి.మహేష్, అల్లూరి జిల్లా సీపీఎస్ కన్వీనర్ ఎల్.నారాయణరావు ఆధ్వర్యంలో సీపీఎస్ రద్దు కోరుతూ ఒకరోజు సంకల్ప దీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఎస్.జగన్ పాద యాత్ర సందర్భంగా హామీ ఇచ్చినట్టు సీపీఎస్ రద్దు చేయాలని, ప్రభుత్వం కొత్తగా ఆలోచిస్తున్న జీపీఎస్ కూడా వద్దు, ఓపీఎస్ మాత్రమే సమస్యకు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఎటువంటి హామీ ఇవ్వని రాజస్థాన్, చత్తీస్ ఘడ్, వంటి రాష్ట్రాలు రద్దు చేసాయి కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా వెంటనే యుటిఎఫ్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో యుటిఎఫ్ అల్లూరి జిల్లా గౌరవ అధ్యక్షులు టి.చిట్టిబాబు, ఉపాధ్యక్షుడు సిహెచ్.నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కె.రఘునాథ్, అనంతగిరి మండల అధ్యక్షుడు పి.దేముడు పాల్గొన్నారు.

## జన్మదినోత్సవ శుభాకాంక్షలు



పాడేరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఆదివారం అల్లూరి సీతారామరాజు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తేడబరికి సురేష్ కుమార్ జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## కాఫీ వెట్ మిల్ ప్రోచింగ్ యూనిట్‌ను సందర్శించిన బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు



జి.మాడుగుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా జి.మాడుగుల మండల సింగర్బ పంచాయితీ ఎం.నిట్టపుట్టు గ్రామంలో కోవల్ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో కాఫీ వెట్ మిల్ ప్రోచింగ్ యూనిట్‌ను నిట్టపుట్టు గిరిజన రైతు సేవ, ఉత్పత్తి సంస్థ సమక్షంలో నిర్మించిన యూనిట్ ను కేంద్ర కాఫీ బోర్డ్, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, గ్రామస్తులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## గొడుగుమామిడిలో శ్రీ సీతారాముల విగ్రహాల ప్రతిష్ట



జి.మాడుగుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా జి.మాడుగుల పెదలోచలి పంచాయితీ గొడుగుమామిడి గ్రామంలో సమర సేత సేవ ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల విగ్రహాలు ప్రతిష్ట, కళ్యాణం, భజన కార్యక్రమం గ్రామస్తుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు, కేంద్ర కాఫీ బోర్డ్ మెంబెర్ కురుసా ఉమామహేశ్వరరావు పాల్గొని హిందువులు సంప్రదాయం, సాంస్కృతి, ధర్మం కనుమరుగైన తరుణంలో ఇప్పుడు ఈ గ్రామంలో సీతారాముల విగ్రహాలు ప్రతిష్టించి అందరిలో భక్తిభావాలు పెంపొందించిందేందుకు భజన చేయిస్తున్న సంస్థలను అభినందించారు. ఇలాగే ప్రతి గ్రామంలో హిందూ దేవుళ్ల దేవాలయాలు కట్టించాలని టిడిడి, ఎస్ఎస్ఎఫ్ విశ్వహిందూ పరిషత్ సంస్థలకు ద్వారా సహకరించాలని కోరారు. బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ కురుసా రాజారావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ లకే బాలయ్య దొర, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య, పీడిఆర్ మండల యువ మోర్చా అధ్యక్షులు పాంగి సురేష్, వనవాసి కళ్యాణ్ ఆశ్రమ, ఎస్ఎస్ఎఫ్, ఆర్ఎస్ఎస్, హిందూ పరిషత్, జి.మాడుగుల మండల రామ భక్తులు పాల్గొన్నారు.

## నేడు రాయపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త
పోలాకి శ్రీనివాసరావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్, జోన్-3, విశాఖపట్నం ఆదేశాల మేరకు నిర్వహణ పనులు సోమవారం ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 4గం.ల వరకు రాయపాలెం, రేఖవాని పాలెం, మహాలక్ష్మిపురం, యళ్ళంపేట, బ్యాంక్ కాలనీ, రాజలింగంపేట, డెక్కట్టిపాలెం, చినబజార్, కృష్ణ కోలనీ, తోటవీధి, అప్పికొండ వీధి, జేమ్స్ స్ట్రీట్, స్మిత్ స్ట్రీట్, కొంకివీధి, రెల్లి వీధి, బర్మాకాలనీ, పారిశ్రామికవాడ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని భీమిలి ఎపిఇపిడిసిఎల్ ఎ.ఇ.ఇ., యు.సకరయ్య తెలిపారు.

## రోగులకు గ్లూకోజ్ పంపిణీ



భీమునిపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త
సంట్ రవిదాస్ జయంతి సందర్భంగా బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షులు కోడూరి సంజీవ రావు ఆధ్వర్యంలో గానీరెడ్డి రాకేష్ చంద్ర, ప్రధాన కార్యదర్శి, జామి శ్రీనివాసరావు ఉపాధ్యక్షులు బీజేపీ ఎస్సీ మోర్చ విశాఖ జిల్లా గవర్నమెంట్ రీజినల్ ఐ హాస్పిటల్‌లో రోగులకు, హాస్పిటల్ సేవ సిబ్బందికి పళు, గ్లూకోజ్ పంపిణీ చేశారు. అలానే గానీరెడ్డి రాకేష్‌చంద్ర గవర్నమెంట్ హాస్పిటల్‌లో పేషంట్లకు అందుతున్న సదుపాయాలు మెడ హాస్పిటల్ సిబ్బంది, పేషంట్స్‌తో చర్చించారు. హాస్పిటల్‌లో ఎటువం టి ఇబ్బందులు లేవని ప్రధానిమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా బల్లల పండుగ



భీమునిపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా, భీమిలి నియోజకవర్గం జీవీఎంసీ 3 వార్డులో శ్రీ నూకాలమ్మ రజక సంఘం ఆధ్వర్యంలో జరిగిన బల్లల పండుగ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జి ముత్తంశెట్టి మహేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక సంక్షేమాభివృద్ధి చైర్మన్ యువ, ఈగలపాటి, ముత్తంశెట్టి మహేష్ మాట్లాడుతూ బల్లల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని చాకిరేవు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, ఆల్లిపిల్లి నర్సింగరావు, తెలుగు దేశం నాయకులు గంటా నూకరాజు, నూకాలమ్మ ట్రస్టు బోర్డు అధ్యక్షులు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొండబాబు, వాసుపల్లి యల్లాజీ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



భీమునిపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త
విశాఖపట్నం జిల్లా, భీమిలి మండలం, చిప్పాడ గ్రామ పంచాయితీ కొసనవానిపాలెం గ్రామానికి చెందిన కొసన తమ్మయ్య, అనారోగ్యంతో చనిపోయారు. పంచాయితీ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆ కుంటుంబానికి ఆర్థిక సహాయం నిత్యావసర సరుకులు అందించారు. ఈ ఆర్థిక సహాయ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు, పంచాయితీ, ఎంపీటీసీ, చుక్క ఈశ్వరమ్మ, శివాజీ, నారా లోకేష్ పౌండేషన్ సభ్యులు కొసన అప్పలరెడ్డి, సరగడ సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెండో రోజు యోగాచార్య రాపర్తి రామారావు శతజయంతి ఉత్సవాలు

భీమునిపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త
రెండో రోజు యోగాచార్య రాపర్తి రామారావు శత జయంతి ఉత్సవాలు ఆదివారం భీమిలి, కృష్ణా కాలనీలో ఉన్న యోగా చైతన్యగిరిలో ఘనంగా నిర్వహించారు. వాలడిక్టరీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎం.నరసింహప్ప, ఐ.ఆర్.ఎస్. విశ్రాంత ప్రిన్సిపాల్ కమీషనర్ ఆఫ్ ఇంకమ్ టెక్స్, హైదరాబాద్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతను తెలియజేశారు. చనిపోవుట, జగత్, చాలా చక్కగా విపులీకరించారు. ఈ జీవితమంతా ఒక నాటకమని, నాటకంలో వేసే క్యారెక్టర్‌తో వారు ఏ విధంగా తాదాత్రీకరణ చెందరో అదేవిధంగా ఈ జీవితం కూడా ఒక జగన్నాటకం అని ఈ శరీరంతో తాధాత్రీకరణ చెందకుండా శరీరం వేరు-నేల వేరు అని ఎరపుతో ఎల్లప్పుడూ ఉండటమే జీవిత పరమార్ధమని తెలిపారు. అభీస్వరానంద మహారాజ్, కుప్ప విశ్వనాథ శర్మ, ఆర్.వెంకటేశ్వరరావు, భీమిలి యోగ సంస్థ ఉపాధ్యక్షులు సి.హెచ్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఇతర స్టేషనరీ పంపిణీ




ఆనందపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
జై జవాన్ ఫౌండేషన్, వాకర్స్ ట్వంటీ-20 టీం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రమైన ఆనందపురం గ్రామంలో 24 కాలనీలో 100 మంది పేద పిల్లలకు నోట్ పుస్తకాలు ఇతర స్టేషనరీని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఆనందపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ డబ్బీరు విజయకుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనందపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం కాబట్టి తమ పిల్లల్ని విద్యావంతులు చేయాలన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన జై జవాన్ ఫౌండేషన్ టీంకు, వాకర్ ట్వంటీ 20 టీంకు ఆయన అభినందించారు. ఈ సందర్భంగా జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కుప్ప రాజశేఖర్, టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్ సుందర్‌కు, ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్టు డబ్బీరు విజయకుమార్‌ను సత్కరించి మెమొంటోలను అందజేశారు. వాకర్స్ ట్వంటీ-20 టీం ప్రెసిడెంట్ బివిఎస్ శేఖర్ సెక్రెటరీ ఎం. నాగేశ్వరరావు, ట్రెజర్ జి.రామ్‌నాయుడు, వి.మధుసూదన్ రావు, జై జవాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కుప్ప రాజశేఖర్, వైస్ ప్రెసిడెంట్ ముడసల శ్రీను, సెక్రటరీ ముడసల కార్తీక్, ట్రెజరీ కుప్ప రామలక్ష్మి, మెంబర్స్ ఈమంది శ్రీనివాసరావు, కుప్ప శ్రీను, కుప్ప లోకేష్, కుప్ప అప్పారావు, కుప్ప దుర్గారావు, శ్రీను వంశీ, విష్ణు, పీతల శ్రీను, రమణ, బంగారు రాజు, సాయి, గణేష్‌రాజు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఫుట్‌బాల్ క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ



భీమునిపట్నం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త
చిట్టివలస బంతాట ఫుట్‌బాల్ గ్రౌండ్‌లో జూనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులకి శ్రీ పోలమాంబ ఫుట్‌బాల్, సీనియర్ ఫుట్‌బాల్ క్రీడాకారులు మంతిన రాంజీ ధన సహాయంతో జెర్సీలు పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో జె.అప్పలకృష్ణ, జడ్సన్ పి.శ్రీనివాసరావు. కె.రాంబాబు, బి.చినరెడ్డి, శివ, మోసెస్, మురళి, శ్రీ పొలమాంబ ఫుట్ బాల్ క్లబ్ సెక్రటరీ అక్కరమాని చినబాబు పాల్గొన్నారు.

## హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం : పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



చింతపల్లి ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
మండలంలోని ఎర్రవరం గ్రామంలో ప్రభుత్వం చేపడుతున్న హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి తమ పార్టీ వ్యతిరేకమని, ఎంపీలు ద్వారా ఈ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తుతామని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు. ఆదివారం భారత్ జుడో యాత్రకు మద్దతుగా పెంటపాడు నుంచి చింతపల్లి వరకు సుమారు 5 కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ జిల్లా జనరల్ కార్యదర్శి వీరన్నపడాల్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మన్యంలో పంచాయితీ తీర్మానం, పీసా, గిరిజన చట్టాలను అతిక్రమించి ప్రభుత్వం అక్రమ మైనింగ్, హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణం చేపడుతుందని దీనిపై కాంగ్రెస్ పార్టీ ఉద్యమం చేపడుతుందన్నారు. రాష్ట్రంలో వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చి స్థానిక సంస్థలను నిర్వీర్యం చేసిందని వాటికి విలువ లేకుండా చేసిందన్నారు. సీఎం వద్ద సెక్రటేరియట్‌లో పని చేస్తున్న ఉద్యోగులు గవర్నర్‌ను కలిసి వేతనాలు, పింఛన్లు, లేవని తమకు భద్రత కల్పించాలని వినతి పత్రం అందించడం చూస్తే ఈ ప్రభుత్వం పరిస్థితి ఎలా ఉందో ప్రజలు ఆలోచన చెయ్యాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పది లక్షల కోట్ల రూపాయలు ఆర్థిక లోటులో ఉందని, పనులు చేసిన గుత్తేదారులకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో నియంత్ర పరిపాలన కొనసాగుతుందని, సొంత పార్టీలో ఎమ్మెల్యేలకు రక్షణ లేదని వారి ఫోన్లు టాపింగులు జరుగుతున్నాయని చెప్పే పరిస్థితి నెలకొందన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనులకు అనేక సంక్షేమ పథకాల ప్రవేశపెట్టిందని ఉపాధి హామీ పథకం, రుణాల రద్దు, తదితర పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతీ ఒక్కరు గుర్తు చేసుకోవలసిన అవసరం ఉందన్నారు. 2024లో రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అన్నారు. మన్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, త్వరలో కాంగ్రెస్ పార్టీ గిరిజన ఎంపీలతో కలసి మరోసారి పర్యటిస్తామని ఆయన తెలిపారు. ఏఐసీసీ ఎస్టీ సెల్ అధ్యక్షులు కొప్పుల రాజు, ఏపీ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్ రెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలు శాంతకుమారి, జిల్లా అధ్యక్షుడు వంతల సుబ్బారావు, రుత్తల కృష్ణ, గొంప గోవిందు, కిముడు దేవి, శ్రీనివాస్‌రావు, కృష్ణపడాల్, బాలరాజు, గురుమూర్తి, సూరిబాబు, రమణ, ఎల్లారావు పాల్గొన్నారు.

## ఘనంగా వైకుంఠ సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట



చింతపల్లి ఫిబ్రవరి 5ప్రభాతవార్త
మండలంలోని పెదబరడ పంచాయితీ కృష్ణాపురం గ్రామంలో నూతనంగా ఆలయం ప్రారంభించారు. ఈ ఆలయంలో వైకుంఠ సీతారామ చంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ రామానంద స్వామి అల్లూరి జిల్లా ఆర్ఎస్ఎస్ భౌతిక్ ప్రముఖ్ మోహన్, పోతురాజుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సీతారాం చంద్రస్వామి విగ్రహ యంత్ర ప్రతిష్ట, మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుప్రక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పాకలపాడు గురుదేవులు భక్తులు సాగిన మోహన్ దాస్, శ్రీనివాస్ పాత్రుడు, రాజా, లక్ష్మీ, గోవింద, రాంబాబు, బేతాళుడు, రమేష్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళా సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



మోతుగూడెం/చింతూరు ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
చింతూరు మండలం లక్కవరం గ్రామంలో ఆదివారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం గ్రామ కమిటీ 15 మంది సభ్యులతో వేయడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా సాదుల లలిత, దుప్పటి పార్వతిని ఎన్నుకున్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి ఐ.పద్మా వతి జిల్లా కమిటీ సభ్యులు ముర్రం రంగమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ లక్కవరం గ్రామంలో కనీస సౌకర్యాలు మంచినీళ్లు వీధి బల్బులు కరెంటు స్తంభాలు బాత్రూం సమస్యలు ఉన్నాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మౌలిక సదుపాయాలు కల్పనలో అధికారులు పాలకులు తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. గిరిజనులకు ప్రధానంగా రహదారులు విద్యుత్తు రవాణా వ్యవస్థ సరిగా లేదన్నారు. సబ్‌ప్లాన్ నిధులు కేటాయించకుండా ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకుండా ఏజెన్సీ ప్రాంతంపై నిర్లక్ష్య వైఖరి విడనాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుక్మిణి ముత్తమ్మ విజయ సంగీత సునీత తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, సారాలకు దూరంగా ఉండండి
### మీకోసం మీ పోలీస్‌లో హీరో శ్రీకాంత్ అవగాహన



అరకులోయ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
ప్రజలందరూ మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని అలాగే గంజాయి, సారా వెళ్లరాదని సినీ హీరో శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. అరకులోయ మండలం లోని గంగుడి గ్రామంలో అల్లూరి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఆదేశాల మేరకు, స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జిడి బాబు నేతృత్వంలో మీకోసం మీ పోలీసు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా సినీ హీరో శ్రీకాంత్, రాహుల్, సినీహీరో రాజశేఖర్ కుమార్తె శ్రీవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ చేతబడి చెడుపు వంటి మూఢనమ్మకాలపై అవగాహన పరిచారు. అంతేకాకుండా గంజాయి పంటలను సాగు చేయవద్దని, ఆరోగ్యాన్ని పాడు చేసే సారాకు దూరంగా ఉండాలన్నారు. ప్రజల కోసం పోలీసులు చేస్తున్న మంచి కార్యక్రమానికి పూర్తి సహాయ సహకారాలు ఇవ్వాలని ఈ సందర్భంగా హీరో శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంగుడి గ్రామస్తులతో హీరో శ్రీకాంత్, రాహుల్, శ్రీవాణి, సిఐ జిడి బాబు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు ర్యాలీ నిర్వహించారు.



మాఘమాసం 3వ వారం మాఘపౌర్ణమి రోజు శ్రీ మాధవస్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా ఒరిస్సా, విజనగరం, ఉమ్మడి విశాఖ జిల్లాల నుండి స్వామి వారిని భక్త జనకోట దర్శించుకున్నారు. అనంతరం మహా అన్న సమారాధన జరిగింది. (మాధవధార, ప్రభాతవార్త)

## కె.విశ్వనాథ్‌కి సీతం ఘన నివాళి




మాధవధార, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
సీతం కళాశాలలో ఆదివారం ఇటీవల తుది శ్వాస విడిచిన కళాతపస్వి దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత దర్శకులు నటులు పద్మశ్రీ పుర స్కార గ్రహీత కె విశ్వనాథ్‌కి సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు ముఖ్యవక్తలుగా అధికార భాషా సంఘం మాజీ సభ్యులు, విజ యభావన సమాఖ్య ప్రధాన కార్యదర్శి డా.ఏ గోపాల్‌రావు, ఆత్రేయ స్మారక కళాపీఠం వ్యవస్థాపకులు ఉసిరికుల చంద్రశేఖర్, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ విచ్చేశారు. మొదటిగా కళాతపస్వి విశ్వ నాథ్‌కి జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు.విద్యార్థులు విశ్వనాథ్ సినిమాల పాటలు పాడి నృత్యం చేశారు. అనంతరం విద్యార్థులు విశ్వనాథ్ గురించి మాట్లాడారు. కళాశాల సంచాలకులు డా.ఎంశశి భూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి గొప్ప వ్యక్తుల గురించి తెలుసుకొని స్ఫూర్తిని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఇటువంటి సినీ దిగ్గజానికి కళాశాలలో నివాళులర్పిం చడం మన ప్రధమ కర్తవ్యం అన్నారు. ఆయన సినిమాలు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను, అనేక సామాజిక సమస్యలను ప్రధాన అంశంగా తీసుకొని నిర్మించారని అన్నారు. ఉసిరికుల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఇటువంటి మహనీయులు ఎందరికో ఆదర్శమని, అటువంటి గొప్ప వ్యక్తిని మనం కోల్పో వడం సినిమా పరిశ్రమకే కాక అందరికీ తీరనిలోటు అని ప్రస్తావించారు. సముద్రాల గురు ప్రసాద్ మాట్లాడుతూ విశ్వనాథ్‌కి నాకు చాలా అనుబంధం ఉన్నదని, విశ్వనాథ్ జీవిత చరిత్రను రాశానని, ఆ పుస్తకాన్ని విశ్వనాథ్ చేతుల మీదుగా 2016లో ఆవిష్కరించామని ఆ తర్వాత ఆ పుస్తకం రివైజ్ చేసి మరల ఈ ఫిబ్రవరి 19న ఆయన చేతుల మీదుగా ఆవిష్కరించాలనుకున్నామని ఇంతలోనే ఇలా జరిగిం దని వివరించారు. విశ్వనాథ్ తీసిన సినిమాలు ఏదో ఒక సందేశాన్ని ప్రజలకు అందించేవని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి సాయి దేవామణి, కళాశాల ఎన్సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అజేయ కల్లాంకు మాస్టర్ ఇ.కె గ్రంథాల బహూకరణ



మాధవధార, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారు, పూర్వ ప్రధాన కార్యదర్శి అజేయ కల్లాంకు మాస్టర్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె) వ్రాసిన గ్రంథాలను ది వరల్డ్ టీచర్ ట్రస్ట్ (జగద్గురు పీఠం) డైరెక్టర్ చింతలపాటి సత్యదేవ్ బహూకరించారు. విశాఖ పోర్టు అతిథి గృహంలో ఆయనను కలిశారు. మాస్టర్ ఇ.కె రచనలు ఆచరణాత్మ కంగా, మార్గదర్శకంగా ఉంటాయని, లౌకిక, వైదిక సమన్వయ సాధనకు ఉపకరిస్తాయని అజేయ కల్లాం అన్నారు. తాటిచెట్లపాలెంలో మాస్టర్ ఇ.కె సంస్మృతి సదన్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలను ఆయన అభినందించారు. ఫిబ్రవరి 6న మాస్టర్ ఇ.కె సంస్మృతీ సదన్‌లో మహాత్మా గాంధీ బాలల వికాస కేంద్రాన్ని పునఃప్రారంభిస్తున్నట్లు సత్యదేవ్ తెలిపారు.

## ఆసుపత్రిలో హెచ్ఆర్‌పిసిఏ పండ్లు, రొట్టెలు పంపిణీ



అరకులోయ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
అరకులోయ ఏరియా ఆసుపత్రిలో ఆదివారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం బాలింతలకు రొట్టెలు, పండ్లు పాలను పంపిణీ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర ఏజెన్సీ కమిటీ అధ్యక్షురాలు కే.కృష్ణ కుమారి ఆసుపత్రికి చేరు కుని బాలింతలకు రొట్టెలు, పండ్లు, పాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ ప్రసవం తర్వాత మహిళలు పోషకాహారం అలాగే ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలన్నారు. కాగా సేవ కార్యక్రమాల్లో భాగంగా ఇటు వంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.

## శామ్యూల్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి కిడారి



అరకులోయ ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
మండలంలోని సుంకరమెట్ట పంచాయితీ పెద్ద గంగుడి గ్రామస్తుడు బురిడీ శామ్యూల్ ఆదివారం అనారోగ్యంతో బాధపడుతూ స్వర్గ స్తులైన విషయం తెలుసుకున్న తెలుగు దేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్‌చార్జి మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ పెద్ద గంగుడి గ్రామానికి చేరుకుని శ్యాముల్ పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సాను భూతిని, సంతాపాన్ని తెలియజేశారు. శామ్యూల్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని నింపి ధైర్యంగా ఉండా లన్నారు. మాజీ మంత్రి వెంట మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, టీడీపీ యువ నాయకులు కిల్లో శ్యామ్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరానికి స్పందన



నక్కపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
మండలంలోని దేవవరం గ్రామంలో అను హాస్పిటల్ విశాఖపట్నం వారు నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ గొర్ల రాఘవకుమారి మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి చేతుల మీదుగా ప్రారంభించారు. గ్రామంలో పేదలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వ హించి అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు మందులు పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ముందుకు వచ్చిన అనుఆసుపత్రి విశాఖపట్నం వారిని అభినందించారు. వైద్యులు డా.పాల్ కిరణ్, సుకుమార్, స్టాలిన్, కుమార్‌లు బిపి షుగర్ వంటి పలు పరీక్షలు నిర్వహించారు. గ్రామానికి చెందిన పెద్దలు ఈ శిబిరంలో పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి మహిళా సదస్సులో ఆకర్షణగా నిలిచిన దిశ స్టాల్

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త
జాతీయ స్థాయి మహిళా సదస్సులో ఆంధ్ర ప్రదేశ్ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన దిశ స్టాల్ ఆకర్షణగా నిలిచింది. షీ ఈజ్ ఏ చేంజ్ మేకర్‌లో భాగంగా 11 రాష్ట్రాలకు చెందిన 50 మంది మహిళా ఎమ్మెల్యేలతో విశాఖలో జాతీయ మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కొనసాగుతున్న మహిళా ఎమ్మెల్యేల సదస్సులో మహిళా రక్షణ కోసం ఆంధ్ర ప్రదేశ్ పోలీసుశాఖ ప్రారంభించిన దిశ సంబంధిత కార్యాక్రమాలను వివరిస్తూ విశాఖపట్నం సిటి పోలీసులు ఏర్పాటు చేసిన దిశ స్టాల్ మహిళా ప్రతినిధులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. దిశ అప్లికేషన్ డౌన్లోడ్, రిజిస్ట్రేషన్, ఎస్.ఓ.ఎస్ పనితీరును వివరిస్తూ ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌ను తిలకించేందుకు ఆసక్తి చూపించారు. దేశంలో మహిళా రక్షణ కోసం ప్రవేశపెట్టిన ఒక అప్లికేషన్‌కు అత్యంత స్వల్ప వ్యవధిలో 1,11,38,538 మంది తమ సెల్‌ఫోన్ నెంబర్‌ను రిజిస్ట్రేషన్ చేసుకోవడం అంటే మహిళాల రక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సహకారం, ఏపీ పోలీస్ శాఖ చేపట్టిన చర్యలు చాలా గొప్పగా ఉన్నాయని అభినందిస్తున్న వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా ఎమ్మెల్యేలు, ఎం.ఎల్.సి వరుదు కళ్యాణి ఈ స్టాల్‌ని సందర్శించి దిశా యాప్ ప్రాముఖ్యతను గూర్చి, ఎస్.ఓ.ఎస్ బటన్ పనితీరు పట్ల మహిళలకు ఉన్న భరోసాను వీడియో ద్వారా పంచుకున్నారు.

## తండ్రికి తగ్గ తనయులు.. సేవల్లో వారికి వారే సాటి

(ఎస్ రాయవరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త
అడ్డరోడ్డు-తిమ్మాపురంకు చెందిన కర్రి అప్పారావు అంటే తెలియని వారుండరు. ఎంత ఎదిగినా ఒదిగి వుండే లక్షణం ఆయన సొంతం. ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టిన ఆయన ఈ లోకాన్ని వదిలి మూడేళ్లు పూర్తయింది. ఆయన అడుగుజాడల్లోనే ఆయన కుమారులు కర్రి (చందు) చంద్రశేఖర్, రామకృష్ణలు కూడా నడుస్తున్నారు. అనేక ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాల్లో తన తండ్రి మార్గాన్ని, లక్ష్యం మేరకు ఈ సోదరులిద్దరూ కూడా సేవా కార్యక్రమాల్లో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాదించు కున్నారు. ప్రతీ ఏటా మాఘపౌర్ణమి సందర్భంగా రేవుపోలవరం సముద్రతీరంలో స్నానాలకు వెళ్లే యాత్రికుల కోసం ఆయన తండ్రి కర్రి అప్పారావు విశేషమైన అల్పాహారం అందజేసేవారు. ఇప్పుడు అదే బాటను కర్రి చంద్రశేఖర్(చందు), రామకృష్ణలు అనుసరిస్తున్నారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ అడ్డరోడ్డు కేంద్రంగా ఈ సోదరులిద్దరూ వేలాది మంది యాత్రికులకు అల్పాహారం (పులిహోరా) అందజేసి ఎందరో ఆశీస్సులు పొంది, మరెందరికో ఆదర్శంగా నిలుస్తున్నారనే చెప్పాలి.

## ఏపిలో మూడేళ్లలో అదనంగా 2,550 మెడికల్ సీట్లు

7వపేజీ తరువాయి

కోసం ప్రభుత్వం రూ.8480 కోట్లు వ్యయం చేస్తుందని చెప్పారు. 2023–24 విద్యా సంవత్సరంలో ఐదు వైద్య కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో అన్నిటికంటే విద్యపైనే ఎక్కువ నిధులను జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కేటాయిస్తోందని చెప్పారు. జగనన్న విదేశీ విద్యా దీవెన ద్వారా టాప్ 200 విదేశీ వర్సిటీలలో సీట్లు తెచ్చుకున్న విద్యార్థులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని చెప్పారు. సంస్థాగత స్థాయిలో ప్రజా వినతుల పరిష్కారమే లక్ష్యంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ఇందులో భాగంగా స్పందనలో అత్యధిక అర్జీలు అందుకుంటున్న విభాగ అధిపతులతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారని ఆయన చెప్పారు.

## నేడు భావన రుషి శాలాల సంబర మహోత్సవం

- ఘనంగా ఏర్పాట్లు - విద్యుత్ కాంతులతో కళకళలాడుతున్న పలివెల వీధి
- తరలివస్తున్న భక్తులు







నక్కపల్లి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

పద్మశాలీల కుల దైవం శ్రీ భక్త మార్కండేయ భావనా రుషి స్వామి, శాలాల సంబర మహోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించేందుకు మార్కెండేయ సేవాసంఘం పెద్దఎత్తున ఏర్పాట్లు చేశారు. పట్టణంలోని పలివెల వీధిలో ఉన్న భావన ఋషి ఆలయాన్ని ఈ సందర్భంగా విద్యుద్దీపాలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. ఈ శాలాల సంబరం సందర్భంగా ప్రతి మహోత్సవ కార్యక్రమం కీలకంగా నిర్వహిస్తారు. అంగరంగ వైభవంగా శ్రీ భావనా రుషి స్వామి ప్రతి తేవదం జరుగుతుంది. ప్రతి మాఘమాసం సందర్భంగా భావనా ఋషి శాలాల సంబరం ప్రతిష్టాత్మకంగా పద్మశాలీలు నిర్వహిస్తారు. అదే విధంగా ఈ ఏడాది భారీఎత్తున నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. సోమవారం ఉదయం 9 గంటల నుండి భజన కార్యక్రమం ప్రారంభమవుతాయి. ఈ శాలాల సంబర మహోత్సవం జరుగుతుంది. ప్రతి కార్యక్రమం అనంతరం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా భారీ అన్నసమారాధనతో పాటు పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే పెద్దఎత్తున ఉమ్మడి జిల్లాలతో పాటు కోస్తా జిల్లాల నుంచి భక్తులు కుటుంబ సమేతంగా చేరుకొన్నారు. పలివెల వీధి అద్దాల వీధి ఏర్పాటు చేసిన విద్యుత్ కాంతులు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ శాలాల సంబర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎన్నడూ చూడని విధంగా ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయకమిటీ ఘనంగా ఏర్పాట్లు చేసింది. ఆలయ ప్రాంగణంలో చలువ పందిర్లు ఏర్పాటు చేశారు. ఈ సంబరంలో పాల్గొనేందుకు ఉత్తర కోస్తా ఉమ్మడి విశాఖ జిల్లా నుంచి పద్మశాలీ కులసంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు రానున్నారు.

## సముద్ర స్నానాలు ఆచరించిన భక్తులు



నక్కపల్లి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

మాఘ పౌర్ణమి సందర్భంగా మండలంలోని తీర ప్రాంతాల్లో తీర ద్దం సాగింది. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి భక్తులు బోయపాడు, రాజయ్యపేట, డిఎల్ పురం బంగారమ్మపేట సముద్రతీరాలకు చేరుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించి సముద్రస్నానాలు ఆచరించారు. తీరంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్.ఐ శిరీషా ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. మండలం నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో తీర ప్రాంతం కళకళలాడింది.

## బుచ్చిరాజుపేటలో టీడీపీ నిరసన




నక్కపల్లి, ఫిబ్రవరి 5,ప్రభాతవార్త

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అంటూ టీడీపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్‌బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి వంగలపూడి అనిత సారధ్యంలో మండలపార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. సోమవారం రాత్రి బుచ్చిరాజుపేట గ్రామంలో పెరిగిన ధరలు, కక్షపూరితమైన పరిపాలనతో ప్రజలను నానా అవస్థలు పెడుతున్నారని ఈ రాష్ట్రానికి పట్టిన ఖర్మపోవాలంటే 2024 ఎన్నికల్లో చంద్రబాబు అధికారంలోకి రావాలని, అప్పుడే ఈ రాష్ట్రానికి మంచిరోజులు వస్తాయని వెంకటేష్ అన్నారు. ఇంటింటికి తిరిగి, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. జిల్లా, మండల పార్టీ నాయకులు గింజాల లక్ష్మణరావు, పిక్కి గంగరాజు, పిక్కి సత్తయ్య, మనబాల కొండబాబు, గట్టెం గణేష్, గొర్ల శ్రీను, కాళ్ల సత్తిబాబు, దూళి అనంతరావు, పొల్లినూకాలమ్మ, చొప్పా పాపా, గొర్ల ప్రసాద్, యలమంచిలి అప్పలకొండ తదితరులు ఉన్నారు.

## మారుమూల గ్రామం.. మెరిసిన 'గిరి'కిరణం

### 'రాష్ట్రస్థాయి బాక్సింగ్'లో గోల్డ్‌మెడల్ సాధించిన కీర్తిప్రసన్న



కొయ్యూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

ఉన్నది ఏజన్సీలోని ఓ మారుమూల గ్రామమైనాసరే, ఆ గిరిజనబాలిక సాధించింది మాత్రం రాష్ట్రస్థాయిలో బంగారుపతకం. మండలంలోని మారుమూల యు.చీడిపాలెం పంచాయితీ సర్పంచ్ దడాలరమేష్ కుమార్తె దడాల కీర్తిప్రసన్న జిల్లాలోని వై.రామవరం ఏకలవ్యమోడల్‌స్కూల్లో ఇంటర్ చదువుతోంది. జనవరిలో రాజమండ్రిలో జరిగిన రాష్ట్రసాయి అండర్–19 బాక్సింగ్ పోటీల్లో 63-66 కిలోల విభాగంలో ఉత్తమప్రతిభ కనబర్చి బంగారుపతకం సాధించింది. డిసెంబర్ 17నుండి 22 వరకు విజయవాడలో జరిగిన ఇఎంఆర్ఎస్ థర్డ్‌నేషనల్ స్పోర్ట్స్‌మీట్ బాక్సింగ్‌లో కీర్తిప్రసన్న సిల్వర్‌మెడల్ సాధించింది. త్వరలో తిరుపతిలో జరగనున్న నేషనల్‌స్థాయి స్పోర్ట్స్‌మీట్‌కు కీర్తిప్రసన్న ఎంపికైంది. ఈ శుభసంధర్భంగా కీర్తిప్రసన్న తండ్రి దడాలరమేష్ మాట్లాడుతూ–తనకుమార్తె విజయానికి కృషి,పట్టుదలే కారణమన్నారు. అలాగే ఆమెను మానసికంగా,ఆర్థికంగా ప్రోత్సహించిన ప్రిన్సిపాల్ శ్రీపాదరామకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తక్కువ సమయంలో ఉన్నతశిక్షణనిచ్చిన పిడి కృష్ణకుమారి, పిఇటి బాబూరావు, నేషనల్ బాక్సింగ్ కోచ్ హనుమంతునాయక్‌లకు ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. తనకుమార్తె నేషనల్‌స్థాయిలో మరింత ఉత్తమప్రతిభ కనబర్చి కన్నతల్లిదండ్రులపైన తమకు, తమగ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. డిసెంబర్‌లో జరిగిన పోటీల్లో వై.రామవరం ఏకలవ్యమోడల్‌స్కూలు విద్యార్థినీవిద్యార్థులు ఉత్తమప్రతిభకనబర్చి 30గోల్డ్, 16 సిల్వర్, 18బ్రాంజ్ మెడల్స్‌సాధించారని, భవిష్యత్‌లో పాఠశాలవిద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని సర్పంచ్ రమేష్ ఆకాంక్షించారు.

## 7న ఉపాధి పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక

### ఎంజిఎన్ఆర్ఇజిఎస్ కొయ్యూరు ఎపిఓ రాజు



కొయ్యూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త

మండలంలోని 33పంచాయితీల్లో జరిగిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీపనులపై నిర్వహించిన సామాజికతనిఖీల ఫళితాలపై చర్చించేందుకు ఈనెల7న మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించనున్నట్టు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ ఎపిఓ రాజు ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని వివిధ పంచాయితీల్లో ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా జరిగిన పనులపైనా, అలాగే సామాజికభద్రత పింఛన్లపైనా, ఆమ్ ఆద్మీభీమాయోజనా, అభయహస్తం పథకాలపైనా, అలాగే అటవీశాఖ చేపట్టిన పనులపైనా గతనెల10నుండి 13వరకు, అలాగే గతనెల 18 నుండి ఈనెల6వరకు సామాజికతనిఖీలు చేపట్టినట్టు వివరించారు. ఆయాగ్రామపంచాయితీల్లో ఈమేరకు గ్రామసభలు కూడా నిర్వహించినట్టు తెలిపారు. ఆయాగ్రామపంచాయితీల ద్వారా వచ్చిన సామాజికతనిఖీల ఫళితాలపై చర్చించుటకు ఈనెల7న ఉదయం 9గంటలకు ఎంపిడిఓకార్యాలయ ఆవరణలో ప్రజావేదిక నిర్వహించనునట్టు ఆయన వివరించారు. ఈ ప్రజావేదికకు ప్రజాప్రతినిధులు, ప్రజలు విధిగా హాజరుకావాలని ఆయన ఈ ప్రకటనలో కోరారు.

## నదిలో పడి యువతి మృతి

మోతుగూడెం/చింతూరు, ఫిబ్రవరి 5ప్రభాతవార్త

మండలంలోని నిమ్మలగూడెం గ్రామానికి చెందిన సవలం ప్రత్యూష(30) అనే యువతి శనివారం ఉదయం బట్టలు ఉతికేందుకు శబరి నదికి వెళ్ళింది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి నదిలో పడి మునిగిపోయింది. ఉదయం వెళ్లిన యువతి మధ్యాహ్నం వరకు తిరిగి రాకపోవడంపై కుటుంబ సభ్యులు ఆందోళనతో శబరినదికి వెళ్లి పరిశీలించారు. ఉతికిన బట్టలు ఒడ్డుపై ఉండడంతో యువతి అక్కడ కనిపించకపోవడంతో నదిలో మునిగిపోయిందని నిర్ధారించుకున్నారు. విషయం తెలుసుకున్న నిమ్మలగూడెం గ్రామస్తులు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం సాయంత్రం నదిలోనే ప్రత్యూష మృతదేహం తెలియాడింది. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం చింతూరు ఎస్సై యాదగిరి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సామాజిక చైతన్యంలో గొప్పది గజపతినగరం...

మాడుగుల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

గ్రామం చిన్నదైనప్పటికీ సామాజిక చైతన్యంలో గొప్పదని ఇక్కడ ప్రజలు చైతన్యవంతులని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం భాగంగా ఆదివారం మాడుగుల నియోజకవర్గ దేవరాపల్లి మండలం వేచలం సచివాలయం పరిధిలో గల నృసింహ గజపతినగరం గ్రామంలో నిర్వహించిన గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తొలుత ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్న బూడి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఈ మూడేళ్ల కాలంలో సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి కుటుంబానికి లభించిన లబ్ధిని వివరించారు. ఇంకా అర్హులు ఎవరైనా ఉంటే వారందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందజేస్తామని వారి వివరాలు తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. జలజీవన్ మెషిన్ కార్యక్రమంలో భాగంగా వడ్డరపాలెంకు రూ.30 లక్షలతో ఎన్. గజపతి నగరానికి రూ.41 లక్షలతో ఇంటింటికీ మంచినీటి కుళాయి ఏర్పాటు చేరుకున్నట్టు మంత్రి తెలిపారు. త్వరలో నిర్మాణం కానున్న 20 వేల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన రెండు మంచినీటి పథకాలు కూడా నిర్మిస్తామని చెప్పారు. ప్రాథమిక పాఠశాలను సందర్శించి, నాడు–నేడు, అమ్మఒడి, పథకాల ద్వారా జగన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా విధానంలో వచ్చిన మార్పులపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు ఇంగ్లీషు భాషలో అనర్గళంగా మాట్లాడంపై హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు. ఇంగ్లీష్ విద్యా విధానం పట్ల ప్రపంచ స్థాయిలో అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని తద్వారా తెలుగు వారి కీర్తి మరింత పెరుగుతుందని మంత్రి అన్నారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని కోరారు. ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు గ్రామంలోని 327 మంది లబ్ధిదారులకు రూ.5.85 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరిగినదని గడపగడపలో వివరించారు. గ్రామంలో అత్యవసర పనుల నిమిత్తం రూ.20 లక్షలు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి నూతన విగ్రహాన్ని డిప్యూటీ సీఎం ముత్యాల నాయుడు ఆవిష్కరించారు. మన మధ్య నుండి దివంగత నేత దూరమై నేటికి 13సం.లు పూర్తయినప్పటికీ కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా గుర్తుండే విధంగా పరిపాలన చేసిన నేత వైఎస్సార్ అంటూ కొనియాడారు. నాడు ఇదే గ్రామంలో దివంగత నేత పాదయాత్రలో జెడ్పీటీసీగా తన అడుగులో అడుగు వేసిన రోజులు చిరస్మరణీయమని, నేడు తన తనయుడు సీఎం జగన్ అడుగులో అడుగులు డిప్యూటీ సీఎంగా వేస్తూ చిరకాలంగా నడుస్తానన్నారు. నియోజకవర్గ సమన్వయకర్త ఈర్ల అనురాధ, మండల జెడ్పిటిసి కర్రీ సత్యం, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్, మండల పార్టీ అధ్యక్షులు బూరె బాబురావు, ఎంపీడీవో, అధికారులు, మండల స్థాయి ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా మోదమ్మ తీర్థ మహోత్సవం

మాడుగుల ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామంలో గ్రామదేవత శ్రీ మోదకొండమ్మ అమ్మవారి తీర్థ మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. ఉదయం నుంచి కూడా ప్రజలు చుట్టుపక్కల ప్రాంతాల వారు దర్శించుకుని మొక్కులు తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ గొల్లవెల్లి ప్రభావతి ఆధ్వర్యంలో అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి పూల మాలలు అందజేశారు. తొలిపూజ అనంతరం అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంతో పాటు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. సాయంత్రం జరిగిన తీర్థ మహోత్సవంలో చుట్టుపక్కల గ్రామానికి చెందిన వేలాది మంది భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

# సీడ్స్ ఫార్మ్ పాల ధరల పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:తెలంగాణ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రీమియం డీటూసీ డెయిరీ బ్రాండ్ సీడ్స్‌ఫార్మ్ పాల ధరలను పెంచినట్లు ప్రకటించింది. గత కొన్ని నెలలుగా ముడి పాలు ధరలు స్థిరంగా పెరుగుతుండటంతో దాదాపు ప్రతీ డెయిరీ బ్రాండ్ తమ పాల ధరలను సవరిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే సీడ్స్ ఫార్మ్ కూడా పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గేదె పాలు, స్కిమ్ మిల్క్, డబుల్ టోన్డ్ గేదె పాల ధరలను ప్యాకెట్‌కు 2 రూపాయల చొప్పున పెంచుతున్నట్లు వెల్లడించింది.

ఈ సవరించిన ధరలతో 500 మిల్లీ లీటర్ల ఏ2 గేదె పాల ప్యాకెట్ ధర 52 రూపాయలు కాగా, స్కిమ్ పాల ధర 32 రూపాయలుగా ఉంటుంది. ఇక ఏ2 డబుల్ టోన్డ్ గేదె పాల ధర 42 రూపాయలుగా ఉండనుంది. అయితే ఏ2 దేశీ ఆవు పాల ధరలో మాత్రం మార్పులు చేయలేదు. గతంలో ఉన్నట్లుగానే అర లీటరుకు 75 రూపాయలు కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా సీడ్స్ ఫార్మ్ ఫౌండర్ డాక్టర్ ఇందుకూరి కిశోర్ మాట్లాడుతూ వినియోగదారుకు అత్యున్నత నాణ్యత కలిగిన పాల ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. పాలు, పన్నీర్, నెయ్యి, వెన్న సరఫరాదారునిగా అందుబాటు ధరల్లో అత్యుత్తమ ఉత్పత్తులను అందించేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ముడిపాల ధరలు పెరగడం వల్ల తప్పనిసరిగా ప్యాకెట్‌కు 2 రూపాయలు పెంచాల్సి వస్తోందని చెప్పారు.

వినియోగదారులకు కాస్త భారమైనప్పటికీ అత్యున్నత ప్రమాణాలను నిర్వహించేందుకు, పెరుగుతున్న అవసరాలను తీర్చేందుకు ఈ నిర్ణయం తీసుకోక తప్పలేదని తెలియచేశారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటులో ఆమోదించాలి

- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : అన్నిచోట్ల వర్గీకరణకు అండగా ఉండి అధికారంలోకి వచ్చాక కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వర్గీకరణ ఊసెత్తక మాదిగల ఆత్మాభిమానాన్ని దెబ్బతీసిన కేంద్రంలోని బిజెపి వైఖరికి నిరసనగా, నమూనాగా ఈనెల 13న హైదరాబాద్–విజయవాడ రెండు రాష్ట్రాల రోడ్ల దిగ్బంధనం చేపడుతామని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ చెప్పారు. ఆదివారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉన్న 1994 నుంచి బిజెపి పార్టీ ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇస్తువచ్చిందన్నారు. యుపిఎ సర్కారుకు లేఖలు రాయడం వర్గీకరణ ఉద్యమాల్లో బిజెపి పార్టీ పాల్గొంటూ వచ్చిందని మంద కృష్ణ అన్నారు. ఆనాటి నాయకుల్లో ఎల్‌కె.ఆద్వాని, సుష్మాస్వరాజ్, బిజెపి జాతీయ అధ్యక్షులు గడ్కరిలతో పాటు ఎందరో ఉన్నారన్నారు. కేంద్రంలో బిజెపి ఎన్డీయే సర్కారు అధికారంలోకి వచ్చి 8 ఏండ్లు గడుస్తున్నా షెడ్యూల్ కులాల వర్గీకరణ బిల్లును పట్టించుకోవడం లేదన్నారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రోడ్లను దిగ్బంధనం చేయడానికి మాదిగలు, ఉపకులాలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ఇచ్చిన వందరోజుల్లో వర్గీకరణ బిల్లు పార్లమెంట్ ఆమోదం కాక మాదిగలు ఎంతో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మాదిగలను మోసం చేస్తూ బిజెపి ముందుకు పోవాలని చూస్తోందని మాదిగల తడాఖా ఏందో చూపిస్తామన్నారు.

స్వయంగా ప్రధానమోడీ కూడా వర్గీకరణ బిల్లును ఆమోదిస్తామని హామీ ఇచ్చారని ఆ సమయంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మంత్రులు బండారు దత్తాత్రేయ, కిషన్‌రెడ్డిలు ఉన్నారని మందకృష్ణ మాదిగ గుర్తు చేశారు. వర్గీకరణకు అనుకూలంగా మద్దతిస్తూ, అనుకూల లేఖనిచ్చి వందరోజుల్లో బిల్లు పెడతామని మాదిగలను మోస చేసిన కేంద్ర బిజెపి వంచనకు నిరసనగా ఈనెల 13న తలపెట్టిన హైద్రాబాద్–విజయవాడ రహదారుల దిగ్బంధనానికి పెద్ద ఎత్తున మాదిగలు, ఉపకులాలు తరలిరావాలని మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక అనాదలంటూ లేకుండా చేస్తామని దేశం గర్వపడేలా ఒక చట్టాన్ని తెస్తామని ముఖ్యమంత్రి ప్రకటించి 7 ఏండ్ల 7 నెలల 6 రోజులైందన్నారు.

# పిల్లల్లో నైతిక విలువలు పెంచే సాహిత్యం రావాలి

- ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి
- మొట్టమొదటి రాష్ట్రస్థాయి బాలసాహిత్య సమ్మేళనం సక్సెస్



సభలో ప్రసంగిస్తున్న రమణాచారి, వేదికపై చెన్నయ్య, రామారావు, మోహన్ తదితరులు

హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త: ఈనాటి బాలసాహిత్య సమ్మేళనం ఒక సంచనలమైనరీతితో చలనాత్మకంగా ఉండి, మేదస్సుతోపాటు క్రియాశీలకతత్వం దృష్టితో సాగిన, సారస్వత పరిషత్తు చేపట్టిన మంచి కార్యక్రమానికి మొదటిమెట్టు అన్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి పిల్లలకు నైతిక విలువలు, సత్ప్రవర్తన, పెద్దలపట్ల గౌరవం, మాతృభాష, సంస్కృతి, సంప్రదాయాలపై అనురక్తి వంటి అంశాలకు సంబంధించిన సమగ్ర రచనలతో కూడిన మంచి సాహిత్యాన్ని అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఆ బాధ్యత ప్రభుత్వమా, సారస్వత పరిషత్తా, తెలుగు అకాడమా, తెలంగాణ సాహిత్య అకాడమా ... ఇకేదైనా కావచ్చు... చేయాల్సిన బాధ్యత ఉందని, కావ్యాలు, నవలలు, కథలు, నాటకాలు వస్తున్నాయని చెప్పడం కాకుండా పిల్లలకు పనికొచ్చేరీతిలో మనమేమైనా చేస్తున్నామా అని ఆలోచించకపోతే చేతులు కాలినాక ఆకులు పట్టుకున్న చందంగా మారుతుందని హెచ్చరిస్తూ... ఆధునిక సాంకేతిక పురోగతి పాఠశాల విద్యాదశలో ఉన్న విద్యార్థులు సెల్‌ఫోన్లలో అంతర్జాలంలో చూస్తున్న వివిధ మాధ్యమాలతో సమాజం భ్రష్టమయ్యే స్థితిలో ఉందని, దీనికి అడ్డుకట్టవేయడానికి ప్రభుత్వంపైకన్నా సారస్వత పరిషత్తుపైనే ఆధారపడి ఉన్నానని, ఆ బాధ్యతను పరిషత్తు భుజానికెత్తుకొని సఫలీకృతం చేస్తాదన్న ఆశాభావాన్ని డా. కె.వి.రమణాచారి వ్యక్తపరిచారు.

తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10నుండి సాయంత్రం 5గంటల వరకు బొగ్గులకుంట సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జరిగిన మొట్టమొదటి ప్రతిష్టాత్మక తెలంగాణ బాలసాహిత్య సమ్మేళనం సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ సభకు ముఖ్యఅతిథిగా పద్మభూషణ్ డా. కె.ఐ.వరప్రసాదరెడ్డి అమ్మంగి వేణుగోపాల్, వేదకుమార్ తదితర విశిష్ట అతిథులతో కలిసి బాలసాహిత్య సమ్మేళనాన్ని లాంఛనంగా ప్రారంభించినానంతరం తెలంగాణలో బాలసాహిత్య వికాసం అనే అంశంపై మొదటి సదస్సు; మధ్యాహ్నం బాలసాహిత్య స్వరూపంపై రెండవ సదస్సు; సాయంత్రం ప్రతిభావంతులైన బాలల సృజనానుభవాలు, వివిధ అంశాలుతో మూడవ సదస్సు; పాఠశాలలు–లలితకళా వేదికలు–చర్చాగోష్ఠితో నాలుగవ సదస్సులు ఎంతో ఆసక్తి, విజ్ఞానవంతంగా సాగాయి. చివరిగా రాత్రి తెలంగాణ సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన సమాపనోత్సవానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా ప్రముఖ సాహితీవేత్త ఆచార్య ఎస్వీ రామారావు, సారస్వత పరిషత్తు ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, గౌరవ అతిథులుగా డా. ఎం.భూపాల్, డా. దాసరి వెంకటరమణ, చొక్కాపు వెంకటరమణ, జి.అశోక్, డా. పత్తిపాక మోహన్, బైరోజు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సభకు చెన్నయ్య స్వాగతం పలుకగా ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసంలో మే నెలలో తెలంగాణ సారస్వత పరిషత్తు 80 ఏళ్ల ఉత్సవాన్ని అనేక ప్రత్యేక కార్యక్రమాలతో నిర్వహించుకోనున్నట్లు, ఇదే సందర్భాన్ని పురస్కరించుకొని పెద్దయెత్తులో బాలల సాహిత్య సమ్మేళానాన్ని నిర్వహిస్తామని ప్రకటించారు. ఉదయం నుండి జరిగిన నాలుగు సదస్సుల్లో ప్రస్తుత పరిస్థితుల్లో పిల్లలకు పాఠశాల విద్యాదశ నుండే మంచి సాహిత్యమందించడం ద్వారా సంస్కారయుతమైన నైతిక విలువలతో కూడిన సమాజాన్ని నిర్మించగలుగుతామని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి పెద్దసంఖ్యలో వచ్చిన బాలసాహిత్యవేత్తలు, పాఠశాలల్లో సృజనాత్మక రచయితలుగా, కళాకారులుగా తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులు, బాలసాహిత్య వికాసానికి విశేష కృషిసల్పుతున్న అనేక సంస్థల ప్రతినిధులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. చివరిగా ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి తదితర అతిథుల చేతులమీదుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు అందుకున్న డా. దాసరి వెంకటరమణ, డా. పత్తిపాక మోహన్, చొక్కాపు వెంకటరమణలను జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడంతో మొట్టమొదటి తెలంగాణ రాష్ట్రస్థాయి బాలసాహిత్య సమ్మేళనం విజయవంతమైంది.

# ఒకేరోజు 13 బిసి కులాల ఆత్మగౌరవ భవనాలకు భూమి పూజ

### హాజరైన మంత్రులు గంగుల, తలసాని, శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి

### బిసి కులాల అభ్యున్నతికి సిఎం కెసిఆర్ కృషి : మంత్రుల ప్రశంసలు



బిసి కులాల ఆత్మగౌరవ భవనాల భూమిపూజలో కట్టెలు కట్టి ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు

హైదరాబాద్ (ఉప్పల్), ఫిబ్రవరి 5, ప్రభాతవార్త : బిసిల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర బిసి సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 13 బిసి కులాల ఆత్మ గౌరవ భవనాలకు పలువురు మంత్రులతో కలిసి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి గంగుల కమలాకర్‌తోపాటు, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, వి.శ్రీనివాస్‌గౌడ్, చామకూర మల్లారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూధనచారి, ఎమ్మెల్యేలు బేతి సుభాష్‌రెడ్డి, ముఠా గోపాల్, బిసి సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బిసి కమిషన్ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్, బిసి కమిషన్ సభ్యులు ఉపేందర్, కిషోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ కుల వృత్తులపై ఆధారపడి జీవిస్తున్న బిసిలకు గత ప్రభుత్వాలు స్థలాలు ఇవ్వలేదని, బిసిల ఆత్మగౌరవాన్ని కాపాడలేదన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ బిసిలకు తగు గుర్తింపు ఇస్తున్నారన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలోనే ఉన్నత కులాలకు బిసిలు గుర్తుకు వస్తారని, బిసిల అర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు సిఎం కెసిఆర్ కుల వృత్తులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కాళేశ్వరంలో దోపిడీ జరిగిందని ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నా యని, కాంగ్రెస్ పార్టీని మించిన దోపిడీ దారులు దేశంలో ఎవరు లేరన్నారు. బిసిల గురించి ఆలోచించే ఏకైక వ్యక్తి సిఎం కెసిఆర్ అని కితాబు ఇచ్చారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం కూడా కుల సంఘాలకు భవనాలు ఇవ్వలేదని, సిఎం కెసిఆర్ బిసిల ఆత్మగౌరవం కాపాడేందుకు ఎంతో కృషి చేస్తున్నారని, మార్కెట్ యార్డులలో రిజర్వేషన్లు కల్పించారని కొనియాడారు. కేంద్రంలో బిసిలకు మంత్రిత్వ శాఖ లేదని హెద్దేవా చేశారు. మంత్రి చామకూర మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వస్తే బిసిలకు ఏ విధంగా న్యాయం చేస్తారో సిఎం కెసిఆర్ నిరూపించారని తెలిపారు. దసరా వరకు బిసిల భవనాలు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ భగాయత్‌లో 13 బిసి కులాలు పూసల, నీలికుల, జాంగ్ర, లక్కమారి కాపు, తెలంగాణ మరాఠ మండలి, శాలివాహన, విశ్వబ్రాహ్మణ, నకాష్, వాల్మీకి బోయ, బొందిలి, భుంజ్వా, గంగపుత్ర, కచ్చీ కుల సంఘాల భవనాలకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు కుల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### కట్టెలు కట్టి శిలాఫలకాల ఏర్పాటుపై విమర్శలు

ఉప్పల్ భగాయత్‌లో బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న 13 బిసి కులాల ఆత్మ గౌరవ భవనాలకు భూమి పూజ కార్యక్రమం హడావిడిగా చేపట్టంపై పలు విమర్శలు వస్తున్నాయి. శనివారం వంజరి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టెంట్‌లోనే పేరు మార్పు చేసి 13 కుల సంఘాల బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మొత్తం 13 కుల సంఘాలకు శిలాఫలకలు సరిగ్గా ఏర్పాటు చేయకుండా కట్టెలు అడ్డుగా పెట్టి హడావిడిగా ప్రారంభించి మంత్రులు వెళ్లిపోయారు. ఆదివారం ఉదయం భూమి పూజ ఉండగా శనివారం రాత్రి వరకు కూడా పలు చోట్ల దిమ్మెలను నిర్మించక పోవడం గమన్హారం. నలుగురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనే బిసిల ఆత్మగౌరవ భవనాల భూమి పూజ కార్యక్రమాన్ని హడావిడిగా పూర్తి చేసి చేతులు దులుపుకోవడంపై పలువురు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

# పుణ్యగిరిలో పౌర్ణమి వేడుకలు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

పుణ్యగిరి శ్రీ ఉమా కోటి లింగేశ్వర స్వామి ఆలయంలో మాఘ పౌర్ణమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతం నుంచి ఆలయ ప్రధాన అర్చకులు లట్టాల మణిశర్మ, సంతోషశర్మల ఆధ్వర్యంలో స్వామివారికి లక్ష బిల్వర్చన కార్యక్రమం అత్యంత ఆద్భుతంగా నిర్వహించారు. అనంతరం శ్రీ ఉమా కోటిలింగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవం కార్యక్రమం కన్నుల పండువుగా నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సవంలో శివపార్వతుల కల్యాణకర్తలుగా పుణ్యగిరి దేవస్థానం ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ గార్లపాటి సత్యసాయి, అనురాధ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుణ్యగిరి దేవస్థానం ట్రస్టుబోర్డు చైర్మన్ పలమరశెట్టి రామకృష్ణ, ఈఓ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్ రాష్ట్రానికి తీరని అన్యాయం




**పాచిపెంట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి బడ్జెట్ మంజూరు చేయడంలో కొన్ని మొండి చేయి చూపిందని సిపిఎం నాయకులు కోరాడ ఈశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి బడ్జెట్లో ఒక్క కొత్త ప్రాజెక్టు కూడా కేటాయించలేదని ప్రత్యేక హోదా వెనుక బడ్డ జిల్లాల ప్యాకేజీల ప్రస్తావనే లేదని రాష్ట్ర విభజన జరిగి తొమ్మిదేళ్లు పూర్తయిన రాష్ట్ర విభజన చట్టంలో, రాష్ట్రానికి ఇచ్చిన హామీలపై ఏ ఒక్కటి ప్రస్తావనలేదని, సిఐటియు నాయకులు చింత పోలిరాజు కోరాడ ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. పాచిపెంట మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో రాష్ట్రంపై ఇంత వివక్షత ద్రోహం జరిగినా ముఖ్యమంత్రి కనీసం నోరు విప్పలేదని అన్నారు. విభజన హామీ అమలు అంశం లేదని ఒక కొత్త ప్రాజెక్టు కూడా లేదని దీని వలన నిరుద్యోగం పెరిగే ప్రమాదం ఉంటుందని వెనకబడిన ఉత్తరాంధ్ర ప్రజలు వలసలు పోవడం తప్ప ఉపాధి మార్గాలు చూపడం లేదని అన్నారు ఉత్తరాంధ్రలో నాలుగు లక్షల మందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని అమ్మేసే విధంగా పావులు కదుపుతున్నారని ఇది చాలా దుర్మార్గమని ఈ దుర్మార్గానికి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగుతున్న కేంద్ర ప్రభుత్వం మొండిగా ముందుకే నడుస్తుందని ఇటువంటి బిజెపి ఊతమిస్తే వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు ఒక్క మాట కూడా అనటం లేదని జాతీయ ఉద్యమ స్ఫూర్తితో పోరాడి సాధించుకున్నటువంటి పరిశ్రమలన్నీ ప్రభుత్వరంగ సంస్థలన్నీ కార్పొరేట్ సంస్థలకు అంబానీ ఆదానీలకు కట్ట కట్ట పెట్టి పనుల్లో మోడీ బిజీగా ఉన్నారని ఎప్పటికైనా పాలకులు కళ్లు తెరిచి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు అండగా నిలవాలని ,లేదంటే భవిష్యత్తులో పరిణామాలకు బాధ్యత వహించాలని అన్నారు. మొత్తంగా బిజెపిపైఈ మూడు పార్టీలు , వైసిపి టిడిపి జనసేన అవకాశవాద పార్టీలని లొంగుబాటు వల్ల ప్రతి బడ్జెట్లోనూ ఆంధ్ర రాష్ట్రానికి వివక్షత జరుగుతున్నదని అన్నారు. విభజన హామీల అమలు కాకుండా నీరు గారి పోతున్నయని విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదంలో పడిందని రానున్న కాలంలో ప్రజలందరూ కూడా పార్టీలకతీతంగా పోరాటాలకు కదలాలని ప్రభుత్వరంగ సంస్థలను కాపాడాలని కోరారు.

### ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలలో

# దేశ భక్తుల చిత్ర పటాలు ఉండాలి



**విజయనగరం కలెక్టరేట్, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

బీజెపీ పార్టీ తరపున ప్రతీ ప్రభుత్వ కార్యాలయాలకు మన రాష్ట్రపతి, ప్రధాని చిత్రపటాలను బహూకరిస్తున్నామని రాష్ట్ర స్వచ్ఛభారత్ కోకన్వీనర్ కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఆర్టీఓ కార్యాలయానికి ఈ పటాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. అలాగే అక్కడ ఉన్న అధికారులను కోరుతూ మహాత్మగాంధీ, డాక్టర్ బి.ఆర్.అండ్కేడర్, అల్లూరి సీతారామ రాజు, సర్థార్‌వల్లబాయిపటేల్ చిత్రపటాలను మీ కార్యాలయంలో ఏర్పాటు చేయాల్సిందిగా వారికి చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి శ్రీను, నార్త్ జోన్ అధ్యక్షులు ఇమంది సుధీర్, ఈస్ట్ జోన్ అధ్యక్షులు కొండల శ్రీనివాస్, వెస్ట్ జోన్ అధ్యక్షులు పసుపునాటి గిరిబాబు, రూరల్ మండల అధ్యక్షులు కంది సీతారాం, జమ్ము రాంబాబు, కుప్పిలి మోహన్ ఆచారి, రిక్కా పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నపై మొగ్గు చూపుతున్న రైతులు



**కురుపాం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

పార్వతీపురం మన్యం జిల్లాలో పలు గ్రామాల రైతులు మొక్కజొన్న పంట సాగుపై మొగ్గు చూపిస్తున్నారు. ఖరీఫ్ సీజన్లో పండించిన వరి పంట అనంతరం అపరాల పంటలైన పెసర మినుములు పంటలపై రైతులు మొగ్గు చూపించే వారు. అయితే కొన్ని ఏళ్లగా అపరాల పంటలైన పెసర, మినుములు పంటలకు గిట్టుబాటు ధర లభించకపోవడం కాకుండా పంటలకు అధికంగా తెగుళ్ల సోకుతుండటం ఆశించినంత పంట చేతికి అందకపోవడంతో రైతులు నిరాశ చెంది ఆ పంటలకు స్వస్తి పలుకుతున్నారు. తక్కువ మదుపుతో ఎక్కువ లాభాలు వస్తున్న మొక్కజొన్న పంటపై ఆసక్తి చూపుతున్నారు. ఈ పంటను వరి కోతలు అనంతరము మొక్కజొన్న పంటను వేసి సాగు చేస్తామని రైతులు తెలిపారు. కురుపాం నియోజకవర్గ పరిధిలో జియ్యమ్మవలస, కొమరాడ గరుగుబిల్లి, కురుపాం మండలల పరిధిలో మైదాన ప్రాంత రైతులు ఈ పంటపై మొగ్గు చూపుతూ సాగు చేస్తున్నారు. అయితే ఇటీవల కొమరాడ, జియ్యమ్మవలస మండలాల్లో ఏనుగులు ఎక్కువగా తిరుగుతూ ఈ పంటలను నాశనం చేస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

# వెదురు అక్రమ రవాణాకు అడ్డేది?



**మక్కువ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

మండలంలోని అటవీసెక్షన్ పరిధిలో అక్రమంగా వెదురు కలప రవాణా సాగుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. రైతులు పేరుతో కొంత మంది వ్యాపారులు వెదురు కలపను అక్రమంగా రవాణా సాగిస్తున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్ల ద్వారా వెదురు అక్రమ రవాణా సాగుతుంది. దుగ్గేరు, తుండ, నంద, జంతికొండ తదితర అటవీ ప్రదేశం నుంచి వెదురు అక్రమంగా తరలిస్తూ వ్యాపారస్తులు సొమ్ము చేసుకుంటున్నారు. కొంతమంది రైతులు తమ పంటను పర్యవేక్షించుకునేందుకు వెదురుని వాడగా కొంతమంది వ్యాపారస్తులు అటవీశాఖాధికారులు కళ్లగప్పి రైతులు ముసుగులో ఈ అక్రమ రవాణా చేపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెదురు అక్రమ రవాణాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# గృహ సారాధులకు కిట్లు పంపిణీ చేసిన ఎంపీ



**చీపురుపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

కొత్తగా నియమించిన గృహ సారథులకు వియనగరం పార్లమెంటు సభ్యుడు బెల్లాన చంద్రశేఖర్ కిట్లు పంపిణీ చేశారు. ఎంపి కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు నూతనంగా నియమితులైన గృహ సారథులకు ఆదివారం కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, శ్రీ కనకమహాలక్ష్మి ఆలయ కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవిందరావు, చీపురుపల్లి సర్పంచ్ సుధారాణి, పట్టణ పార్టీ నాయకులు పతివాడ రాజారావు, ఇప్పిలి తిరుమల, కొసిరెడ్డిర మణ, సువ్వాడ అప్పలనాయుడు, పార్టీ నాయకులు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు. సిపిపి జెపిజి)

# మజ్జి వారి ఇంట.. పసుపు ముహూర్తపు సందడి





**విజయనగరం, ఫిబ్రవరి 5 (ప్రభాత వార్త) :**

జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్ఆర్‌సీపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను) మజ్జి పుష్పాంజలి దంపతుల కుమార్తె మజ్జి సిరి సహస్రకు వివాహ నిశ్చయ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం పసుపు ముహూర్తం (పసుపు దంచడం) సందడిగా జరిగింది. ధర్మపురిలోని సిరి సహస్ర రైసింగ్ పాలస్‌లో ఈ వేడుకను ఘనంగా నిర్వహించారు. ముత్తైదువులు ముహూర్తపు పసుపును దంచి పెండ్లి కుమార్తె సిరి సహస్రను ఆశీర్వదించారు. ఈ వేడుకలో చిన్న శ్రీను దంపతులకు చెందిన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, డిప్యూటీ సీఎం రాజన్నదొర, రోజా, పాలకొండ ఎమ్మెల్యే విశ్వసరాయ కళావతి, బొబ్బిలి ఎమ్మెల్యే చిన్నమ్మలు, ఎస్.కోట ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, సుబ్బలక్ష్మి, విజయనగరం మేయర్ వెంపడాపు విజయ లక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతిదేవి, డిప్యూటీ మేయర్ కోలగట్ల శ్రావణి, డి.సి.సి.బి. ఛైర్‌పర్సన్ అవనాపు భావన, ఏపీ స్టేట్ గిరిజన కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ స్వాభాస్వాతీ రాణి, బుడా ఛైర్‌పర్సన్ ఇంటి పార్వతి, ఏపీ స్టేట్ వెలమ సంఘం ఛైర్మన్ నెక్కల నాయుడుబాబు, వారి శ్రీమతి ఏ.పి.స్టేట్ బీసీ సంఘం డైరెక్టర్ పిళ్ళా వినాయకమ్మ, ఏఎంసీ ఛైర్‌పర్సన్ దండి అనంత లక్ష్మి, బొమ్మి ఉమా మహేశ్వరి, వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ, అవనాపు భార్గవి, పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ కె.వి.సూర్యనారాయణరాజు, ఎక్స్ డీసీసీబీ ఛైర్మన్ రమణ రాజు, ఎక్స్ మున్సిపల్ ఛైర్మన్ ఇంటి గోపాల రావు, వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు పిళ్ళా విజయ్ కుమార్, పతివాడ అప్పలనాయుడు, బంటుపల్లి వాసుదేవ రావు, వైఎస్ఆర్‌సీపీ యువజన నాయకులు బెల్లాన వంశీకృష్ణ, బెల్లాన పావని, ప్రముఖ వాణిజ్యవేత్త ఉప్పు ప్రకాశరావు, శ్రీ త్రయ వర్ణిక వైష్ణవ సంఘం ప్రెసిడెంట్ క్రిష్ణాజీ, బంగారం వెండి వర్తకుల సంఘం ప్రెసిడెంట్ గోవిందా జ్యూయలర్స్ వారి కోడళ్ళు, గుర్ల , చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాం, విజయనగరం, రామభద్రపురం, తెర్లాం, గంట్యాడ, ఎస్.కోట, జామి, రామభద్రపురం, పార్వతీపురం, డెంకాడ, పూసపాటి రేగ మండలాలు నుండి జెడ్పీటీసీలు, ఎంపిపిలు అధిక సంఖ్యలో పాల్గొని పెండ్లి కుమార్తె సిరి సహస్రను ఆశీర్వదించారు.

# జగన్ ప్రభుత్వానికి ప్రజలే బలం : డిప్యూటీ సీఎం



**సాలూరు (ప్రభాత వార్త) :**

వైఎస్సార్ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో పేదబడుగు వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందిస్తూ తాత, అవ్వలకు మనవడిలాగ, అక్కచెల్లెమ్మలకు జగనన్నగా వారి కుటుంబ సభ్యుడిగా ఎంతో ప్రేమతో పిలుచుకుంటున్నారని డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర స్పష్టం చేశారు. ఆదివారం ఉదయం గడపగడపకు కార్యక్రమంలో భాగంగా ఏడోవార్డులో మున్సిపల్ వైస్‌చైర్మన్ వంగపండు అప్పలనాయుడు ఆధ్వర్యంలో నిర్వహించగా డిప్యూటీ సీఎం పాల్గొన్నారు. ముందుగా వార్డు ప్రజలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటి వద్దకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి అందుతునానయో లేదోనని ఆరాతీశారు. ప్రజలకు సంక్షేమ పథకాలు నేరుగా అందించేందుకు ప్రతిరోజు ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రజల వద్దకు వెళుతున్నారని వారి సమస్యలు తెలుసకుని వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం తెలిపారు. వైకాపా సీనియర్ నాయకులు జరజాపు ఈశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ శంకరరావు, వైస్ చైర్మన్ దీప్తి, పప్పల లక్ష్మణ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పెన్షన్ ఇవ్వడం లేదు ఆదుకోండి!**

ఏడవ వార్డుకు చెందిన అంబటి నాగరాజు (మరుగుజ్జు) పుట్టుకతోనే అంగవైకల్యంతో బాధ పడుతున్నాడు. గతంలో అతనికి పెన్షన్ వచ్చేది కాని కొన్నేళ్ళుగా ఆగిపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నాడు. గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఈ విషయాన్ని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి నాగరాజుకు పెన్షన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీంతో డిప్యూటీ సీఎంకు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

### రాష్ట్రస్థాయి మాస్టర్ బ్యాడ్మింటన్ పోటీలలో

# విజయభేరీ మోగించిన జిల్లా క్రీడాకారులు



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

కడప జిల్లా ప్రొద్దుటూరులో ఈనెల 2వ తేదీనుండి 5వ తేదీ ఆదివారం వరకు జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ బాడ్మింటన్ పోటీలలో ప్లస్35, ప్లస్40, ప్లస్ 50 పురుషుల సింగిల్స్‌లో విజయ భేరి మోగించారని పోటీలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరించిన డాక్టర్ పొట్నూరు శ్రీరాములు తెలిపారు ప్లస్ 35 విభాగంలో మొహమ్మద్ ఖాలీలుల్ల (అస్లాం) ద్వితీయ, ప్లస్ 40 విభాగంలో ఎమ్.శ్రీను (ద్వితీయ), ప్లస్ 50 విభాగంలో ద్వితీయ స్థానాలు సాధించి మార్చిలో జరగబోవు జాతీయస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ బ్యాడ్మింటన్ టీముకు ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీరాములు పొద్దుటూరు నుంచి తెలియజేసారు.గెలుపొందిన క్రీడాకారులకు రాష్ట్రబాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ముక్కాల ద్వారకానాథ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ సింగమ్ భాస్కరరెడ్డి బహుమతులు అందుకున్నారు. రాష్ట్రస్థాయిలో గెలుపొంది జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను జిల్లా బ్యాడ్మింటన్ అసోషియేషన్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు, డాక్టర్ వి.ఎస్.ప్రసాద్, ఎమ్.కె.బి.శ్రీను, కార్యదర్శి కుసుమబచ్చన్, నున్న సురేష్, ఎస్.కోటకు చెందిన డాక్టర్ ఎస్.వి.సత్యశేఖర్, ఆనల రమేష్, ఆనల మోహన్‌లు ఫోన్ ద్వారా క్రీడాకారులకు లిఅభినందనలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాక్షించారు.

# ఇష్టానుసారం వాహనాలు నిలిపివేత..




### కాలనీ వాసులకు తప్పని ఇక్కట్లు..

**గజపతినగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

ఇది పాత ఎంపీడీవో కార్యాలయంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయం లకు వెళ్లే దారి. వివిధ శాఖల అధికారులతో పాటు, కార్యాలయాలకు వచ్చే ప్రజల రాక పోకలతో నిత్యం రద్దీగా ఉంటోంది. జాతీయ రహదారికి ఆనుకుని ఈ రహదారి ఉండటంతో వాహనాలు రాకపోకల లతో రద్దీగా ఉంటుంది. ఈ రోడ్లో కొంతవరకు దుకాణాలు కూడా ఉన్నాయి. గృహ యజమానులతో పాటు దుకాణాలకు వచ్చే కస్టమర్లు ఇష్టానుసారం వాహనాలు నిలిపివేయడం పరిపాటిగా మారింది. దీంతో ఈ కాలనీ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే రహదారిలో ఓ ప్రదేశంలో పార్కింగ్ చేయరాదని పోలీసులు హెచ్చరిక బోర్డులు పెట్టినప్పటికీ ఆ స్థలంలో కార్లు ఇష్టానుసారం కార్లు పార్క్ చేస్తున్నారు. ఈ సమస్యపై పోలీసులు దృష్టి పెట్టి సమస్యను పరిష్కరించాలని ఈ కాలనీవాసులు కోరుతున్నారు.

# అచ్చెన్నాయుడును కలిసిన టిడిపి ఇన్‌చార్జ్ బంగార్రాజు



**నెల్లిమర్ల, పిబ్రవరి 5 ప్రభాతవార్త :**

తెలుగుదేశం పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ ఇన్‌చార్జ్‌గా నియమితులైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు ఆదివారం విశాఖలో ఉన్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు పుష్ప గుచ్ఛం అందజేసి ఆయన నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. ఈ సందర్భంగా భవిష్యత్తు పార్టీ ప్రణాళికలపై కొద్ది సేపు మాట్లాడారు. పార్టీని సమర్ధవంతంగా, సమన్వయంతో ముందుకు నడిపించాలని అచ్చెన్నాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో బంగార్రాజుతో పాటు ఆయన సోదరుడు, పార్టీ భోగాపురం మండల కమిటి అధ్యక్షుడు కర్రోతు సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు నీలాపు అప్పలరామిరెడ్డి, యువజన నాయకుడు పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ పిడుగు తోటారావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు కోలా రామసూరి తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

వార్త

25 Glorious years

సోమవారం, 06 ఫిబ్రవరి 2023

# రామతీర్థం రథయాత్రలో అపశృతి

- మధ్యలో మరమ్మతుకు గురైన రథం చక్రం
- సగంలో నిలిచిపోయిన రథాయాత్ర
- రథంపై ఉన్న ఉత్సవ విగ్రహాలను పల్లకితో తరలింపు





**నెల్లిమర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

ప్రసిద్ద పుణ్యక్షేత్రం రామతీర్థం రామస్వామి వారి దేవస్థానం వద్ద శనివారం అర్ధరాత్రి జరిగిన రథాయాత్ర కార్యక్రమంలో అపశృతి చోటుచేసుకుంది. అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం రథంపై సీతారాముల ఉత్సవ విగ్రహాలను ఉంచి రథాయాత్ర నిర్వహిస్తుండగా మార్గ మధ్యంలోనే రథం చక్రం మరమ్మత్తుకు గురయింది. ఆకస్మికంగా రథం నిలిచిపోవడంతో ఒకింత ఆందోళనకు గురైన భక్తులు అసలు విషయం తెలుసుకుని రథాన్ని ముందుకు లాగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సుమారు ఆలయం 150 మీటర్ల దూరంలో ఉన్న సమయంలో ఇలా జరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో రథాన్ని మార్గమధ్యంలోనే వదిలేసి రదం పై ఉన్న సీతారామ లక్ష్మణుల ఉత్సవ విగ్రహాలను పల్లకితోనే ఊరేగింపుగా తీసుకువెళ్లి ఆలయంలో వేంచేపు చేశారు.

**రథం మరమ్మత్తుకు కారణాలు ఏమిటి?**

రథం నడుస్తున్న సమయంలో అర్ధాంతరంగా చక్రం నడవకుండా దిశ మారిపోవడం వల్ల సమస్య తలెత్తింది. అయితే ఇందుకు కారణాలు ఏమిటన్న విషయంపై భక్తులు స్పష్టత కోరుతున్నారు. రథాయాత్రకు ముందు రథాన్ని తుదిపరిశీలన చేయకపోవడంలో లోపమా? లేదంటే రథాన్ని నడుపుతున్న వ్యక్తి లోపమా? అనే విషయంపై తర్జన భర్జన పడుతున్నారు. ఏది ఏమయినప్పటికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథాయాత్ర ప్రశాంతంగా ముగిసిందనే చెప్పాలి. రథం మరమ్మత్తు విషయంపై దేవాదాయ శాఖఅధికారులు, ఇంజినీరింగ్ అధికారులు విచారణ చేసి వాస్తవాలు వెల్లడించాల్సి ఉంది. రథాయాత్ర ఉత్సవాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి డివివి ప్రసాదరావు దగరుండి పర్యవేక్షించారు. అలాగే రథం పై ఉత్సవ విగ్రహాల వద్ద స్థానాచార్యులు గొడవర్తి నరసింహాచార్యులు, ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, అర్చకులు ఖండవిల్లి కిరణ్‌కుమార్, పాణంగిపల్లి ప్రసాదరావు, పవన్‌కుమార్, రామ్‌గోపాల్ తదితరులు పూజా కార్యక్రమాలను నిర్వహించారు.ఈ ఉత్సవానికి ముందు జరిగిన వేద పండితుల సభ కార్యక్రమానికి మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి హాజరయ్యారు. అలాగే రథాయాత్ర కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కంచరాపు సూర్యకళతో పాటు ట్రస్టు బోర్డు సభ్యులు తిరుమరెడ్డి శ్రీనివాసరావు, బూర్లె సత్యం, సీతారామునిపేట మాజీ సరంచ్ రాంబార్కి రామారావు, టిడిపి నాయకులు లెంక అప్పలనాయుడు, ఆల్తి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అనాదిగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం రథానికి ఏర్పాటుచేసిన బడ్డుతో సీతారామునిపేట గ్రామస్తులు రథాన్ని లాగారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఉత్సవంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భోగాపురం సిఐ కెకెవి విజయానాథ్ పర్యవేక్షణలో నెల్లిమర్ల, డెంకాడ, భోగాపురం ఎస్ఐలు పి.నారాయణరావు, మహేష్, కృష్ణమూర్తి తదితరులు ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటయింది.

# రామాలయం ప్రతిష్టలో పాల్గొన్న చిన్న శ్రీను



**గుర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

మండలంలో పెనుబర్తి గ్రామంలో శ్రీ సీతా రామచంద్రస్వామీ, శివపార్వతి, మాహాగణపతి ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. గత నాలుగు రోజులుగా ప్రతిష్ట మహోత్సవంను వేద పండితులు నడుమ మంత్రోచ్చారణతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్న ఆయనకు గ్రామ సర్పంచ్ తుమ్మగంటి మాధవి,ఎంపిటిసి అంబళ్ల లక్ష్మిలు సాధర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతిష్ఠ మహోత్సవం లో భాగంగా ఆదివారం నాడు గణపతిపూజ తరువాత పుణ్యహవచనము, శిఖరధ్వజస్తంభ ప్రతిష్టాపన జరిగాయి. నాలుగు రోజులుగా గ్రామంలో ప్రజలు పాల్గొని పూజా కార్యక్రమాలు లో పాల్గొన్నారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అందజేసారు. ఈ కార్యక్రమానికి పలాస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు కెవి సూర్యనారాయణ రాజు (పులి రాజు),ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసినాయుడు,పశుగణాభివృద్ధి చైర్మన్ బెల్లాన బంగారునాయుడు,వైస్ ఎంపీపీలు అంబళ్ల లక్ష్మి,తోట తిరుపతిరావు, గ్రామ పెద్దలు, కమిటి సభ్యులు, వివిధ గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# వైసీపీ విజయమే లక్ష్యంగా పనిచేయాలి



### - ఎమ్మెల్యే శంబంగి

**బొబ్బిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

రానున్న ఎన్నికల్లో వైసిపి విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని ఎమ్మెల్యే శంబంగి వెంకటచిన అప్పలనాయుడు అన్నారు. నియోజక వర్గ పరిధిలోని బాడంగి మండలంలో సచివాలయాల పరిధిలోని గృహ రథసారథులకు ఆదివారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎమ్మెల్యే శంబంగి మాట్లాడారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి తెలియజేయాల్సిన బాధ్యత గృహ రథసారథులపై ఉందన్నారు. సిఎం జగన్‌మోహనరెడ్డి అమలు చేస్తున్నపథకాల గురించి వివరించాలని సూచించారు. జగన్మోహనరెడ్డి పాదయాత్ర సమయంలో ప్రజల నుంచి స్వీకరించిన వినతులు, తెలుసుకున్న కష్టాలను సమీకరించి నవ రత్నాలను అమలు చేశారని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సిఎం జగన్ గెలిచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ సోదరుడు శంబంగి వేణుగోపాలనాయుడు, ఎంపీపీ భోగి గౌరి, జెడ్‌పిటిసి పెద్దింటి రామారావు, ఎఎంసి చైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, వైస్‌ఎంపీపీ బొమ్మినయిన రమేష్, బుడా ప్రతినిధి ఇంటి గోపాలరావు,మండట జెసిఎస్ కన్వీనర్ మరిపి శంకరరావు, బొబ్బిలి మండల జెసిఎస్ కన్వీనర్ తమ్మిరెడ్డి దామోదరరావు, నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# రహదారి నిబంధనలు పాటించాలి



**గజపతినగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :**

ఆటో డ్రైవర్లు రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని ఎస్ఐ సి.హెచ్.గంగ రాజు సూచించారు. ఆదివారం ఆయన ఆటో డ్రైవర్లుతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై అవగాహన కల్పించారు. పరిమిత వేగంతో వాహనాలను నడపాలని, అలాగే పరిమిత సంఖ్యలోనే ప్రయాణికులను తరలించాలని సూచించారు. మోటార్ వెహికల్ యాక్ట్ గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టరాదని అన్నారు. నిబంధనల అతిక్రమించిన డ్రైవర్లపై చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# సచివాలయ వ్యవస్థతోనే సంక్షేమ పాలన

## – ఎమ్మెల్యే అలజంగి జోగారావు



**బలిజిపేట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ వ్యవస్థతోనే సంక్షేమ పాలన సాధ్యమని పార్వతీ పురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బలిజిపేట మండలం అరసాడ గ్రామంలో 40 లక్షల రూపాయిలతో నిర్మించిన సచి వాలయ భవనాన్ని, 21.80 లక్షల రూపాయిలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ఆయన ఆదివారం లాంఛనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే జోగారావు మాట్లాడుతూ ప్రభుత్వ సేవలను ప్రజల ముంగిటకు తీసుకువచ్చేందుకు తమ వైసిపి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. వాలంటీర్ వ్యవస్థతో వివిధ రకాల సేవలు ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటీర్ వ్యవస్థల ఘనత సీఎం జగన్మోహనరెడ్డిదేనన్నారు. లక్షలాది మంది పేదలకు ఒకేసారి ఇంటి పట్టాలతో పాటు ఇళ్లను మంజూరు చేసిన ఘనత తమ వైసిపి ప్రభుత్వానిదేనన్నారు. ఈ సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి అలజంగి రవికుమార్, ఎంపీపీ గుడివాడ నాగమణి, వైస్ ఎంపీపీలు వెలిది సాయిరాం, బెవర హేమలత, సర్పంచ్ పోల సుజాత రామకృష్ణ, ఎంపీటీసీ గుల్ల ప్రభావతి, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థికరంగంలో మహిళలు ముందంజ



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ప్రస్తుతం మహిళలు వ్యాపారరంగంలో సత్తా చాటుతున్నారని ఆర్థికంగా ముందంజలో ఉన్నారని నాబార్డు డీడీఎం నాగార్జున, డిఆర్డిఏ కల్యాణ్ చక్రవర్తిలు తెలిపారు. ఆదివారం ఎస్.కోటలో వెలుగు ఆధ్వర్యంలో పిఎంఇజిపీ పథకం కింద మహిళ పారిశ్రామిక వేత్తలు నడుపుతున్న పిండి మిల్లులు, పేపర్ ప్లేట్లు తయారీ, ఎంబ్రాయిడరీ మిషన్,జెరాక్స్ మిషన్, ఫొటో స్టూడియో,బేకరీ, స్వీట్ షాపు తదితర యూనిట్లను డీడిఎం నాగార్జున, డీఆర్ డిఏ పీడీ కల్యాణ్ చక్రవర్తిలు పరిశీలించారు. వ్యాపారం ఏవిధంగా జరుగుతుంది, ఆదాయం మార్గాలు,రుణాలు చెల్లింపులు తదితర అంశాలపై మహిళా వేత్తలను అడిగి తెలుసుకున్నారు. అలాగే మహిళా మార్టులను కూడా పరిశీలించారు. అనంతరం ఏడిబి బ్యాంకులో జరిగిన సమావేశంలో డీడిఎం నాగార్జున, డీఆర్ డిఏ పీడీ కల్యాణ్ చక్రవర్తిలు మాట్లాడుతూ ఈరోజు పురుషులుతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇంకా ఆర్థికంగా మహిళలు ఎదగాలని తెలిపారు.అలాగే ఈరంగాల్లో మహిళలు ప్రోత్సాహనికి బ్యాంకు నుంచి మరిన్నీ రుణాలను అందజేయాలని తెలిపారు. పిఎంఇజిపీ యూనిట్స్ ను ఎక్కువగా గ్రౌండింగ్ చేసి మహిళలకు రుణాలను అందజేయడం,నిరు పేదలకు ఆర్థిక సహాయం,బ్యాంకు టార్గెట్ ను ఎక్కువగా చేయడం వలన ఈసందర్భంగా బ్యాంకు మేనేజర్ సోమశేఖర్ ను వారు శాలువా కప్పి సన్మానించారు. అలాగే జగనన్నతోడు పథకం ద్వారా చిరు వ్యాపారులకు అందజేస్తున్న 10 వేల రూపాయల టార్గెట్‌ను కూడా పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసీ జయశ్రీ, డీపిఎం బంగారమ్మ, ఏపిఎం సురేష్, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ మంత్రి కోండ్రు



**సంతకవిటి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మద్దూరు, శంకరపేట గ్రామంలో వావలిపల్లి రాంబాబు తమ్ముడు వావలిపల్లి ప్రసాద్ ఆదివారం గుండెపోటుతో మరణించారు. వారి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, టీడీపీ ఇన్ఛార్జి కోండ్రు మురళీ మోహన్ పరామర్శించారు. ఈయనతో పాటు మాజీ తూర్పు కాపు కార్పోరేషన్ ఛైర్మెన్ కోళ్ళ అప్పలనాయుడు, మండల స్థాయి నాయకులు,గ్రామ స్థాయి నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు గ్రామపెద్దలు కార్యకర్తలు, యువత,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల స్వైర విహారంతో మొక్కజొన్న పంటకు నష్టం



**గరివిడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** అడవి పందుల స్వైర వివాహారంతో రైతులు తమ పంటలను కోల్పోయి తీవ్ర నష్టానికి గురవుతున్నారు. నిత్యం అడవి పందులు మొక్కజొన్న పంటలను నాశనం చేస్తుండటంతో తమ కళ్లెదుటే చేతికందని పంట పొడైన దృశ్యాలు రైతు బతుకుని ఛిద్రం చేస్తున్నాయి. కోనూరు ప్రాంతంలో ఇప్పటికే అనేక మంది రైతులు అడవి పందుల ప్రభావంతో పంటనలు కోల్పోయి తీవ్రనష్టాల పాలై లబోదిబోమంటున్నారు. కోనూరుకి చెందిన దుక్క సూర్యనారాయణ పొలంలో ఎకరా మొక్కజొన్న పంటను అడవి పందులు నాశనం చేయటంతో 50 వేలు నష్టం వాటిల్లింది. అప్పులు చేసి పంట పండిస్తున్న మాకు అడవి పందులు రూపంలో పంటకు నష్టం కలగడం తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని సూర్యనారాయణ పేర్కొన్నారు. ప్రభుత్వం పందుల బారిన పడిన నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సి ఉంది.




# ఈ నెల 8న జాబ్‌మేళా!

**గజపతినగరం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ఈ నెల 8వతేదీన ఉదయం 10 గంటలకు గజపతినగరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.అప్పలనాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ దీపికపాటిల్ ఆదేశాల మేరకు జీవీకె, జిఎంఆర్ కంపెనీల సౌజన్యంతో ఈ జాబ్ మేళా నిర్వహించనున్నామని చెప్పారు. సెక్యూరిటీ గార్డు, హౌస్ కీపింగ్ పోస్టులకు సంబంధించి ఈ జాబ్‌మేళా ద్వారా భర్తీ చేయనున్నామన్నారు. ఈ పోస్టులకు పదోతరగతి పాసైన అభ్యర్థులు, ఫెయిల్ అయిన అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. సర్టిఫికేట్‌తోపాటు ఆధార్ జెరాక్స్ కూడా తీసుకురావాలని పేర్కొన్నారు. అయితే అభ్యర్థులు 18 సంవత్సరాలు నిండి 40 లోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఆ రోజు ఉదయం పది గంటలకు హాజరై తమ పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

# విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు



**గరివిడి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** పదోతరగతి విద్యార్థులకు శ్రీరాం జూనియర్ కళాశాలలో ఆదివారం ప్రతిభా పరీక్షలు కళాశాల యాజమాన్యం నేతృ త్వంలో జరిగాయి. వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు ఈ పరీక్షల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించుకున్నారు. పదోతరగతి విద్యా ర్థులు పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధులు కావాలనే పలు అంశాలు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాస్కర రావు, ఆయా విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. పరీక్ష సమయంలో తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ మరింత ఎక్కువ కనబరచాలన్నారు.



# హైమోస్ట్ విద్యుత్తు దీపాలు ప్రారంభం

**విజయనగరం (ప్రభాత వార్త) :** నగరంలోని కన్యకా పరమేశ్వరి కోవెల జంక్షన్, సిటీ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన హైమోస్ట్ విద్యుత్తు దీపాలను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లో కోలగట్లకు ఘనస్వాగతం లభించింది. నాలుగు రోడ్ల కూడళ్లు కావడంతో వాహనదారులకు, పాదచారులకు విద్యుత్తు దీపాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయని కోలగట్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ ఇసరపు రేవతిదేవి, వైసిపి నగర అధ్యక్షులు ఆశపు వేణు, కన్యకా పరమేశ్వరి దేవస్థానం అధ్యక్షులు నారాయణం శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఎడ్ల రాజేష్, కేదారశెట్టి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ఇంటికి రూ.5 లక్షలు మంజూరు చేయాలి

## – సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అశోక్ డిమాండ్




**నెల్లిమర్ల, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** జగనన్న కాలనీ ఇంటి నిర్మాణ ఖర్చు మంజూరును ప్రభుత్వం 5 లక్షల రూపాయిలకు పెంపుదల చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ డిమాండ్ చేశారు. టిడ్ కో ఇళ్లు, జగనన్న ఇళ్ల నిర్మాణ సమస్యలు తదితర అంశాలపై ఆయన ఆదివారం నెల్లిమర్లలో తాలాడ సన్నిబాబుతో కలిసి పర్యటించి లబ్దిదారులతో కలిసి మాట్లాడారు. వారి నుంచి సమస్యలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక, కంకర, కలప, కూలీ రేట్లు విపరీతంగా పెరిగిన దృష్ట్యా ఇంటి నిర్మాణ యూనిట్ ధరను పెంపుదల చేయాలని సూచించారు. ప్రభుత్వం ఇస్తున్న 1.80 లక్షల రూపాయిలు ఏపాటికి సరిపోదని అన్నారు. ఇచ్చిన సెంటు స్థలం కూడా ఎటూ చాలని విషయాన్ని ప్రభుత్వం తెలుసుకోవాలని అన్నారు. మౌలిక సదుపాయాల జాడే లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చశారు. ఈ కార్యక్రమంలో అశోక్‌తో పాటు పార్టీ నెల్లిమర్ల నియోజక వర్గ కార్యదర్శి తాలాడ సన్నిబాబు,పార్టీ నాయకుడు ఎం.రాజినాయుడు, బి.రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట



**బొబ్బిలి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బొబ్బిలి పురపాలక సంఘం పరిధిలోని పాత బొబ్బిలి జంక్షన్‌లో నూతనంగా నిర్మించిన అభయాంజనేయస్వామి ప్రతిష్ట మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ మహోత్సావాలకు ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు హాజరయ్యారు. ప్రతిష్టా మహోత్సవాల్లో పాల్గొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ఒకటో వార్డు కౌన్సిలర్, యువ సంకల్ప అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు శంబంగి వేణు గోపాలనాయుడు, మునిసిపల్ ఛైర్‌పర్సన్ సావు వెంకట మురళీకృష్ణారావు, ఎఎంసి ఛైర్మన్ బొమ్మి శ్రీనివాసరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ చోడిగంజి రమేష్‌నాయుడు, మాజీ కౌన్సిలర్ చోడిగంజి సత్యవతి, అడ్వకేట్ రుంకాన ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ



**బొబ్బిలి (ప్రభాత వార్త) :** అభ్యుదయ స్కూల్ ప్రిన్సిపాల్, డబ్ల్యుహెచ్ఆర్‌సి స్టేట్ ప్రెసిడెంట్ డా. చింత శారద ఆధ్వర్యంలో విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం భీమిలి St.anns School boarding అమ్మాయిలకు 75 దుప్పట్లు పంచిపెట్టారు. వారితో కాసేపు గడిపారు. ఈ సందర్భంగా St.anns School సిస్టర్స్ డా.చింత శారదను దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం తగరపువలస వెంపాడ శ్రీనివాస రెడ్డి ఆహ్వానం మేరకు వారి బాలుర అనాధ ఆశ్రమం పిల్లలతో కాసేపు గడిపారు. ఆశ్రమంలోని పిల్లలకు స్నాక్స్ అందజేసి, వారితో కాసేపు గడిపారు.

# ఘనంగా ముగిసిన మహాలక్ష్మి పేరంటాలు వార్షికోత్సవం



**వీరఘట్టం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** మండలంలోని తెట్టంగి గ్రామంలో ఈ నెల 2వ తేదీ నుంచి మహాలక్ష్మి పేరంటాల 46వ వార్షికోత్సవం శని వారంతో అత్యంత ఘనంగా ముగిసాయి. ఆలయ ధర్మకర్త గుజ్జల నారాయణరావు, జయలక్ష్మి దంపతులు ఆధ్వర్యంలో మూడురోజులు పాటు ఎంతో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలతో పాటు కుంకుమ పూజలు, లక్ష్మినారాయణ కళ్యాణం, అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీశ్రీనివాస కళ్యాణాన్ని కడు రమ్యంగా నిర్వహించారు. అంతే గాకుండా మూడు రోజుల పాటు క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు పెద్దఎత్తున బహుమతులను అందజేశారు. మహాలక్ష్మి పేరంటాలను దర్శించేందుకు వివిధ గ్రామాల నుంచి పెద్దఎత్తున భక్తులు విచ్చేసి అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు ఇతర గ్రామపెద్దలు ఎంతో సహకారాన్ని అందించారు.

## మే 7, 8, 9 తేదీల్లో

# వీరఘట్టం గ్రామదేవత ఉత్సవాలు



**వీరఘట్టం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** వీరఘట్టం మండల కేంద్రంలో ఈ ఏడాది మే నెల 7, 8, 9 తేదీల్లో గ్రామ దేవత ఉత్సవాలను నిర్వహించేందుకు ప్రముఖ యజ్ఞకర్త ఎస్.వి.ఎన్.శర్మయాజి ఆదివారం మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ముహూర్తం తేదీలను ఖరారు చేశారు. అలాగే ఏప్రిల్ 16వ తేదీన చాటింపు చేయాలని, 30వ తేదీన వనము గుడి నుంచి బోయవాడి ఇంటి వరకు అమ్మవారిని తీసుకు రావాలని ఆయన నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు దిబ్బ శంకర్ జయదేవ్, జామి లక్ష్మీనారాయణ, కెంగువ ఆంజ నేయులు, భోగి లతా మాణిక్య చంద్రశేఖర్, వి.శ్రీనివాస రావు, పిన్నింటి శ్రీనివాసరావు, పి.దుర్గ్గారావు, బి.బాబూరావు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## రైతులు వద్ద నున్న ధాన్యాన్ని

# ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

## – టీడీపీ నేతల డిమాండ్




**వంగర, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** రైతులు వద్ద ఉన్నటువంటి ధాన్యాన్ని టార్గెట్‌తో సంబంధం లేకుండా కొనుగోలు చేయాలని రాజాం నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షురాలు గంట పద్మ, వంగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బెజ్జిపురపు త్రినాధులు డిమాండ్ చేశారు.ఆదివారం నాడు వారు విలేఖర్లతో మాట్లాడారు.రైతులు ఎన్నో కష్టనష్టాలకోర్చి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం మీనమేషాలు లెక్క బెడుతున్నారని వీరు మండిపడుతున్నారు.తక్షణమే రైతుల పండించిన ధాన్యాన్ని మొత్తం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలో ప్రతీ గ్రామంలో రైతుల పండించిన ధాన్యాన్ని నామమాత్రంగా కొంతమంది రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, కొంత మంది రైతుల ధాన్యం బస్తాలు కళ్లాల్లోనే నెలలు కొలదీ ధాన్యం నిల్వలు కనిపిస్తున్నాయని, కళ్లాల్లోనే కాకుండా పంట భూముల్లో వరి చేలు కనిపిస్తున్నాయని రైతులు తీవ్రంగా ఆందోళ చెందుతున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. ఈ విధంగా ఎక్కడికక్కడే ధాన్యంనిల్వలున్నాయని టార్గెట్ అయిపోయిందని సంబందిత అధికారులు తెలిజేస్తున్నారని, దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు.టార్గెట్‌తో సంబంధం లేకుండా వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఇటీవల కొప్పరవలస గ్రామానికి చెందిన ఒక రైతుకు చెందిన 43 బస్తాల ధాన్యం పంట పొలంలోనే కాలి బూడిదైన విషయం విదితమే.ఈ సంఘటన జరిగిన నాటి నుంచి ఈ ప్రాంత రైతులు కళ్లాల్లో, పొలాల్లో ఉన్నటువంటి ధాన్యం నిల్వలపై ఆందోళన చెందుతున్నారు. ఇలాంటి సంఘటనలు వల్ల రైతులు భయంతో ఉంటే, ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి కినుక వహిస్తోందో అర్థకాని ప్రశ్నగా తయారైంది. ఈ పద్ధతి మంచిది కాదని వారంటున్నారు.

# క్రీడా వసతుల ఏర్పాటుకు కృషి చేస్తా

## – డిప్యూటీ స్పీకర్ కోలగట్ల




**విజయనగరం (ప్రభాత వార్త) :** నగరంలో రాజీవ్ స్టేడియంలో క్రీడా కారులతో పాటు, యువతకు కావాల్సిన క్రీడా వసతులు ఏర్పాటు చేసేందుకు, తాను ఎప్పుడు ముందు ఉంటానని రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి కోలగట్ల వీరభద్ర స్వామి అన్నారు. ఆదివారం నగరంలోని రిటైర్డ్ ఆర్మీ జవాన్ దాసరి రామారావు నేతృత్వంలో రాజీవ్ స్టేడియంలో ఉచితంగా దేహదారుడ్య శిక్షణ పొందిన 75 మంది యువతలో 74 మంది యువత ఇటీవల రైల్వే ఉద్యోగ పోటీ ప్రవేశ పరీక్షలలో అర్హత సాధించారు. ఈ నేపథ్యంలో రిటైర్డ్ ఆర్మీ జవాన్, ఇన్‌స్పెక్టర్ దాసరి రామారావు నేతృత్వంలో వీరంతా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామిని తన నివాసంలో కలిశారు. పుష్ప గుచ్ఛుమిచ్చి, శాలువా కప్పి తమ కృతజ్ఞతలు తెలియజేశారు. యువతను ప్రోత్సహించి దేహ దారుడ్య శిక్షణకు అన్ని విధాలా సహకరించిన డిప్యూటీ స్పీకర్ కోలగట్లకు తమ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి మాట్లాడుతూ ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అధికారులకు వచ్చిన తర్వాత విద్యకు క్రీడారంగానికి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని స్టేడియంలను మరింత అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. యువతకు దేహ దారుడ్యంలో ఉచితంగా శిక్షణ ఇచ్చి, వారిని పోటీ ప్రవేశ పరీక్షలకు పంపి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా కృషి చేస్తున్న దాసరి రామారావు ఎంతైనా అభినందనీయుడన్నారు. ఆర్మీలో పని చేసిన అనుభవంతో దేహదారుఢ్యంలో మెలకువలను యువతకు నేర్పించడం, రైల్వే పోటీ ప్రవేశ పరీక్షలో 74 మందికి ఉద్యోగాలు రావడం చరిత్రలో అరుదైన విషయమన్నారు. ఏ స్వార్థం లేకుండా నిస్వార్థంగా యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా, సన్మార్గంలో నడిచే విధంగా రామారావు చేస్తున్న కృషి ఇతరులకు స్ఫూర్తిదాయకమన్నారు. ఫిట్నెస్ ఇన్‌స్పెక్టర్ దాసరి రామారావు మాట్లాడుతూ యువతకు శిక్షణ ఇచ్చేందుకు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ముందుకు వచ్చి అన్ని విధాల సహకరించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. యువతకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు తాను రాజీవ్ స్టేడియంలో ఎప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే పోటీ ప్రవేశ పరీక్షలలో అర్హత సాధించిన 74 మంది యువత పాల్గొన్నారు.

# వ్యాకులమాత జాతరకు పోటెత్తిన యాత్రికులు




**కొత్తవలస (ప్రభాత వార్త) :** మండలంలోని కొండడాబాలు వద్ద ఆదివారం నిర్వహించిన వ్యాకులమాత జాతరకు ఈ ఏడాది యాత్రికులు పోటెత్తారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర, దేశ నలుమూలల నుంచి యాత్రికుల తాకిడి పెరిగింది. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే వ్యాకులమాత జాతర ఏటా ఫిబ్రవరి నెల మొదటి ఆదివారం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ జాతరకు శనివారం రాత్రే యాత్రికులు వచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కొండడాబాలు విచారణ కర్త గొంగాడ రాజు, ఉత్సవ కమిటీ సభ్యులు జాతర ప్రాంగణంలో యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. వ్యాకులమాత స్వరూపం, 33.5 అడుగుల ఎత్తయిన క్రీస్తు విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించారు. జాతరలో ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయనతో పాటు కొత్తవలస సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, ఇతర పెద్దలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు.

# కళాతపస్వి విశ్వనాథ్‌కి ఘన నివాళి



**విజయనగరం (ప్రభాత వార్త) :** కళాతపస్వి కె.విశ్వనాథ్ సంస్మరణ సభను సత్యా విద్యాసంస్థల ఆధ్వర్యంలో సీతం కళాశాలలో ఆదివారం ఏర్పాటు చేశారు. ముఖ్యవక్తలుగా విజయభావన సమాఖ్య ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాల రావు, ఆత్రేయ స్మారక కళాపీఠం వ్యవస్థాపకులు ఉసిరికుల చంద్రశేఖర్, ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు సముద్రాల గురుప్రసాద్ హాజరై, విశ్వనాథ్ చిత్రపటం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసి నివాళులర్పించారు. విద్యార్థినీ విద్యార్థులు విశ్వనాథ్ సినిమాల పాటలను పాడారు. ముఖ్యవక్తలు మాట్లాడుతూ విశ్వనాథ్ లాంటి మహనీయులు ఎందరికో ఆదర్శమన్నారు. అటువంటి గొప్ప వ్యక్తిని మనం కోల్పోవడం సినిమా పరిశ్రమకే కాక అందరికీ తీరనిలోటని పేర్కొన్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతీ సంప్రదాయాలను, అనేక సామాజిక సమస్యలను ప్రధాన అంశంగా తీసుకొని విశ్వనాథ్ సినిమాలు నిర్మించారన్నారు. అంతరించిపోతున్న భారతీయ కళలను తర్వాతి తరానికి తెలియజేయాలని ఆయన నిరంతరం శ్రమించారని కొనియాడారు. విద్యార్థులు ఇటువంటి గొప్ప వ్యక్తుల గురించి తెలుసుకొని స్ఫూర్తిని పొంది ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.వి.సాయి దేవమణి, కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి, సిఎస్ఒ సత్యనారాయణ, పీడీ మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ




**వంగర, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంఘం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాజాం డివిజన్‌లో గల రాజాం, వంగర తదితర మండలాల్లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ చేపట్టారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా మరణా లకు ప్రధాన కారణాలలో క్యాన్సర్ ఒకటిగా ఈ ర్యాలీలో పాల్గొన్న డాక్టర్లు వంగర మండలం రుషింగి గ్రామానికి చెందిన ఎలకల సురేష్ కుమార్, గార రవిప్రసాద్ పేర్కొన్నారు. జెనీవాలో, యూనియన్ ఫర్ ఇంటర్నేషనల్ క్యాన్సర్ కంట్రోల్ (యుఐ సీసీఐ) 1993లో స్థాపించబడిం దన్నారు. ఇదిప్రపంచవ్యాప్తంగా క్యాన్సర్ నిర్మూలనకు, వైద్య పరిశోధనలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్న సభ్యత్వఆధారిత సంఘంగా తెలియజేశారు. దాని ఆధ్వర్యంలో అదే సంవత్సరంలో స్విట్జర్లాండ్‌లోని జెనీవాలో మొదటి అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకున్నారని చెప్పారు. అంతేకాకుండా అనేక ప్రసిద్ధ సంస్థలు, క్యాన్సర్ సంఘాలు, చికిత్సా కేంద్రాలు కూడా ఈ ప్రయత్నానికి మద్దతుఇచ్చాయన్నారు. 2000లో క్యాన్సర్‌కువ్యతిరేకంగా జరిగిన మొదటి ప్రపంచ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్యాన్సర్ సంస్థల సభ్యులు, ప్రముఖ ప్రభుత్వ నాయకులు హాజరయ్యారు. జీవనశైలి మార్పులు, రెగ్యులర్ చెకప్‌లు,ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం గురించి అవగాహన ఉంటే ప్రపంచవ్యాప్తంగా ఈ మరణాలలో 40 శాతంనివారించవచ్చునన్నారు. క్యాన్సర్ గురించి అవగాహన కల్పించడం, దాని నివారణను ప్రోత్సహించడం కోసం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 4న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జరుపుకుంటుంటా రన్నారు. క్యాన్సర్ ప్రభావాన్ని తగ్గించేందుకు కృషి చేసేందుకు ప్రభుత్వాలు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, సాధారణ ప్రజల దృష్టిని ఆకర్షించడం ఈ సంస్మరణ లక్ష్యం గా అభివర్ణించారు. 2022, 2023 ,2024 ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం అవగాహనగా అనేక రకాల క్యాన్సర్‌లను ముందుగానే గుర్తిస్తే సమర్థవంతమైన చికిత్స ద్వారా నయం చేయవచ్చునన్నారు. వాస్తవానికి, ప్రమాద కారకాలనునివారించడం, నివారణ వ్యూహాలను అమలు చేయడం ద్వారా ప్రస్తుతం 3050 శాతం క్యాన్సర్‌లను నివారించవచ్చునన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం వీటన్నింటి గురించి అవగాహన పెంచుతుందిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డాక్టర్ ఎలకల సురేసుకుమార్, రవి ప్రసాద్, విజయనగరం జిల్లా వైద్యుల సంఘ ఉపాధ్యక్షులు ఉగిరి ముత్యాలరావు, జిమ్స్ హాస్పిటల్ రాగోల్ సిబ్బంది సీఈవో సింహాచలం అబ్రహం, కన్నారావు, ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాజం డివిజన్ అధ్యక్షులు చౌదరి, శ్రీనివాసరావు, డివిజన్ ఉపాధ్యక్షులు బొంగు శంకర రావు నాలుగు మండలాల అధ్యక్షులు, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# అమ్మాయిలు కుటుంబ సభ్యులతో కలిసి చూడాల్సిన సినిమా: అల్లు అరవింద్

యువనటుడు సుహాస్ హీరోగా ఛాయ్‌బిస్కెట్ సినిమాస్ బ్యానర్‌పై తెరకెక్కిన తాజా ఫ్యామిలీ యాక్షన్ ఎమోషనల్ మూవీ రైటర్ పద్మభూషణ్.. టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించింది. ఈమూవీని అనురాగ్‌రెడ్డి, శరత్‌చంద్ర కలసి నిర్మించారు. కీలకపాత్రలో రోహిణి, ఆశిష్ విద్యార్థి, గౌరీ ప్రియ, గోపరాజు రమణ తదితరులు కీలకపాత్రలు చేశారు. శేఖర్ చంద్ర



మ్యూజిక్ అందించిన ఈ మూవీ పోస్టర్స్, ట్రైలర్, టీజర్ అన్ని కూడ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి.. మూవీపై మంచి అంచనాలు పెంచేశారు. భారీ అంచనాలతో రిలీజైన ఈచిత్రం సక్సెస్ అందుకుంది.. ఇక తమ మూవీ ఆడియెన్స్ ఎంతో బాగా ఆదరణ లభించటంతో మూవీ యూనిట్ హైదరాబాద్‌లో థాంక్స్ మీట్ నిర్వహించింది.. ప్రత్యేక అతిథిగా ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినిమాలోని తన పాత్రలో హీరో సుహాస్ చాలా బాగా నటించాడని అన్నారు. అలాగే దర్శకుడు షణ్ముఖ ప్రశాంతన అద్భుతంగా తెరకెక్కించాడని అన్నారు. అమ్మాయిలు చక్కగా వారి ఫ్యామిలీ మెంబర్స్‌తో కలిసి వెళ్లి ఈచిత్రాన్ని చూడవచ్చని తెలిపారు.. ఆద్యంతం ఆకట్టుకునే మంచి కథ, కథనాలతో తెరకెక్కిన ఈచిత్రాన్ని నిర్మించిన అనురాగ్, శరత్ చంద్రతోపాటు యూనిట్‌కు అభినందనలు అన్నారు.

# షూటింగ్‌లో దర్శకురాలికి గాయాలు



స్టార్ డైరెక్టర్ సుధా కొంగర తాజాగా తమిళ బ్లాక్‌బస్టర్ మూవీ సూరరై పొట్రు రీమేక్ అయిన అక్షయ్ కుమార్‌తో తన హిందీ సినిమా షూటింగ్‌లో ఉన్నారు ఈచిత్రంలో రాధికా మదన్ హీరోయిన్‌గా నటిస్తోంది. షూటింగ్ సమయంలో డైరెక్టర్ గాయపడినట్టు సమాచారం.. ఆమె ఇదే విషయాన్ని సోషల్ మీడియాలో వెల్లడించారు కూడ.. సోషల్‌మీడియాలో రెండు ఫొటోలను షేర్ చేశారు. తన విరిగిన చేతిని చూపిస్తూ, ఇది చాలా పెయిన్‌గా ఉందని, చిరాకుగా ఉన్నట్టు తెలిపారు.. అంతేకాకుండా ఇందుకు నెల రోజుల విశ్రాంతి అవసరం అని పేర్కొనాన్రు. ఎలా జరిగిందనే విషయాలు తెలియరాలేదు.. వర్క్‌ఫ్రంట్‌లో సుధా కొంగర కోలీవుడ్ స్టార్ హీరో సూర్యతో మళ్లీ ఓసినిమా చేయాల్సి ఉంది.

# ‘వేద’ నుంచి సాంగ్ రిలీజ్

ప్రముఖ నిర్మాణ భాగస్వామ్యమైన వివేక్ కూచిబొట్ల కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ నటించిన వేద చిత్రంలోని పాటనురిలీజ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. డిసెంబర్‌లో కన్నడలో రిలీజై మంచి విజయం అందుకున్న వేద సినిమాను కంచి కామాక్షి కలకత్తా కాళీ క్రియేషన్స్ పతాకంపై రాధాకృష్ణగారు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారని అన్నారు. ఈపాట చాలా



బాగుందన్నారు. ఈ చిత్రంపెద్ద విజయంసాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా ఈచిత్రం ఫిబ్రవరి 9న తెలుగులో విడుదల కానుంది. ఈచిత్రం గురించి మెగాపవర్‌స్టార్ ట్వీట్ చేస్తూ యూనిట్‌కు అభినందనలు తెలిపారు. ఈచిత్రానికి ఎ.హర్ష దర్శకత్వం వహిస్తున్నారు. యాక్షన్ డ్రామాగా తెలుగు ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది.

# నిర్మాత ఎఎం రత్నం బర్త్‌డే సెలబ్రేషన్స్




పవర్‌స్టార్ పవన్ కల్యాణ్‌తో ఖుషి వంటి బ్లాక్‌బస్టర్ మూవీ తోపాటు ఆతర్వాత బంగారం మూవీ ని నిర్మించి మంచి పేరు సొంతం చేసుకున్న సీనియర్ నిర్మాత ఎఎం రత్నం ..ఇపుడు కొంత గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్ తో హరిహరవీరమల్లు చిత్రాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈచిత్రానికి క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహిస్తున్నారు.. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా ఎఎం రత్నం పుట్టిన రోజు సందర్భంగా ముంబైలోని ఎన్‌డి స్టూడియోస్ లో ఆయన బర్త్‌డే ను గ్రాండ్‌గా నిర్వహించారు యూనిట్ సభ్యులు. ఈ వేడుకల్లో డైరెక్టర్ క్రిష్‌తోపాటు కీలకపాత్ర చేస్తున్న టాలీవుడ్ నటుడు బాబీడియోల్‌తోపాటు పలువురు యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

# ఇండియాలో పాక్‌మూవీ రిలీజ్ డేట్

పాకిస్థాన్‌కు చెందిన తాజా చిత్రం జాయ్‌ల్యాండ్.. విమర్శకుల ప్రశంసలు సైతం అందుకుంది.. ఇపుడు ఇతర దేశాల్లో థియేటర్లలో విడుదలకు రెడీ అయ్యింది.. నయీమ్ సాదిక్ దర్శకత్వంలో వహించారు. ఈచిత్రాన్ని ఆస్కార్ అవార్డుల కోసం పాక్ తరపున అధికార ప్రవేశంగా పంపటం జరిగింది.. అయితే తుది నామినేషన్లలో స్థానం సంపాదించటంలో విఫలమైంది. .ఈచిత్రాన్ని ప్రముఖ మల్టీప్లెక్స్ చైన్ పివిఆర్ సినిమాస్ భారత దేశంలో రిలీజ్ చేయనుంది. దీంతోపాటు 6 ఇతర దేశాల్లో వేర్వేరు తేదీల్లో విడుదల చేయనుంది.. కాగా ఇండియాలో ఈచిత్రాన్ని మార్చి 10న ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు. విడుదలకు సంబంధించి మరిన్ని వివరాలను వెల్లడించనున్నారు. అబ్దుల్లా సిద్ధికీ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రంలో ఆలీ జునేజో, రస్తీ ఫరూక్, ఆలీనా ఖాన్, సర్వత్ గిలానీ , సల్మాన్ ఫిర్జాదా కీలకపాత్రల్లో నటించారు.



# హీరో అశోక్ గల్లా కొత్త చిత్రం ప్రారంభం

‘హీరో’ చిత్రంతో సినీఅరంగేట్రం చేసిన సూపర్‌స్టార్ మహేష్‌బాబు మేనల్లుడు, సూపర్‌స్టార్ కృష్ణ మనుమడు యంగ్ హీరో అశోక్ గల్లా తన రెండో ప్రాజెక్టు అశోక్ గల్లా2 తో రాబోతున్నారు. క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర్మ ఈచిత్రానికి కథ అందించారు. అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నారు..లలితాంబిక ప్రొడక్షన్స్ నెంబర్1గా ఎన్నారై (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. కె.సాగర్ సహనిర్మాతగా , నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. కమర్షియల్ ఎంటర్ టైనర్‌గా రాబో తోంది.. ఆదివారం ఈచిత్రం గ్రాండ్ గా లాంచ్ అయ్యింది.. తొలి సన్నివేశానికి వెంకటేష్ క్లాప్ ఇచ్చారు. నమ్రతా శిరోద్కర్ కెమెరా స్విచ్చాన్ చేశారు. బోయపాటి శ్రీను గౌరవ దర్శకత్వం వహించారు. మిర్యాల రవీందర్‌రెడ్డి, సాహు గార పాటి స్క్రిప్టును అందించారు. ఆదిశేషగిరిరావు, బివిఎస్ రవి, గల్లా జయదేవ్ తదితరులు పాల్గొన్నారు. బుర్రాసాయిమాధవ్ డైలాగులు అందిస్తున్నారు.








న్యూ ఫోటో షూట్: కృతిసనోన్

# యుఎస్‌లో భారీవసూళ్లతో రికార్డు



బాలీవుడ్ స్టార్ హీరోషారూఖ్ ఖాన్ హీరోగా సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వంలో తెరకెక్కిన స్పై యాక్షన్ థ్రిల్లర్ పఠాన్.. స్టార్ హీరోయిన్ దీపికా పదుకొనే హీరో యిన్‌గా నటించింది. ఈ చిత్రంలో జాన్‌అబ్రహం కీలకపాత్రలో నటించారు. తాజా సమాచార ప్రకా రం.. యుఎస్‌లో అత్యధిక వసూళ్లను రాబట్టిన హిందీ మూవీగా పఠాన్ నిలి చింది., ఈచిత్రం 11 రోజుల్లో 13 మిలియన్ డాలర్లకు పైగా వసూళ్లను రాబట్టి సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది.. ఇప్పటికే ఈ చిత్రం అమీర్‌ఖాన్ దంగల్ రికార్డును క్రాస్ చేయటం జరిగింది.. ఈచిత్రం యూకే, యుఎస్ఎ, ఆస్ట్రే లియా వంటి దేశాల్లో భారీ వసూళ్లను రాబడు తోంది. లాంగ్ రన్‌లో ఈచిత్రం మరిన్ని రికా ర్డులు నెలకొల్పే అవకాశం ఉందని తెలుస్తోంది. సల్మాన్ ఖాన్ అతిది పాత్రలోనటించారు. ఈచిత్రంలో డింపుల్ కపాడియా, అశుతోష్ రాణా తదితరులు కీలకపాత్రల్లో కన్పిస్తారు. విశాల్, శేఖర్ సంగీతం సమకూర్చిన సంగతి తెలిసిందే.

# ‘సిరిమల్లెపువ్వా’ ప్రీరిలీజ్ ఈవెంట్

ప్రజలను దోచుకోవటం కాదు. ప్రజలను కాపాడుకునే నాయుడిగా, గెలవాలని నిలవాలని తపించే ఓ నిస్వార్థ నాయకుడి రాజకీయ జీవన ప్రవాసంలోకి, ఆయన కొడుకు హృదయంలోకి అడుగుపెట్టిన ఓఅడవి మల్లి జీవితంలోకి మరోక దుష్టరాజకీయ నాయకుడి చెరను ఛేధించుకుని ఆయన కబంధ హస్తాల నుంచి బయటపడి ఓ స్వచ్ఛమైన సిరిమల్లెలా ఎలా విరిసి వికసించిందనే అంశాలతో, గిరిజన నేపథ్యంలో సాగిన చిత్రం సిరిమల్లె పువ్వా.. షకీరా మూవీస్ పతాకంపై శ్రీకర్ కృష్ణ, శ్రావణి నిక్కీ, అజయ్ ఘోష్, జయనాయుడు, అమ్మ రమేష్, షఫీ క్వాద్రి నటీనటులుగా గౌతమ్ మైలవరం దర్శకత్వంలోకౌసర్ జహాన్ నిర్మించారు.. అన్నికార్యక్రమాలు పూర్తిచేసుకుని ఫిబ్రవరి 10న విడుదలకు సిద్ధమైంది. ఈనేపథ్యంలోప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని ఫిలిం ఛాంబర్‌లో సినీపెద్దల సమక్షంలోగ్రాండ్‌గా జరిగింది..ప్రముఖ దర్శకుడు చంద్ర



మహేష్, డైరెక్టర్ సముద్ర, ప్రొడ్యూసర్ కౌన్సిల్ సెక్రటరీ తుమ్మల ప్రసన్నకుమార్ ఈచిత్రంలోని పాటలను, టీజర్‌ను విడుదల చేశారు. ఇంకా మాణిక్, నిర్మాత పద్మిని నాగులపల్లి, నైజాం డిస్ట్రిబ్యూటర్ రాజేంద్రతోపాటు తెలంగాణ, ఎపి నుంచి వచ్చిన పలువురు డిస్ట్రిబ్యూటర్లు, యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. చిత్ర నిర్మాత కౌశర్ జహాన్ మాట్లాడుతూ, దర్శకుడు గౌతమ్ ఈసినిమా ద్వారా సమాజానికి మంచి మెసేజ్ ఇవ్వాలనే ఆలోచనతో, ఆశయంతో వచ్చి నాకు స్టోరీ చెప్పారని, కథ నచ్చటంతో ఓకే చేశామన్నారు. మంచి కథతో ఈనెల 10న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని, అందరూ ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో హీో శ్రీకర్ కృష్ణ, హీరోయిన్ నిక్కీ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# ‘రౌడీ’ హీరోతో స్టార్ డైరెక్టర్...

విజయ్ దేవరకొండ తాజా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన లైగర్ మూవీ ద్వారా ప్రేక్షకులముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. అనన్య పాండే ఈచిత్రంలో హీరోయిన్‌గా నటించింది.. కాగా విజయ్ దేవరకొండ తాజాగా యువ దర్శకుడు శివ నిర్వాణ దర్శ కత్వంలో ఖుషి మూవీ చేస్తున్నారు. స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు ఈచిత్రంలో హీరోయిన్‌గా నటిస్తోంది .మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది.. అతి త్వరలో తదుపరి షెడ్యూల్ జరుపుకోనుంది.. తాజాగా మ్యూజిక్‌సిట్టింగ్స్‌లో పాల్గొన్నారు.. ఈ సందర్భంగా విజయ్ దేవరకొండ, దర్శకుడు శివ నిర్వాణ, మ్యూజిక్ డైరెక్టర్ అబ్దుల్ వాహబ్‌తో కలిసి ఓ పిక్ దిగారు.. సోషల్‌మీడియాలో ఇది వైరల్ అవుతోంది.. ఆకట్టుకునే కథ, కథనాలతో మంచి రొమాంటిక్ , లవ్, ఎమోషనల్ ఎంటర్ టైనర్‌గా ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.





# వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ‘మాచర్ల నియోజకవర్గం’

టాలీవుడ్ హీరో నితిన్ హీరోగా, డైరెక్టర్ రాజశేఖరరెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన పొలిటికల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మాచర్ల నియోజకవర్గం.. ఈచిత్రం థియేటర్లలో విడుదలై ప్రేక్షకలను, అభిమానులను ఆకట్టుకుంది.. శ్రేష్ట్ మూవీస్ పతాకంపై సుధాకర్‌రెడ్డి ,నిఖితరెడ్డి సంయుక్తంగా నిర్మించిన ఈచిత్రంలో కృతిశెట్టి,కేథరిన్‌థ్రెస్సా లేడీ లీడ్ రోల్స్‌లో నటించారు. తాజాగా ఈచిత్రం వరల్డ్ టెలివిజనన ప్రీమియర్‌గా బుల్లితెర ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమైంది.. త్వరలో ఈచిత్రం వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈచిత్రంలో సముద్రఖని, రాజేంద్రప్రసాద్, మురళిశర్మ, వెన్నెల కిషోర్, ఇంద్రజ, యాంకర్ శ్యామల నటించారు.. మహతి స్వరసాగర్ సంగీతం అందించారు.

శ్రీకాకుళం వార్త

# ఆలయ ప్రతిష్టా కార్యక్రమంలో ఆర్థిక విరాళమందించిన ఎంజీఆర్ తనయుడు

కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలో గల కొత్తూరు మండలం ఇరపాడు గ్రామంలో జరిగిన రాజరాఘవ రామచంద్రస్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ప్రముఖ సామాజికవేత్త, తెదేపా సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు (ఎంజీఆర్) తనయుడు డాక్టర్ సాయి గణేష్ ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం పాల్గొన్నారు. ఈ మేరకు డాక్టర్ సాయి గణేష్ ఆలయ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా కోరుతూ ఆలయ ప్రతిష్టా కార్యక్రమానికి విరాళంగా తన వంతు రూ.20వేల రూపాయలు ఆర్థిక సాయమందించారు. కార్యక్రమంలో ఎల్.ఎన్.పేట టీడీపీ మాజీ మండల అధ్యక్షులు వెలమల గోవిందరావు, అరుబోలు దశరథ, ఎంజీఆర్ యువసేన అధ్యక్షులు పోతురాజు శ్రీధర్, వాలిపల్లి వెంకటరమణ, ముగుడ భద్రయ్య, కుంచాల బాలకృష్ణ, పంగ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# భయభ్రాంతులకు గురి చేస్తున్న ఎలుగుబంట్లు

మందస, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలో లోహరిబంద పంచాయతీ కొత్తపేట గ్రామంలో ఆదివారం ఉదయం 8 గంటలకు రాణిగాం వెళ్లే రోడ్డు ప్రక్కన జీడితోటలో ఎలుగుబంటి తిష్ట వేసింది. కొత్తపేట గ్రామస్తులు వెంటనే కాశీబుగ్గ ఫారెస్ట్ రేంజ్ అధికారులకు ఫోన్‌లో ఫిర్యాదు చేయగా బీట్ అధికారి సంతోష్‌కుమార్ గ్రామాన్ని సందర్శించి యువకులు మరియు గ్రామ పెద్దలతో చుట్టుప్రక్కల జీడి తోటలను సందర్శించారు. ఎలుగుబంటికి ఎటువంటి కవ్వింపు చర్యలకు పాల్పడవద్దని గ్రామస్తులకు సూచించారు. వాహనదారులు మరియు రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# విగ్రహాల ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ లోతుగెడ్డ

కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం ఇరపాడు గ్రామంలోని రామాలయంలో ఆదివారం జరిగిన విగ్రహాల ప్రాణప్రతిష్టా కార్యక్రమానికి కొత్తూరు వైస్ ఎంపీపీ నియోజకవర్గనేత లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావు ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు హాజరయ్యారు. ఈ మేరకు ఆలయంలో పూజా కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కొత్తూరు వైస్ ఎంపీపీ లోతుగెడ్డ తులసీ వరప్రసాదరావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రమాద స్థలంలో కనిపించని ఉపాధి ఏపీఓ

ఆమదాలవలస, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యులపేట గ్రామపంచాయతీ మండాది గ్రామం వద్ద పాలకొండ సీఎస్పీ రోడ్డుపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మండాది గ్రామానికి నలుగురు ఉపాధిహామీ కూలీలు మృతి చెందిన విషయం తెల్సిందే మండాది గ్రామం సమీపంలో గల చెరువులో ఉపాధి పనులు చేసేందుకు కూలీలంతా కలిసి వెళ్లే సమయంలో ఇసుక లారీ కూలీలను వెనుక నుంచి ఢీకొనడంతో అక్కడికక్కడే నలుగురు ఉపాధి కూలీలు మృతి చెందారు. మరికొంత మంది గాయపడ్డారు. ఈ రోడ్డు ప్రమాదం జరగడంతో మండలంతో పాటు జిల్లా అంతా ఉలిక్కిపడింది. ఇంత దారుణమైన సంఘటన మండలానికి రెండుకిలోమీటర్ల మీపంలో జరిగినా అక్కడికి కనీసం ఉపాధిహామీ అధికారులు, సిబ్బంది చేరుకోకపోవడం గమనార్హం. నిబంధనల ప్రకారం ఉపాధిహామీ కూలీలకు ప్రమాదం జరిగినా సంఘటనా స్థలానికి సంబంధిత మండల ఎపిఓ చేరుకుని వివరాలు సేకరించాలి. మండాది ప్రమాద సంఘటన శనివారం మధ్యాహ్నం 3.20 గంటల సమయంలో జరిగితే సంఘటనా స్థలానికి మండల ఎపిఓ రాలేదు. ప్రమాదంలో మృతి చెందిన కూలీల వివరాలతో పాటు సంఘటన ఎలా జరిగిందో నివేదిక తయారు చేసి జిల్లా కార్యాలయానికి అందజేస్తే కూలీలకు అందాల్సిన ఇన్సురెన్స్ కవరేజ్‌తో పాటు ఇతర కవరేజ్‌లు అందజేయడానికి వీలు కలుగుతుంది. స్పాట్‌లోనే నలుగురు ఉపాధికూలీలు మృత్యువాత పడినా సంఘటనా స్థలానికి ఎపిఓ చేరుకోపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఘోరమైన ప్రమాదం జరిగినా సంబంధిత ఎపిఓ రాకపోవడం విధుల పట్ల ఎంత బాధ్యతగా పని చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చునని తెలియజేశారు. ఉపాధిహామీ ఎపిఓ గాని ఇతర టిఎ, ఈసీలు విధులను సక్రమంగా నిర్వహించకపోవడం వలనే సంఘటనా స్థలానికి చేరుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయ పనివేళల్లో అందుబాటులో లేకపోవడం వలనే కూలీలు మృతి చెందినా రాలేదని విమర్శిస్తున్నారు. నలుగురు ఉపాధికూలీలకు జిల్లా ఉన్నతాధికారులు తగిన న్యాయం చేసి ఇన్సురెన్స్ వర్తించేలా చూడాలని పలువురు తోటి కూలీలు కోరుకున్నారు. సంఘటనా స్థలానికి ఎందుకు చేరుకోలేకపోయారని సంబంధిత ఎపిఓ లక్ష్మీనారాయణను విలేకర్లు వివరణ కోరగా ఒకేసారి రెండు ప్రమాదాలలో నలుగురు ఉపాధికూలీలు చనిపోవడం వలన ఈ విషయాన్ని జిల్లా పీడీకి తెలియజేస్తే వారి వివరాలు అందజేయాలని కోరడంతో స్థలానికి పోలేకపోయానని గల ఉపాధిహామీ కార్యాలయంలో వారి వివరాలు సేకరించే పనిలో ఉన్నందున సంఘటనా స్థలానికి చేరుకోలేకపోయానని వివరణ ఇచ్చారు.

# ఆక్రమణలో ఆర్అండ్‌బి స్థలాలు



ఆమదాలవలస, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

ఆమదాలవలస పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉన్న పార్వతీశునిపేట జంక్షన్‌లో ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలు పెరుగుతున్నాయి. అలికాం-బత్తిలి ఎబి రోడ్డు నుంచి పాలకొండ ఎబి రోడ్డుకు అనుసంధానంగా ఉండే పార్వతీశునిపేట జంక్షన్ వద్ద అనునిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున రద్దీగా ఉంటుంది. బత్తిలి నుంచి వచ్చే వాహనాలు శ్రీకాకుళం వైపు వెళ్లేందుకు ఆమదాలవలస పట్టణాన్ని దరి చేరకుండా అతి తక్కువ సమయంలో చేరుకునే ఏకైక మార్గం ఇదే. ఇలాంటి రహదారిపై నిత్యం ప్రమాదాలు పొంచి చేసుకుంటున్నాయి. పార్వతీశునిపేట జంక్షన్ మలుపు వద్ద ఒక్కవైపు స్థలం వాహన రాకపోకలకు కేటాయించడంతో వాటిని కొందరు ఆక్రమణలు చేసి రహదారి మలుపును మూసి వేస్తున్నారు. రోడ్డుపై పాకలు వేస్తూ ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వలన వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పట్టణానికి దగ్గరగా ఉన్న ఈ జంక్షన్‌లో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున ఆర్అండ్‌బి రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఆర్అండ్‌బి శాఖ అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

# పంగ జగ్గుపేటలో బోరుబావి ప్రారంభించిన జెడ్పీటీసీ

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం గోవిందపురం పంచాయతీలోని పంగ జగ్గుపేటలో నూతనంగా ఏర్పాటు చేసిన బోరుబావిని జెడ్పీటీసీ పాల వసంతరెడ్డి ఆదివారం ప్రారంభించారు. జిల్లా పరిషత్ నిధుల నుంచి బోరుబావి ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించారు. ఈ మేరకు సర్పంచ్ రెయ్యి రామిరెడ్డి సమక్షంలో బోరు ప్రారంభించి గ్రామస్తులకు తాగునీటి సౌకర్యం కల్పించారు. అలాగే సవరబోద్ద గ్రామంలో ప్రజలు కాలువలు రోడ్డు దుస్థితి జెడ్పీటీసీకి చూపించారు. సత్వరమే నిధులు మంజూరు చేసి మరమ్మతులు చేయిస్తామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం యరకన్నపేటలో వైసీపీ కార్యకర్త కుటుంబంలో ఓని ఫంక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయం కన్వీనర్ కంబాల ఈశ్వర్‌రెడ్డి, బైరాగి, మాధవ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన తెదేపా నాయకులు

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడ పోలీస్‌స్టేషన్‌లో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై లావణ్యను నౌపడ తెదేపా నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ ఎంపీపీ ప్రతినిధి కర్రి విష్ణుమూర్తి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఎస్సైని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ కార్యక్రమంలో సుగ్గు నాగిరెడ్డి, అనపాన నగేష్, కర్రి నాగిరెడ్డి, సుగ్గు చిన్నారావు, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పాతపట్నం నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మండలం మెట్టూరు బిట్3 (ఇరపాడ గ్రామం) నందు నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ రాజా రాఘవ రామచంద్రస్వామి దేవాలయ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఆదివారం పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వామి వారి కరుణా కటాక్షములు ప్రజలందరిపైనా ఉండాలని మనస్ఫూర్తిగా శ్రీశ్రీశ్రీ రాజా రాఘవ రామచంద్రస్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే స్వామి వారి కరుణా కటాక్షములు ప్రజలందరిపైనా చల్లగా ఉండాలని భక్తిశ్రద్ధలతో పూజించారు. అలాగేస్వామి వారి కరుణాకటాక్షములు ప్రజలందరిపైనా చల్లగా ఉండాలని భక్తిశ్రద్ధలతో పూజించారు. కార్యక్రమంలో పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెంట మండల వైకాపా అధ్యక్షులు సారిపల్లి ప్రసాదరావు మెట్టూరు ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి, గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు సొంత్యాన తమ్మినాయుడు, కామక త్రినాధరావు, పారాపురం సర్పంచ్ కె.రత్నం, జిల్లా వ్యవసాయ సలహా మండలి కమిటీ సభ్యులు లోతుగెడ్డ తిరుపతిరావు, ఒంద్రుజోల చింతాడ సత్యంలతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగిపై సహ ఉద్యోగి దాడి

పాతపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

పాతపట్నం మండలం పెద్దసరియాపల్లి పంచాయతీ కార్యదర్శి కె.మనోజ్‌కుమార్‌పై తెంబూరు పంచాయతీ కార్యదర్శి బి.రవీంద్రబాబు దాడి చేసినట్లు ఎంపీడీఓ జయంత్‌ప్రసాద్ తెలిపారు. తెంబూరు సచివాలయం పరిధిలో పని చేస్తున్న మనోజ్‌కుమార్ ద్విచక్ర వాహనంపై పాతపట్నం వస్తుండగా సింగుపురం కూడలి వద్ద రవీంద్రబాబు ద్విచక్ర వాహనాన్ని అడ్డగించి దాడి చేసినట్లు చెపారు. తనపై దాడికి పాల్పడినట్లు శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మనోజ్‌కుమార్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. దాడి చేయడానికి గల కారణాలను తెలుసుకునేందుకు ఈఓపిఆర్‌డి నర్సింహప్రసాద్ పండాను విచారణ అధికారిగా నియమించినట్లు పేర్కొన్నారు. దాడిపై వివరాలను నమోదు చేసుకుని ఉన్నతాధికారులకు నివేదించనున్నట్లు ఎంపిడిఓ జయంతిప్రసాద్ తెలియజేశారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఘనస్వాగతం

పాతపట్నం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



పాతపట్నం పంచాయతీ అంతరాబా గ్రామం మరియు నరసింహస్వామి నగర్‌లో ఆదివారం జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి ఘన స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రెడ్డి శాంతికి మహిళలు పువ్వులను చల్లుతూ ఇంటింటా హారతులను ఇస్తూ ఘనస్వాగతం పలికారు. జగనన్న నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంట ఎమ్మెల్యే రెడ్డి శాంతి వెళ్లి జగనన్న పథకాలు అందరికీ అందుతున్నాయా లేదా అంటూ అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నరసింహనగర్‌లో వైసీపీ నాయకులు ఇచ్చిన అల్పాహారం ఎమ్మెల్యే రెడ్డి శాంతి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు సవిరిగాన ప్రదీప్, ఎఎంసి చైర్మన్ కొండాల అర్జునరావు, వైస్‌చైర్మన్ ఎం.తాతయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఏనుగుతల సూర్యం, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోకవలస రాము, కోదూరు సర్పంచ్ పనుకు మోహన్, కొరసవాడ సర్పంచ్ దొక్కర ఉమ, చీకటి పద్మరాజు, బెజ్జిపల్లి శ్రీధర్, కోరాడ షన్ముఖరావు, ఎంపిడిఓ జయంతి ప్రసాద్, ఈఓఆర్‌డి నరసింహ ప్రసాద్‌పండా, వెలుగు ఎపిఎం మణిరత్నం, ఎన్ఆర్ఈజీఎస్ ఎపిఓ సురేష్‌బాబు, వ్యవసాయ శాఖ అధికారి కె.రవికుమార్, ఎంఇఓ మణికుమార్, వాలంటీర్లు మరియు టంకాల సుధాకర్, బొంగు శ్రీరాములు, కనకాల రామయ్య, కనకల బైరాగి, అందవరపు రాజు, పద్ద నేతాజీ, సవిరిగాన కృష్ణారావు, పొలుబోతు బుద్దు, పెద్దింటి సుందరరావు, పెద్దింటి నాగేష్, పైల బోగిరాజు, వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రదీప్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీవన మహాలక్ష్మిదేవి విగ్రహ అలంకరణ కోసం కేజీన్నర వెండి విరాళం

కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని వంశధార నిర్వాసిత గ్రామమైన గూనభద్ర ఆర్అండ్ఆర్ ఆపోజిట్‌కాలనీలో శ్రీవన మహాలక్ష్మిదేవి ఆలయ నిర్మాణం గురించి పాఠకులకు తెల్సిందే. ఈ మేరకు ఆలయంలోని వన మహాలక్ష్మిదేవి విగ్రహ అలంకరణ కోసం ఆదివారం గూనభద్ర ఆర్ఆర్ కాలనీ (పాడలి గ్రామం)కు చెందిన పల్లి సరస్వతమ్మ కుమారుడు పల్లి రామరాజు మాస్టారు, రమాదేవి, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు గణేష్, కుమార్తెలు సుష్మా స్వరాజ్, ఝాన్సీ, అల్లుడు ధనుంజయ మాస్టార్లు సంయుక్తంగా రూ.1లక్ష రూపాయల విలువ గల కేజీన్నర వెండి వన మహాలక్ష్మి విగ్రహానికి విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులతో పాటు స్థానిక సర్పంచ్ పెదకోట సాధుబాబు స్థానిక విలేకర్లకు వెల్లడించారు. అలాగే గతంలో రూ.5వేల రూపాయలు విరాళంగా ఇచ్చినట్లు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో శ్రీవన మహాలక్ష్మిదేవి ఆలయానికి విరాళంగా ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ సభ్యులు సర్పంచ్ పెదకోట సాధుబాబు పేరుపేరున ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెదకోట సాధుబాబు, ఆలయ కమిటీ సభ్యులు విరాళదాతలు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆదివాసీ సంఘాల నాయకులంటే పార్టీల నాయకుల దగ్గర చెంచాగిరి చేసేటోలు కాదు

మెళియాపుట్టి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఇటీవల తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలంలోని ముత్యాలంపాడు గ్రామంలో ఫ్లెక్సీలను చింపారనే నెపంతో అమాయక ఆదివాసీ విద్యార్థులు మీద అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గిరిజనేతరులను ఉసిగొలిపి దాడి చేయించడం, అక్రమ కేసులు పేరుతో పోలీసుస్టేషన్‌లో పెట్టించి 18 గంటలు నిర్బంధించేలా చేయడం హేయమైన చర్య అని అలాగే ఆదివాసుల మీద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టాలని చూడటం చట్ట విరుద్ధమని, ఆదివాసీల పక్షాన నిలబడి అండగా మాట్లాడిన ఆదివాసీ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ లీగల్ అడ్వైజర్ ఊకె రవిని నువ్వా నాతో మాట్లాడేది. నీ అంతూ చూస్తా, నేను తలచుకుంటే నువ్వు ఎక్కడుంటావో అని బెదిరించడం చట్ట వ్యతిరేకమైన చర్యగా భావిస్తున్నామని ఎప్పటికైనా వారికి గానీ సంఘ నాయకులకు జరగని సంఘటనలకు భవిష్యత్‌లో జరిగే భౌతిక దాడులకు తాటి వెంకటేశ్వర్లు మరియు సిపిఐ, సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా, పొంగులేటి వర్గం ఇంకా ఇతరపార్టీల వారే బాధ్యత వహించాలని ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సవర చొక్కారావు ఆదివాసీ నాయకునికి దాడి ఏదైనా జరిగితే ఏ ఒక్క నాయకున్ని వదిలి పెట్టే ప్రసక్తే లేదని, ఆదివాసులు మొత్తం ఏకమై దాడి చేసిన వారి తాట తీస్తామని తెలంగాణ రాష్ట్ర మా ఆదివాసీ సోదర్ల జోలికి వస్తే ఆంధ్ర ప్రాంతంలో ఉన్న వారంతా చూస్తూ ఊరుకోమని, రెండు తెలుగు రాష్ట్రాలు మొత్తం అగ్ని గుండంగా మారుతుందని దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. పార్టీ అంతర్గత వ్యవహారాలు ఏమైనా ఉంటే వారి వ్యక్తిగతం. అంతేగాని వాటిని సాకుగా చూపించి అమాయక ఆదివాసీల మీద రుద్దడం సబబు కాదు. అధికార దాహంతో సాటి ఆదివాసీలపై దాడులు చేయించడం సిగ్గుచేటు, ఇలాంటి సంఘటనలు చాలా బాధాకరమని అభిప్రాయం వ్యక్తం చేశారు. అదే విధంగా ఏజెన్సీ ఏరియాలో చట్టాలకు లోబడి పని చేయాలని లేని యెడల రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. అలాగే గిరిజనేతరుల ఐక్యతకు ఆదివాసులు బలి కావద్దని గిరిజనేతరులు ఏ పార్టీలో ఉన్నా అందరూ ఒక్కటే అని గిరిజనులు గ్రహించాలి. ఆదివాసీ సంఘ నాయకులు అంటే పార్టీ నాయకులకు చెంచా గిరి చేసేటోల్లు కాదని, గిరిజనేతర పార్టీలు బిస్కెట్‌లు వేస్తే తినేవారు చాలా మంది ఉన్నారని, ఆదివాసీ సంఘాలు అలాంటి పనులను చేయవని, కొద్దో గొప్పో ఆదివాసుల ఉనికి, అస్తిత్వాన్ని కాపాడటంలో బయటకు వచ్చి పోరాటం చేస్తున్నాయని అది ఏ సంఘం అయినా మెచ్చుకోవచ్చని ఇప్పటి వరకు పార్టీల వలన జాతికి ఏమి మేలు జరిగిందో విశ్లేషణ చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక పాతపట్నం మండల అధ్యక్షులు మరియు ఆదివాసీ జెఎసి శ్రీకాకుళం జిల్లా కోశాధికారి జన్ని సంజీవరావు, ఆదివాసీ (గిరిజన) చైతన్య వేదిక పాతపట్నం మండల కార్యదర్శి జన్ని గోపాలరావు, చాపరాయి గూడ గ్రామస్తుల మరియు వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి కళ్యాణం



జలుమూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలోని చిన్నదూగాం గ్రామంలో శుక్రవారం శ్రీలక్ష్మినరసింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సంవత్సరం దేవాదాయశ్శాఖ తరపున స్వామి వారి కళ్యాణం ఇఓ వివివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిపారు. ఈ వార్షిక మహోత్సవం ఫిబ్రవరి 1 నుంచి 5వ తేదీ వరకు జరుపుతున్నట్లు ఇఓ తెలిపారు. వార్షిక జాతర సందర్భంగా గ్రామంలో సర్పంచ్ పీస పద్మావతి, గ్రామస్తులు సహాయ సహకారాలతో సాంస్కృతిక, సాంఘిక నాటకములు, విద్యుత్ అలంకరణ చేసి స్వామి వారికి 61వ కళ్యాణమహోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

# ఇప్పిలి చిట్టిబాబు స్మారక ప్రతిభా టెస్ట్

జలుమూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలోని చల్లవానిపేట జంక్షన్‌లో ఉన్న వంశధార డిగ్రీ కళాశాల డైరెక్టర్ మధుబాబు అధ్యక్షతన ఇప్పిలి చిట్టిబాబు స్మారక ప్రతిభా పురస్కారం సందర్భంగా జిల్లాలో వంశధార టాలెంట్ టెస్ట్ (2023) నిర్వహించారు. డైరెక్టర్ మధుబాబు మాట్లాడుతూ ఈ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్రోత్సాహకాన్ని ప్రతి ఏటా అందిస్తున్నా మన్నారు. ఈ సందర్భంగా ఇప్పిలి చిట్టిబాబు స్మారక ప్రతిభా పురస్కారం జిల్లా స్థాయిలో నిర్వహించి అందులో ప్రతిభ కనబర్చి వారికి నగదు షీల్డు, ప్రశంసాపత్రంలను అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ప్రేక్షకులు చూసి మంత్రముగ్దులు అయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్.శ్రీనుబాబు, కూచిపూడి డ్యాన్స్ డైరెక్టర్ స్వాతి సుమంత్, ప్రిన్సిపాల్ శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# మీనామృతం తయారీ విధానంపై రైతులకు అవగాహన

కొత్తూరు, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



కొత్తూరు మండలం మహసింగిగూడలో ప్రకృతి వ్యవసాయ రైతులకు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్య నారాయణ ఆధ్వర్యంలో ఆదివారం చేప ద్రావణం(మీనామృతం) తయారీ విధానంపై అవగాహన కల్పించారు. ఈ మేరకు ఎంటి సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో జీడి మామిడిలో టీ దోమ ఆశించి అధికంగా నష్టం కలుగజేస్తుందన్నారు. ప్రధానంగా పూత పిందె దశలో ఎక్కువగా ఆశించడం వలన చిగుళ్లు పూత పిండి ఎండిపోయి దిగుబడిని తగ్గిస్తుందన్నారు. కావున రైతులందరూ నీమాస్త్రం పిచికారి చేసిన తర్వాత ఈ చేప ద్రావణాన్ని పిచికారి చేసినట్లయితే పూత పిందె రాలకుండా కాపాడుతుందన్నారు. దీంతో పాటు నాణ్యత కలిగిన పిక్కలు (గింజలు) వస్తాయన్నారు. వీటన్నింటిపై కూలంకుషంగా అవగాహన కల్పించడంతో పాటు చేప ద్రావణం తయారీ విధానాన్ని డెమో రూపేణా తయారు చేసి రైతులకు చూపించినట్లు మాస్టర్ శిక్షకులు ఎస్.సూర్యనారాయణ విలేకర్లకు తెలిపారు. కార్యక్రమంలో ఎంటి సూర్యనారాయణ, ఐసిఆర్‌పిలు ప్రకృతి వ్యవసాయ రైతులు పాల్గొన్నారు.



# ఇల్లు, పార్టీ కార్యాలయంకు భూమిపూజ

ప్రభాతవార్త-పలాస

పలాస మండలం శాసనాం గ్రామం పరిధిలో జాతీయ రహదారికి ఆనుకుని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పలాస నియోజకవర్గం ఇన్‌చార్జ్ గౌతు శిరీష నూతన సొంత గృహం, పార్టీ కార్యాలయంకు భూమిపూజ చేశారు.

# ఎస్సైను మర్యాదపూర్వకంగా కలిసిన వైసీపీ నాయకులు

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



ఇటీవల నూతనంగా విధుల్లోకి చేరిన ఎస్సై ఎస్‌కె మహమ్మద్ ఆలీని పలువురువైసీపీ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఎస్సైని కలిసిన వారిలో మండల కోఆప్షన్‌సభ్యులు ఎస్.కె.రంజాన్ రాజుభాయ్, మండల ఉపాధ్యక్షులు దుక్క రోజా రామకృష్ణారెడ్డి, కురుడు ఎంపిటిసి చుక్క లోకనాధం, అలాగే నాయకులు దండాసి సింహాచలం, ఆదిబాబులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మండలంలోని కురుడు పంచాయతీ చౌదరి కొత్తూరు గ్రామానికి చెందిన నక్క ఆదిలక్ష్మి, మేరుబోయిన లక్ష్మణరావు, అలాగే సుబ్బారావుతోటకు చెందిన మాజీ ఎంపీటీసీ నేతింటి అప్పలస్వామి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో పలువురు టీడీపీ నాయకులు శనివారం సాయంకాలం కుటుంబ సభ్యులనుపరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ పరామర్శలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు సిమ్మ నారాయణరావు, గుండ లక్ష్మణరావు, పైల తవిటయ్యలతో పాటు నాయకులు నాళ్ల ఆదినారాయణ (చిన్ని), జి.నర్సింగరావు, బోర అప్పారావు, తదితరులు ఉన్నారు.

# అల్లేన ఎంపీటీసీ మృతి

బూర్జ, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలంలోని అల్లేన ఎంపీటీసీ వావిలపల్లి రామ వరప్రసాదమ్మ ఆకస్మికంగా ఆదివారం మృతి చెందారు. ఆమె మూడుసార్లు ఎంపీటీసీగా వ్యవహరించారు. తన భర్త స్వర్గీయ గౌరీ విశ్వేశ్వరరావు బూర్జ ఎంపీపీగా గతంలో పని చేశారు. కుమారుడు వావిలపల్లి రాంజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుగా ఉన్నారు.

# అమ్మవారిని దర్శించికున్న ఒరిస్సా బ్లాక్ చైర్‌పర్సన్

కవిటి, పిబ్రవరి 5ప్రభాతవార్త:



ఒరి సా స్రాష్టం బరంపురం జిల్లా పాత్రపురం బ్లాక్ చైర్‌పర్సన్ శ్రీమతి సందిత్య మెహన్‌రెడ్డి ఆదివారంనాడు కవిటిలో కొలువైన శ్రీచింతామణి అమ్మవారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భముగా కవిటి మేజర్‌పంచాయితీ సర్పంచ్ పూడి లక్ష్మణరావు, అలానే మండలకోప్సన్ పాండవ చంద్రశేఖర్ అలానే శ్రీచింతామణిఅమ్మవారి అభివృద్ధి కమిటీవారు శ్రీమతి సందిత్య మెహన్‌రెడ్డికి సాలువాలతో సన్మానించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ శ్రీచింతామణివారి దేవస్థానం అభివృద్ధికి తన సహకారంకూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమములో ఎంపిటిసిలు పూడి నీలాచలం, దుద్ది ధర్మారావు, ఉపసర్పంచ్ కుమారి ధుర్యోధన, గ్రామపెద్దలు పాండవ రామారావు, పొల్లాయి లక్ష్మణమూర్తి, పొల్లాయి ఉమామహేశ్వరరావు, పిన్నింటి జైరామ్, జన్ని లోకనాధం, వైసిపినేత జల్లు యుగంధర్, పొల్లాయి సింహాచలం, బావన రవి, మెగులిపురి సీతారాం, పొల్లాయి అప్పారావు, కొత్తపల్లి జ్ఞానానందం, పొల్లాయి ఉమాపతి, పాండవ వేణులతోపాటు పలువురు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# పింఛను కోసం జిల్లాకేంద్రానికి వెళ్లి...

ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 15వ వార్డు కార్జివీధికి చెందిన మొగిలిపురి లక్ష్మి అనే వృద్ధురాలు అనారోగ్యంతో బాధ పడుతూ శ్రీకాకుళం ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఆమెకు ఈ నెల వైఎసార్ పింఛను కానుక 2750 రూపాయలు మంజూరు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో వార్డు వలంటీర్ పుంకిలి ఉషారాణి జిల్లా కేంద్రానికి వెళ్లి పింఛను అందజేశారు. ఈమె చూపిన చొరవ పట్ల కౌన్సిలర్ పిలక ఈశ్వరి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిలక విజయభాస్కర్‌రెడ్డిలు అభినందించారు.

# ఘనంగా ఆలయ ప్రథమ వార్షికోత్సవం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

బెల్లుపడ శివానందగిరిపై ప్రతిష్టించిన విజయ గణపతి వల్లిదేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి మరియు త్రినాధ స్వామి దేవాలయాల ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. నాగపౌర్ణమి సందర్భంగా మూలవిరాట్‌లకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం చక్రతీర్థ స్నానాలు చేపట్టారు. వెయ్యి పసుపుకొమ్ములతో సామూహిక కుంకుమార్చన నిర్వహించి చక్రార్చన పూర్ణాహుతి నిర్వహించారు. సాయంత్రం తిరువీధి కార్యక్రమం జరిగింది. ప్రతి ఆదివారం త్రినాధస్వామి మేళా మంగళవారం సు బ్రహ్మణ్యస్వామి పూజలు, బుధవారం విజయగణపతి అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు త్రినాధస్వామి ఆలయ యువజన సంఘం తెలిపింది.


# ఏడు పదుల వయస్సులో 7వ ఫారం విద్యార్థులు



ప్రభాతవార్త-ఇచ్ఛాపురం

వారంతా అప్పటి సురంగిరాజా హయ్యర్ సెకండరీ స్కూల్, ఇప్పటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు. 1966వ సంవత్సరం 7వ ఫారం చదువుకున్న విద్యార్థులు. అప్పట్లో ఇంటర్మీడియెట్ బోర్డు లేనప్పుడు సెవెన్త్ ఫారం ఉండేది. వీరే ఆఖరి బ్యాచ్. వీరంతా ప్రస్తుతం 70 సంవత్సరాలు వయస్సు దాటిన వారే. వీరందరు వేర్వేరు ప్రాంతాల్లో స్థిరపడి వృద్ధాప్యంలో ఉన్నప్పటికి బాల్య స్మృతులను గుర్తు చేసుకోవాలనే ఉద్దేశ్యంతో అందరికి అనువుగా ఉండే విశాఖపట్నం సింహాచలం సమీపంలో అలుమిని మీట్ అనే పేరుతో ఒక్కొక్కటిగా చేరారు. ఒకే చోట కలయికగా ఏర్పడి పాతజ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. వీరిలో రిటైర్డ్ ఎంఇఓ నారాయణరావు, వజ్రపు రంగారావు, కాదా శ్రీనివాస్, భాస్కరరావు, రాజేంద్ర పండా, తాయారమ్మ, సుబ్బలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# జనసేన ఆర్థిక వితరణ



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త

మండలం ముచ్చింద్ర పంచాయతీ బెనుగానిపేటకు చెందిన గుడియా అర్జునసాహు గత 5 సంవత్సరాల క్రితం విద్యుదాఘాతానికి గురై రెండు కాళ్లు పోగొట్టుకున్నారు. సొంత ఇల్లు లేక రేకింటిలో అద్దెకు ఉంటున్నారు. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరి ఆర్థిక పరిస్థితి బాగోలేకపోవడంతో జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తిప్పన దుర్యోధనరెడ్డి, కమలాయిపుట్టుగ జనసేన యువతకు తెలియజేయడంతో 8వేల రూపాయల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌రెడ్డి, కేదారిపురం యువత రాజా, మోహన్, రాము, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.




# ముంబయి ఇండియన్స్ మెంటార్‌గా దిగ్గజ మాజీ పేసర్ ఝులన్‌గోస్వామి

**ముంబయి:** టీమిండియా దిగ్గజబౌలర్ భారత మహిళల క్రికెట్‌జట్టు మాజీ పేసర్ ఝులన్‌గోస్వామి మహిళల ఐపిఎల్‌లో కాలుమోపుతోంది. క్రికెట్‌లోని అన్ని ఫార్మాట్లనుంచి తప్పుకున్న ఝులన్ వుమన్‌ప్రీమియర్‌లీగ్‌లోముంబయి ఫ్రాంచైజీ మెంటార్‌గా బౌలింగ్‌కోచ్‌గా నియమితురాలయింది. ఫ్రాంచైజీ యాజమాన్యం ఆదివారం అధికారికంగా వెల్లడించింది. ఝులన్‌తోపాటు మరో ముగ్గురిని కూడా కోచింగ్ ఇతరత్రా సిబ్బందిలో చేర్చుకుంది. చార్లెట్ ఎడ్వర్డ్స్‌ను హెడ్‌కోచ్‌గా నియమించింది. భారతజట్టు మాజీ ఆల్‌రౌండర్ దేవిక పల్షికార్‌ను బ్యాటింగ్‌కోచ్‌గాను, మహిళల క్రికెట్‌జట్టు మాజీ మేనేజర్‌తృప్తి భట్టాచార్యను టీమ్‌మేనేజర్‌గా నియమించుకుంది. ఫ్రాంచైజీ యజమాని నీతా అంబాని మాట్లాడుతూ ముంబయి ఇండియన్స్ వమిళల టీమ్ ఛార్లెట్‌నేతృత్వంలోను, ఝులన్ మెంటార్‌గాను దేవిక బ్యాటింగ్ గైడ్‌లైన్స్ ఫాలో అవుతూ తమ పురుషుల టీమ్ లెగసీని కొనసాగిస్తుందని తెలిపారు. 43ఏళ్ల ఛార్లెట్ ఎడ్వర్డ్స్ ఇంగ్లండ్ మహిళల క్రికెట్ జట్టు కెప్టెన్‌గా రెండుదశాబ్దాలు కొనసాగింది. రిటైర్మెంట్ తర్వాత ఆమె ఇంగ్లండ్, ఆస్ట్రేలియా దేశాల్లో పలుజట్లకు కోచ్‌గా వ్యవహరించారు. 2022లో ఐసిసి హాల్‌ఆఫ్‌ఫేమర్‌గా ఎంపికైన ఎడ్వర్డ్ వమిళల బిగ్‌బాష్‌లీగ్, ది హండ్రెడ్ లీగ్‌ల్లో జట్లకు కోచ్‌గా కూడా పనిచేసారు. ఝులన్‌గోస్వామిపరంగా అంతర్జాతీయ మహిళల క్రికెట్‌లో అత్యధిక వికెట్ల ఘనత ఆమెపేరిట ఉంది. మూడు పార్మాట్లలోకలిపి ఆమె ఖాతాలో 350కిపైగా వికెట్లున్నాయి. గత ఏడాది ఇంగ్లండ్‌సిరీస్ తర్వాత ఝులన్ ఆటకు వీడ్కోలుచెప్పింది.

# టెస్టుప్రారంభానికి ముందే ఆసీస్‌కు వరుస షాకులు!



**నాగ్‌పూర్:** భారత్‌తో టెస్టుప్రారంబానికి ముందు ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ తగిలింది. పేసర్‌జోష్ హేజిల్‌వుడ్ మొదటిరెండు టెస్టులకు దూరం అయ్యే అవకాశం ఉంది. గతనెలలో సిడ్నీ టెస్టులో బౌలింగ్‌చేస్తుండగా ఆతడి ఎడమకాలికి గాయమైంది. ఆ గాయంనుంచి ఆతడు ఇంకా కోలుకోలేదు. బెంగళూరు శివార్లలోని ఆలూరులో ఆసీస్ ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్‌లో ఉండగా హేజిల్‌వుడ్‌తన టీమ్‌మేట్స్‌కు సహకరించాడేకానీ ప్రాక్టీస్ సెషన్‌లో చురుకుగా లేదు. దీనితో నాగ్‌పూర్‌లో జరిగే తొలిటెస్టుకు హేజిల్‌వుడ్ దూరం అవుతాడని అంచనా. అదేజరిగితే స్కాట్‌బోలాండ్‌కు తొలి ఓవర్సీస్ టెస్టు ఆడే ఛాన్స్‌వస్తుంది. ఢిల్లీ వేదికగాజరిగే రెండో టెస్టులోనూ హేజిల్‌వుడ్ ఆడటం అనుమానంగానే ఉంది. బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ తొలిటెస్టుకు ఇప్పటికే మిచెల్‌స్టార్క్ దూరం అయ్యాడు. ప్రధానపేసర్లు ఇద్దరు లేకుండానే ఆసీస్ తొలిటెస్టులో బరిలోకి దిగుతోంది. ఆల్‌రౌండర్ కేమరాన్‌కూడా తొలిటెస్టు ఆడే అవకాశాలు కనిపించడంలేదు. గాయాలకారణంగా హేజిల్‌వుడ్ గడచిన రెండేళ్లలో నాలుగు టెస్టులు మాత్రమే ఆడాడు. ఏసిరీస్‌లోనూ ఒక్కమ్యాచ్‌కు మించి ఆడలేదు. పెర్త్‌వేదికగా వెస్టిండీస్ మ్యాచ్‌లోకూడా హేజిల్‌వుడ్ ఆ తర్వాత సైడ్ నొప్పికారణంగా మూడు మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. సిడ్నీవేదికగా దక్షిణాఫ్రికాతోజరిగిన టెస్టులో ఆడినా వర్షం కారణంగా ఆటంకం కలిగింది. ఆయినా ఆటెస్టులో హేజిల్‌వుడ్ గాయపడ్డాడు.

# వినోద్‌కాంబ్లీపై భార్య ఫిర్యాదు

## పోలీసులు కేసు నమోదు




**ముంబయి:** సచిన్ బాల్యమిత్రుడు, టీమిండియా మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లీపై కేసు నమోదుఅయింది. ఆయన భార్య ఆండ్రియా హెవిట్ ఫార్యదుమేరకు బాంద్రాపోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ రిజిస్టరుచేసారు. కాంబ్లీ మద్యం సేవించి తనను బూతులు తిట్టాడని, కొట్టాడని ఆండ్రియా తన ఫిర్యాదులో పేర్కొంది. ఆమె ఫిర్యాదుమేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు కాంబ్లీని మాత్రం అరెస్టుచేయలేదు. మాజీ క్రికెటర్‌కు నోటీసులు పంపించినపోలీసులు ఆయన స్టేట్ మెంట్‌ను రికార్డుచేయనున్నారు. బాంద్రాలోని ఇంట్లో కాంబ్లీ ఆండ్రియా దంపతులమధ్య గొడవకాగా వంటగిన్నె హ్యాండిల్‌ను కాంబ్లీ తనమీదకు విసిరాడని, తన తలకు బలమైన గాయం అయిందని ఆండ్రియా ఆరోపించింది. ఆదివారం ఉదయం వినోద్ కాంబ్లీ ఇంటికి వెళ్లిన పోలీసులు సిఆర్‌పిసి 41 ఎ సెక్షన్ కింద నోటీసులు ఇచ్చారు. స్టేట్‌మెంట్ రికార్డు చేసేందుకు పోలీసుల ముందుకురావాలని నోటీసులో వెల్లడించారు. వినోద్‌కాంబ్లీచేసిన దాడిలో ఆండ్రియా గాయపడిందని పోలీసులు ప్రకటించారు. చెడు అలవాట్లకు బానిసగా మారిన కాంబ్లీ చివరకు బిసిసిఐ ఇచ్చే పెన్షన్ మీదే కుటుంబాన్ని నడపాల్సివచ్చింది. కోచ్‌గా పనిచేయడానికి సిద్ధపడిన కాంబ్లీకి అవకాశాలు కనించలేదు. పరిస్థితులు మారడంతో భార్యతో గొడవపడిన కారణంగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లాల్సివస్తోంది.




# స్లిప్స్ ఫీల్డింగ్‌పైనే టీమ్‌ఫోకస్

## -కోచ్ రాహుల్ ద్రావిడ్

**ముంబయి:** ఆస్ట్రేలియాతో టెస్టుసిరీస్‌కోసం భారత్‌జట్టు పటిష్ఠం అవుతోంది. విసిఎ మైదానానికి చేరుకున్న టీమ్ ప్రాక్టీస్ ప్రారంభించింది. టీమిండియా హెడ్‌కోచ్‌రాహుల్ ద్రావిడ్ తమ ప్రాక్టీస్ విధానాలు వివరించాడు. తాము ముఖ్యంగా ఫీల్డింగ్‌పై ఫోకస్‌పెట్టామన్నాడు. స్లిప్స్‌లో పీల్డింగ్ క్యాచ్‌లు ప్రాక్టీస్‌చేస్తున్నట్లు తెలిపాడు. కొంతకాలంగా భారత్‌ను ఫీల్డింగ్ ఆందోళన కలిగిస్తోంది. టెస్టుల్లో అయితే స్లిప్స్‌లో ఫీల్డింగ్ అంతగా లేదు. దీనిపై పలువురుమాజీలు కూడా విస్తుపోయే వ్యాఖ్యలుచేసారు. స్లిప్స్‌లో అత్యధిక క్యాచ్‌లు అందుకున్న ద్రావిడ్‌కిందప్రాక్టీస్‌చేస్తూ భారత ఆటగాళ్లు ఇలా స్లిప్స్‌లో ఫెయిలవడం ఏమాత్రం బాగోలేదన్నారు. ఈనేపథ్యంలోనే ఇపుడు భారత్‌జట్టు ఫీల్డింగ్‌పై ఫోకస్‌పెట్టింది. తొలిటెస్టుమ్యాచ్‌కు ముందు భారత జట్టులో స్లిప్స్ ఫీల్డింగ్ విభాగాన్ని బలోపేతంచేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ద్రావిడ్ తెలిపాడు. అందరూ మంచి షేప్‌లో ఉన్నారని, టెస్టుటీమ్ అంతా ఒకచోటకు చేరుకోడం చాలా బాగుందని, ఎక్కవగా పరిమిత ఓవర్ల క్రికెట్‌మాత్రమే ఆడామని ద్రవిడ్ చెప్పాడు. కొంతమంది తమ ఆటతీరును మార్చుకోవాల్సి ఉందని దీనికోసం నెట్స్‌లోప్రాక్టీస్ మరింతచేయాలని ఇక్కడి పిచ్‌లు కూడా చాలా బాగున్నట్లు ద్రవిడ్ వివరించాడు. విదర్భ క్రికెట్ అసోసియేషన్‌స్టేడియంలోప్రాక్టీస్‌చేస్తోంది. విసిఎ జంథా స్టేడియంలో గురువారమే భారత్‌ఆస్ట్రేలియా మధ్య తొలిటెస్టు మొదలవుతుంది. ఆటలో ఫీల్డింగ్ కూడా చాలా ముఖ్యంకావడంతోముందు ఆవిభాగంపై దృష్టిసారించారు.

# ఒకే ఓవర్‌లో ఆరు సిక్సర్లు

## పాక్ మంత్రికి చుక్కలు చూపించిన ఇఫ్తికార్

**కరాచి:** పాకిస్థాన్ క్రీడా మంత్రి వాహబ్‌రియాజ్‌కు అదేదేశానికి చెందిన అంతర్జాతీయ ప్లేయర్ ఇఫ్తికార్ అహ్మద్‌చుక్కలుచూపించాడు. పాకిస్థాన్ సూపర్‌లీగ్ 2023 సీజన్ ప్రారంబానికిముందుజరిగిన ఓ ఎగ్జిబిషన్‌మ్యాచ్‌లో వాహబ్‌రియాజ్‌బౌలింగ్‌లో ఇఫ్తికార్




వరుసగా ఆరుబంతుల్లో ఆరు సిక్సర్లు బాదేశాడు. క్వెట్టా గ్లాడియేటర్స్ తరపునన ఆడిన ఇఫిఇ్తకార్ 50 బంతుల్లో 94 నాటౌట్‌గా నిలిచాడు. పెషావర్ జల్మీ తరపున ఆడిన వహబ్ రియాజ్‌పై నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడ్డాడు. దీనితో ఇఫ్తికార్‌ప్రాతినిధ్యం వహించిన క్వెట్టా గ్లాడియేటర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 184 పరుగులుచేసింది. అర్థసెంచరీపూర్తి చేసేందుకు 42 బంతులు తీసుకున్న ఇఫ్తికార్ ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో 36 పరుగులు తీసి 94 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఇఫ్తికార్ సిక్సర్ల సునామికి సంబంధించిన విడియో ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈ విడియోపై పాక్‌క్రికెట్ ఫ్యాన్స్‌తోపాటు ఆ జట్టు క్రికెటర్ సాదాబ్‌ఖాన్ కూడా ఆసక్తికర వ్యాఖ్యలుచేసాడు. మా చిన్న అన్న ఇఫ్తికార్ క్రీడామంత్రి అని కూడా చూడకుండా ఉతికి ఆరేసాడు. మినిష్టరు కూడా తిరిగి పుంజుకుంటాడు అంటూ ట్వీట్‌చేసాడు. వాహబ్‌రియాజ్ ఇటీవలే పాకిస్థాన్‌లోని పంజాబ్‌ప్రావిన్స్‌కు క్రీడామంత్రిగా నియమితులయ్యారు. ఆయన బంగ్లాప్రీమియర్‌లీగ్‌లో ఆడుతుండగానే పాక్‌ప్రభుత్వంప్రకటించింది.




# దుబాయ్‌కేపిటల్స్ కెప్టెన్‌గా యూసుఫ్ పఠాన్

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ టి20 లీగ్‌లో దుబాయి క్యాపిటల్స్ తన కీలకనిర్ణయం ప్రకటించింది. తమ జట్టు కెప్టెన్సీ బాద్యతలనుంచి వెస్టిండీస్ స్టార్ ఆటగాడు రోవ్‌మాన్ పావెల్‌ను తప్పించింది. ఆతడిస్థానంలో టీమిండియా మాజీ ఆటగాడు యూసుఫ్ పఠాన్‌ను తమ జట్టు కొత్తకెప్టెన్‌గా ప్రకటించింది. దుబాయ్ కేపిటల్స్ మేనేజ్‌మెంట్ తన అధికారిక ట్విట్టర్ ఖాతాలో ఈ సమాచారం ప్రకటించింది. ఇంటర్నేషనల్ టి20లీగ్‌లో మిగిలిన మ్యాచ్‌లకు దుబాయ్‌కేపిటల్స్‌కు యూసుఫ్ పఠాన్ సారథ్యం వహించనున్నాడు. కేపిటల్స్ ఆదివారం తమ చివరిలీగ్‌మ్యాచ్‌లో ముంబయి ఎమిరేట్స్‌తో తలపడుతోంది. ప్రస్తుతంపాయింట్లపట్టికలో ఐదోస్థానంలో ఉన్నట్లు దుబాయ్ కేపిటల్స్ ప్రకటించింది. ఈ టోర్నీలో రోవ్‌మాన్ పావెల్ అద్భుత వ్యక్తిగత ప్రదర్శనలతోపాటు జట్టును కూడా విజయపథంలో నడిపించాడు. అయినాకూడా పావెల్‌ను జట్టుపగ్గాల నుంచి దుబాయ్ మేనేజ్‌మెంట్ ఎందుకు తప్పించిందో వెల్లడించలేదు. ఇక యూసుఫ్ పఠాన్ విషయానికి వస్తే ఈ టోర్నీలో 8 మ్యాచ్ ఆడిన పఠాన్‌కేవలం 56 పరుగులుమాత్రమేచేసాడు.

# యుపిఐ లావాదేవీలు ఆల్‌టైమ్ రికార్డ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ఐటి సేవల విభాగంలో భారత్ ముందంజలో ఉంది. టెక్నాలజీ విని యోగంలోనూ దూసుకుపోతోంది. జియో ఎంట్రీతో సామాన్యుడికి కూడా డిజిటల్ సేవలు




అరచేతిలోకి వచ్చేశాయి. ఐదేళ్ల క్రితంతో పోలిస్తే పేమెంట్స్ విధానంలో విపరీతమైన మార్పులు వచ్చాయి. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యుపిఐ) ప్రవేశంతో చెల్లింపుల దిశ మారి పోయింది. ఎంతగా అంటే 2021-22లో దేశంలో జరిగిన అన్ని డిజిటల్ లావాదేవీల్లో సగానికిపైగా యుపిఐ ద్వారా చేసినవే అంటే అర్థం చేసుకోవచ్చు. తీరా ఈ విధానాన్ని ప్రవేశపెట్టింది కేవలం 6యేళ్ల క్రితమే కావడం విశేషం. ఈ సారి బడ్జెట్ ముందు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేను గమనిస్తే, భారతీయుల జీవితాల్లోకి యుపిఎ ఎంతగా చొచ్చుకుపోయిందో తెలుస్తోంది. 2019లో మొత్తం 3వేల కోట్ల డిజిటల్ లావాదేవీలు జరగ్గా, యుపిఐ వాటా 17శాతం. కానీ 2022లో జరిగిన దాదాపు 9వేల కోట్ల డిజిటల్ చెల్లింపుల్లో యుపిఐ వాటా ఏకంగా 52శాతం. అంటే 126 లక్షల కోట్ల రూపాయల ట్రాన్సాక్షన్స్ ఈ పద్ధతి ద్వారా జరిగాయన్న మాట. 2019-2022 మధ్యకాలంలో జరిగిన లావాదేవీల్లో 115 శాతం పెరుగుదల నమోదైంది. ట్రాన్సాక్షన్స్ విలువ 121 శాతం పెరిగింది. డిసెంబరు 2022లో అత్యధికంగా 782 కోట్ల లావాదేవీలతో, 12.8 లక్షల కోట్ల విలువైన నగదు బదలీలు జరిగినట్లు సర్వే వెల్లడించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల్లోనే దాదాపు 3వేల కోట్ల లావాదేవీలు జరిగి నట్లు తెలిపింది. వీటి విలువ 21.7లక్షల కోట్ల కంటే ఎక్కువని పేర్కొంది. గతేడాది చివరి నాటికి 380 కంటే ఎక్కువ బ్యాంకులు యుపిఐలో భాగం కాగా, ఐదేళ్ల క్రితం కేవలం 35 మాత్రమే ఉన్నాయంది. ఈవై సర్వే ప్రకారం, 87 శాతం ఫిన్‌టెక్ స్వీకరణ రేటుతో భారత్ ముందంజలో ఉంది. ప్రపంచ సగటు 64తో పోలిస్తే ఇది చాలా ఎక్కువ. ప్రభుతనం, ఆర్‌బిఐ తీసుకుంటున్న చర్యలే ఇందుకు కారణమని తెలుస్తోంది. రిటైల్ ప్లాట్‌ఫారంలు, ఇ-కామర్స్ లావాదేవీలతో సహా సెక్యూరిటీలలో చెల్లింపులకు యుపిఐను అనుమతిస్తున్నారు. పది దేశాలకు చెందిన ఎన్ఆర్ఐలు కూడా మొబైల్ నంబర్ లేకుండా యుపిఐ వినియోగించు కోవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తాజాగా ప్రకటించింది.

# ఆ 3 బ్యాంకుల నుంచే అదానీకి రూ.40వేల కోట్లు!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5:** ప్రముఖ పారిశ్రామిక వేత్త గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ సంస్థలపై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఇచ్చిన నివేదిక సంచలనం రేపుతున్న విషయం విదితమే. అవకతవకలు జరిగా యన్న నివేదికతో అదానీ గ్రూప్ సంస్థల షేర్లు భారీగా పతనమై గౌతమ్ అదానీ సంపద లక్షల కోట్లు కరిగి పోయింది. ప్రపంచ కుబేరుల జాబితాలోనూ పడిపోయారు. ఈ క్రమం లో అదానీ గ్రూప్ సంస్థలకు దేశీయ బ్యాంకులు ఇచ్చిన రుణాలు, పెట్టుబ డులపై చర్చ జరుగుతోంది. వేల కోట్లు



నష్టపోయే ప్రమాదం ఉందన్న వార్తల నేపథ్యంలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రంగంలోకి దిగింది. ఈ మేరకు ఓ ప్రకటన చేసింది. అదానీ గ్రూప్‌లోని వివిధ సంస్థలకు దేశంలోని మూడు పెద్దబ్యాంకులు కలిపి మొత్తం రూ.40వేల కోట్లు రుణాలు అందించినట్లు వెల్లడించింది. అయితే అదానీ సంక్షోభంతో సమస్య తలెత్తుతుందని అటు బ్యాంకులు, ఇటు ఆర్‌బిఐ ఎలాంటి ఆందోళన చెందక పోవడం విశేషం. అదానీ గ్రూప్ కంపెనీలకు మూడు అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకులు వాటి రుణాల్లో మొత్తం 0.8 శాతం అందించినట్లు ఆర్‌బిఐ తెలిపింది. దేశీయ అతిపెద్ద లెండర్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఒక్కటే అదానీ గ్రూప్ సంస్థలకు రూ.27 వేల కోట్లు ఇచ్చినట్లు వెల్లడించింది. అలాగే బ్యాంకు ఆఫ్ బరోడా, పంజాబ్ నేషనల్ బ్యాంకు వరుసగా రూ.5,380 కోట్లు, రూ.7వేల కోట్లు అందించాయి. అయితే ఎస్‌బిఐ, పిఎన్‌బిలు అదానీ గ్రూప్‌కు తమ ఎక్స్‌పోజర్‌ను స్పష్టంగా చెప్పగా, బ్యాంకు ఆఫ్ బరోడా దానిని వెల్లడించడానికి నిరాకరించింది. అయితే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అను మతించిన గ్రూప్ ఎక్స్‌పోజర్‌లో ఇది నాలుగవదిగా పేర్కొంది.

# వాణిజ్యం

# ట్విట్టర్ బ్లూటిక్ సబ్‌స్క్రైబర్లకు ఆదాయం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 5:** ట్విట్టర్ తన బ్లూటిక్ చందాదారులకు సంతోషకర విషయం చెప్పింది. ట్విట్టర్ బ్లూ టిక్ సబ్‌స్క్రిప్షన్ తీసుకున్న వారి పేజీల నుంచి వచ్చే ప్రకటనల ఆదాయంలో వారికి కూడా కొంత పంచనుంది. ఈ విషయాన్ని ట్విట్టర్ అధినేత ఎలాన్ మస్క్ ప్రకటించారు. ట్విట్టర్ క్రియేటర్లకు ఆదాయాన్ని పెంచడం కోసం మస్క్ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. "నేటి నుంచి ట్విట్టర్ ప్రకటనల రూపంలో వచ్చే ఆదాయాన్ని క్రియేటర్లకు, వారి రిప్లయ్ థ్రెడ్స్‌లో ప్రదర్శితమయ్యే ప్రకటనల రూపంలో పంచనున్నాం. దీనికి అర్హత పొందాలంటే సంబంధిత ట్విట్టర్ యూజర్ తప్పనిసరిగా బ్లూటిక్ వెరిఫైడ్ అయి ఉండాలి" అని మస్క్ ట్వీట్ చేశారు. ట్విట్టర్ బ్లూటిక్ అన్నది చెలినంపుల సేవ. ఈ పెయిడ్ చందా దారులకు 60 నిమిషాల దీర్ఘ నిడివి విడియోలు అప్‌లోడ్ చేసుకోవడంతో పాటు అధిక రిజల్యూషన్ ఫోటోలు, 2జిబి సైజ్ ఉన్న ఫైల్స్‌ను అప్ లోడ్ చేసుకునేందుకు అనుమతి ఉంటుంది. ట్విట్టర్ తాజా నిర్ణయాన్ని సానుకూల చర్యగా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నిర్ణయం కేవలం ట్విట్టర్ క్రియేటర్లకే కాకుండా ప్లాట్ ఫామ్‌కు కూడా లాభిస్తుందని భావిస్తున్నారు. ఆదాయం పంచడం వల్ల మరింత మంది క్రియేటర్లు




ట్విట్టర్ ప్లాట్‌ఫామ్‌కు ఆకర్షితులు అవుతారని చెబుతున్నారు.

# గ్రాట్యుటీ పొందాలంటే అయిదేళ్లు పనిచేయాల్సిందే!

**ముంబై, ఫిబ్రవరి 5:** పది మంది కన్నా ఎక్కువ ఉద్యోగులు ఉన్న ప్రైవేట్ కంపెనీలో పని చేసే ఉద్యోగి, ఐదేళ్లపాటు నిరంతరం సేవలు అందించిన తర్వాత గ్రాట్యుటీ ప్రయోజనాలను క్లెయిమ్ చేసుకోవచ్చని గ్రాట్యుటీ




చెల్లింపుల చట్టం 1972 చెబుతోంది. అంటే ఒక ఉద్యోగి ప్రభుత్వ లేదా ప్రైవేట్ రంగంలో అయిదేళ్ల కంటే ఎక్కువ కాలం పనిచేస్తే, అటువంటి పరిస్థితిలో అతను గ్రాట్యుటీ ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. ఈ మొత్తాన్ని ఉద్యోగి పదవీ విరమణ లేదా ఉద్యోగాన్ని విడిచిపెట్టినప్పుడు తీసుకోవచ్చు. గ్రాట్యుటీ చట్టం 1972 ప్రకారం ఒక వ్యక్తి ఒక కంపెనీలో అయిదేళ్లు నిరంతరాయంగా పని చేయకుంటే గ్రాట్యుటీ పొందలేరు. అయితే 5 సంవత్సరాల వ్యవధిని పూర్తి చేయకుండానే, ఉద్యోగి గ్రాట్యుటీ మొత్తాన్ని పొందవచ్చు. కానీ కొన్ని నియమాలు ఉన్నాయి. ఒక ఉద్యోగి ప్రమాదం కారణంగా మరణిస్తే అలాంటి పరిస్థితుల్లో గ్రాట్యుటీ మొత్తాన్ని పొందవచ్చు. అంతేకాకుండా ఒక ఉద్యోగి ప్రమాదంలో అంగవైకల్యం పాలై, మళ్లీ పని చేయలేక పోతే అతను గ్రాట్యుటీ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఉద్యోగంలో చేరేటప్పుడు, కంపెనీ ప్రతి ఉద్యోగికి ఫారమ్ ఎఫ్ ఇస్తుంది. దీని తర్వాత మీరు గ్రాట్యుటీని క్లెయిమ్ చేసుకోవచ్చు. మరోవైపు ఫిక్స్‌డ్ టర్మ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఒక యేడాది సర్వీస్ అందించిన తర్వాత గ్రాట్యుటీ క్లెయిమ్ చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం మార్పులు చేస్తోందని తెలిసింది. ఇదే నిజమైతే ప్రైవేట్ ఉద్యోగులు ఒక యేడాది సర్వీస్ పూర్తి కాగానే గ్రాట్యుటీని క్లెయిమ్ చేసుకునే అవకాశం ఉంటుంది.

# అదానీని వణికిస్తున్న హిండెన్‌బర్గ్

**ముంబై, ఫిబ్రవరి 5:** ఆయన ప్రపంచ కుబేరుడు, ఆసియాలోనే రిచెస్ట్ పర్సన్ అదానీ అంటూ ప్రకటనలు వచ్చిన విషయం విదితమే. అయితే కాదు అతనిది సక్రమ సంపాదన కాదు అంతా అక్రమ సంపాదనే అంటూ ఓ రిపోర్ట్ బయటకొచ్చిన విషయం విదితమే. ఓ సంస్థ రెండేళ్లపాటు రీసెర్చ్ చేసి అదానీ అక్రమ ఆస్తులకు సంబంధించి రిపోర్టును బయటపెట్టింది. దీంతో అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. దీంతో ఇప్పుడా ఆ సంస్థ, ఆ సంస్థను స్థాపించిన వ్యక్తి పేరు ప్రపంచవ్యాప్తంగా వినబడుతోంది. అదానీ గత 30యేళ్లుగా అనేక దేశాల్లో మనీలాండరింగ్‌కు పాల్పడుతూ సెల్ కంపెనీలను సృష్టించి తప్పుడు డాక్యుమెంట్లతో తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరిస్తూ వచ్చాడంటూ హిడెన్‌బర్గ్ రీసెర్చ్ వివరాలతో పాటు బయటపెట్టింది. దీంతో ఒక్కసారిగా అదానీ షేర్లు భారీగా పడిపోయాయి. భారీగా నష్టం వాటిల్లింది. దీంతో హిడెన్‌బర్గ్ రిపోర్టు పేరు ప్రపంచవ్యాప్తంగా వినబడుతోంది. అంతేకాకుండా, తప్పుడు పత్రాలు సృష్టించి ఇన్వెస్టర్లను మోసం చేసి షేర్ విలువను పెంచుకునే లిస్టెడ్ కంపెనీలకు హిడెన్‌బర్గ్ రిపోర్ట్ అనేది ఒక డెత్



వారెంట్ లాగా మారింది. అమెరికాలోని న్యూయార్క్‌కు చెందిన నాదర్ అండెర్ సన్ అనే 37 యేళ్ల వ్యక్తి హిడెన్‌బర్గ్‌ను స్టార్ట్ చేశాడు. స్టాక్ మార్కెట్లో జరిగే మోసాలను బయటపెట్టి ఇన్వెస్టర్లను కాపాడడమే ఈ హిడెన్‌బర్గ్ లక్ష్యం. నికోలా, క్లోవర్ హెల్త్, కండి, లార్డ్ స్టాన్ మోటార్స్, టెక్నో గ్లాస్ కంపెనీల మోసాలను కూడా బయటపెట్టి ఇన్వెస్టర్లను కాపాడింది ఈ హిడెన్ బర్గ్. అదానీ గ్రూప్‌పైన కూడా ఈ హిడెన్‌బర్గ్ రీసెర్చ్ చేసింది. మొత్తం రెండేళ్లపాటు రీసెర్చ్ ఆధారాలతో సహా మొత్తం 106 పేజీల రిపోర్ట్‌ను జనవరి 24న బయటపెట్టింది. దీంతో అదానీ గ్రూప్ షేర్లు క్షీణిస్తూ వస్తున్నాయి. కేవలం 3 రోజుల్లోనే అదానీ గ్రూప్ షేర్లు రూ.5 లక్షల కోట్లు నష్టపోయాయి. దీంతో హిడెన్‌బర్గ్ పేరు, దానిని స్థాపించిన నాదన్ పేరు కూడా ప్రపంచ వ్యాప్తంగా వినబడుతోంది. నాదర్ అండెర్ సన్ కనెక్టికట్ యూనివర్సిటీ నుంచి ఇంటర్నేషనల్ బిజినెస్‌లో చదివాడు. ఫాక్ట్ సెట్ రీసెర్చ్ సంస్థలో అండెర్ పనిచేశారు. నాదర్ అండెర్ సన్ అంబులెన్స్ డ్రైవర్‌గా కూడా పనిచేశాడు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.